ఆదివారం గత వారంరోజులపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
18-2-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 18 పేజీలు: 16 వెల: 8.00

పీచుమిఠాయిలో కేన్సర్ కారక రసాయనాలు
5లో

బాణా సంచా ఫ్యాక్టరీలో పేలుడు: 9మంది మృతి




# ఆక్వా అభివృద్ధికి చర్యలు

## 70 ఆక్వాహబ్‌లు, 14వేల స్టోర్స్ ఏర్పాటు
## 61వేల ఆక్వారైతులకు విద్యుత్ రాయితీ
## లక్షమందికి ఉపాధి అవకాశాలు: సిఎం జగన్



**విజయవాడ,ఫిబ్రవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఆక్వారంగ అభివృద్ధికి అత్యధికం నిధులు వ్యయం చేస్తున్నామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేస్తున్నామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఆక్వా రంగాన్ని తమ ప్రభుత్వకాలంలో పూర్తి స్థాయిలో సంక్షోభం నుంచి బయటకు తీసుకుని వచ్చామన్నారు. ప్రభుత్వం తీసుకున్న చర్యలు కారణంగా దేశంలో మొత్తం చేపల ఉత్పత్తిలో 30 శాతం వాటాతో ఏపీ మొదటి స్థానం ఉందన్నారు. మత్స్య,పశుసంవర్ధక శాఖాధికారులతో సీఎం జగన్ పలు అంశాలపై చర్చించారు. సీఎంవో కార్యాలయాల వివరాలను అనుసరించి ఈ రంగంలో అమలు చేస్తున్న పలు అంశాలకు సంబంధించి కీలకాదేశాలు జారీ చేసారు. ఆక్వారంగాభివృద్ధికి మనం తీసుకున్న చర్యలపట్ల దేశమంతా ఆసక్తిగా చూస్తోం దన్నారు. ఆక్వారంగంలో మనం రైతులతో పాటుగా మత్స కారుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. ఆక్వా సాగులో సీడ్, ఫీడ్ అత్యంత ప్రాధాన్యత అంశాలన్నారు.ఈ విషయంలో ఎక్కడా కల్తీ లేకుండా ఉండాలి. ఆక్వా రంగానికి సంబంధించి క్వాలిటీ చెకింగ్స్ ఎలా చేయించుకోవాలన్న దానిపై అందరికీ సమా చారం తెలియాలి.ఆక్వా ఉత్పత్తుల మార్కెటింగ్ విష యంలోనే మనం వెనుకంజ వేయడంలేదన్నారు. మత్స్య కారుల సంక్షేమానికి అవసరమైన అన్ని చర్యలు తీసు కుంటు న్నామన్నారు. వేటకు వెళ్లి మత్స్యకారులు చనిపోతే రూ.10 లక్షల పరిహారం. 20వేల ఫిషింగ్ బోట్ల కు డీజిల్ సబ్సిడీ కింద రూ.128 కోట్లు. 61 వేల మంది ఆక్వా రైతులకు విద్యుత్ ఛార్జీ రాయితీ ఇచ్చామన్నారు. రూ. 3186కోట్లు.2.12లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో ఆక్వా కల్చర్. రొయ్యల ఉత్పత్తిలో 75 శాతం వాటాతో ఆక్వా హబ్ ఆఫ్ ఇండియా ఉందన్నారు. ప్రభుత్వం రూ.20వేల కోట్ల వ్య యంతో నాలుగు పర్యావరణహిత ఓడరేవులను, రామా యపట్నం, మచిలీపట్నం, మూలపేట,కాకినాడలో నిర్మిం చడం జరిగిందన్నారు.వీటి ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరం నాటికి 110 ఎంటీపీఏ అదనపు సామర్థ్యం సృష్టించడం ద్వారా 75వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. తమ ప్రభుత్వం రూ.3800 కోట్లు వ్యయంతో 10 ఫిషింగ్ హార్బర్‌లను జువ్వలదిన్నె, నిజాంపట్నం, మచిలీపట్టణం, ఉప్పాడ, బుడగట్లపాలెం, కొత్తపట్నం,ఓడరేవు. బియ్యపుతిప్ప,మచిలీపట్టణంలో నిర్మిస్తోందన్నారు.వీటి ద్వారా రూ.9వేల కోట్లు స్థూల విలువ రూ.4.50లక్షల టన్నుల చేపలు,రొయ్యల వేట ద్వారా లక్షమందికి ఉపాధి అవకాశాలు కల్పించడ్డాయి. ఆక్వారంగంలో మనం అనేక రాయితీలు ఇస్తున్నామన్నారు. తద్వారా రైతులకు అదనపు ఆదాయాలు లభించాలన్నారు. ఆక్వారంగానికి సాయం చేస్తుందన్నారు. ఇంటిగ్రేటెడ్ ఆక్వాల్యాబ్స్ మీద బాగా ప్రచారం చేయాలి, వాటిని సమర్ధవంతంగా వినియోగించుకోవాలి, ఆక్వారం గంలో గణనీయంగా ప్రాసెసింగ్ యూనిట్లును మనం అభివృద్ధి చేస్తున్నామన్నారు.స్థానికంగా మార్కెట్ అవకాశాలు ఎక్కువగా కల్పించేందుకు కృషి జరుగుతుం దన్నారు. రాష్ట్రంలో 10 ఫిషింగ్ హార్బర్లు, 5 ఫిష్ ల్యాండ్ సెంటర్లలో పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. ఫిషింగ్ హార్బర్లు, 1 ఫిష్ ల్యాండ్ సెంటర్‌లో పనులు ప్రారంభమయ్యాయన్న అధికారులు మిగిలిన చోట్ల కూడా పనులు ప్రారం భించాలని సిఎం ఆదేశించారు. వచ్చే ఏడాది జూన్ >>2



# ఎన్నికలకు సిద్ధంకండి

## ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా

**విజయవాడ,ఫిబ్రవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీ,లోక్‌సభలకు రాబోయే ఎన్నికలకు క్షేత్రస్థాయి నుంచి ఉన్నత స్థాయి అధికార యంత్రాంగం సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి(సీఈవో) ముఖేష్ కుమార్ మీనా ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో పాల్గొనే సిబ్బంది జాబితా తయారు చేయాలని ,ప్రతి జిల్లాలో సిబ్బంది సంఖ్య ప్రాథమిక అంచనా కంటే20శాతం అదనంగా ఉండేలా చూడాలని ఆదేశించారు.ఎన్నికల సన్నద్ధతపై ఆయన రాష్ట్రంలోని జిల్లాకలెక్టర్లు,ఇతర ఎన్నికల యంత్రాంగానికి పలుమార్గద ర్శకాలుజారీచేసారు. ఎన్నికల సిబ్బంది >>2



నింగికి దూసుకుపోతున్న జిఎస్ఎల్‌వి ఎఫ్14 రాకెట్

# జిఎస్ఎల్‌వి ఎఫ్ 14 ప్రయోగం సక్సెస్

## అంతరిక్షంలోకి దూసుకుపోయిన రాకెట్
## కక్ష్యలోకి ప్రవేశించిన ఇన్‌శాట్ 3డిఎస్
## వాతావరణ పరిశోధనకుగాను శాస్త్రవేత్తల చేతికి మరో అస్త్రం
## ఈ విజయంతో మరెన్నో ప్రతిష్టాత్మక రాకెట్లు: ఇస్రో చైర్మన్ సోమనాథ్

**పర్వతరెడ్డి శ్రీనివాసులు రెడ్డి / శ్రీహరికోట**

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలకు కొరకరాని కొయ్యగా మారిన జిఎస్ఎల్‌వి సిరీస్ రాకెట్లు వరుసగా విజయాలు సాధించి పెడుతున్నాయి. ఒకప్పుడు నాటీబాయ్‌గా శాస్త్రవేత్తల పరిశోధనలకు అడ్డంకిగామారిన ఈతరహా రాకెట్లు ప్రస్తుతంస్మార్టీబాయ్‌గా మారి పోయాయి. >>2



ఇస్రో చైర్మన్ సోమనాథ్

# 'ఫైబర్‌నెట్'లో చంద్రబాబు ఎ-1

**విజయవాడ.ఫిబ్రవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబుపై ఏపీ ఫైబర్‌నెట్ కేసులో ప్రధాన నిందితుడుగా పేర్కొంటూ ఏసీబీ కోర్టులో సీఐడీ చార్జిషీటు దాఖలు చేసింది.ఈ చార్జిషీట్‌లో చంద్రబాబును ఏ1గా చంద్రబాబును,వేమూరి హరికృష్ణను ఏ2గా, కోగంటి సాంబశివరావును ఏ3గా పేర్కొంది.మొత్తం 2వూల కోట్లు మేరకకు ఫైబర్‌నెట్ కేసులో మొదటి దశలో రూ.333 కోట్లు విలువైన పనుల్లో అక్రమాలను గుర్తించినట్లు సీఐడీ బృందం వెల్లడించింది.నిబంధనలకు విరుద్ధంగా వేమూరి హరికృష్ణకు చెందిన టెరా స్టాఫ్ కంపెనీకి టెండర్లు కట్టబెట్టారని ఆరో పించింది.

కేంద్ర ప్రభుత్వనిధులతో చేపట్టి నటు వంటి ఫైబర్‌నెట్ ప్రాజెక్ట్‌లో అప్పటి అధి కారపార్టీ అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. టెండర్లు కేటాయింపు నుంచి ప్రాజెక్ట్ పూర్తయే వరకు అనేక అవతవకలు జరిగినట్లు సీఐడీ ఛార్జిషీట్‌లో పెర్కొంది. ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం ఏర్పడినట్లు గుర్తించింది. నాణ్యతలేని మెటీరియల్‌ను వినియోగించినట్లుగా తేల్చింది. అంతేకాదు షరతులను ఉల్లంఘిం చినట్లుగా సీఐడీ చార్జిషీట్‌లో స్పష్టం చేసింది.

# వైఎస్సార్సీ ఏడో జాబితా

## అసెంబ్లీ ఇన్‌చార్జీల నియామకం

**విజయవాడ,ఫిబ్రవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల్లో ఆల్ అసెంబ్లీ,పార్లమెంటు సీట్లు దక్కించుకుంటామనే దీమాతో ఉన్న వైకాంగ్రెస్ పార్టీ.ఆయా నియోజవర్గాల్లో సమర్ధులైన అభ్యర్ధులను ఇన్‌చార్జీలుగా నియమిస్తోంది. ఇప్పటికి 61కిపైగా ఎంఎల్‌ఏ,ఎంపీల అభ్యర్ధుల స్థానే కొత్త సమన్వయకర్తలను నియమిస్తూ ఆరు జాబితాలను విడుదల చేసింది. తాజాగా 7వ జాబితాలో రెండు అసెంబ్లీ నియోజకవర్గాలను ఇంచార్జిలుగా నియమించారు. >>2

# ఇక సిఎం ఇంటిదారి పట్టాల్సిందే

## అవినీతి కేసులో జైలుకెళ్లివచ్చినా జగన్ మారలేదు..
## చిల్లర రాజకీయాలు చేయొద్దు
## పర్చూరు 'రా..కదలిరా'లో చంద్రబాబు



శనివారం 'రా కదలిరా' సభలో మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు, సభకు హాజరైన అశేష జనవాహిని

**గుంటూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ అధికారంలోకి వచ్చాక జగన్ ధనవంతుడైతే, ప్రజలు మరింత పేద వాళ్ళయ్యారని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అన్నారు. ఐదేళ్లగా రాష్ట్రంలో అభివృద్ధి లేక ప్రజల జీవన ప్రమాణాలు దారుణంగా పడిపోయాయని తెలిపారు. టిడిపి పాలనలో ప్రజల తలసరి ఆదాయం పరుగులు పెడితే నేడు పతనావస్థకు చేరిందని చంద్రబాబు ఆవేదన వ్యక్తంచేశారు. 'రా..కదలిరా' కార్యక్రమంలో భాగంగా శనివారం పర్చూరులో బహిరంగ సభలో మాటాడారు. వచ్చే ఎన్నికల్లో విజయం మనదే అని అన్నారు. పర్చూరు పౌరుషం చూడు జగన్ అంటూ. మీ పార్టీ భూస్థాపితం అవ్వటం ఖాయమన్నారు. ఎక్కడికక్కడ తెరలు కట్టుకుని తిరగటం కాదని, ధైర్యముంటే పర్చూరు సభను చూడు అని అన్నారు. పర్చూరు సభకు చూస్తేమీకు నిద్రపట్టదన్నారు. మీ దౌర్జన్యాలు, అధికార దుర్వినియోగం ఏమీ మిమ్మల్ని కాపాడలేవన్నారు. ప్రజల్లో ప్రభుత్వంపై తిరుగుబాటు కన్పిస్తోందన్నారు. పోలీసులు జాగ్రతగా ఉండాలని, దిగిపోయే ప్రభుత్వాన్నిమోస్తే మీరు మునిగిపోతారన్నారు. చట్టాన్ని గౌరవించి ప్రజల మన్ననలు పొందేలా పనిచేయండి అని విజ్ఞప్తి చేశారు. సభకు భూమి ఇచ్చాదని రైతుకు నోటీసు ఇప్పించారని, వైకాపా పతనానికి కౌంట్ డౌన్‌స్టార్ట్ అయ్యిందన్నారు. 52 రోజుల్లో తెలుగుదేశం-జనసేన సునామీ రాబోతోందన్నారు. అడ్డుకునేందుకు ఎవరైనా వస్తే తొక్కుకుంటూ పోతామన్నారు.

**అవినీతి కేసులో జైలుకెళ్లొచ్చినా జగన్‌లో మార్పు లేదు:** నాడు తండ్రి అధికారాన్ని అడ్డంపెట్టుకుని రూ.43వేల కోట్లు దోచేశారని, అక్రమాస్తుల కేసులో 16నెలలు జైల్లోఉండి వచ్చినా జగన్‌లో >>2

# గుంటూరు గోడు వినబడదా?

## డయేరియా ప్రబలుతుంటే పట్టించుకోని ప్రభుత్వం
## ముగ్గురు మృతిచెందినా మంచినీటి సరఫరా లోపాలను సరిచేయరు
## గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో బాధితులను పరామర్శించిన జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్



శనివారం గుంటూరు ప్రభుత్వాసుపత్రి వద్ద మీడియాతో మాట్లాడుతున్న నాదెండ్ల మనోహర్

**అమరావతి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త ప్రతినిధి:** గతవారం రోజులుగా గుంటూరు నగరంలో ప్రజలు అతిసార వ్యాధిబారినపడి, సుమారు 200 మందికిపైగా ఆసుపత్రి పాలైతే, వైకాపా ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమీ లేవని, ఈ ఒక్కరోజే 15 మంది వరకు బాధితులు వచ్చినట్టు వైద్యులు, సిబ్బంది చెబుతున్నా, ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు సరైన స్పందనలేదని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. ప్రజలు ఆపదలో ఉన్నపుడు రాజకీయాలకు అతీతంగా పాలకవర్గం వేగంగా స్పందించాలని అన్నారు. యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గుంటూరు సిటీలో కొద్దిరోజులుగా కలుషిత నీరు తాగటం వల్ల వివిధ ప్రాంతాల్లోని ప్రజలు అతిసార బారినపడి వాంతులు, విరోచ నాలతో వరుసగా గుంటూరు సర్వజన ఆసు పత్రిలో చేరుతున్నారు. విషయం తెలుసుకున్న మనోహర్ శనివారం గుంటూరు సర్వజన ఆసు పత్రికి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. బాధి తులతో, వారి కుటుంబ సభ్యులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. అందుతున్న వైద్యం గురించి ఆసుపత్రి వైద్యులు, సిబ్బందితో మాట్లాడి బాధితుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితుల ఆరోగ్యం గురించి వాకబుచేశారు.. జాగ్రత్తగా ఉండాలని తగిన సూచనలు ఇచ్చారు. ఈసందర్భంగా ఆసుపత్రి వద్ద మీడియాతో మనోహర్ మాట్లాడారు.. రూ.1400 కోట్ల బడ్జెట్ ఉన్న నగరపాలక సంస్థ నీటి సరఫరా విషయంలో ఎక్కడ లోపాలున్నాయో ఇప్పటివరకు గుర్తించలేదన్నారు. బాధితులు రోజురోజుకూ పెరుగుతున్నాయని చెప్పారు.. ప్రభుత్వం నుంచి తూతూ మంత్రపు స్పందన తప్ప, సమస్యను పరిష్కరించేలా ప్రయత్నం జరగకపోవటం విచారకరమన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి గుంటూరు నగరంలో ఇంటింటి సర్వే చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. మిగిలిన వారికి తగిన వైద్యం అందించాలన్నారు. ఆసుపత్రికి రాకుండా ఇళ్ల వద్దనే చికిత్స తీసుకుంటున్న వారి కోసం ప్రత్యేక వైద్యశిబిరాలను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. అసలు మం చినీటి సరఫరా విషయంలో ఏం జరిగిందో విచారణ చేపట్టాలన్నారు. కలుషిత నీటి వల్ల అతిసార బారినపడి ముగ్గురు మృతిచెందటం చిన్నవిషయం కాదన్నారు. గుంటూరు నగరపాలక సంస్థ అధికారులు విషయాన్ని సీరియస్‌గా తీసుకోవాలన్నారు.

**ఘటనపై విచారణ చేయించాలి:** నగరపాలక సంస్థ అధికారులు యంత్రాంగాన్ని వేగంగా పనిచేయించేలాచూసి, మంచినీటి సరఫరాలని లోపాలను వెంటనే అరికట్టాలని మనోహర్ విజ్ఞప్తి చేశారు. గుంటూరులాంటి పెద్ద నగరంలో సుమారు 15 లక్షలమందికి పైగా ఉండేనగరంలో జరుగు తున్న మంచినీటి సరఫరాలో ఎన్నో లోపాలున్నట్టు ప్రాథమికంగా తేలిందన్నారు.నీటిని కనీసం ఫిల్టరైజేషన్ చేయకుండానే,శుద్ధిచేసి బెడ్ల పరి >>2



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జెడి లక్ష్మినారాయణ

# విశాఖ నుంచి ఎమ్మెల్యే బరిలోకి

## 'జైభారత్' వివి లక్ష్మీనారాయణ

**ఆత్మకూరు, ఫిబ్రవరి17,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించడమే జైభారత్ పార్టీ లక్ష్యసాధన అని రాష్ట్ర అధ్యక్షుడు సిబిఐ మాజీ డైరెక్టర్ జేడి వివి.లక్ష్మినారాయణ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని థేరిసా జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేడి లక్ష్మినారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో త్వరలో జరగబోయో ఎన్నికల్లో జైభారత్ >>2

# ఎంపి విజయసాయికి 'సంసద్ మహారత్న' పురస్కారం

## ఉత్తమ పనితీరు కనబర్చిన పార్లమెంటేరియన్‌గా గుర్తింపు



శనివారం న్యూఢిల్లీలో విజయసాయిరెడ్డికి 'సంసద్ మహారత్న' అవార్డును ప్రదానం చేస్తున్న తెలంగాణ గవర్నర్ తమిళిసై. చిత్రంలో హోంశాఖ సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రా, టీజీ వెంకటేష్ తదితరులు

**అమరావతి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నేత, రాజ్యసభసభ్యుడు వి.విజయసాయిరెడ్డి సంసద్ మహారత్న (పార్లమెంట్ మహారత్న) అవార్డును అందుకున్నారు. ఉత్తమ పనితీరు కనబరిచిన పార్లమెంటేరియన్లకు ఏటా ఇచ్చే 'సంసద్ రత్న' అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఢిల్లీలోని మహారాష్ట్ర సదన్‌లో శనివారం జరిగింది. రవాణా,పర్యాటక సాంస్కృతిక పార్లమెంటరీ స్థాయిసంఘం చైర్మన్ హోదాలో ప్రతిష్టాత్మకమైన 'సంసద్ మహారత్న' అవార్డును అందుకున్నారు. పార్లమెంటరీ స్థాయిసంఘం మాజీచైర్మన్ టీజీ వెంకటేష్‌కూడ ఈ అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ గవర్నర్ తమిళిసై, హోంశాఖ సహాయమంత్రి అజయ్ కుమార్‌మిశ్రా, జాతీయ బిసి కమిషన్ చైరమన్ హాన్స్ రాజ్ అహీర్, సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కిషన్‌కౌల్ ఈ అవార్డులను అం దజేశారు.17వ లోక్‌సభ కాలంలో టూరిజం, రవాణా,సాంస్కృతికశాఖ పార్లమెంట్ >>2

18-2pg2exHMNWJQE.qxd:18-2pg2exHMNWJQE.qxd 1/1/02 9:34 AM Page 1





శనివారం వారణాసిలో భారత్ జోడో యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్

# ఇక సిఎం ఇంటిదారి పట్టాల్సిందే

>> మార్పు రాలేదన్నారు. ఊరూరా తిరిగి ముద్దులు పెట్టి, తల నిమిరే సరికి ప్రజలు కరిగిపోయి ఓట్లు వేశారన్నారు. అధికారంలోకి వచ్చాక జగన్ నిజస్వరూపం బయటపడిందన్నారు. జగన్ ఓ సైకో అని, అవసరం కోసం కాళ్లుపట్టుకుంటారన్నారు. వ్యవస్థలను నాశనం చేశారన్నారు. గ్రానైట్ వ్యాపారులు కప్పం కట్టలేదని, అక్రమ కేసులు బనాయించారన్నారు. మైనింగ్ అధికారులు, పోలీసులతో కారం పొడిని తీసుకుని రౌడీలామాదిరిగా బీభత్సం సృష్టించారన్నారు. కాగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికు మార్‌ను పార్టీ మారాలని ఒత్తిడి తెచ్చిన మారలేదని, దీంతో రూ.450 కోట్లు ఫైన్ వేశారన్నారు..

**మూడు రాజధానులు పోయి.. ఇపుడు నాగులో రాజధానా?:** అమరావతిని పూర్తి చేసిఉంటే, రాష్ట్రం ఉన్నత స్థితిలోఉండేదన్నారు. అమరావతి నిర్మాణం పూర్తికాగా 10వేల ఎకరాలుమిగిలేదని, వాటిని విక్రయించుకుంటే ప్రభుత్వానికి రూ.2నుంచి 3 లక్షల కోట్ల ఆదాయం వచ్చేదని చంద్రబాబు తెలిపారు. వాటి ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేసుకునేవాళ్లమన్నారు. ఉన్నచోటే పనులు చేసుకునేవాళ్లు అని అన్నారు. నేడు మట్టి, పాచి పనులకు కూడ వేరే ప్రాంతాలకు వెళ్తున్నాంటే సిగ్గు అన్పించటం లేదా? అని ప్రశ్నించారు. అమరావతే రాజధాని అని అసెంబ్లీ సాక్షిగా చెప్పి తర్వాత మూడురాజధానులు అని డ్రామాలాడారని, ఇపుడేమో నాలుగో రాజధానిగా హైదరాబాద్ ఉండా లంటున్నారని అన్నారు. నేను రెండురాష్ట్రాలకు న్యాయంచేయాలని పోరాటం చేశానన్నారు. సరైనా న్యాయం చేయాలని నాడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి చెప్పినా వినకుండా రాష్ట్రాన్ని రెండు ముక్కలు చేశారన్నారు.

**పడిపోయిన వృద్ధి రేటు:** దేశంలోనే నెంబర్ అభివృద్ధి రాష్ట్రంఆ ఎపినిమార్చానని, టిడిపి హయాంలో 14శాతం ఉండే వృద్ధిరేటు ఈ ప్రభుత్వం వచ్చాక 10.93శాతానికి పడిపోయిందన్నారు. ఏడాదికి రూ.30వేల కోట్ల ఆదాయం ప్రభుత్వానికి తగ్గిపోయిందన్నారు.

**ఆడబిడ్డలకు చేయూత నిస్తాం:** అప్పులు చేసి రూ.10 జగన్‌రెడ్డి ఇస్తే.. అప్పు చేయకుండా సంపద సృష్టించి రూ.15 ఇస్తానని చంద్రబాబు పేర్కొన్నారు. సంపదను పెంచకఉంటే పోయి ఆడబిడ్డలను ఆర్థికంగా పైకి తీసుకొస్తానని చెప్పారు. పిల్లలే సమాజానికి ఆస్తి అని, అందుకే తల్లికి వందనం ద్వారా ఏటా రూ.15వేలు ఇస్తామని,దీపం పథకం కింద ఏటా 3గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. ఆర్టీసీలో ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పిస్తామన్నారు. యువతే నా ఆస్తి అని, నా ఆశ యువతపైనే ఉందన్నారు. ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలే మా బాధ్యత అని చెప్పారు.. యేటా జాబ్ క్యాలెండర్లు ఇస్తామని, మెగా డిఎస్సీలు నిర్వహిస్తామన్నారు. ఉద్యోగం రాకపోతే వచ్చేవరకు నెలకు రూ.3వేల భృతి ఇస్తామన్నారు. టిడిపి-జనసేనతోనే బంగారు భవిష్యత్ యువతకు సాధ్యమన్నారు.

## విశాఖ నుంచి ఎమ్మెల్యే బరిలోకి

>> పార్టీనుంచి విశాఖపట్నంలో ఎంఎల్‌ఏ అభ్యర్థి బరిలో నిలచడం ఖాయమని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాని అవినీతి రహితంగా తీర్చిదిద్దడమే తమ ఆశయమని వివరించారు. గత ప్రభుత్వాలలో రాష్ట్రంలో అవినీతి, డ్రగ్స్ మాఫియా, రౌడియిజంతో రాజకీయాలు కొనసాగిండం సరైంది కాదని గుర్తు చేశారు. రాష్ట్రంలో రాజకీయాలకు చమరగీతం పాడాలంటే అవినీతి అంతం చేస్తూ ఉన్నత మేదావులు తమ ఆశయం కోసం ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచాక రాజకీయాలకు ప్రత్యేక దృష్టి సారించబోతున్నామని తెలిపారు. త్వరలోనే జరగబోయో ఎన్నికల్లో ప్రజలు పాలనపై తమ ఓటు హాక్కు ద్వారా బుద్ధి చెబుతారని వినియోగించారు. 90శాతం ఓటు హాక్కు నిజాయితిగా కల్పించుకున్నప్పుడే తమ నేతను ప్రజలు ఎన్నుకున్నావారవుతారని సూచించారు.

# ప్రయోగం సక్సెస్

>> శనివారం సాయంత్రం మన తెలుగు నేల శ్రీహరికోట నుంచి నిప్పులు చెరుగుతూ నింగికి దూసుకెళ్లిన జిఎస్ఎల్‌వి ఎఫ్14 రాకెట్ సూపర్ సక్సెస్ సాధించింది. ఇప్పటికి ఈ సిరీస్‌లో 16 రాకెట్లు ప్రయోగించబడ్డాయి. రెండువేల కిలోల బరువు కన్నా ఎక్కువగా ఉన్న ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చడానికి జిఎస్ఎల్‌వి రాకెట్లను ఇస్రో రూపొందించింది. ముఖ్యంగా ఈ రాకెట్ మూడవ దశలో క్రయోజనిక్ ఇంజన్ అమర్చడం రాకెట్ వేగాన్ని పెంచుకుంటూ పోతుంది. మొదట ఈ క్రయో ఇంజన్‌ను రష్యా నుంచి దిగుమతి చేసుకున్న ఇస్రో అనంతరం అక్కడి అడ్డంకులను తట్టుకొని స్వయంగా రూపొందించుకోవడం మొదలు పెట్టింది. శనివారం నాటి జిఎస్ఎల్‌వి ఎఫ్14 రాకెట్‌లో 10వ సారి పూర్తి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేశారు. ఇప్పటిదాకా 16 జిఎస్ఎల్‌వి రాకెట్లు ప్రయోగించగా, అందులో నాలుగు కక్ష్యను చేరుకోలేకపోయాయి. మరో రెండు పాక్షిక విజయాలు మాత్రమే సాధించాయి. జిఎస్ఎల్‌వి ఎఫ్14తో జిఎస్ఎల్‌విల విజయాల సంఖ్య పదికి చేరింది.

**షార్‌లో కన్నులపంట**

శ్రీహరికోటలో జిఎస్ఎల్‌వి ఎఫ్14 రాకెట్ ప్రయోగం కన్నులపంట అయ్యింది. శనివారం సాయంత్రం సరిగ్గా శాస్త్రవేత్తలు ప్రకటించిన సమయం 5.35గంటలకు షార్‌లోని రెండవ ప్రయోగ వేదిక నుంచి రాకెట్ నిప్పులు చెరుగుతూ నింగికెగిసింది. ఆ సమయాన పడమర వైపు సూర్యుడు ఉండటంతో తూర్పు వైపు ఎగిరిన రాకెట్ స్పష్టంగా కనిపించింది. వీక్షకుల గ్యాలరీ నుంచి సుమారు 8వేల మంది పెద్దా చిన్నా తేడా లేకుండా కేరింతలతో రాకెట్ గమనాన్ని స్వాగతించారు. షార్‌కు కొంత దూరంలో ఉన్న అటకానితిప్ప, సూళ్లూరుపేట, తడ వంటి ప్రాంతాలకు కూడా రాకెట్ ప్రయాణం ఈ సారి మిలమిలా మెరుస్తూ కనిపించింది. ఇదిలావుంటే ప్రయోగం జరిగిన అనంతరం సరిగ్గా 18.46 నిమిషాల వ్యవధిలో ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి ప్రవేశపెట్టింది. షార్ మిషన్ కంట్రోల్ సెంటర్‌లో ఈ ప్రయోగాన్ని తిలకిస్తున్న ఇస్రో ఛైర్మన్ డాక్టర్ ఎస్.సోమనాథ్ ప్రయోగం సక్సెస్ కావడంతో సహజంగానే సహచర శాస్త్రవేత్తలను కౌగిలించుకొని అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన అక్కడి నుంచే మాట్లాడుతూ ఈ రాకెట్ ప్రయోగం గురితప్పకుండా జరిగిందన్నారు. శాస్త్రవేత్తలకు ఎంతో ఆనందంగా ఉందని, వాతావరణ పరిశోధనల కోసం ప్రయోగించిన ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహం సేవలు దేశానికి మరింత చేరువకానున్నాయని పేర్కొన్నారు. భూమికి 170 కిలోమీటర్ల తక్కువ దూరం, 36 వేల కిలోమీటర్ల ఎక్కువ దూరంలోని జియో సింక్రనస్ ట్రాన్స్‌ఫార్ ఆర్బిట్‌లో ఈ ఉపగ్రహం ప్రవేశించింది. వాతావరణ అంచనాలను తెలుసుకోవడం, ప్రకృతి వైపరిత్యాలను పసిగట్టి విపత్తులను మరింత మెరుగ్గా అంచనా వేయడం, భూమి, సముద్రం ఉపరితలాల పర్యవేక్షణల కోసం శాస్త్రవేత్తలు ఈ ఉపగ్రహాన్ని రూపొందించారు. మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ వారు ఈ ప్రయోగానికి అవసరమైన నిధులను సమకూర్చారు. భారత వాతావరణ విభాగం, విపత్తుల నివారణ సంస్థలు ఈ ఉపగ్రహ సేవలను వినియోగించుకోనున్నాయి. ఇదిలావుంటే శ్రీహరికోటలో రాకెట్ ప్రయోగ విజయం తర్వాత శాస్త్రవేత్తలు కోలాహలంగా కనిపించారు. మిషన్ కంట్రోల్ సెంటర్ మొత్తం శాస్త్రవేత్తలతో నిండిపోయింది. వీరిలో మహిళా శాస్త్రవేత్తల సంఖ్య కూడా ఎక్కువగానే ఉంది. అనంతరం మీడియా సెంటర్‌లో ఇస్రో ఛైర్మన్ సోమనాథ్‌తో పాటు దేశంలోని ఇతర ఇస్రో విభాగాల డైరెక్టర్లు, శాస్త్రవేత్తలు ఉల్లాసంగా మాట్లాడారు. రాకెట్, శాటిలైట్ నమూనాలను మీడియా ముందు ప్రదర్శించారు.

# ఎన్నికలకు సిద్ధంకండి

>> నిర్వహణ, ఓటరు జాబితా తయారీ,ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, పోలింగ్ కేంద్రాలోన వసతులు ఏర్పాటు,శాంతి భద్రతల నిర్వహణ తదితరంశాలపై చర్చించారు.ఈ నెలాఖరులోగా సమస్యాత్మక ప్రాంతాల నివేదిక అందించాలన్నారు. జిల్లా సరిహద్దుల వద్ద చెక్‌పోస్టుల విషయంలో సమన్వయం చేసుకొని, సాధ్యమైనన్ని ఎక్కువ మార్గాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని ఎస్పీలకు సూచించారు.మద్యం,అనాధికారికంగా నగదు రవాణా తదితరంశాలపై తీవ్ర స్థాయిలో దృష్టిని సారించాలన్నారు.ఎన్నికల పోలింగ్ స్టేషన్లు, ఇతరంశాల్లోను దృష్టి పెట్టాలన్నారు.ఎవ్వరు ఎటువంటి విమర్శలు చేయకుండా ఎన్నికల నిర్వహణా ఏర్పాట్లుపై శ్రద్ధ పెట్టాలన్నారు.ఎన్నికలకు సంబంధించి ఏమైనా ఫిర్యాదులు వచ్చినా వాటిని సీరియస్‌గా తీసుకుని పరిశీలించి,పరిష్కరించాలన్నారు.పోలీసు సిబ్బంది కొరత ఉన్న జిల్లాల్లో అదనపు డీజీ శంఖబ్రతబాగ్చి, అదనపపు ప్రధాన ఎన్నికల అధికారులు పి.కోటేశ్వరరావు,ఎంఎస్ హరేంధిర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



శనివారం న్యూఢిల్లీలో బిజెపి జాతీయ మండలి సమావేశాలలో కేంద్రహోంమంత్రి అమిత్‌షాతో పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా

# ఆక్వా అభివృద్ధికి చర్యలు

>> -జూలై నాటికి నాలుగు హార్బర్లు ప్రారంభిస్తామన్నారు,రైతులకు పంటలకు మంచి ధర రప్పించాలన న్నదే ప్రభుత్వ సంకల్పం అన్నారు.రైతులకు ధరల విషయంలో ఎక్కడ నిరాశ జనక పరిస్థితులు ఉన్నా అధికారయంత్రాంగం కచ్చితంగా మార్కెట్లో జోక్యం చేసుకోవాలన్నారు.ధరల స్థిరీకరణ నిధి ద్వారా రైతులను ఆదుకునే చర్యలు దూకుడుగా ఉండాలన్నారు. బోర్లు కింద వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించే దిశలో చిరుధాన్యాలు(మిల్లెట్స్) సాగును ప్రోత్స హించాలన్నారు. ఇందు కోసం అవసరమైతే రాయితీలు ఇవ్వాలన్నారు.ఇటువంటి చోట్ల ప్రాసెసింగ్ ప్లాంట్లు కుడా పెట్టాలన్నారు.తద్వారా రైతులకు అండగా నిలబడతామన్నారు.33 చోట్ల సీడ్ కమ్ మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.త్వరలో 20యూనిట్లు అందుబాటులోకి వస్తాయని అధికారులు సీఎం జగన్మోహనరెడ్డికి తెలిపారు.మిగిలిన 13యూనిట్లు మరో మూడు నెలల కాలంలో పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు,వచ్చే ఖరీఫ్ తరుణానికి అనుకున్నట్లు మొత్తం మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తామన్నాంమౌలిక సదుపాయాల కల్పనలో విప్లవాత్మకచర్యలు, డ్రైస్టో రేజీ,డ్రైయింగ్ ప్లాట్‌పామ్స్,గిడ్డంగులు,రైతు భరోసా కేంద్రాలు,అనుబంధ సేద్యపు వసతులు, జగనన్న పాలవెల్లువ,ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు,ఆక్వారంగం ఫిషింగ్ హార్బర్లపైన ఆయన అధికారులనుంచి ఈ సమావేశంలో ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు లభించే విధంగా కార్య చరణ ప్రణాళికను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.

# గుంటూరు గోడు వినబడదా?

>> స్థితి అత్యంత దారుణంగా ఉందనే సమాచారం వచ్చిందన్నారు. దీనిపై వెంటనే దృష్టి సారించాలన్నారు. నీటిని శుద్ధి చేసి వ్యవస్థపై దృష్టిసారిస్తే లోపం ఏమిటనేది పూర్తిగా తెలుస్తుందన్నారు. బాధితులకు జనసేనపార్టీ తరపున అండగా నిలుస్తామన్నారు. తగిన ఆహార పదార్థాలు, మందులు, హెల్త్ డ్రింక్స్‌ను పార్టీ తరపున సరఫరా చేసే బాధ్యత తీసుకుంటామన్నారు. అలాగే ప్రభుత్వం తరపున కూడా బాధితులకు తగిన ఆర్థికసాయం అందించాలన్నారు. పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, గుంటూరుజిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, గుంటూరు నగర పార్టీ అధ్యక్షుడు నేరెళ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీ ఏడో జాబితా

>> ఏపీ సీఎం జగన్, ఏడవ జాబితాలో పర్చూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జిగా ఎండం బాలాజీని,కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా కటారి అరవిందా యాదవ్‌లను నియమించింది.ప్రకాశంజిల్లా పర్చూరు నియోజకవర్గ ఇంచార్జిగా ప్రస్తుతం ఆమంచి కృష్ణమోహన్ ఉన్నారు. ఈ ఎన్నికల్లో ఆయన చీరాలనుంచి అసెంబ్లీకి పోటీకి నింపాలని అధిష్టానం యోచిస్తోంది.ఎడం బాలాజీ గతంలోను పర్చూరు నియోజకవర్గ ఇంచార్జీగా ఎడం బాలాజీ,తాజాగాగా ఆయన సీఎం జగన్ కలిసి పర్చూరు గురించి చర్చించారు.కందుకూరు నియోజకవర్గానికి అనుకున్నట్లుగదానే అరవింద యాదవ్‌కు అవకాశం ఇచ్చారు.ఈ నియోజకవర్గం ఇంచార్జీగా మహిధర్‌రెడ్డి ఉన్నారు.

**SINGAM KUIL WHITE SATURDAY**
**DrawDate on:17/02/24**

| | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:226 | DAY - KUIL SERIES Dr No:226 |
| 1st Prize Rs.100000/- 374298 | 1st Prize Rs.100000/- 947382 |
| 2nd Prize Rs.7000/- 92627 | 2nd Prize Rs.7000/- 11897 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19786 25777 26045 27895 34459 | 00618 03712 10029 29317 72023 |
| 49392 85000 86823 93211 99815 | 79896 82393 85702 90038 95650 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0321 0788 2129 2416 3991 5060 5522 | 0037 2587 2625 2769 3349 4194 4228 |
| 5896 7622 7841 | 4480 8330 8396 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0536 3651 4253 6322 6429 8519 8615 | 1747 4741 4920 5671 5708 5855 7452 |
| 9355 9810 9821 | 7474 9280 9484 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0000 2150 3451 4780 6632 7829 8986 | 0088 1507 3452 4535 5833 6831 8526 |
| 0027 2335 3487 4795 6704 8141 9031 | 0149 1522 3563 4661 5857 6896 8689 |
| 0154 2366 3629 4958 6746 8237 9097 | 0438 1615 3651 4785 5987 7037 8885 |
| 0460 2598 3649 5051 6899 8362 9101 | 0650 1780 3732 4856 6001 7171 8915 |
| 0532 2631 3803 5056 6990 8380 9125 | 0661 1986 3823 4869 6026 7251 9056 |
| 0550 2737 3818 5151 7001 8407 9229 | 0799 2059 3861 4928 6031 7266 9404 |
| 0665 2753 3872 5177 7094 8447 9471 | 0802 2394 3912 4972 6061 7281 9544 |
| 0862 2761 3873 5194 7175 8506 9579 | 0879 2491 4015 5149 6089 7468 9570 |
| 0953 2821 3992 5208 7242 8508 9729 | 0985 2562 4025 5241 6124 7690 9920 |
| 1084 2854 4028 5347 7310 8543 9745 | 1061 2577 4027 5302 6173 7799 9967 |
| 1206 2893 4311 5648 7348 8587 | 1131 2585 4089 5474 6294 7846 |
| 1273 3025 4427 5656 7411 8621 | 1166 2609 4146 5572 6438 8233 |
| 1339 3097 4505 5678 7587 8928 | 1229 2740 4169 5700 6524 8293 |
| 1371 3150 4600 6004 7598 8938 | 1303 3057 4295 5721 6545 8312 |
| 1413 3344 4717 6547 7688 8959 | 1366 3211 4462 5771 6820 8328 |

**ROSA DEAR DIAMOND SATURDAY**
**DrawDate on:17/02/24**

| | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:226 | DAY - DEAR SERIES Dr No:226 |
| 1st Prize Rs.100000/- 884423 | 1st Prize Rs.100000/- 453537 |
| 2nd Prize Rs.7000/- 33184 | 2nd Prize Rs.7000/- 27649 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08974 11314 15627 24188 24779 | 02129 09136 16548 18945 36327 |
| 27605 45316 54010 68949 90898 | 47596 58565 74703 80224 93913 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1273 1744 3401 4800 5412 7136 7538 | 1496 2532 4145 4171 4643 5026 5431 |
| 7849 9008 9883 | 9181 9510 9553 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0084 0204 0859 2082 4676 5415 5447 | 0173 3855 3943 4198 4725 5012 6694 |
| 7676 7828 8708 | 7185 8236 8516 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0175 1834 2827 4358 5533 7874 8848 | 0189 1787 3046 4085 5957 7097 8476 |
| 0518 1876 3066 4469 5600 7921 8976 | 0302 1846 3096 4364 5989 7111 8486 |
| 0896 1881 3191 4540 5643 7960 9170 | 0456 2010 3169 4543 6094 7162 8820 |
| 0914 2004 3472 4550 5774 8033 9184 | 0458 2072 3208 4630 6346 7179 8946 |
| 1015 2057 3543 4554 5938 8373 9225 | 0630 2203 3301 4658 6371 7298 9023 |
| 1125 2086 3561 4637 6135 8404 9351 | 0637 2406 3386 4735 6389 7506 9281 |
| 1221 2231 3586 4701 6165 8434 9562 | 0861 2485 3451 4754 6398 7680 9393 |
| 1288 2259 3690 4790 6277 8470 9663 | 0987 2517 3588 4959 6504 7907 9556 |
| 1362 2386 3709 4904 6650 8620 9846 | 1298 2552 3684 5198 6562 7926 9658 |
| 1469 2445 3937 5121 6764 8652 9988 | 1435 2652 3752 5254 6649 8081 9676 |
| 1489 2489 3976 5192 7097 8721 | 1455 2654 3828 5358 6807 8293 |
| 1552 2514 4075 5230 7102 8740 | 1494 2897 3884 5377 6878 8359 |
| 1587 2537 4125 5326 7314 8743 | 1558 2909 3939 5514 7038 8421 |
| 1788 2569 4210 5417 7424 8816 | 1562 2914 3946 5663 7079 8431 |
| 1797 2792 4256 5426 7459 8818 | 1640 3039 3950 5751 7082 8435 |

**THANGAM VAIRAM SKILL SATURDAY**
**DrawDate on:17/02/24**

| | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:226 | DAY - VAIRAM SERIES Dr No:85 |
| 1st Prize Rs.100000/- 613216 | 1st Prize Rs.50000/- 574545 |
| 2nd Prize Rs.7000/- 97655 | 2nd Prize Rs.7000/- 70327 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 27814 40492 40656 44497 45047 | 12055 14103 14159 27798 31132 |
| 52407 53375 88799 89985 91256 | 51791 52704 53036 74681 93993 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1072 2124 2448 2819 3042 5428 6498 | 0835 3896 3978 4685 6203 7125 7710 |
| 7752 8263 8808 | 7795 8226 8913 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1525 2338 2798 3196 5778 6033 8613 | 0343 2195 2243 4186 4419 6318 6715 |
| 8824 9769 9791 | 6739 7093 9507 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0086 1528 2436 4100 6097 7375 8762 | 0216 1488 2799 4193 5245 7624 8989 |
| 0097 1604 2522 4159 6378 7470 8934 | 0463 1570 2852 4195 5345 7665 9048 |
| 0444 1736 2649 4164 6382 7501 9021 | 0484 1615 2991 4203 5567 7693 9058 |
| 0710 1852 2969 4436 6399 7582 9202 | 0491 1948 3084 4224 5594 7695 9495 |
| 0719 1881 2991 4605 6492 7742 9311 | 0643 2008 3165 4349 5728 7816 9515 |
| 0783 1905 3272 4697 6505 7838 9516 | 0656 2015 3353 4755 5824 7863 9694 |
| 0987 1962 3346 4806 6642 8246 9575 | 0681 2387 3534 4875 5936 8161 9731 |
| 1237 2032 3351 5022 6771 8358 9651 | 0796 2408 3610 4887 6195 8179 9860 |
| 1253 2046 3353 5064 6808 8424 9740 | 0839 2414 3805 4991 6288 8287 9894 |
| 1325 2242 3371 5092 6845 8425 9897 | 0981 2448 3807 5022 6431 8413 9950 |
| 1334 2271 3446 5339 7043 8558 | 1120 2495 3816 5041 6504 8556 |
| 1346 2327 3766 5411 7076 8598 | 1196 2528 3967 5179 6570 8586 |
| 1398 2383 3915 5432 7084 8664 | 1288 2582 3972 5181 6784 8687 |
| 1414 2393 3986 5692 7193 8718 | 1302 2698 4012 5183 6792 8833 |
| 1475 2415 4047 5978 7278 8727 | 1389 2725 4188 5224 7209 8983 |

**NALLANERAM MANI SKILL SATURDAY**
**DrawDate on:17/02/24**

| | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:226 | DAY - MANI SERIES Dr No:85 |
| 1st Prize Rs.50000/- 236194 | 1st Prize Rs.50000/- 139874 |
| 2nd Prize Rs.7000/- 62312 | 2nd Prize Rs.7000/- 71852 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04872 05425 19556 30925 46765 | 10652 12357 15515 43683 61916 |
| 52046 54387 71207 93747 98950 | 85175 86939 89022 89206 95225 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0089 1307 1500 2708 3220 4567 4795 | 0824 1932 4076 6683 6834 8123 8358 |
| 7836 9060 9881 | 8371 8461 8976 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0361 1203 1401 3975 6778 7228 7706 | 2466 5508 6067 6477 6945 8162 8201 |
| 8486 8743 9467 | 8394 8407 8865 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0093 1621 3346 5003 6210 7385 8934 | 0052 1393 2236 3485 5985 7339 9193 |
| 0208 1660 3496 5017 6486 7624 8952 | 0067 1447 2338 3644 5989 7347 9218 |
| 0405 1696 3519 5200 6600 7655 8979 | 0219 1483 2390 3859 6076 7467 9254 |
| 0526 1763 3623 5271 6673 7670 9348 | 0226 1496 2601 3905 6206 7547 9529 |
| 0686 1974 3667 5313 6725 7739 9486 | 0453 1561 2606 3974 6262 7675 9624 |
| 0713 2020 3777 5450 6806 7755 9504 | 0484 1582 2626 4486 6300 7762 9736 |
| 0848 2209 3927 5472 6852 8102 9594 | 0548 1674 2694 4543 6385 7915 9794 |
| 0892 2322 4003 5538 6867 8286 9696 | 0555 1738 2800 4667 6633 8033 9857 |
| 0926 2328 4123 5610 6889 8362 9837 | 0593 1835 2952 4878 6684 8115 9905 |
| 1037 2675 4439 5629 7089 8375 9878 | 0709 1924 3096 4909 6737 8143 9957 |
| 1277 2812 4530 5714 7101 8490 | 0977 1928 3105 5084 6836 8154 |
| 1365 2876 4542 5851 7115 8595 | 0985 2045 3283 5408 7113 8370 |
| 1387 3014 4576 6074 7136 8736 | 1066 2057 3303 5463 7124 8415 |
| 1534 3246 4719 6083 7235 8858 | 1069 2058 3354 5650 7189 8449 |
| 1618 3295 4811 6157 7372 8890 | 1218 2208 3474 5882 7304 8877 |

**KUMARAN VISHNU WAVE SATURDAY**
**DrawDate on:17/02/24**

| | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:226 | DAY - VISHNU SERIES Dr No:226 |
| 1st Prize Rs.50000/- 724202 | 1st Prize Rs.50000/- 665370 |
| 2nd Prize Rs.7000/- 69951 | 2nd Prize Rs.7000/- 83888 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19312 37573 38537 41075 41566 | 12754 18801 24941 33270 47924 |
| 43243 52190 59707 61345 72043 | 49254 50631 51163 85458 97120 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0548 0959 6207 6631 6643 6671 7219 | 2687 3558 3732 4045 5361 5471 5542 |
| 7941 8346 9378 | 5751 5950 6987 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1878 2329 2349 3772 5050 5086 5209 | 0125 0669 3724 3779 3973 5195 6007 |
| 5767 7646 9206 | 6374 9120 9838 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0148 1570 3551 5505 7127 8034 9180 | 0039 1729 3382 4709 6225 8013 9113 |
| 0250 2059 3556 5538 7149 8105 9267 | 0040 1802 3428 4957 6655 8038 9166 |
| 0259 2061 3677 5636 7150 8174 9313 | 0119 1960 3436 4965 6678 8294 9575 |
| 0436 2092 3688 5781 7231 8212 9418 | 0147 2360 3596 4992 6686 8459 9633 |
| 0464 2133 3764 5789 7373 8249 9497 | 0296 2410 3600 5315 6691 8515 9667 |
| 0496 2505 3874 5813 7589 8286 9677 | 0684 2764 3603 5435 6752 8642 9709 |
| 0843 2522 4183 5946 7677 8342 9685 | 0722 2830 3661 5487 7026 8653 9775 |
| 0875 2617 4207 6055 7733 8407 9774 | 0827 2847 3669 5509 7042 8654 9807 |
| 0894 2770 4310 6116 7789 8496 9861 | 0948 2930 3741 5895 7213 8666 9932 |
| 0911 3022 4329 6336 7797 8772 9942 | 1100 2997 3743 5896 7396 8719 9948 |
| 1020 3027 4431 6461 7811 8837 | 1401 3017 3846 5915 7594 8743 |
| 1065 3251 4633 6955 7816 8892 | 1573 3037 4456 6113 7631 8799 |
| 1296 3254 4894 6991 7838 8911 | 1630 3079 4539 6163 7911 8882 |
| 1301 3295 4980 7084 7947 8946 | 1701 3122 4604 6190 7925 8976 |
| 1538 3451 5364 7096 7969 9014 | 1718 3143 4632 6193 7968 9033 |

**SWARNALAXMI LION GOLD SATURDAY**
**DrawDate on:17/02/24**

| | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:226 | DAY - LION SERIES Dr No:85 |
| 1st Prize Rs.50000/- 742200 | 1st Prize Rs.50000/- 241978 |
| 2nd Prize Rs.7000/- 64740 | 2nd Prize Rs.7000/- 96134 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18903 29259 31540 42743 53486 | 17410 17616 28463 39287 41540 |
| 64210 75221 86196 86918 97447 | 52513 52991 63182 74631 85376 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1514 1877 2602 3941 4066 6176 6662 | 0037 0322 1363 2603 2730 3455 3715 |
| 7359 8936 9228 | 5892 8157 8504 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1151 1732 2887 4265 5458 5930 6029 | 1288 3718 4063 4193 6102 6983 7042 |
| 6153 7737 9769 | 7066 7270 9256 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0031 1886 3648 5055 6319 7395 9050 | 0099 1927 3611 5177 6439 7241 8930 |
| 0046 1919 3703 5193 6322 7488 9096 | 0206 2010 3755 5188 6450 7451 9097 |
| 0048 2063 3880 5232 6335 7493 9302 | 0247 2062 3823 5192 6492 7517 9118 |
| 0101 2167 3925 5237 6355 7747 9350 | 0309 2334 3864 5298 6516 7561 9177 |
| 0116 2305 4299 5358 6750 7943 9400 | 0484 2374 3869 5543 6535 7614 9196 |
| 0253 2503 4395 5493 6797 8122 9568 | 0532 2397 3913 5685 6545 7926 9543 |
| 0411 2705 4441 5536 6831 8128 9631 | 0670 2552 4266 5748 6645 8219 9596 |
| 0412 2846 4518 5622 7020 8160 9796 | 0686 2572 4425 5876 6650 8223 9615 |
| 0734 3151 4626 5690 7047 8240 9836 | 0733 2634 4432 5877 6737 8303 9835 |
| 0827 3190 4630 5720 7077 8251 9938 | 0970 2664 4461 5913 6828 8313 9959 |
| 0898 3217 4672 5727 7101 8316 | 0997 2866 4717 5946 6831 8345 |
| 1058 3373 4683 5807 7147 8370 | 1050 2876 4883 6156 6925 8400 |
| 1249 3434 4771 5952 7233 8729 | 1112 3309 4894 6178 7006 8499 |
| 1431 3604 4779 6002 7313 8754 | 1620 3497 5082 6188 7061 8748 |
| 1547 3625 4829 6292 7388 9006 | 1642 3603 5089 6337 7206 8772 |

# తెలంగాణ అసెంబ్లీ నిరవధిక వాయిదా

## చరిత్రలో నిలిచే ఘట్టం ఈ సమావేశాల్లో జరిగింది: మంత్రి శ్రీధర్‌బాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి17:** శనివారం సాయంత్రం అసెంబ్లీ సమావేశాలు ముగిశాయి. అసెంబ్లీ సమావేశాలను నిరవధికంగా వాయిదా వేస్తూ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ నిర్ణయం తీసుకున్నారు. ఫిబ్రవరి 8 నుంచి 17 వరకు 8 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరిగాయని స్పీకర్ తెలిపారు. ఈ ఎనిమిది రోజుల పాటు అసెంబ్లీ 45 గంటల 32 నిమిషాలు జరిగిందని చెప్పారు. ఈ సమావేశంలో రెండు(కెఆర్ఎంబీకి ప్రాజెక్టులను అప్పగింబోము,కులగణన సర్వే) తీర్మానాలు ప్రవేశపెట్టామని చెప్పారు. అలాగే మూడు(సిగరేట్ పొగాకు ఉత్పుతుల ప్రచార నిషేధం,ద్రవ్య వినిమయ బిల్లులు) బిల్లులకు సభ ఆమోదం తెలిపిందని స్పీకర్ వెల్లడించారు. 59 మంది సభ్యులు చర్చల్లో పాల్గొన్నారని స్పీకర్ చెప్పారు. జీరో అవర్‌లో 64 మంది సభ్యులు తమ ప్రాంత సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చారని పేర్కొన్నారు. ఇదే సభలో ఈనెల 10న డిప్యూటీ సిఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. కులగణన తీర్మానాన్ని సభ ఆమోదించింది. శనివారంనాడు నీటిపారుదల రంగంపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేసింది.ఈ సందర్భంగా స్వల్పకాలిక చర్చ జరిగింది. సభలో రెండు పవర్ పాయింట్ ప్రజంటేషన్లు జరిగాయి)చరిత్రలో నిలిచే ఘట్టం ఈ అసెంబ్లీ సమావేశాల్లో జరిగిందని అసెంబ్లీ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆకాంక్షించినట్లు కులగణన తీర్మానాన్ని ఆమోదించుకున్నామని వెల్లడించారు. బలహీన వర్గాలకు అన్ని విధాల న్యాయం చేసేందుకు కులగణన చేయాలని నిర్ణయించుకున్నట్లు వివరించారు. 45 గంటల 32 నిమిషాలపాటు అసెంబ్లీ జరిగినట్లు వివరించారు. మొత్తం 59 మంది సభ్యులు చర్చల్లో పాల్గొన్నారన్నారు. జీరో అవర్‌లో 64 మంది సభ్యులు తమ ప్రాంత సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చారని తెలిపారు. కాంగ్రెస్ సభ్యులు8 గంటల 43 నిమిషాల పాటు మాట్లాడారని, బిఆర్ఎస్ సభ్యులు 8 గంటల 41 నిమిషాల పాటు మాట్లాడారని, సభలో కాంగ్రెస్‌తో సమానంగా బిఆర్ఎస్‌కు సమయం ఇచ్చామని తెలిపారు. ప్రజలకు మేలు జరగాలనే ఉద్దేశం ప్రధాన ప్రతిపక్షానికి లేదని మండిపడ్డారు. ప్రాజెక్టులపై మాట్లాడకుండా బిఆర్ఎస్ నేతలు పారిపోయారని ఎద్దేవా చేశారు. సభలో బిజెపి 3 గంటల 48 నిమిషాలు, ఎంఐఎం 5 గంటల 29 నిమిషాలు, సిపిఐ 2 గంటల 55 నిమిషాల పాటు సమయాన్ని వినియోగించుకున్నాయి. బిఆర్ఎస్ వాళ్లు 56 నిమిషాల సమయాన్ని సభలో దుర్వినియోగం చేశారని ఆరోపించారు.

# రీఛార్జ్ చేస్తేనే కరెంటు సరఫరా!

## బ్యాలెన్స్ లేకుంటే కట్!

## ఇక వినియోగదారులకు ప్రీపెయిడ్ మీటర్లు

## విద్యుత్ రంగంలో కీలక సంస్కరణలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా విద్యుత్ రంగంలో కీలక పరిమాణం చోటు చేసుకుంటోంది. ఇందుకు అనుగుణంగా కేంద్రం సంస్కరణలు తీసుకొస్తోంది. ప్రధానంగా విద్యుత్ వినియోగదానికి సంబంధించి ప్రీపెయిడ్ కరెంటు మీటర్లను ఏర్పాటు చేయతలపెట్టింది. ఈ మేరకు వీటికి సంబంధించి ప్రీపెయిడ్ విద్యుత్ మీటర్ల ఏర్పాటు, వాటి నిర్వహణలో పంపిణీ సంస్థలతో పాటు, రాష్ట్రాలు అనుసరించాల్సిన మార్గదర్శకాలను తాజాగా శుక్రవారం రాత్రి కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. ఈ మార్గదర్శకాలతో కూడిన నోటిఫికేషన్‌ను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు పంపించింది. రీవ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీం (ఆర్ఎస్ఎస్) అమల్లో భాగంగా దేశ వ్యాప్తంగా 19.79 కోట్ల ప్రీపెయిడ్ కన్స్యూమర్స్ మీటర్లు, మరో 52.19 లక్షల డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు, ఇంకో 1.88 లక్షల ఫీడర్ మీటర్ల ఏర్పాటుకు ఆమోదం తెలిపినట్లు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఈ నోటిఫికేషన్‌లో వెల్లడించింది. దేశ వ్యాప్తంలో దాదాపు 9 కోట్ల మంది కరెంటు వినియోగదారులకు రివ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీం భాగంగా ప్రీపెయిడ్ కన్స్యూమర్స్ విద్యుత్ మీటర్లు అందుబాటులోకి వస్తాయని తెలిపింది. ఈ మీటర్లను అమర్చిన తదుపరి ప్రీపెయిడ్ మోడల్‌లో కరెంటును సరఫరా చేయడం వంటి సేవలు కొనసాగుతాయని స్పష్టం చేసింది. దీనిపై రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థలైన డిస్కంలు నిరంతరం పర్యవేక్షించాలని సూచించింది ప్రీపెయిడ్ మీటర్ల పనితీరు, బ్యాలెన్స్, అలరట్లు, రీచార్జ్, లోడ్ తదితర వివరాలన్నీ వినియోగదారులకు తెలియచేసేలా ప్రత్యేక మొబైల్ యాప్, వెబ్‌సైట్లను అందుబాటులోకి తీసుకురావాలని విద్యుత్ పంపిణీ సంస్థలకు దిశా నిర్దేశం చేసింది. ప్రీపెయిడ్ విద్యుత్ మీటర్లను అమర్చిన తదుపరి వినియోగదారులకు 300 రూపాయల వరకూ ఎమర్జెన్సీ క్రెడిట్‌గా అందించాలని తేల్చిచెప్పింది. ఆ మొత్తాన్ని వాడుకునే లోపుగా రీచార్జ్ చేసుకోవాల్సి ఉంటుందని వెల్లడించింది. ఒక వేళ రీచార్జ్ చేయించుకోకపోయినట్లయితే అటువంటి కనెక్షన్లకు విద్యుత్ సరఫరాను నిలిపివేయాలని స్పష్టం చేసింది. అయితే విద్యుత్ నిలుపుదల చేసేందుకు ముందు సంబంధిత కనెక్షన్‌కు చెందిన వినియోగదారునికి కనీసం మూడు సార్లు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు అలర్ట్ మెసేజ్‌లను పంపించాలని పంపిణీ సంస్థలకు సూచించింది. ఇక ప్రీపెయిడ్ మీటర్లకు బ్యాలెన్స్ 50 రూపాయలు చేరినప్పుడు ఒకసారి, బ్యాలెన్స్ పూర్తిగా అయిపోయిన వెంటనే రెండో సారి, రీచార్జి మొత్తం అయిపోయిన తదుపరి 200 రూపాయల వరకూ విద్యుత్ అనంగా వాడుకున్న సమయానికి మూడోసారి వినియోగదారునికి అలెర్ట్ మెసేజ్‌లు పంపించాలని పేర్కొంది. వినియోగదారులు వెంటనే రీచార్జ్ చేసుకున్నట్లయితే అది సొమ్ము అందిన 15 నిము షాల్లోగా ఆ మొత్తం అతని ఖాతాల్లో కనిపించేలా చూడాలని నిర్దేశించింది. ఒక వేళ రీచార్జ్ చేసుకో కుండా ఉన్న వినియోగదారులని విద్యుత్ సరఫరా నిలిపివేసిన తర్వాత వెంటనే రీ చార్జ్ చేసుకుంటే 15 నిముషాల్లోగా విద్యుత్ సరఫరా తిరిగి మొదలయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్రాలకే కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

## 'సంసద్ మహారత్న' పురస్కారం

>> స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా అత్యుత్తమ పనితీరుకుగానూ, ఈ అవార్డు విజయ సాయిరెడ్డికి దక్కింది. సంసద్ రత్న, సంసద్ మహారత్న, సంసద్ ఉత్కృష్ట మహారత్న అవార్డులను పార్లమెంట్ సభ్యులు అధిర్ రం జన్ చౌదరి, భతృహరి మహతా, సుప్రియ సులే, శ్రీకాంత్ ఏకనాథ్ షిండే, హీనా గవిట్, జయంత్ సిన్హా, తదితరులు అందుకున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 18-02-2024, ఆదివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్లపక్షం
శు.నవమి ఉ.8.16, రోహిణి ఉ.9.22
వ.మ.3.14-4.55
దు.సా.4.41-5.27, ధనిష్ట కార్తె
శుభసమయం లేదు
రాహుకాలం-సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఇంటాబయటా మీదే పై చేయిగా ఉంటుంది. పట్టువిడుపు ధోరణిని కనబరుస్తారు.

**వృషభం :** వినోద కార్యక్రమాలకు ఎక్కువ ప్రాముఖ్యతనిస్తారు. ఉన్నత విద్యావకాశాలపైన దృష్టిని సారిస్తారు.

**మిథునం :** ఏ పనిని చేపట్టినా విజయవంతంగా పూర్తి చేస్తారు. పాస్‌పోర్ట్, వీసా ప్రయత్నాలు చేస్తారు.

**కర్కాటకం :** ఆర్థిక విషయ వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. రుణాలు చేస్తారు.

**సింహం :** షేర్లు భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. వాహన కొనుగోలు.

**కన్య :** సంఘంలో మీకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకుంటారు. దీర్ఘాలోచనలు చేస్తారు.

**తుల :** అన్నింటికీ ధనమే మూలమని నిరూపించే విధంగా సంఘటనలు చోటు చేసుకుంటాయి. వస్తులాభం.

**వృశ్చికం :** క్రయవిక్రయాలలో జాగ్రత్తగా మెలుగుతారు. ఆర్థిక లావాదేవీలు అనుకూలంగా ఉంటాయి.

**ధనుస్సు :** సంస్థను విస్తృత పరచడానికి మీరు తీసుకునే చర్యలు లాభిస్తాయి. ధనలాభం.

**మకరం :** సంతాన విషయం పట్ల అధిక శ్రద్ధను కనబరుస్తారు. క్షణం తీరిక లేకుండా కాలం గడుపుతారు.

**కుంభం :** కొత్త వ్యాపారాలు ప్రారంభించడానికి చర్యలను చేపడతారు. ఇష్ట దైవదర్శనం.

**మీనం :** ఉన్నత ఉద్యోగ అవకాశాలు కలిసి వస్తాయి. మీ మంచితనమే మీకు శ్రీరామ రక్షగా పనిచేస్తుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోలా, హైదరాబాద్

18-2pg3exHMNWJQE.qxdo/p:18-2pg3exHMNWJQE.qxd 1/1/02 9:59 AM Page 1



# మరో 2 నెలల్లో మంగళగిరి రూపురేఖలు మారనున్నాయి: నారా బ్రాహ్మణి

## ఆత్మకూరులో చేనేత డైయింగ్ పరిశీలన

## స్త్రీశక్తి కేంద్రంలో మహిళలతో మాటామంతి



ఆత్మకూరులో చేనేత మగ్గాల షెడ్‌ను పరిశీలిస్తున్న నారా బ్రాహ్మణి

**అమరావతి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి శనివారం మంగళగిరి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు.. తొలుత ఆత్మకూరులోని చేనేత డైయింగ్‌షెడ్‌ను పరిశీలించారు. చేనేత డైయింగ్‌కార్మికులతో పనివిధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఎన్నో ఏళ్లుగా చేనేత డైయింగ్‌కార్మికులుగా పనిచేస్తున్నా మాకు ఎలాంటి గుర్తింపు రాలేదని కార్మికులతో వాపోయారు.. మా కష్టం ఎక్కువ. వచ్చే ఆదాయం తక్కువ అని బ్రాహ్మణికి వివరించారు. నూలుకి రంగులు అద్దే ప్రక్రియ ఎంతో కష్టంతో కూడుకున్నదని అయినా మాకు ప్రభుత్వం నుంచి ఎలాంటి గుర్తింపు సహాయం అందటం లేదని చేనేత డైయింగ్ కార్మికులు తెలిపారు. డైయింగ్ ప్రక్రియలో వాడే కెమికల్స్ వలన అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొన్నా మాకు తెలిసిన పని ఇది ఒక్కటే కాబట్టి దీన్నే నమ్ముకుని పనిచేస్తున్నా మని తెలిపారు. వర్షాకాలం పని ఎక్కువ, ఆదాయం తక్కువగా ఉంటుం దన్నారు.. అయినా ప్రభు త్వం నుంచిఎలాంటి సహాయం అందటం లేదని కార్మికులు వివ రించారు. మంగళగిరిలో కొంతమందికే 'నేతన్న హస్తం' పరిమితం అయ్యిందని ఎన్నికల ముందు అందరికీ నేస్తం అని చెప్పిన జగన్,, మాట మార్చి సొంత మగ్గం ఉంటేనే నేతన్న నేసనతం పరిమితం చేశారని అన్నారు. నేతన్నలకు నూలు సబ్సిడీ, విద్యుత్ రాయితీలు, ఇతర సంక్షేమ కార్యక్రమాలు ఎత్తేస్తారని, వర్షాకాలం మగ్గాల్లో నీరు చేరి ఉపాధి కోల్పోయిన కార్మికుల కోసం ఎలాంటి సాయం అందటం లేదని బ్రాహ్మణిముందు చేనేత కార్మికులు వాపోయారు.

# అద్దె బస్సుల కోసం ఆర్టీసి టెండర్లకు ఆహ్వానం

**విజయవాడ,ఫిబ్రవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో అద్దె బస్సుల కోసం ఆర్టీసీ టెండర్లను ఆహ్వానించింది. ఎంఎస్‌టీసీ ఈ - కామర్స్ పోర్టల్‌లో రిజిస్టర్ కావాల్సి ఉంటుందని ఆర్టీసీ అధికారులు వెల్లడించారు.541 అద్దె బస్సుల కోసం ఆర్టీసీ టెండర్లను పిలిచింది. ఆసక్తి ఉన్నవారు ఎంఎస్‌టీసీ ఈ - కామర్స్ పోర్టల్‌లో రిజిస్టర్ కావాల్సి ఉంటుంది,.ఈ నెల 21 నుంచి మార్చి6వ తేది వరకు బిడ్లు దాఖలు చేసేందుకు అవకాశం ఉంది, మార్చి 14వ తేదీ ఈ -వేలం నిర్వహిస్తారు.అద్దె బస్సులు నిర్వహించవచ్చాల్సిన రూట్లు,టెండరు నిబంధ నలు, ఇతర వివరాల కోసం తమ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని ఏపీఎస్ ఆర్టీసీ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది.టెండర్లు పిలిచిన ఏసీ స్లీపర్-2, నాన్ ఏసీ స్లీపరు -9, సూపర్ డీలక్స్-22, అల్ట్రా డీలక్స్-33, ఎక్స్‌ప్రెస్-168,అల్ట్రా పల్లె వెలుగు-74, పల్లె వెలుగు-225, మెట్రో ఎక్స్‌ప్రెస్‌లు-3,సీటీ ఆర్డినరీ-5, బస్ సర్వీసులకు ఆర్టీసీ అద్దె బస్సులు తీసుకుంటుంది.,ఆర్టీసీ ద్వారా రవాణా సేవలు విస్తృతం చేసే దిశలో అద్దెబస్సులను తీసుకుంటున్నామని అధికారులు వివరించారు.





రైల్వే ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవంలో ప్రసంగిస్తున్న డిఆర్ఎం వినీత్ సింగ్

# చీకటిలో వెలుగు నిచ్చేది విద్య

## - డిఆర్ఎం వినీత్‌సింగ్

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త** కటిక చీకటిలో ఉషాకిరణాల ఉషస్సును, వెలుతురును ఇచ్చేది విద్య మాత్రమేనని డిఆర్ఎం వినీత్‌సింగ్ పేర్కొన్నారు. స్థానిక రైల్వే ఉన్నత పాఠశాల 42వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం సాయంకాల సంధ్య సమయాన ఆహ్లాద భరిత వాతావరణంలో పాఠశాల ఓపెన్ ఎయిర్ ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. ఈ సంద ర్భంగా వక్తలు మాట్లాడుతూ.. సమాజాభివృద్ధి విద్యపాత్ర అత్యంత ప్రధానమైందని, విద్యలేని సమాజం వెలుతురు లేని చీకటితో సమానమని, కావున విద్యా వంతులు, మేధావులు విద్యను, విద్యార్థులలోని సృజనాత్మకతను, ప్రతిభా సామర్థ్యాలను గుర్తించి ప్రోత్సహించవలసిన అవసరం, ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జయశంకర్ చౌహాన్, ప్రిన్సిపాల్ మధుసూధన్ రావు పాఠశాల వార్షిక నివేదికను సభకు వివరించారు. ఈ సందర్భంగా ప్రతిభను కనబర్చిన విద్యార్థులకు డిఆర్ఎం వినీత్‌సింగ్ ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే మహిళా సంక్షేమ సంఘం డివిజనల్ ఉపాధ్యక్షురాలు అన్న పూర్ణ, సునీత, సీనియర్ డిఎంఇ మంగాచార్యులు, డిటిటిసి ప్రిన్సిపాల్ ఆర్.నాగేశ్వరరావు, ఆయా విభాగాల ఉన్నతాధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ ఉద్యోగుల చలో విజయవాడకు అనుమతి లేదు: డిసిపి శ్రీనివాస్

**విజయవాడ,ఫిబ్రవరి17,ప్రభాతవార్తప్రతినిధి:**సీపీఎస్ ఉద్యోగులు ఆదివారం నిర్వహించతలపెట్టిన చలో విజయవాడకు అనుమతులు లేవని ఆ నగర డీసీపీ శ్రీనివాస్ తెలిపారు.నగరంలో ఉన్న పరిస్థితుల దృష్ట్యా సీపీఎస్ ఉద్యోగుల కార్యక్రమానికి అనుమతులు ఇవ్వలేమన్నారు. చలో విజయవాడకు పోలీసుల నుంచి ముందస్తు అనుమతులు లేనందువల్ల ఎవరు విజయవాడ రావొద్దని సూచించారు.నగరంలో సెక్షన్ 30,144 అమల్లో ఉన్నాయని తెలిపారు. ద్యోగులు,ఉపాధ్యాయులు చలో విజయవాడలో పాల్గొన వద్దని సూచించారు.పోలీస నిబంధనలు ఉల్లంఘించి పాల్గొంటే అరెస్టులు తప్పవన్నారు. ఏపీ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానంగా ఇచ్చిన సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ పాత విధానాన్ని అమలు చేయాలని, ప్రత్యామ్నాయంగా చూపిన జీపీఎస్ విధానం తమకు వద్దని ఉద్యోగులు కోరుతున్నారు.దీనిపై వారు ఈ నెల18న చలో విజయవాడకు పిలుపునిచ్చారు.

శాంతి భద్రతల దృష్ట్యా సీపీఎస్ ఉద్యోగుల ఆందోళనకు అనుమతినివ్వలేదని పోలీసులు తెలుపుతున్నారు.ఈ క్రమంలో రాష్ట్రమంతటా వివిధ ప్రాంతాల్లో ఉద్యోగ సంఘాల నాయకులను ముందుగానే పోలీసులు గృహనిర్బంధం చేస్తున్నారు.వివిధ ప్రాంతాల్లో పలువురు సీపీఎస్ ఉద్యోగులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం,



చంద్రబాబుకు ఆహ్వానపత్రిక అందజేస్తున్న జ్యోతుల నెహ్రూ తదితరులు

# మహారుద్రాభిషేకం మహోత్సవానికి చంద్రబాబుకు ఆహ్వానం

**అమరావతి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త ప్రతినిధి:** కోటి బట్టి శివలింగాలతో జరిగే కోటి పార్థివలింగ మహారుద్రాభిషేకం మహోత్సవానికి టిడిపి అధిన జాతీయ అధ్యక్షుడు చంద్రబాబును పార్టీ సీనియర్ నేత జ్యోతుల నెహ్రూ ఆహ్వానించారు. ఈమేరకు శనివారం ఉండవల్లిలో చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాపత్రిక అందజేశారు. ఇర్రిపాకలో ఈనెల 26 నుంచి మార్చి 7వ తేదీ వరకు 11 రోజులపాటు ఈకార్యక్రమం జరగనుందని తెలిపారు.. దీని కోసం మట్టితో కోటి శివలింగాలను సిద్ధంచేస్తున్నామని నెహ్రూ తెలిపారు.

# ఆరోగ్యశ్రీ ప్యానెల్స్‌లో ప్రత్యేక నిపుణత గల వైద్యులు

## - జిల్లా ఆస్పత్రుల్లో కేన్సర్ రోగులకు డే కేర్ సెంటర్లు

**విజయవాడ,ఫిబ్రవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్(డీఎస్‌హెచ్) ముఖ్యమంత్రి జగన్ ఆదేశాలను అనుసరించి కీలక నిర్ణయం తీసుకుంది.డీఎస్‌హెచ్ ఆధ్వర్యంలో పనిచేసే నేత్రవైద్యనిపుణులు,సహాయకులతో సహా ఇతర ప్రత్యేక వైద్యనిపుణతను కలిగిన డాక్టర్లు అందరని ఆరోగ్యశ్రీ ట్రస్టు ప్యానల్ పరిధిలోకి తీసుకుని వచ్చింది. వైద్యఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ముద్దా తిరుమల కృష్ణబాబు ఉత్తర్వులను ఆ మేరకు జారీ చేసారు,ఆసుపత్రుల్లో చేరిన రోగుల చికిత్సకు సంబంధించి ట్రస్టు కార్యాలయానికి వచ్చే ప్రీ అథరైజెషన్,క్లెయిమ్‌లను పరిశీలించేందుకు వీరి సేవలను వినియెగించుకోనున్నారు.ఇందుకు ప్రత్యేకంగా ట్రస్టు ద్వారా పారితోషికం చెల్లించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.కీమోథెరపీ కోసం వచ్చే క్యాన్సర్ రోగుల కోసం ప్రత్యేకంగా "డే-కేర్" సెంటర్లను జిల్లా ఆస్పత్రుల్లో ఏర్పాటు చేస్తున్నారు.వీటిని వెంటనే ఏర్పాటు చేయాలని అన్ని జిల్లా ఆస్పత్రుల సూపరింటెండ్లను ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ జె.నివాస్ ఆదేశించారు.. నాలుగు పడకలతో పాటు ఇతర సౌకర్యాలు కల్పించాలని ఉత్తర్వులో స్పష్టం చేసారు..ఇందు కోసం ప్రతి జిల్లా ఆస్పత్రికి రూ.3లక్షలు కేటాయించినట్లు వెల్లడించారు,ఆరోగ్యశ్రీ పరిధిలో రూ.25లక్షల వరకు ప్రభుత్వం ఉచిత వైద్యసేవలు అందిస్తోంది.

# తిరుపతిని రాజధాని చేయాలి

## మాజీ ఎంపి చింతామోహన్

**గూడూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త** తిరుపతిని రాష్ట్ర రాజధాని చేయాలని రాపూరు నుండి ఏర్పేడు వరకు ప్రభుత్వ భూమి లక్ష ఎకరాలు అందుబాటులో ఉందని తిరుపతి కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపి చింతమోహన్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని గాంధీ బొమ్మ వద్ద మాజీ ఎంపి ప్రదర్శన నిర్వహించారు. గూడూరు పట్టణంలోని గాంధీ బొమ్మ వద్ద కాంగ్రెస్ పార్టీ తిరుపతి మాజీ ఎంపి చింతామోహన్ ప్రదర్శన నిర్వహించారు. తిరుపతిని రాజధాని చేయాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపి మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం తుళ్లూరులో రజధాని అని ఇప్పుడు విశాఖలో రాజధాని అని ప్రకటించాయని అన్నారు. అందరికీ ఆమోదయోగ్యమైన తిరుపతిని రాజధాని చేయాలని ఈ ప్రాంతంలో లక్ష ఎకరాలు ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని వెల్లడించారు.

# హార హార తీర్థంలో అమ్మవారి ఆలయం పునర్నిర్మాణం, శివరాత్రికి దర్శన భాగ్యం



హార హార తీర్థంలో భూమి పూజల్లో పాల్గొన్న ఎంఎల్ఏ, చైర్మన్ తదితరులు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కైలాసగిరి పర్వత పంక్తుల్లో వెలసిన దేవుళ్ళకు దేవాలయాలకు మహర్దశ కల్పిస్తున్నారు.రాజీవ్‌న గర్‌లో పురాణ ప్రసిద్ధి చెందిన ఆలయాలు శిధిలావస్థకు చేరుకున్నాయి. ఈ ఆలయాలను బాగుకు చాలా కాలంగా ఎఇఓ ధనపాల్ పునర్నిర్మాణానికి అంచనా ప్రతిపాదనలు సిద్ధం చేసారు. ఇంత కాలానికి ఈ ఆలయాలకు మంచిరోజులు వచ్చాయి.మహాశివరాత్రి నాటికి శ్రీకాళహస్తి ప్రజలకు, అలాగే రాజీవ్‌నగర్ వాసులకు స్వామి అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించనున్నట్లు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు శనివారం తెలిపారు.

**పునర్నిర్మాణానికి భూమి పూజలు:** శ్రీకాళహస్తీశ్వ రాలయానికి అనుబంధంగా ఉన్న హర హర తీర్థంలో స్వామి వారి ఆలయం నిర్మించారు. గుప్త నిధుల కోసం లింగాన్ని పెకలించారు. దాంతో మళ్ళీ పునర్నిర్మాణానికి నిర్ణ యించారు. అంతేకాక అమ్మవారికి ప్రత్యేకంగా కొత్త ఆలయ నిర్మాణాన్ని శాస్త్రోక్తంగా నిర్మించుటకు భూమి పూజలు జరిపారు.ఈ కార్యక్రమాల్లో చైర్మెన్‌తో పాటు ఆలయ ఇ ఓ ఎస్వి నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ పనస కోనలో శివరాత్రి సందర్భంగా భక్తులు విశేష సంఖ్యలో సంచరించటం ఆనవాయితి.ఈ నేపధ్యంలో ఇక్కడ కొండ చరియల్లో 'హర హారా అంటే నీళ్ళు జల జలా రాలుతాయి' దానికే ఈ కోనకు హార హార తీర్థం అని పేరు వచ్చిందని వివరించారు. పురాణ కాలం నుంచి ఇక్కడ స్వామి అమ్మవార్ల లింగాలు,ఆలయాలు ఉన్నట్లు ఆనవాలు ఉండేవన్నారు.ఈ ప్రాంతాన్ని స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దుటకు సూచించారన్నారు.దాంతో ఆలయాల పునర్నిర్మాణాన్ని చేపట్టామన్నారు.ఈ ఆలయంలో నూతన శివలింగం,నందీశ్వరుని తెప్పించుటకు ఆదేశించామన్నారు. శాస్త్ర ప్రకారం జలవాసం ఏర్పాటు చేయాలని అధికారులకు చైర్మెన్ సూచించారు.మహాశివరాత్రికి ముందే ఇక్కడ నూతనంగా నిర్మించిన అమ్మవారి ఆలయానికి కుంబాభిషేకం చేయాలని సూచించారు. ఈ ప్రాంతం రాజీవ్‌నగర్ పరిసరాల్లో వెలసిన శాటిలైట్ సిటిలో ఉన్న సుమారు పదివేల కుటుంబాలకు దర్శనీయ,ఆధ్యాత్మిక కేంద్రంగా మారిందన్నారు.గతంలో హార హార తీర్థానికి బాట సదుపాయం కూడా ఉండేది కాదన్నారు.అయితే శాసనసభ్యుని చొరవతో ఇక్కడకు ప్రస్తుతం సిమెంటు రోడ్డు నిర్మాణం కూడా పూర్తి అయ్యిందన్నారు.వచ్చేనెల జరగబోయే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో గిరి ప్రదక్షిణలో భక్తులు పనస కోనను దర్శించుకునే భాగ్యం కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులుతో పాటు ఇఓ ఎస్వి నాగేశ్వరరావు బోర్డు సభ్యులు మున్నారాయల్, బుల్లెట్ శ్యాం, రమాప్రభ, కొండూరు సునీత, లక్ష్మీ, పసల సుమతి.ఇఇ నూకారత్నం, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, ఎఇఇ వేణుగోపాల్‌రెడ్డి,పట్టణ అధ్యక్షులు పగడాల రాజు, కొండూరు నంద, నరసింహారాజు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖపట్నంలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం



క్రికెట్ అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాల కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న క్రికెట్ అసోసియేషన్ నాయకులు

**విజయవాడ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త ప్రతినిధి :** విశాఖపట్నంలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మాణానికి యోచిస్తున్నట్లు ఆంధ్రాక్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్.ఆర్.గోపీనాథ్ తెలిపారు. శనివారం విజయవాడలోని ఓహోటల్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 40వేల సీటింగ్ సామర్థ్యంతో క్రికెట్ స్టేడియం నిర్మిస్తామని తెలిపారు. వచ్చేనెలాఖరుకి మన రాష్ట్రంలో ఐపిఎల్ నిర్వహించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఇందుకోసం ఐపిఎల్ సభ్యులతో చర్చలు జరుపుతున్నట్లు ఆయన వివరించారు. మన రాష్ట్రంలో అంతర్జాతీయస్థాయిలో నాణ్యమైన క్రికెట్ క్రీడాకారులను తయారు చేసేందుకు మాజీక్రికెటర్ రవిశాస్త్రి, శేఖర్‌భరత్‌లతో ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి వారికి ఆస్ట్రేలియాలో శిక్షణ నివ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆంధ్రా ప్రిమియర్‌లీగ్ సీజన్-1,2లను దిగ్విజయంగా పూర్తిచేసామని తద్వారా ప్రతిభకల క్రీడాకారులు వెలుగులోకి వచ్చారని చెప్పారు. ఏపిఎల్-2 మ్యాచ్‌లను స్టార్‌స్పోర్ట్స్‌లో లైవ్ ఇవ్వటం వల్ల 40లక్షలమంది ఈమ్యాచ్‌లను వీక్షించారు. రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధికి చేస్తున్న కృషిని వివరించారు. అపెక్స్‌కౌన్సిల్ సభ్యులు పురుషోత్తం, ఎన్.గీత, సీఈఓ డాక్టర్ యంవి.శివారెడ్డి, గేమ్‌డెవలప్‌మెంట్ జియం కుమార్, సీనియర్ సెలక్షన్ కమిటీ చైర్మన్ ఆర్.వి.చంద్రమౌళిలు ఉన్నారు.

# వైఎస్సార్సీరెబల్ ఎమ్మెల్యే 19న విచారణకు హాజరు కావాలి

## ఇదే తుది నోటీసు: శాసనసభస్పీకరు తమ్మినేని

**విజయవాడ,ఫిబ్రవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ రెబల్స్ ఎంఎల్‌ఏలపై శాసనసభలో ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాదరాజు ఇచ్చిన అనర్హత పిటిషన్‌పై విచారణకు తుది తేదిగా ఈ నెల19ని శాసనసభ స్పీకరు నిర్ణయించారు.వారికి తాజాగా స్పీకరు నోటీసులు జారీ చేస్తూ ఇదే చివరి అవకాశమని స్పష్టం చేసారు.అంత ముందు జరిగిన విచారణల్లో ఒక్కదానికి హాజరైన రెబల్ ఎంఎల్‌ఏలు నెల నుంచి రెండు నెలలు గడువు అడిగారు.అందుకు స్పీకరు తమ్మినేని అంగీకరించకపోవడంతో రెబల్ ఎంఎల్‌ఏలు ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి విక్రమరెడ్డి, మేకపాటి చంద్రశేఖరరెడ్డి, ఉండల్లి శ్రీదేవిలు గత నెల విచారణకు హాజరై గడువుకు అడిగారు.ఈ నడుమ వారు హైకోర్టు ఆశ్రయించి స్పీకరు నోటీసులపై స్టే అడిగారు.హైకోర్టు వారి పిటిషన్‌కు స్వీకరించినా,,స్టే ఇవ్వలేదు.ఈ క్రమంలో ఈ నెల 5వరకు రెబల్ ఎంఎల్‌ఏలకు స్పీకరు అవకాశం ఇచ్చారు.ఈ నెల 8న ఒక పర్యాయం,11న ఒక పర్యాయం విచారణకు అవకాశం కల్పించారు.

## నాఫ్తాలిన్ ప్లాంట్‌లో అగ్ని ప్రమాదానికి యాజమాన్య నిర్లక్ష్యమే కారణం

**గాజువాక, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త** నాఫ్తాలిన్ ప్లాంట్‌లో అగ్ని ప్రమాదానికి యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని స్టీల్ సిఐటియు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వైటి దాస్, యు. రామస్వామిలు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం ఉదయం 9గం.కు విశాఖ స్టీల్‌ప్లాంట్ లోని కోకో ఓవెన్ విభాగంలో నాఫ్తాలిన్ ప్లాంట్‌లో అగ్నిప్రమాదం చోటు చేసుకుందని వారు అన్నారు. దీనికి ప్రధాన కారణం అత్యంత ప్రమాదకరమైన ఆయిల్ ఉన్న ప్రదేశంలో వెల్డింగ్ పని చేస్తున్న సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో ఈ ప్రమాదం సంభవించిందని వారు అన్నారు. దీనిలో యాజమాన్యం నిర్లక్ష్యం ప్రస్ఫుటంగా కనిపిస్తోందని వారు తీవ్రంగా విమర్శించారు.

# తిరుమల సమాచారం

## చక్కటి ప్రణాళిక.. సమష్టికృషి..

## రథసప్తమి వాహనసేవలు విజయవంతంపై సంతృప్తి!



**తిరుమల,ఫిబ్రవరి 17ప్రభాతవార్తప్రతినిధి:** సాధారణంగా ఏడాదిలో తొమ్మిదిరోజులు 16వాహనాలపై బ్రహ్మోత్సవాల్లో ఊరేగే వెంకన్నను దర్శించుకునేందుకు లక్షలాదిమంది భక్తులు తరలివస్తారు. ఒక్కోరోజు వచ్చిన భక్తులు స్వామిదర్శనం చేసుకోగానే తిరుగుముఖం పడుతారు. అలాంటిది అందుకు భిన్నంగా ఒకేరోజు ఏడువాహనసేవలు నిర్వహించడం, లక్షమందిపైగా భక్తులు ఒకచోట చేరితే సేవలు అందించడం మాటల్లో చెప్పడం కాదు...చేతల్లో చేసి చూపడం టిటిడి అధికారుల కృషి,సహకారం అందించిన పోలీసు,టిటిడి,విజిలెన్స్,శ్రీవారిసేవకులు, ఆలయం ఉద్యోగులు, ఆరోగ్యవిభాగం పనితీరును టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఈఓ ఏవి ధర్మారెడ్డి, తిరుపతి జిల్లా ఎస్‌పి మల్లిక గార్గ్ టిటిడి విజిలెన్స్ వివిఎస్ఓ నందకిశోర్, తిరుమల సిఐలు విజయకుమార్, సత్యనారాయణతోబాటు టిటిడి విబాగాధిపతులను అభినందించారు.రథసప్తమి పర్వదినం శుక్రవారం ఉదయం నుండి రాత్రి వరకు వరుసగా ఏడువాహనసేవలు వీక్షణకు విచ్చేసిన భక్తులకు ఏర్పాట్లు చేయడంలో టిటిడి విజయవంతమైంది. మాఢవీధుల్లో గ్యాలరీల్లో సామాన్యభక్తులు వేచివున్నా చిన్నపాటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ,పూర్తిస్థాయిలో భద్రత, నిరంతరాయంగా అన్నప్రసాదాలు, అల్పాహారం, మంచినీరు.పాలు, టీ పంపిణీ తదితర సేవలందించి భక్తుల మన్ననలు అందుకున్నారు.

## తిరుమల తరహాలో అయోధ్యలో రామయ్య దర్శనం

### - క్యూలైన్ల నిర్వహణ,సంతృప్తికర దర్శనంపై ప్రణాళికలు



**తిరుమల,ఫిబ్రవరి 17ప్రభాత వార్త ప్రతినిధి:** దేశంలోని మరో హిందువుల పుణ్యక్షేత్రం అయోధ్యలోని బాల రాముడి మందిరంలోనూ భక్తులకు సంతృప్తికర దర్శనం కల్పించేందుకు తిరుమల వెంకన్న ఆలయం తరహాలో ఏర్పాట్లుకు అయోధ్య ఆలయ నిర్వాహకులు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా తిరుమలకు వచ్చే భక్తులకు క్యూలైన్ల నిర్వహణ, సమయపాలన ప్రకారం దర్శనం కల్పించడం వంటివాటిపై శనివారం అయోధ్యలో టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, ఆలయ అధికారులు అక్కడి ఆలయ అధికారులకు కార్యాచరణ రూపొందించి సూచనలు చేశారు. రోజురోజుకూ రామజన్మభూమి అయోధ్యలో పెరుగుతున్న భక్తుల రద్దీతో బాటు క్యూలైన్ల నిర్వహణ అంశాలపై తీర్థక్షేత్రట్రస్టు ప్రతినిధులకు ఇఓ ధర్మారెడ్డి ,అధికారులు అవగాహన కల్పించారు. అయోధ్యట్రస్ట్ ఆహ్వానం మేరకు టిటిడి అధికారులు సాంకేతిక సలహాదారుడు జి,రామచంద్రారెడ్డి, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, డిప్యూటీ ఇఇలు బాబు, నాగరాజ్‌తో కలసి ఇఓ ధర్మారెడ్డి అక్కడకు వెళ్లారు. బాలరాముని ఆలయానికి విచ్చేస్తున్న భక్తులకు సంతృప్తికర దర్శనం కల్పించడం,తగిన సౌకర్యాలు తదితర వాటిపై ఏర్పాట్లు చేపట్టే విషయాలను తెలుసుకున్నారు. క్యూలైన్ల నిర్వహణకు సంబంధించి టిటిడి ఇంజనీరింగ్ అధికారులు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా బాలరాముడిని టిటిడి అధికారులు దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.

## వారాంతంలో కొండపై నామమాత్రపు రద్దీ

**తిరుమల,ఫిబ్రవరి 17 ప్రభాతవార్తప్రతినిధి:** రథసప్తమి పర్వదినం ముగిసిన మరుసటిరోజు వారాంతం శనివారం కావడంతో తిరుమలలో భక్తుల రద్దీ నామమాత్రంగా ఉంది. శని, ఆదివారాలు కలసి రావడంతో శనివారం ఉదయం 6గంటలకే తిరుమలలో భక్తులు వైకుంఠమ్‌లో 4కంపార్టుమెంట్లలో ఉన్నారు. ఉదయం 6గంటల సమయానికి సాధారణ సర్వదర్శనం డైరెక్ట్‌లైన్‌గా అమలుచేశారు. సాయంత్రానికి మోస్తరుగా భక్తులు చేరడంతో 6గంటలు సర్వదర్శనం సమయం పడుతుంది. సాయంత్రం వరకు 47వేలమంది భక్తులు మహాలఘులో దర్శనంచేసుకున్నారు.

## రేపు ఆన్‌లైన్‌లో మే నెల ఆర్జితసేవ టిక్కెట్లు

### -19న ఎలక్ట్రానిక్ డిప్, 22న వర్చువల్ ఆర్జితసేవా టిక్కెట్లు

**తిరుమల,ఫిబ్రవరి 17ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం రానున్న మేనెలకు సంబంధించి ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, ఆర్జితసేవలకు సంబంధించిన టిక్కెట్లను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. మే నెల ఆర్జిత సేవాటిక్కెట్లు ఎలక్ట్రానిక్ డిప్‌లో ఈనెల 19వతేదీ సోమవారం ఉదయం 10గంటలకు విడుదల చేస్తుండగా 21వతేదీ వరకు బుక్‌చేసుకునే సదుపాయం ఉంది. ఇక ఆర్జితసేవా కల్యాణం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకరణ సేవల టిక్కెట్లు వర్చువల్ కోటా తిరుమల తిరుపతి దేవస్థానం ఈనెల 22వతేదీ ఉదయం 10 గంటలకు విడుదల చేస్తోంది. ఇక ఆర్జిత సేవల టిక్కెట్లు ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో, కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పించారు. అంగప్రదక్షణ టోకెన్లను 23వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది. రోజువారీగా (శుక్రవారం తప్ప)750 టోకెన్లను ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తున్న విషయం విదితమే. 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు కోటా 24వతేదీ ఉదయం 10గంటలకు, వసతి కల్పన అదేరోజు విడుదల చేస్తారు. ఇదిలా ఉండగా శ్రీవాణి టిక్కెట్లు ఆన్‌లైన్‌లో 23వతేదీ ఉదయం 11గంటలకు విడుదల చేస్తారు. వృద్ధులు దివ్యాంగులకు సంబంధించిన దర్శనాల కోటాను 23వతేదీ 3గంటలకు విడుదల చేస్తోంది.

# తిరుపతి జూలో మృతి చెందిన రాజస్థాన్ వాసి వృత్తిరీత్యా లారీ డ్రైవర్

## - బంధువులకు మృతదేహం అప్పగింత

**తిరుపతి, ఫిబ్రవరి 17ప్రభాత వార్తప్రతినిధి:** తిరుపతి ఎస్వీ జూపార్కులో 15వ తేదీ గురు వారం మధ్యాహ్నం సింహాల ఎన్‌క్లోజర్‌లోకి దూకి సింహం బారిన ప్రాణాలు కోల్పోయిన ప్రహ్లాద్‌గుల్జార్(39)మరణంవెనుక ట్విస్ట్ నెలకొంది. తిరుపతికి వచ్చిన అతను ఎస్వీజూపార్కును సందర్శించడం, ఒక్కసారిగా సింహాల ఎన్‌క్లోజర్‌లోకి దూకి సింహంనోటికి కరచుకుని బలైన విషాద ఘటన విదితమే. ఇతనికి పెళ్లయి భార్య ఉంది. వృత్తిరీత్యా డ్రైవర్. రెండునెలల క్రిందట రాజస్థాన్‌లోని ఆళ్వార్‌జిల్లా తురానా గ్రామానికి చెందిన ఇతను భారీ లారీని తీసుకుని హైదరాబాద్, చెన్నై వెళుతున్నట్లు ఇంట్లో తెలిపాడని మృతుని సోదరుడు మదన్‌లాల్ గుర్జార్,అతని సంబంధీకరులు ఒరిస్సా రాష్ట్రంలోని బొడి గుమ్మలో ఉంటున్న రాజురావత్ తిరుపతికి శనివారం ఉదయం చేరుకున్నారు. ఇక్కడ తిరుపతి రూరల్ పోలీసుల సమక్షంలో ఎస్వీవైద్యకళాశాల మార్చురీలో పోస్టుమార్టమ్ నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని రాజస్థాన్‌కు తీసుకెళ్ళారు. కాగా లారీడ్రైవర్‌గా ఉంటున్న ఇతను లారీని ఎక్కడ వుంచాడనేది, అతని చేతిలో ఓ సంచి కనబడకపోవడంతో ట్విస్ట్ నెలకొంది. కుటుంబంలో సవ్యంగానే ఉంటాడని, లారీ డ్రైవర్ కావడంతో బయటకు వస్తే నెలరోజుల వరకు తిరిగి రాదని కుటుంబసభ్యులు తెలిపారు. ఇప్పుడిలా జరగడంతో కన్నీటిపర్యంతమయ్యారు.

మేడిగడ్డ లక్ష్మీబ్యారేజి పేకమేడలా కుంగిపోయి తెలంగాణను ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేసే ఐరావతంగామారింది.ఇక మల్లన్న సాగర్ కథంపై భూకంప జలఖడ్గం వేలాడుతోందని ఎన్‌జిఆర్‌ఐ అధ్యయనాన్ని కాగ్ వెల్లడించింది. కొమరవెల్లి మల్లన్నసాగర్ 50టిఎంసిల నీటి నిల్వసామర్థ్యంతో నిర్మించినఅతి పెద్ద రిజర్వాయరు.రూ.6126.80కోట్లతో మల్లన్నసాగర్ నిర్మించారు. ఇంతపెద్ద భారీ నీటిసామర్థ్యం కలిగిన జలాశయం ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వం కనీసం అక్కడ భూమిభౌతికస్థితి గురించి అధ్యయనం చేయకుండా దున్నపోతు ఈనిందంటే దొడ్లోకట్టేయ్ అనే చందంగా వ్యవ హరించింది. రిజర్వాయర్ నిర్మించిన ప్రదేశంలో డీప్‌సీటెడ్ వెర్టికలల్ ఫాల్ట్‌ఉందని నేషనల్ జియోఫిజికల్ రిసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఎన్‌జిఆర్‌ఐ) ప్రాథమిక అధ్యయనంలో వెల్లడించింది. మల్లన్నసాగర్ జలాశయం 17,600ఎకరాలలో రూ. 7400 కోట్లతో నిర్మించారు. 10.5కిలోమీటర్ల పొడవైన గుట్టలను ఇరువైపుల కలుపుతూ22.6కి.మినిడివితోకట్టతో ఈజలాశయం నిర్మించారు.కట్టనిర్మాణం ఫ్లస్ 557 మీటర్ల ఎత్తులో ఉంటుంది.పది టిఎంసిలకు ఒక అంతస్తు చొప్పున ఐదు అంచెలుగాదీనిని నిర్మించారు.బండ్‌లెవల్ 562 మి. ఉంది.జలాశయం పరివాహక ప్రాంతం 75చ. కిలోమీటర్లు వుంటుంది.ఈ జలాశయంలో ఎనిమిది గ్రామాలు ముంపునకుగురైనాయి. జలాశయం ప్రోటోకాల్ పరీక్షలు నిర్మాణనాణ్యత,ఇనుపపిల్లర్లు,మెటల్‌ప్లిల్లరునరాతికట్టడాలు మొదలైన అంశాలను ఐఐటి హైదరాబాద్,ఓయు ప్రొఫెసర్ల ఎక్స్‌పర్ట్‌కమిటీ విశ్రాంత ఇంజనీర్ అధికారులతో అధ్యయనం చేసి ధృవీకరించారు. ఆ చుట్టుపక్కల ప్రాంతంలో భూకంపం ప్రమాదం పొంచిఉంది.దినదినగండం నూరేళ్ల ఆయుష్షులా మల్లన్నసాగర్ పరివాహక ప్రాంతం మారిందని అభద్రత ఏర్పడుతోన్నది. మల్లన్నసాగర్‌రిజర్వాయర్‌లో రూ.44.22కోట్లతో ఫీడర్ చానల్ తవ్వేపని చేపట్టారు.2021లో నీరుసాగర్‌లో నింపడంతో ఫీడర్‌చానల్ మునిగింది.రూ. 63.05 కోట్లు నీటిపాలైనాయి.సుందిళ్ల డిజైన్లలో లోపాలు తెలంగాణసమాజానికిశాపాలుగా మారాయి.

# రాజకీయ ఆటల్లో 'మేడిగడ్డ మేడిపండు'

**భాగ్యనగర్ భాస్కర్ కుమార్**

'ఎండమావి నీళ్ల తాగి గుండె మంటలార్చుకోకు ఆశపెంచుకోకు నేస్తం అది నిరాశ స్వాగత హస్తం" వేటూరి అన్నట్లు నీళ్లు, నిధులు,నియామకాల కోసం పోరాడి సాధించిన స్వరాష్ట్రంలోనే అరవై ఏళ్ల వలస పాలనకంటే పదేళ్ల తెలంగాణీయుల పాలనలో ఎక్కుగా తెలంగాణ దగాపడ్డది. తెలంగాణ ప్రజలు భారత రాష్ట్ర సమితి పాలకుల దొరతనం సహించక చిత్తుచిత్తుగా ఓడించి కాంగ్రెస్ పాలన తెచ్చుకున్నారు.73రోజుల కాంగ్రెస్ పాలకులు ప్రజాభవన్ కంచెలు బద్దలుకొట్టారు,లాల్‌బహదూర్ స్టేడియంలోనే బహిరంగానే నియామకపత్రాలు పంపిణీచేస్తూ జనరంజక పాలన అందించే ప్రయత్నం చేస్తున్నారు. భారత రాష్ట్ర సమితి పాలకులనుదోషులుగా ప్రజలముందు నిలబెట్టాలనే తాపత్రయంతో కాంగ్రెస్‌ప్రభుత్వం కాళేశ్వరం మేడిగడ్డ వైఫల్యంను గల్లీనుంచి అసెంబ్లీవరకు ఎత్తిచూపుతూ కవ్వించడం మొదలు పెట్టింది. దీనికి ప్రతిగా కృష్ణాయాజమాన్యం బోర్డుకు కృష్ణానదిపై ప్రాజెక్టులు అప్పగిస్తున్నారని బిఆర్‌ఎస్ ఎదురుదాడితో ప్రజాక్షేత్రంలోకి వచ్చింది.అసెంబ్లీ నుంచి మేడిగడ్డకు ప్రభుత్వం ఉభయసభ సభ్యులను తీసుకెళ్ళి అక్కడి లోపాలను కళ్లకు కట్టినట్లు నిపుణులతో విజిలెన్స్ అధికారులతో వివరించింది. సిబిఐకి మేడిగడ్డ కుంగుబాటు విచారణ అధికారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పర్యటనకు బిజెపి దూరంగా ఉంది. మరోవైపు గోదావరి ఒడ్డున అధికారపార్టీ హడావిడి చేస్తుంటే కృష్ణానది ఒడ్డున బిఆర్‌ఎస్ అదే రోజు నల్లగొండలో బహిరంగసభ నిర్వహించి కెఆర్‌ఎంబికి కృష్ణానదిని అప్పగించేందుకు చేతగాని ప్రభుత్వం ఒప్పుకొందని బిఆర్‌ఎస్ నాయకుడు కెసిఆర్ ఆరోపణలతో మండిపడ్డారు. మేడిగడ్డ మరమ్మతు చేయడం చేతకాకపోతే నాకు ముఖ్యమంత్రిగా అవకాశం ఇవ్వండి నేనూ నెలరోజుల్లో బాగుచేస్తా అంటూ హరీష్‌రావ్ ముఖ్యమంత్రి సీటుపై మూడోగొంతు విప్పారు. లేదు లేదు నేనేపదేళ్లు సిఎం అంటూ రేవంత్‌రెడ్డి ఖరాఖండిగా తేల్చి చెప్పారు. నేనేపదేళ్ల సిఎం అంటూ రేవంత్, నాకోసారి ముఖ్యమంత్రి అవకాశం ఇచ్చేయ్ అంటూ హరీష్‌రావు గొంతు విప్పడంతో ఇరుపార్టీల్లో ముఖ్యమంత్రి పదవిపైకన్నేసిన నాయక గణంకు మింగుడుపడటంలేదు. నియామకాలు,నీళ్ల సెంటిమెంట్ వాడుకొని రాజకీయాలు చేయాలనే యావతోనే ఈ రెండుప్రధాన పార్టీలు ఒకరిపై ఒకరు కత్తులు నూరుకుంటున్నారు. కానీ మేడిగడ్డ వైఫల్యాలను సరిచేయాలని చిత్తశుద్ధిచూపడం లేదు. ఖచ్చితంగా121 రోజుల్లో నైరుతి రుతుపవనాలు తెలంగాణను స్పృశించనున్నాయి. మరోవైపు లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైతే పాలనలో చైతన్యంనశిస్తుంది. మేడిగడ్డ మరమ్మతు చేయడానికి పాలకులు చొరవ చూపడంలేదు. కాళేశ్వరంపై ఆధారపడిన ప్రాంత ప్రజలకు ఇది పెనుశాపంగా మారనున్నది.



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి తెలంగాణ ఉద్యమనేత కెసిఆర్ ఉద్యమం సమయంలో రామగుండం నుంచి మంచిర్యాలకు వెళ్తూ గోదావరినది బ్రిడ్జిదాటుతూ నీళ్లకోసం వెతికివెతికి ఎక్కడో వున్న నీటి గుంటలో రూపాయి నాణం వేసేవాడినని తన గత అనుభవం ఎప్పుడు చెపుతూ ఉంటారు. ఆయన ముఖ్యమంత్రి అయ్యాక అందులో రూ.1,47,427.41 కోట్లు కుమ్మరించి గోదావరి మాతకు తన భక్తిశ్రద్ధలు ప్రదర్శించాలనుకొన్నాడో ఏమో సంవత్సరానికి 160 టిఎంసి నీటిని గ్రావిటీ ద్వారా 16లక్షల ఎకరాలకు నీళ్లు అందించే తుమ్మడిహట్టి ప్రాజెక్టు పాతరవేశాడు. పేకమేడల కూలిపోయే మేడిగడ్డను కట్టి కాళేశ్వరమనే లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును తెలంగాణ ప్రజల గుండెలపై భారంగా మోపారు. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ నుంచి నాలుగు సంవత్సరాలు మొత్తంగా 168 టిఎంసిలు ఎత్తి పోసి మహాఅద్భుతం కట్టానని గొప్పలకు పోయి తెలంగాణ ప్రజలను అప్పులలో ముంచారు. వచ్చే 12ఏళ్లలో నిర్వహణ వ్యయంతో కలిపి రూ.2.66లక్షల కోట్ల రుణభారం తెలంగాణ ప్రజల భరించాల్సి వుంటుంది. రాష్ట్ర ఆర్థికరంగానికికాళేశ్వరం తెల్లఏనుగువలే పెనుభారంగా మారే అవకాశం వుంది. గురువారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన కాగ్ నివేదిక కూడా స్పష్టంచేసింది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంపై పెట్టిన ప్రతిరూపాయి పెట్టుబడికి 0.52పైసలవంతు లాభంకూడా లేదని ఇది నిరర్థక ఖర్చుగా కాగ్ తేల్చింది. ఎకరం ఆయకట్టుకు సంవత్సరం నీటిని సరఫరా చేసేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు కార్పొరేషన్ రూ.46,364 ఖర్చుచేయాల్సి వుంటుందని కాగ్ కడిగేసింది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకం అన్ని పంపులు నడపాలంటే విద్యుత్‌అందించడం ప్రభుత్వంకు సవాల్‌గానే మారే అవకాశం వుండేది. తెలంగాణలో రోజువారి విద్యుత్ వినియోగం 196.06 మిలియన్ యూనిట్లు కాగా అన్ని పంపులు నడిస్తే 203.02 మిలియన్ యూనిట్లు కరెంటు కాలుతుంది.కాళేశ్వరం లక్ష్మీబ్యారేజి క్యాన్సర్ సోకిన రోగివలే నానాటికి శిథిలమై కృషించిపోతున్నది. ఎల్ అండ్‌టి సంస్థ నుంచిసబ్ కాంట్రాక్టు పొందిన సంస్థలుచేసిన నిర్వాకంతో మేడిగడ్డ బ్యారేజికే కాదు యావత్ తెలంగాణ జనం గుండెలకే పగుళ్లు వచ్చాయి. మేడిగడ్డ వద్ద అక్టోబర్ 21న ఏడవబ్లాక్ పియర్ నెంబర్19 వద్ద వచ్చిన పగుళ్లతో ప్రేలుడు శబ్ధంతో లక్ష్మీబ్యారేజి కుంగిపోయింది. నీటిపారుదలశాఖ అధికారులు అప్రమత్తమై అందులో నిల్వఉంచిన నీటిని కింద వదలి బ్యారేజిని ఖాళీ చేసినా ఏడవ బ్లాక్ నుంచి క్రమంగా పగుళ్లు పక్కనున్న ఆరు ఎనిమిది బ్లాక్‌లకు విస్తరిస్తున్నాయి. 22పియర్ నిట్టనిలువుగా చీలిపోయి అందులోంచి స్టీల్‌రాడ్ బయటకు వేలాడుతున్నాయి. మేడిగడ్డ బ్యారేజి వద్ద ఎటుచూసినా నిర్లక్ష్యం కళ్లకు కట్టినట్లు కనిపిస్తుంది. ఏదో ఒక పెద్ద భూకంపం సంభవించి సిస్మోగ్రాఫ్ తరంగాలు అతి తీవ్రంగా వ్యాప్తి చెంది రిక్టర్‌స్కేల్‌పై ఎనిమిదికి మించడంతో ఈ విధ్వసం సృష్టించబడిందా?లేక ఏదైనా శత్రు దేశం చిన్న జలాంతార్గమితో బద్దలు కొట్టడంవల్ల ఈ రీతిలో విధ్వంసం జరిగిందా అనే భావన అక్కడ చెల్లాచెదురుగా పడి వున్న సిమెంట్ దిమ్మెలు చూస్తే అనిపించక మానదు.రాజకీయ దురుద్దేశ్యంతో తుమ్మిడిహట్టి నుంచి ప్రాణహిత-చేవెళ్ళ ప్రాజెక్టు స్థలమార్పిడి చేసి రికార్డులను సృష్టించడానికి గత పాలకులు పాకులాడినారు కానీ ముందు ముందు జరగబోయే అనర్థం గుర్తించలేదు. మేడిగడ్డ వద్ద ఇప్పటికి 6బ్లాక్ సెకాంట్‌పైల్ పియర్స్ చీల్చుకొంటు నీళ్లు ఉబికి వస్తున్నాయి. గోదావరి నీటి ప్రవాహనం నిలిపెపెట్టేందుకు సెకాంట్‌పైల్ విధానంలో మేడిగడ్డ ప్రాజెక్టును నిర్మించారు. సెకాంట్‌పైల్ వాడిన స్టీల్‌బార్‌లు, బీమ్‌లు మేడిగడ్డ బ్యారేజిలోని పియర్స్‌యాంకర్ల అదనపు పార్శ్వలకు మద్దతు అందించడంలో పూర్తిగా విఫలమైనాయి.దీనితో ఏదైతే గోదావరి నీటి ప్రవాహాన్ని నియంత్రించాల్సిన నిర్మాణాలున్నాయో వాటి నుంచి నీరు ఉబికివస్తున్నది. మేడిగడ్డ రిజర్వాయర్‌లో నీటినిల్వలేని ప్రస్తుత పరిస్థితిలోనే నీరు పియర్స్‌నుంచి ఉబికి వస్తుంటే అందులో0.5 టిఎంసి నీటిని నిలిపి వుంచితే ఈపాటికి మేడిగడ్డ పేకమేడలా కూలిపోయి వుండేదేమో. జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటి అధికారులు కాళేశ్వరం లిఫ్ట్‌ఇరిగేషన్ అధికారులను అప్రమత్తంచేసి మొత్తం నీటిని ఖాళీ చేయించడంవల్ల డ్యామ్ స్ట్రక్చర్ దెబ్బతినకుండా ఇప్పటికి నిలబడింది.ఇప్పటివరకు మేజర్ క్రాక్ 20పియర్‌లో మాత్రమే ఉందని విజిలెన్స్ అధికారులు గుర్తించినారు.అయితే అక్కడ క్షేత్రస్థాయిలో చూస్తే 22పియర్ నిట్టనిలువగా బీటవారి పగుళ్లతో రెండుగా చీలిపోయింది. 11 పియర్ నుంచి 22 పియర్ వరకు స్టీల్‌రాడ్ తేలి నెర్రెలు వారి ఏడో బ్లాక్‌పూర్తిగా శిథిలమైంది.ఎల్‌అండ్ టిసంస్థ ఏడు,ఆరు, ఎనిమిది బ్లాక్‌లు సబ్ కాంట్రాక్టర్ నిర్మించారని విజిలెన్స్‌ప్రాథమిక నివేదిక పేర్కొంది.కాళేశ్వరం ఎత్తి పోతల పథకంలో డిజైన్‌లో లోపాలు వల్ల2019లో వరదనీరు రాగానే గేట్లుఎత్తి దిగువకు వదిలి వేయగానే అన్ని బ్యారేజిలలోని ఆర్‌సిసి వియరింగ్ కోట్,సిసి కర్టెన్ వాల్స్, బ్యారేజిలో ఉన్న దిగువన ఉన్న సిసి బ్లాకులు కొట్టుకు పోవడం వల్ల రూ.180.39 కోట్లు నష్టం వాటిల్లింది. లాంచింగ్ అప్రాన్ సిసిబ్లాక్‌లు డిజైన్‌లో లోపం వల్ల నీటి ప్రవాహ వేగానికి తట్టుకోలేక దెబ్బతిన్నాయి. డిజైన్ ప్రకారం పనులు చేశామని దీనికి తాము కారణం కాదని తరువాత పనులకు రూ.476.03 కోట్లతో పనులుప్రతిపాదించారు. మేడిగడ్డ నదిగర్భంలో ఉన్నది కనుక అది పేక మేడలా కులినా నీరు నది నుంచి సముద్రంలోకి వెళ్ళి కలుస్తుంది. అదే జనవాసాల్లో ఉన్న మల్లన్నసాగర్ నిర్మాణాలలో నాణ్యత లోపిస్తే.? ●

పంజాబ్, ఢిల్లీ

# 'దండు' యాత్ర..

**ఎ.వి.వి ప్రసాద్**

రైతు దండు మళ్లీ కదిలింది. పంజాబ్, హర్యానా సరిహద్దులతోపాటు ఢిల్లీలోని పలు ప్రాంతాలు కూడా రైతు ఆందోళనలు, పోలీసులు తీసుకొన్న అణచివేత చర్యలతో అట్టుడికాయి. రెండు సంవత్సరాల క్రితం ఎటువంటి ఉద్రిక్తత ఏర్పడిందో, అంతకు మించిన సంక్షోభ వాతావరణం మళ్లీ తొంగిచూసింది. గత మంగళవారం రైతుల 'ఛలో ఢిల్లీ' ఆందోళన మొదలైనప్పటి నుంచి కేంద్రంలోని పాలకులకు, ఢిల్లీ పాలకులకు కంటిపైకి కునుకు రాకుండాపోయింది. మంగళ, బుధ, గురువారాలు మూడు రోజులు రోడ్‌రోకోలు, రైల్ రోకోలు, శుక్రవారం (16,ఫిబ్రవరి) గ్రామీణ భారత్ బంద్‌తో ప్రజాజీవనం కూడా చాలావరకు స్తంభించింది. సరిహద్దులోని శంభు, ఖనౌరీల వద్ద వేలమంది రైతులు ఒకవంక, పోలీసులు మరోవంక మోహరించడంతో దేశ సరిహద్దుల్లోని యుద్ధ వాతావరణం కనిపించింది. ఎక్కడికక్కడ ఏర్పాటు చేసిన బారికేడ్లు, సాయుధ పోలీసులు, వారిని లెక్క చేయకుండా ముందుకు సాగడానికి ప్రయత్నించిన రైతు దండుతో తీవ్రమైన ఉద్రిక్త పరిస్థితులేర్పడ్డాయి. దేశంలోని అందరి దృష్టి కూడా ఈ ఆందోళన పైనే కేంద్రీకృతమయింది. గురువారం కేంద్ర ప్రభుత్వం కొందరు మంత్రులను చండీగఢ్‌కు పంపించి రైతు నేతలతో చర్చలు జరిపే ప్రయత్నం చేసింది కానీ, రైతు సంఘాలు తమ డిమాండ్లపైనే పట్టుపట్టడంతో మళ్లీ అదే ప్రతిష్టంభన ఏర్పడింది. మంత్రులు అర్జున్ ముండా, పీయూష్ గోయల్, నిత్యానంద్‌రాయ్, పంజాబ్ సిఎం భగవంత్‌మాన్, రైతు సంఘాల నేతలు జగ్జిత్‌సింగ్ దల్లేవాల్, శర్వాన్‌సింగ్, పంధెర్‌లతో సుదీర్ఘంగానే చర్చించారు కానీ, అవి కొలిక్కి రాలేదు. భారతీయ కిసాన్ యూనియన్, మరికొన్ని సంఘాలు కలిసి జరిపిన రైల్‌రోకో ఆందోళన చాలా అలజడి సృష్టించింది. ఆ సమయంలోనే చర్చలు కూడా సాగాయి. విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్న సమయంలో ఈ రకమైన అవాంఛనీయ పరిస్థితులేర్పడడం అందరిలోను మరింత ఆందోళనను పెంచింది. ఈ దశలో రాజకీయ పార్టీల జోక్యం మరింత పెరగడంతో రైతుల ఆందోళన మరింత ఉద్రిక్త పరిస్థితులను సృష్టించగలదనే అనిపించింది. హర్యానాలోని ఏడు జిల్లాల్లో మొబైల్ ఇంటర్నెట్ సేవలు, బల్క్ ఎంఎంఎస్ పోస్టులపై కూడా నిషేధం విధించారు. పంజాబ్‌లోని కొన్ని ప్రాంతాలలో కూడా ఇంటర్నెట్ సేవలను ప్రభుత్వం నిలిపివేసింది. 17రైతు సంఘాలకు చెందిన కార్యకర్తలు వేల సంఖ్యలో పాల్గొనడంతో ఈ దఫా ఆందోళన మరింత అలజడిని సృష్టించిందనే చెప్పాలి. ఒకవంక లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తుండగా, ఈ ఆందోళన ఇప్పుడు మళ్లీ ఎందుకు మొదలైంది, దీనికి కారణం ఎవరు అనేది పరిశీలించవలసి ఉంది. స్వామినాథన్ ఫార్ములా ప్రకారం పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలనీ, దానికి చట్టబద్ధత కల్పించాలన్నది రైతుల ప్రధానమైన డిమాండ్.ఈ డిమాండ్‌తో పంజాబ్, హర్యానా రైతు లేగాక ఇతర రాష్ట్రాల రైతులు కూడా గతంలో పలుమార్లు ఆందోళనలు జరిపారు. అప్పట్లో కేంద్రం ఇచ్చిన హామీలతో వారు వెనక్కి తగ్గే వారు. కానీ ఈ ప్రధాన డిమాండ్ మాత్రం నెరవేరకపోవడంతో వారు మళ్లీ ఆందోళనలకు దిగారు. దీనికి మరో నేపథ్యం కూడా ఉంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తన 'న్యాయ్ జోడో యాత్ర'లో భాగంగా గతవారం చత్తీస్‌గఢ్ లోని అంబికా పూర్‌లో పర్యటిస్తూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వ్యవసాయ ఉత్పత్తులకు ప్రకటించే కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)ను చట్టబద్ధం చేస్తాం' అంటూ ప్రకటించడంతో తేనెతుట్టె మరోసారి కదిలింది. స్వామినాథన్ కమిషన్ సూత్రం ప్రకారం తమ విధానం ఉంటుందని రాహుల్, ఖర్గేలు ఇద్దరూ ప్రకటిం చిన కొద్ది గంటలలోనే కొన్ని రైతు సంఘాలు తమ ఆందోళన కార్యాచరణను ప్రకటించాయి. లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ చేసినా ప్రకటనకు దేశవ్యాప్తంగా పెద్ద స్పందన ఏదీరాక పోయినా, పంజాబ్, హర్యానా రైతులను మాత్రం ఎక్కువగా కదిలించింది. నిజానికి దక్షిణాది రాష్ట్రాలు, కొన్ని ఉత్తరాది రాష్ట్రాలలో కూడా రైతు సంక్షేమం కోసం చాలారకాల పథకాలే అమలు జరుగుతున్నాయి. దాదాపు 90శాతం రైతులకు వాటి వల్ల తగినంత లబ్ధి చేకూరుతోంది కూడా. రైతు భరోసా కోసం ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల లో వేలకోట్లు ఖర్చు చేస్తున్నారు. పంట సాయం అందిస్తున్నారు. కేంద్రం కూడా ఎన్నో విధాలుగా రైతులను ఆదుకొంటోంది. గతంలో కంటె రైతు సంక్షేమానికి ఎన్నో చర్యలు దోహదపడుతున్నాయి. అయితే కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కేంద్రం కల్పించవలసి ఉండడంతో రైతులు తరచుగా ఢిల్లీపై దండెత్తుతున్నారు. ఆ డిమాండ్‌కు చట్టబద్ధత కల్పిస్తే ఖజానా ఖాళీ అవుతుందని కేంద్రం భావిస్తోంది. రైతు రుణాల మాఫీ, సమగ్ర పంటల బీమా, ఉచిత విద్యుత్ సరఫరా, పనిముట్లు, ఎరువుల సబ్సిడీ, ఇంకా ఎన్నో రకాల రాయితీలు ప్రస్తుతం రైతులకు లభిస్తున్నాయి. కానీ కనీస మద్దతు ధర విషయంలోనే తగిన న్యాయం జరగకపోవడంతో అది మళ్లీ మళ్లీ రైతు ఆందోళనలకు కారణమవు తోంది. ఈ ఆయుధాన్ని కాంగ్రెస్ తనకు అను కూలంగా వాడుకోవాలని ప్రయత్నించడంతో రైతు ఆందోళనలు రాజకీయం రంగును కూడా పులుముకొంటున్నాయి. రాష్ట్రాల జాబితాలో ఉన్న వ్యవసాయాన్ని కేంద్రం ఉమ్మడి జాబితాలో చేర్చితే కొంతవరకు మెరుగైన ఫలితాలు కనిపించవచ్చు. ఏదిఏమైనా రైతుల డిమాండ్‌ను కేంద్రం సానుభూతితో పరిశీలించి సానుకూల పరిష్కారాన్ని కనుగొనవలసి ఉంది. ఎన్నికలు వస్తున్నవేళ ఈ ఆందోళనలు ముదిరితే అవి ప్రతికూల ఫలితాలనిస్తాయనడంలో సందేహం లేదు. అందువల్ల ఈ సమస్యను పరిష్కరించ డానికి కేంద్రం అధిక ప్రాధాన్యత నివ్వవలసి ఉంది. ●



రైతుల ఆందోళన

రష్యా

# అస్తమించిన రష్యా విపక్ష వాణి

**గన్ని మోహన్**

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌కు ఎదురేలేదని భావిస్తున్న తరుణంలో తనను నిలువునావణికించిన ప్రతిపక్ష నేత దూకుడుకు పుతిన్‌సైతం నిలువెల్లా కంపించిపోయాడంటేఅతని సత్తా పటుత్వం మాటల్లో చెప్పలేనిది. అలాంటి వ్యక్తి బయటతిరిగితే ఎప్పటికైనాతనకు పదవీ గండం, రాజకీయ భవిష్యత్తుకు ముప్పు ఉంటుందనే భావించిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ అప్పటినుంచి ఏదో ఒకరకంగా ప్రతిపక్షం గొంతు నొక్కివేసేందుకే ప్రయత్నిస్తున్నాడు. ఓపక్క హక్కులసంఘాలు, మానవహక్కుల పరిరక్షణ సంస్థలు, అభ్యుదయవాదులు ఈ ప్రతిపక్ష నేతను జైలులోపెట్టడంపై భారీఎత్తున ధ్వజమెత్తినప్పటికీ పుతిన్ అణువంతు కూడా చలించలేదు.ప్రధాన ప్రతిపక్ష నేతగా రష్యాలోనేకాకుండా దేశవిదేశాల్లో పేరుప్రఖ్యాతులు సంపాదించిన అలెక్సీనవాల్నిపై నమోదుచేసిన లెక్కలేనన్ని కేసులు, సుదీర్ఘకాలం జైలుజీవితం వల్ల చివరకు ప్రతిపక్షనేత అత్యంతకఠినమైన జైలులోనే కన్ను మూసారు.రష్యాచరిత్రలో ప్రతిపక్షానికిఇదొకచీకటి అధ్యాయమే అనిచెప్పాలి. ఇప్పటికే మరో రెండు పర్యాయాలు తానే అధ్యక్షుడుగా కొనసాగేందుకు వీలుగా పుతిన్ రష్యా రాజ్యాంగాన్ని కూడా సవరించుకుని తిరుగులేని నేతగా కొనసాగుతున్నారు. అడ్డువచ్చినవారిని తొలగించుకోవడం లేదా వదిలించుకోవడం అనేది పుతిన్‌కు వెన్నతోపెట్టిన విద్య. ఇటీవలే పుతిన్‌కు అత్యంత విధేయుడుగా కొనసాగినప్రైవేటు సైన్యం వాగ్నార్ అధిపతి యెవగిని మరణంకూడా ఇదే కోవలోకి వస్తుందని ఇప్పటికీ చెపుతుంటారు.మరోపక్క ఎన్నికలుసమీపిస్తున్న తరుణంలో అసలు అధికారపక్షానికి ఎదురుపడి పోటీచేసేందుకు సైతం వీలులేకుండా రష్యాలో విపక్షాన్ని కనిపించకుండా దూరంచేసారని చెపుతారు. అధికారపక్షం దమననీతినితన టెలిగ్రామ్‌ఛానల్‌లో ఎండగట్టి ప్రజలను చైతన్య పరచడంతో ఇప్పుడు నవాల్నిపై పుతిన్ ఫోకస్ పెంచారని చెపుతారు. ఒక లాయర్‌గాను, ఒక పత్రిక సంపాదకునిగాను, టెలిగ్రాంఛానల్ అధినేతగాను పుతిన్ ప్రభుత్వ అవినీతిని ఎండగట్టడమే కాకుండా పాలనాపరమైన లోపాలను ఎండగడుతూ వచ్చాడు. అతని ఛానల్, ప్రసంగాలకు ప్రభావితులైన జనం రోడ్లపైకి రావడం, నిరసన ప్రదర్శనలు సైతం భారీ ఎత్తున చేపట్టడంతో పుతిన్‌కు సుతరాము రుచించలేదు.ప్రతిపక్ష వాణిని నొక్కివేసేందుకు అనువైన చట్టాలను కూడా రూపొందించి ప్రజలపైకి ప్రతిపక్షాలపైకి వదిలాడు.ఇలా ఎన్నినల్లచట్టాలను విపక్షం పైకి తెచ్చినా నవాల్ని మాత్రం అదరలేదు. బెదరలేదు. 1976 జూన్‌నాల్గవ తేదీ మాస్కోకుపశ్చిమంలోని బుటిన్ గ్రామంలో జన్మించిన నావల్నీ తదనంతరం ఓబ్నిన్స్క్‌లో పెరిగారు. 1998లో మాస్కోలోని ఫ్రెండ్‌షిప్ ఆఫ్ పీపుల్స్ వర్సిటీనుంచి న్యాయశాస్త్రంలో పట్టభద్రుడయ్యారు. ఆయన భార్య పేరు యూలియా, ఇద్దరు పిల్లలుకూడా ఉన్నారు. రష్యాప్రతిపక్షంలో అత్యంతప్రముఖనిగా ఎదిగి పుతిన్‌కు పక్కలో బల్లెంగా మారారు. రానురాను నావల్నిని అంతమొందించే కుట్రలు సైతం జరిగాయని చెపుతారు. అందుకు తగినట్లుగానే 2020 ఆగస్టులో అలెక్సీపై విషప్రయోగంజరిగింది.రష్యా ప్రమాదకర విషరసాయనం నోవిచోక్ అనే విషరసాయనాన్ని ఆయనపైప్రయోగించడంతోస్పృహ కోల్పోయారు.ఈ వ్యవస్థ ప్రయోగంతో నాడీమండలంపై ప్రభావితమై మెల్లగా మరణానికి దారితీస్తుంది.సైబీరియానుంచి మాస్కోకు తిరిగివస్తుండగా ఈ ప్రయోగం జరిగితే వెంటనే జర్మనీకి తరలించారు. 2021లోనే జర్మనీనుంచి తిరిగి వచ్చి మాస్కోఎయిర్‌పోర్టులో దిగిన వెంటనే నావల్నిని అరెస్టుచేసి కేసులు నమోదుచేసారు. విచారణల పేరిట ఆయన్ను ఏళ్లతరబడి జైలులోనే కొనసాగించారు. చివరకు ఆయనపై 19 ఏళ్ల జైలుశిక్ష వేసారు. అలాగే74వ సంవత్సరం వరకూ జైలు జీవితంనుంచి విముక్తిలేని విధంగా ఆయనపై కేసులునమోదుచేసారు.ఆయనకు ఇచ్చిన బెయిల్ షరతులు ఉల్లంఘించారని ముందు రెండున్నరేళ్ల జైలులో పెట్టారు.తర్వాత మోసం కోర్టు ధిక్కారం కింద మరోతొమ్మిదేళ్ల జైలుశిక్షపడింది. ప్రతిపక్షనేతలను పుతిన్‌సర్కారు ఇదేవిధంగా అణిచివేస్తున్నసమయంలోనే నవాల్నిపై కేసుల విచారణప్రారంభమైంది. ఉక్రెయిన్‌పై దండయాత్ర ప్రారంభమైనాకా ప్రతిపక్షం ఎక్కడ బలపడుతుందోనని అందరినీ అరెస్టులుచేయడం, లేదా దేశ బహిష్కరణ వంటి కఠిన చర్యలు తీసుకోవడంతో ప్రతిపక్షం ఊసేలేకుండాపోయింది.ఒకదశలో అయితే నవాల్నిపై ఏకేసు ఎందుకునమోదుచేసారో కూడా చెప్పనిపరిస్థితులున్నాయి. అదేవిధంగా ఆయన విచారణను ఎదుర్కొంటూవస్తూనే ఉన్నారు.జర్మన్ నాజీవ్యవస్థను రష్యాలోప్రచారంచేస్తూ ప్రోత్సహిస్తున్నారన్న బలమైన ఆరోపణలు ఆయనపై నమోదుచేసి మొత్తంగా 19ఏళ్లజైలుశిక్ష వేసే విధంగా కేసులు బలంగా నమోదుచేయడంతో చివరకు జైలు జీవితంలోనే విపక్షనేత అస్తమయమైంది.నావల్నీపై వచ్చిన డాక్యుమెంటరీ ఈఏడాది ఉత్తమ చిత్రంగా గెలిచింది. యాంటికరప్షన్ ఫౌండేషన్ సంస్థ బహిర్గతంచేసిన పలు పుతిన్ వ్యతిరేకఅంశాలు విస్తృత ప్రచారంలోకిరావడంతో పుతిన్‌ప్రభుత్వం నావల్నీసంస్థను అతివాద సంస్థగా పేర్కొంటూ నిషేధం విధించింది. ఈదశలోనే అలెక్సీమిత్రులు భద్రతాధికారుల ఒత్తిళ్లకు లొంగిపోయారు. సంస్థ మాజీ హెడ్ ఇవాన్ జ్దానోవ్, ప్రముఖ న్యాయవాది లియుబోవ్‌సోబోల్ సహా కొందరు దేశాన్నే వీడివెళ్లిపోయారంటే పుతిన్ అణిచివేత ఏస్థాయిలో అమలైందో తెలుస్తుంది. నావల్నీ కార్యాలయాల్లో చాలామంది ఇప్పటికీ విదేశాల్లోనే ఉంటున్నారు.తీవ్రస్థాయిఅభియోగాలు నమోదుచేసి నావల్నీని మెలెఖోవోనుంచి ఉత్తర రష్యాలోని యామెలో నెనెట్స్ జిల్లాలోని పోలార్ వూల్ఫ్‌కాలనీగా పేరున్న ఖార్ప్‌ఐకె-3 పీనల్‌కాలనీ జైలుకు తరలించారు. గత ఏడాదిచివరిలోనే తరలించినప్పటినుంచే నావల్నికి ఇక తనమరణం సమీపిస్తున్నదని తెలిసిపోయింది.చివరికి జైలులోనే ఈ పోరాటాల వీరుడుఅస్తమించాడు.ఇప్పుడు పుతిన్‌సర్కారునవాల్ని మరణంపైఏరీతిన భాష్యం చెపుతుందన్నదేఅంతుబట్టనిప్రశ్నగానిలుస్తోంది. ●



అలెక్సీ నవాల్ని

# తిరోగమనంలో తయారీ రంగం, వ్యవసాయంపై భారం

**బి.లలితానంద ప్రసాద్**

కొంతకాలంగా మనదేశంలో 'ఆత్మ నిర్భర భారత్' మేక్ ఇన్ ఇండియా' 'స్టార్టప్' పేర్లతో భారీ ఎత్తున తయారీ రంగంపై దృష్టి కేంద్రీకరించినట్లు కనిపిస్తోంది. కానీ వాస్తవంలో అది 'ఎక్కడ వేసిన గొంగడి అక్కడే' అన్నట్లు ఉంది.ఇందుకు కారణాలు అనేకం. వాటిలో ప్రముఖంగా పరిగణించవలసినది ఆ రంగం ఎదుర్కొంటున్నటువంటి కార్మిక సంస్థ, 2020 కరోనా 19 మహమ్మారి కాలంలో స్వగ్రామాలకు తరలి వెళ్లన కోట్లాది కార్మికులు తిరిగి వస్తారని, అత్యంత సులువుగా తిరిగి పారిశ్రామిక ఉత్పత్తి పూర్వస్థాయిని అందుకుంటుందని అంతా ఎంతగానో ఆశించారు. తద్వారా ఒక పెద్ద పారిశ్రామిక దేశంగా ఆవిర్భవించాలని కోరుకున్నాం. ఆశలన్నీ అంతకంతకు నిరాశలయ్యే పరిస్థితులు దాపురించిన పరిస్థితి ఆందోళనకరం. దీనికి బదులుగా గత నాలుగు సంవత్సరాలలో వ్యవసాయ కార్మికులు 60 మిలియన్లు పెరిగారు.దీనికి పనికి ఆహార పథకాలు, ఆహార పంపిణీలు కొంత దోహదపడ్డాయి. కోట్లాది మంది ఆకలి తీరుతుంది వీటి ద్వారా. ప్రభుత్వ గణాంకాల ప్రకారం కూడా 2017-18 నంచి 2022-23 మధ్య తయారీ రంగపు శ్రామిక శక్తి 12.1 శాతం నుండి 11.4 శాతానికి పడిపోయింది. దీన్ని బట్టి కరోనాకు ముందే ఈ మార్పు ప్రారంభమైనట్లు అర్థమవుతుంది.1994లో ఒక కోటి రూపాయలు కుటుంబ సంస్థలు పెట్టుబడిపెడితే లభించిన ఉద్యోగాలు 33 కాగా అవి 2015నాటికి 8కి దిగజారాయి. అదే విధంగా సంఘటిత రంగంలో కూడా కుటుంబ నిర్వహణ సంస్థలలో అప్పుడు కోటి రూపాయల పెట్టుబడికి 4615 ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించక 2017 నాటికి 702కి తగ్గిపోయాయి. అదే పెట్టుబడికి ఇవి క్రమేపీ మారుతున్న పరిస్థితులకు దర్పణం. ఇదిలా ఉంటే దీని ప్రభావం పారిశ్రామిక రంగంపై అపారంగా చూపింది. వారికి కావలసిన కార్మికులు లభించడంలేదు. కార్మికులు కొరతతో పారిశ్రామిక రంగంలో వారంతా కొట్టుమిట్టాడుతున్నారు. 'ఇది గ్రహణం పట్టుడం లాంటిది.మిలియన్లకొలది కార్మికులు వెనక్కి వ్యవసాయానికి మరిలిపోతున్నారు'అన్నాడుఆర్థికవేత్త. విజిటింగ్ ప్రొఫెసర్, యూనిర్సిటీ ఆఫ్ బాత్ వారి విశ్లేషణ ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ డేటా తేల్చేది వ్యవసాయ శ్రామిక శక్తి 2019 నుంచి పెరుగుతుందని.కానీ మన ఆర్థిక వ్యవస్థలో చట్రంలో జరుగుతున్నది వాస్తవంలో విరుద్ధం తిరోగమనం. ఇది అనేకమంది ఆర్థికవేత్తలు అంచనాలకు పూర్తిగా భిన్నం. వారంతా మనదేశం జీడీపీ వృద్ధిలో అనేక పెద్ద దేశాలను అధిగమిస్తుందని అంచనా వేశారు.మనదేశంలో 140కోట్లకు పైగ అత్యధిక జనాభాతో చైనాని మించింది.తలసరి ఆదాయం మాత్రం2004 డాలర్లతో మన పొరుగున ఉన్న కేవలం అర్ధశతాబ్దం క్రితం మాత్రమే ఏర్పడ్డ బంగ్లాదేశ్‌కన్నా తక్కువ.చైనాలో అసంఖ్యాకంగా శ్రామికులు ఫ్యాక్టరీలకు తరలి వెళ్లారు. అది అక్కడ వారి జీనవ ప్రమాణాలు మెరుగుదలకు అన్ని విధాల తోడ్పడింది. దీనికి బదులు ఇక్కడ అపరిపక్వముగా పారిశ్రామికీకరణ దిశగా పయనిస్తున్నట్లు కనిపిస్తోంది. ఈ కారణంగా మనదేశం అధిక జనాభా వల్ల కలిగే ప్రయోజనం పొందలేకపోతుంది. ఒకపక్క తీవ్ర నిరుద్యోగం, తగినంతగా లేని ఉపాధి అవకాశాల కొరత, దీని అర్థం చైనా శ్రామిక అధికఉత్పత్తి అక్కడి వినిమయం పెంచడంతోపాటు ప్రపంచ ప్రజలందరికీ కావలసినవన్నీ అతి తక్కువ ధరలకే అందించగలిగింది. అదే రీతిలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో శక్తివంతమైన పాత్ర పోషించే అవకాశాలు వారికి ఎంతవరకు ఉంటాయనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. మన ప్రధాని కోట్లాది ఉద్యోగాలు కల్పిస్తానని పలుమార్లు అనేక వాగ్దానాలు చేశారు. కొందరు ఆయన తరహా ఆర్థిక విధానంలో పన్నులు ఎగవేతను అరికట్టాలని, అందుకు తగిన చర్యలను చేపడతారని ఆశించారు. కానీ ఏమీ జరగడం లేదని వారు ఇప్పుడు ఆరోపిస్తున్నారు. ఆర్థికవేత్తలు, ఫ్యాక్టరీ యజమానులు చెప్పిన ప్రకారం ప్రభుత్వ ఆహార పథకం (ప్రపంచంలోనే అతి పెద్ద సంక్షేమ కార్యక్రమం) పరిస్థితిని తలక్రిందులు చేస్తుంది. గ్రామాలకు వెళ్లిన వారు అనేకులు అక్కడే ఉండిపోయారు. దీనిపై ప్రధాని కార్యాలయం స్పందించడంలేదని 'వాల్‌స్ట్రీట్ జర్నల్' పేర్కొంది. కరోనా కాలంలో మనదేశంలో నెలకు 11 పౌండ్లు బియ్యం గాని గోధుమలు కాని లాక్‌డౌన్ కారణంగా ఉపాధిపోయిన వారికి అందించింది. దీనికింద ఎనిమిది వందల మిలియన్ల ప్రజలు ప్రయోజనం పొందారు.పార్లమెంట్ ఎన్నికలు సమీపంలో ఉండడంతో ప్రభుత్వం ఈ పథకం మరో ఐదు సం॥లు కొనసాగిస్తామని చెప్పింది. దీని వ్యయం 145 బిలియన్ల డాలర్లు. వ్యవసాయ క్షేత్రాల్లో పని చేసేవారు 2005నుండి తగ్గటం ప్రారంభమైంది. అది చివరికి 2019 తొలినాటికి 200మిలియనక్లు చేరింది. ఆర్థిక వేత్త మల్హోత్ర లెక్కల ప్రకారం పెరగటం మొదలై 260 మిలియన్లు అయింది.ఈ సంఖ్య రెండు దశాబ్దాల క్రితం వ్యవసాయ కార్మికుల అత్యధికంగా గల సంఖ్యకు పెద్ద దూరంలోలేదు. వారిలో అనేకులు కూలీలుగా కాక తమ సొంత కమతాల్లో పని చేసేవారు. ఇదే కాలంలో పట్టణాలు, బస్తీలలో ఉపాధికి అవకాశాలు దాదాపు 9 మిలియన్లు తగ్గిపోయాయి. ఇక్కడ గమనించవలసింది ఈ గ్రామీణఉపాధి పెంచే ప్రయత్నాలు పెరుగుదల అంతా ఒకప్రక్క ప్రధాని కార్పొరేట్ రంగానికి ఉదారంగా బిలియన్ల కొలది రాయితీలు ఇవ్వడం ప్రారంభించినప్పటి నుండి అనేక కీలక అంశం. ప్రస్తుతం బడ్జెట్లో కూడా కార్పొరేట్ టాక్స్ 30 నుండి 22 శాతానికి తగ్గించారు.వారి వైఖరి చాటుకున్నారు.అందుకు వారు చెప్పే వివరణ,చైనా,అమెరికా సంబంధాలలో ఘర్షణ కారణంగా చైనా నుండి ఇక్కడికి పరిశ్రమలు తరలివస్తాయనేది అయితే ఆర్థివేత్తలు చెప్పేది భిన్నం కావడం విశేషం. వారి ప్రకారం ఈ ప్రభుత్వ రాయితీలు అన్ని ఎలక్ట్రానిక్స్, ఫార్మా కంపెనీలు మాత్రమే ఎక్కువగా ఉపయోగించుకుంటున్నాయి. వాటిలో ఉపాధిఅవకాశాలు మెరుగుపరిచే పరిస్థితులు అంతంత మాత్రమేనని.ఈకారణాలలో ప్రపంచబ్యాంకు ప్రకారం మన జీడీపీలో తయారీ రంగం వాటా రెండు దశాబ్దాల నాటి 17శాతం 2022లో 13శాతంకు దిగజారింది.2022లో కాబట్టి మనదేశంలో తయారీరంగం ఇప్పటికి ప్రధాని అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఉపాధి పొందిన వారు 5 మిలియన్లు మాత్రమే మొత్తం 65 మిలియన్లలో తయారీ రంగం ఉపాధి అవకాశాల వెసులుబాటు గమనించదగినది. ఒక ప్రక్క కేంద్ర బ్యాంకు ఈమార్చితో ముగిసే ఆర్థిక సంవత్సరం జిడిపి ఏడుశాతం అంటున్నా అందుకు ఐటి, ఆర్థిక సేవాసంస్థలు కారణంగా మాత్రమే.అవి ఉద్యోగ అవకాశాలు అంతగా పెంచేవి కానుటువంటివి. మన తయారీ రంగం జిడిపి వాటా రెండు దశాబ్దాలు నాటికి 17 శాతం కాగా ఇప్పుడు అది 13 శాతంకు దిగజారింది 2022లో. ఇదిలా ఉండగా తాజా బడ్జెట్‌లో వ్యవసాయరంగానికి కేటాయింపులు కేవలం 1.2లక్షల కోట్లు మాత్రమే ఇది మొత్తం ప్రతిపాదితన బడ్జెట్ 47.66కోట్లు కాగా అందులో వ్యవసాయానికి ఇచ్చింది కేవలం 2.4 శాతానికి పడిపోయింది. అదే తామాషాలో వ్యవసాయానికి మొత్తం బడ్జెట్లో ఉండాల్సిన వాటా శాతంతగ్గింది. ఇది 2022-23 సంవత్సరం 4.26 శాతం ఉంటే అది ఇప్పుడు దాదాపు సగానికి తగ్గింది. ఇదే సమయంలో మన రక్షణరంగానికి ఈ బడ్జెటట్లో 6.2 లక్షల కోట్లు కేటాయించారు.ఇది మన ప్రాధ్యాన క్రమాలకు అద్దం పడుతుంది.మొదటిది మనందరికీ వేళకు ఇంత అన్నం పెట్టి ఆకలి తీరుస్తుంది. ఇక అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థ పరిణామక్రమం పరిశీలిస్తే అవి తొలుత వ్యవసాయం నుండి పారిశ్రామీకరణ దిశగా ఎదిగి సేవారంగానికి విస్తరించాయి. తద్వారా అక్కడ వివిధరూపాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగాయి.దానితో సహజంగానే అక్కడ ప్రజలకొనుగోలు శక్తి, జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడతాయి. ఒక నమూనా మిగిలాయి.పైన పేర్కొన్న రీతిలో కాకుండా ఇక్కడ మనకు దీనికి విరుద్ధంగా పయనించడం ఎంతైనా శోచనీయం. వాటి ఫలితాలు కూడా తదనుగుణంగానే ఉండటానికి ఆస్కారం ఉందని ఆలోచనాపరులు ఆందోళన చెందుతున్నారు. పైపెచ్చు అసలే యాంత్రీకరణతో వ్యవసాయ కార్మికుల పరిస్థితి దుర్భరంగా ఉంది. వారికి పులిమీద పుట్రలా పట్టణాల నుండి తిరిగివచ్చిన వారికి అక్కడఉపాధి అవకాశాలు దుర్లభంగా మారతాయి.అలాగే నివాస సదుపాయాలు ఆయాకుటుంబాలలో ఒత్తిడిని పెంచుతాయి. వెరసి వారి కష్టాలు ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతాయి. సంపన్న ఆర్థిక వ్యవస్థకు గల దేశాలకు అతీతంగా మనదేశం తిరిగి బయలుదేరిన చోటుకే వస్తుండటం విచారకరం. ●



# విశ్వాస పరీక్షలో గెలిచిన కేజ్రీవాల్..

## 2029 నాటికి 'బిజెపి విముక్త భారత్': అసెంబ్లీలో ఢిల్లీ సిఎం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** ఢిల్లీ ముఖ్యమంత్రి.'ఆప్' అరవింద్ కేజ్రీవాల్ విశ్వాస పరీక్షలో గెలుపొందారు.ప్రభుత్వంపై శుక్రవారం విశ్వాస తీర్మానాన్ని ఆయన స్వయంగా ప్రవేశపెట్టగా, శనివారం సభలో చర్చ జరిగింది. అనంతరం జరిగిన ఓటింగ్‌లో మూజువాణి ఓటుతో ఆయన విశ్వాసం పొందారు. ఓటింగ్ సదర్భంగా 64 మంది 'ఆప్' ఎమ్మెల్యేలలో 54 మంది సభకు హాజరయ్యారు.దీనికి ముందు చర్చలో కేజ్రీవాల్ పాల్గొంటూ, సభలో తమ పార్టీకి మెజారిటీ ఉందన్నారు. తమ ఎమ్మెల్యేలు కొనుగోలు చేసి, ప్రభుత్వాన్ని కూల్చాలని బీజేపీ ప్రయత్నిస్తుండటంతో విశ్వాస తీర్మానానికి వెళ్లామని చెప్పారు. బీజేపీ ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో గెలిచినా 2029 ఎన్నికల బీజేపీనుంచి దేశానికి తమ పార్టీ విముక్తి కల్పిస్తుందని సవాలు చేశారు. ఆప్ ఎమ్మెల్యేలు ఎవరూ పిరాయింపులకు పాల్పడలేదని, ఇద్దరు ఎమ్మెల్యేలు జైలులో ఉన్నారని, కొందరికి ఆరోగ్యం బాగాలేదని, మరికొందరు ఢిల్లీలో లేరని చెప్పారు. అరెస్టుల ద్వారా ఆప్‌కు చరమ గీతం పాడాలని బీజేపీ ఆలోచనగా ఉందని ఆరోపించారు. కేజ్రీవాల్ అరెస్టయితే పార్టీ కుప్పకూలుతుందని వారి అంచనాగా ఉందని, కేజ్రీవాల్‌ను అరెస్టు చేయవచ్చునేమో కానీ కేజ్రీవాల్‌ను అరెస్టు చేయవచ్చునేమో కానీ కేజ్రీవాల్ ఆలోచనలు, సిద్ధాంతాలను ఎలా అరెస్టు చేస్తారని సీఎం ప్రశ్నించారు. ఢిల్లీ ముఖ్యమంత్రి ఆప్ ఆప్ అరవింద్ కేజ్రీవాల్ శనివారం కోర్టు ఎదుట హాజరయ్యారు.మద్యం కేసులో ఈడీ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.మద్యం కుంభకోణం కేసుకు సంబంధించిన వ్యవహారంలో ఢిల్లీ ముఖ్యమంత్రి ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు విచారణకు వర్చువల్‌గా హాజరయ్యారు. ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చేసిన ఫిర్యాదుపై ఇటీవల న్యాయస్థానం సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే.అసెంబ్లీలో విశ్వాస పరీక్ష ఉన్నందున నేటి విచారణకు వ్యక్తిగత హాజరవుతారని అభ్యర్థించారు. ఇందుకు అంగీకరించిన న్యాయస్థానం మార్చి 16కి వాయిదా వేసింది.

ఈకేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇచ్చిన నోటీలసు సీఎం స్పందించకపోవడంతో దర్యాప్తు సంస్థ కోర్టును ఆశ్రయించింది. కేజ్రీవాల్ విచారణకు సహకరించడం లేదంటూ రౌస్ ఆవెన్యూ సీబీఐ ప్రత్యేక కోర్టు ఈడీ ఫిర్యాదు చేసింది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం సీఎం సమన్లు ఇచ్చింది. ఈ క్రమంలో కోర్టు ఎదుట వర్చువల్‌గా హాజరయ్యారు.

# ఇస్రో-నాసా సంయుక్త ఉపగ్రహం సిద్ధం

## ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నాసా అంతరిక్ష పరిశోధనా సంస్థతో కలిసి సంయుక్తంగా ఉపగ్రహం రూపొందించి ప్రయోగిస్తున్నట్లు ఇస్రో ఛైర్మన్ డాక్టర్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. ఈ ప్రయత్నం ఇంతకుముందే మొదలైందని, నిసార్ పేరుతో రూపొందించిన ఉపగ్రహం త్వరలోనే శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తామని చెప్పారు. శనివారం సాయంత్రం భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం తిరుపతిజిల్లా శ్రీహరికోటలో జిఎస్ఎల్‌వి ఎఫ్14 రాకెట్ ద్వారా భారతీయ వాతావరణ పరిశోధన ఉపగ్రహాల సిరీస్‌లో మూడవ ఇన్‌శాట్ 3డిఎస్‌ను విజయవంతంగా ప్రయోగించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ భవిష్యత్ ప్రయోగాల గురించి మీడియాకు వివరించారు. ప్రస్తుతం వాతావరణ పరిశోధనలను మరింత మెరుగుపరుచుకునేందుకు ఇన్‌శాట్ 3డి సిరీస్‌ను కొనసాగిస్తున్నామన్నారు. ఇప్పటికే ఇన్‌శాట్ 3డి, ఇన్‌శాట్ 3డిఆర్, ప్రస్తుతం ఇన్‌శాట్ 3డిఎస్‌ల పేరుతో ఉపగ్రహాలు రూపొందించి ప్రయోగించామన్నారు. భారత వాతావరణ శాఖ ఈ ఉపగ్రహ సేవలను పొందుతుందని ఆయన చెప్పారు. ఇస్రో- నాసాలు సంయుక్తంగా ప్రయోగించే ఉపగ్రహంలో కూడా ఎల్ బ్యాండ్



మీడియాతో మాట్లాడుతున్న ఎస్.సోమనాథ్

పరిజ్ఞానాన్ని యుఎస్ఎ, ఎస్‌బ్యాండ్ పరిజ్ఞానాన్ని ఇండియా అందిపుచ్చుకుంటాయన్నారు. శ్రీహరికోటలో ఇకముందు ప్రయోగించనున్న రాకెట్లన్నీ ఎంతో విలువైనవి, ఉపయోగకరమైనవని ఛైర్మన్ అన్నారు.పలు పిఎస్ఎల్‌విలు, జిఎస్ఎల్‌వి రాకెట్లతో పాటు భారీ ఉపగ్రహ ప్రయోగ వాహక నౌక లుకూడా ఇక్కడినుంచి ప్రయోగిస్తున్నట్లు చెప్పారు.

### జిఎస్ఎల్‌వి ఒబిడియంట్ బాయ్ - మిషన్ డైరెక్టర్ టోనీ జోసఫ్

జిఎస్ఎల్‌వి రాకెట్ ప్రస్తుతం శాస్త్రవేత్తల నమ్మకాలను కాపాడుతుందని, ఇంతకుముందులాగా ఇది నాటీ బాయ్ కాదు.. ఒబిడియంట్ బాయ్‌గా జిఎస్ఎల్‌వి ఎఫ్14 రాకెట్‌కు మిషన్ డైరెక్టర్‌గా వ్యవహరించిన టోనీ జోసఫ్ అన్నారు. ఈ రాకెట్ నిర్మాణంలో 10వ సారి మన స్వదేశీ పరిజ్ఞానంతో క్రయోజనిక్ ఇంజన్‌ను రూపొందించుకున్నామన్నారు. వెహికల్ డైరెక్టర్ కార్తికేయన్ తదితరులు కూడా ప్రయోగ విజయానికి సహకరించినట్లు చెప్పారు. శాటిలైట్ డైరెక్టర్ ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ ప్రయోగం అనుకున్న రీతిగా సవ్యంగా జరిగిందని, గతంలో కన్నా ఇన్‌శాట్ 3డిఎస్ ప్రయోగంలో కొన్ని ముఖ్యమైన మార్పులు చేసి విజయం సాధించగలిగామన్నారు. భూమి, సముద్రం ఉపరితలాలపై పరిశోధనలకు ఈ శాటిలైట్ ఉపయోగపడుతుందన్నారు. విఎస్ఎస్‌సి డైరెక్టర్ డాక్టర్ ఉన్నికృష్ణన్ నాయర్ తన ప్రసంగంలో జిఎస్ఎల్‌విని నాటీ అనకుండా స్మార్టీ అనాల్సి వస్తుందని పేర్కొన్నారు. యుఆర్‌రావు శాటిలైట్ సెంటర్ డైరెక్టర్ ఎం.శంకరన్ తన ప్రసంగంలో ఇన్‌శాట్ 3డి, 3డిఆర్ ఉపగ్రహాల కన్నా ఇన్‌శాట్ 3డిఎస్ ఎన్నో ముఖ్యమైన ఉపకరణాలను కలిగి ఉందని, సుదూర ప్రాంతాలను కూడా నిశితంగా పసిగట్టి వాతావరణ పరిశోధనలు చేపడుతుందన్నారు. ఎల్‌పిఎస్ డైరెక్టర్ వి.నారాయణన్ మాట్లాడుతూ కేంద్ర వాతావరణ శాఖకు ఈ ఉపగ్రహ సేవలు ఎంతో ఉపయోగకరంగా మారబోతున్నాయన్నారు. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ తన ప్రసంగంలో షార్ నుంచి త్వరత్వరగా రాకెట్లు ప్రయోగిస్తున్నామని, ఇందుకు ఉద్యోగులు, శాస్త్రవేత్తలు, కార్మికులు ఎంతో శ్రమిస్తున్నారన్నారు. త్వరలో జరగబోయే మరో భారీ ఉపగ్రహ ప్రయోగ వాహక నౌక సందర్భంగా కలుసుకుందామని ఆయన అన్నారు.

# కమలం గూటికి మాజీ సిఎం కమల్‌నాథ్?

## కాంగ్రెస్ పార్టీకి మరో ఎదురుదెబ్బ!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** సార్వత్రిక ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఇప్పటికే ప్రతిపక్షాలన్నీ కలిసి ఏర్పాటు చేసిన ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ పార్టీని వ్యతిరేకిస్తూ మిగిలిన పార్టీలు ఒక్కొక్కటిగా దూరం జరుగుతున్నాయి. దీనికి తోడు అటు అధికార ఎన్డీఏ కూటమిలోకి కొత్తపార్టీలు, పాత మిత్రులు వచ్చి చేరుతున్నారు. ఇవన్నీ పక్కన పెడితే సీనియర్ నేతలు, దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీని పట్టుకుని ఉన్న నాయకులు కూడా పార్టీని వీడుతుండటం హస్తం పార్టీకి మింగుడు పడటం లేదు. అటు ఇండియా కూటమి నుంచి పార్టీలు, ఇటు సొంత పార్టీ నుంచి నేతలు బయటికి పోతుండటం ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీకి ఊపిరి పీల్చుకోకుండా చేస్తున్నాయి. ఈ క్రమంలోనే మరో సీనియర్ కాంగ్రెస్ నేత, మధ్యప్రదేశ్ మాజీ సిఎం కమల్ నాథ్ కూడా హస్తంపార్టీకి గుడ్‌బై చెప్పి కాషాయదళంలో చేరనున్నట్లు విస్తృత ప్రచారం జరుగుతోంది. వివిధ రాష్ట్రాల్లో ఉన్న కాంగ్రెస్ సీనియర్ నేతలు, మాజీ ముఖ్యమంత్రులు, గట్టి పట్టున్న నేతలు ఒక్కొక్కరుగా పార్టీని వీడటం హస్తం పార్టీని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇటీవలె మహారాష్ట్ర మాజీ సిఎం అశోక్‌చవాన్ కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెప్పి బిజెపిలో చేరి ఆ వెంటనేరాజ్యసభకు నామినేషన్‌వేయగా మరో మాజీ సిఎం కమల్‌నాథ్ కూడా అదేబాటలో ఉన్నట్లు తెలుస్తోంది.

# బారామతిలో 'పవార్' ప్లే

## సుప్రియా సూలేపై పోటీకి అజిత్‌పవార్ సతీమణి సునేత్ర



**ముంబయి, ఫిబ్రవరి 17:** ఎన్సీపీ పార్టీ వర్గ రాజకీయాలపరంగా ఇపుడు మహారాష్ట్రలో అజిత్ పవార్‌దే పైచేయిగా నడుస్తుంటే ఎన్సీపీ వ్యవస్థాపకుడు శరద్‌పవార్‌ను మరింతగా కట్టడి చేసేందుకు అజిత్‌వర్గం పావులు కదుపుతోంది. ఇందుకు అనుగుణంగా మహారాష్ట్రలో బిజెపి, శివసేన షిండే వర్గంకూడా ఆయనకు మద్దతిస్తోంది. ఇపుడు ఏకంగా పవార్ కుటుంబంలోనే చిచ్చురేగింది. పవార్ కుమార్తె సుప్రియా సూలే ప్రాతినిధ్యం వహిస్తున్న బారామతి లోక్‌సభ నియోజకవర్గంనుంచి ఈసారి అజిత్ తన సతీమణి సునేత్రపవార్‌ను పోటీకి దించాలని నిర్ణయించుకున్నారు. అంతేకాకుండా తానే స్వయంగా ఈసారి బారామతి అసెంబ్లీ నియోజకవర్గంనుంచి పోటీచేసేందుకు నిర్ణయించారంటే శరద్‌పవార్ ఎన్సీపీని సమూలంగా దెబ్బకొట్టాలన్న నిర్ణయంతో ఉన్నట్లు తెలుస్తోంది. అందుకు తగ్గట్లుగానే బారామతిలో సునేత్ర పవార్ ఫోటోలతో ఉన్న వాల్‌పోస్టర్లు అత్యధికంగా దర్శనమిచ్చాయి. ఇప్పటికే సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న సునేత్ర పవార్ ఇపుడు భర్త ప్రోత్సాహంతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి ప్రవేశిస్తోంది. శరద్‌పవార్‌కు పెట్టనికోటగా ఉన్న బారామతిలో కొన్ని రోజులుగా మైకులతో ఉన్న వాహనాలు విస్తృత ప్రచారం చేస్తున్నాయి. ఈ వాహనంపై సునేత్రపవార్ పోస్టర్లు ఉన్నాయి. ఆమె భర్త అజిత్‌పవార్‌తో కలిసి ఉన్న పోస్టర్లు ఇపుడు నియోజకవర్గంలో ఊహాగానాలకు తెరలేపాయి. తన సోదరి సుప్రియా సూలేపై అభ్యర్థిని పోటీపెడతామని ముందే సంకేతాలిచ్చిన అజిత్‌పవార్ అందుకు తగినట్లుగానే వ్యవహరిస్తున్నారు. మొదటిసారి ఎన్నికల్లోకి వస్తున్న అభ్యర్థిని గెలిపించుకోవాలని ఆయన బారామతి ప్రజలకు ఓటర్లకు విజ్ఞప్తి చేస్తూ ఆడియో సందేశం వినిపించారు. భావితరాలకు సేవలు మరింతగా అందించేందుకు వీలుగా కొత్త అభ్యర్థిని బారామతినుంచి ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. గడచిన ఐదు దశాబ్దాలుగా శరద్‌పవార్‌కుటుంబానికి పెట్టనికోటగా నిలిచిన బారామతి ఇపుడు పార్టీలో చెలరేగిన చిచ్చుతో వైరివర్గాలు ఈసీటుపై ఫోకస్ పెంచాయి. ప్రస్తుతం సునేత్ర పవార్ బారామతిలో ఒక స్వచ్ఛంద సంస్థను నడుపుతున్నారు. శరద్‌పవార్‌కు అత్యంత సన్నిహితుడిగా ఉన్న మాజీ మంత్రి పదమ్‌సింగ్‌పాటిల్‌కు సోదరి సునేత్ర పవార్. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ సునేత్ర పవార్ విస్తృత స్థాయిలో కృషిచేసారు. సేంద్రీయ ఎరువుల వినియోగం ప్రయోజనాలపైనా ఆమె విస్తృత ప్రచారం చేసారు. అలాగే ఎకో గ్రామాల నిర్మాణంలో ఆమె ఎనలేని కృషి, సేవలందించారని బారామతిలో విస్తృతప్రచారం ఉంది. విద్యాప్రతిష్టాన్‌కు ట్రస్టీగా కూడా ఉన్నారు. ప్రపంచ ఔత్సాహిక పారిశ్రామికవేత్తల ఫోరమ్‌కు ఫ్రాన్స్ విభాగానికి 2011 నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇప్పటికే ప్రచారం ప్రారంభించినసునేత్ర నియోజక వర్గాల్లోని స్థానిక నేతలను కలుస్తున్నారు. అంతకుముందు ఈ వారంలో ఆమె బిజెపి అభ్యర్థి ఇంటికి వెళ్లారు. 2019 ఎన్నికల్లో ఆయన సుప్రియా సూలేపై పోటీచేసారు. అజిత్ పవార్‌కు ఇద్దరు కుమారులున్నారు. జేపవార్, పార్థ్‌పవార్‌లు. వారిలో పార్థ్‌పవార్ 2019 లోక్‌సభ ఎన్నికల్లో మావల్ నుంచి పోటీచేసి ఓటమి పాలయ్యారు.

55 ఏళ్లనుంచి బారామతిస్థానం పవార్‌కుటుంబానిదిగానే కొన సాగుతోంది. 1967నుంచీ కూడా బారామతి నుంచే శరద్‌పవార్ అసెంబ్లీకి ఎన్నికవుతూ వచ్చారు. 1972లోను ఆ తర్వాతనుంచి వరు సగా వచ్చిన అన్ని ఎన్నికల్లో ఆయన 1990 వరకూ గెలుస్తూ వచ్చారు. ఇదే లోక్‌సభ స్థానం నుంచి 1984 నుంచి 2004 వరకూ నిరాఘాటంగా ఎన్నికయ్యారు. 1991 లోక్‌సభలో అజిత్‌పవార్ బారామతి నుంచేప్రాతినిధ్యం వహించారు. అలాగే ఏడుసార్లు బారామతినుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇక పవార్‌కుమార్తె సుప్రియా సూలే బారామతిలోనే 2009 నుంచి పోటీచేసి వరుసగా గెలిచారు. ఇపుడు రానున్న ఎన్నికల్లో అజిత్‌పవార్ తన సతీమణిని సూలేపై పోటీకి దించితే బారామతిలో పవార్‌ప్లే ఆసక్తి కరంగా మారుతుంది. పూణె జిల్లాపరిధిలో ఈ నియోజకవర్గం ఉంది.



# దేశాన్ని ఏకం చేయడమే నిజమైన దేశభక్తి: రాహుల్ గాంధీ

**ఉత్తరప్రదేశ్,ఫిబ్రవరి 17:** దేశాన్ని ఏకం చేయడమే నిజమైన దేశభక్తి అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ధనికులు, పేదలు అనే భావన పోయి అందరూ సమానం అనే భావన వచ్చినప్పుడే సమగ్ర అభివృద్ధి జరిగినట్లు అవుతుందని పేర్కొన్నారు.ఉత్తర ప్రదేశ్‌లో భారత్ జోడో న్యాయ్ యాత్ర రెండోరోజు గుడౌలియాలో సాగింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అజయ్ రాయ్, ఇతర కాంగ్రెస్ నాయకులతో కలిసి ఓపెన్ జీపుపై నిలబడి పర్యటించారు. కాశీ విశ్వనాథ ఆలయాన్ని సందర్శించారు. ప్రేమతో కూడిన భారతదేశంలో ద్వేషానికి చోటు లేదన్నారు. ప్రజల మధ్య గొడవల వల్ల దేశం బలహీనమవుతుంది. దేశాన్ని ఏకం చేయడమే నిజమైన దేశభక్తి అని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.'నేను గంగమ్మకు నమస్కరించి ఈ యాత్రలో పాల్గొంటున్నారు. అందరూ తమ సోదరిడి కలిసేందుకు వచ్చారు. దేశంలో రెండు భారత దేశాలున్నాయి, ఒకటి ధనవంతులకు, పేదలకు మరొకటి. దేశంలోని రైతులు, కార్మికుల సమస్యలను మీడియాలో చూపడం లేదు. దేశంలో నిరుద్యోగం,ద్రవ్యోల్బణం రెండు సమస్యలు పీడిస్తున్నాయి' కాంగ్రెస్‌లో చేరిన నేతలను ఆయన సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.భారత్ జోడో యాత్ర బీహార్ నుంచి చందువాలీ వద్ద ఉత్తరప్రదేశ్‌లోకి ప్రవేశించింది. రాయబరేలీలో జరిగే యాత్రలో తాను పాల్గొంటానని ఎస్పీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ తెలిపారు. దేశానికి తూర్పునుంచి పశ్చిమం వైపు సాగుతున్న ఈ 15 రాష్ట్రాల గుండా 6,700 కిలోమీటర్లు సాగనుంది.

# ఇండియా కూటమి కథ ఎప్పుడో ముగిసింది: నితీశ్ కుమార్



**పాట్నా,ఫిబ్రవరి 17:** 'ఇండియా కూటమి' పొత్తుల వ్యవహారం ముగిసి చాలా కాలమైందంటూ జేడీయూ అధినేత, బీహార్ సీఎం నితీశ్‌కుమార్ విమర్శించారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ సీట్లసర్దుబాటు అంశం ఇంకా ఓ కొలిక్కి రాకపోవడంతో 'ఇండియా కూటమి'లోని కొన్ని పార్టీలు సొంతంగా పోటీ చేసేందుకు సిద్ధమయ్యాయి. ఈ నేపథ్యంలో బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఇండియా కూటమిపై విమర్శలు గుప్పించారు.శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి కథ ఎప్పుడో ముగిసిందని ఎద్దేవా చేశారు.ఇండియా కూటమిలో పొత్తుల వ్యవహారం ముగిసి చాలా కాలమైంది. ఆ కూటమికి 'ఇండియా' అనే పేరు పెట్టడం నాకు ముందు నుంచే ఇష్టం లేదు. వేరే పేరు పెట్టేందుకు శాయశక్తులా ప్రయత్నించాను. బీహార్ ప్రజల అభివృద్ధి కోసం ఎన్డీయేతో పొత్తుపెట్టుకున్నారు. దీనిని కొనసాగిస్తూనే ఉంటా' అని పేర్కొన్నారు.ఇదిలా ఉండగా, పశ్చిమబెంగాల్‌లో టీఎంసీ ఒంటరిగా పోటీ చేస్తానని ప్రకటించగా, ఢిల్లీలో కాంగ్రెస్‌కు ఆప్ ఒక్క సీటు మాత్రమే ఆఫర్ చేసింది. మరోవైపు ఫరూక్ అబ్దుల్లా జమ్ముకశ్మీర్‌లో ఒంటరిగానే పోటీ చేస్తామని ఇప్పటికే ప్రకటించారు.కాషాయ పార్టీలో జతకట్టే అవకాశాలున్నట్లు ఆర్ఎల్‌డీ హింట్ ఇచ్చింది.'నీతీశ్ కోసం ఎప్పుడూ ద్వారాలు తెరిచే ఉంటాయని రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ వ్యాఖ్యానించడంపై ఆయన వ్యాఖ్యానించడంపై ఆయన స్పందించారు. ఎవరు ఏం మాట్లాడుతున్నా.. దాని గురించి ఆలోచించవద్దు. పరిస్థితులు సరిగా లేకపోవడం వల్లే వారి నుంచి విడిపోయా' అని నీతీశ్ పేర్కొన్నారు.

# బాణా సంచా ఫ్యాక్టరీలో భారీ పేలుడు: 9 మంది మృతి



**చెన్నై,ఫిబ్రవరి 17:**తమిళనాడు లోని విరుద్ నగర్ జిల్లాలో విషాద ఘటన చోటు చేసుకుంది. బాణసంచా ఫ్యాక్టరీలో శనివారంనాడు భారీ పేలుడు సంభవించి తొమ్మిదిమంది దుర్మరణ పాలయ్యారు. పలువురు గాయపడ్డారు. పేలుడు ధాటికి నాలుగు భవంతులు,బాణాసంచా ఫ్యాక్టరీ కుప్పకూలినట్లు స్థానికులు తెలిపారు. విజయ్ అనే స్థానికుడు ఈ ఫ్యాక్టరీ నడుపుతున్నట్లు చెప్పారు. సమాచారం తెలిసిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసుటీమ్ హుటాహుటిన అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను స్థానిక ఆసుపత్రికి తరలించారు. కాగా, ఈ ప్రమాదంలో ఏడుగురు అక్కడికక్కడే మరణించగా, ఇద్దరు ఆసుపత్రికి తరలిస్తుండగా మరణించినట్లు పోలీసులు తెలిపారు. ఫ్యాక్టరీలోని కెమికల్ మిక్సింగ్ రూమ్‌లో పేలుడు సంభవించినట్లు ప్రాథమికంగా తెలుస్తోందన్నారు.

# అయోధ్య రాముడి థీమ్‌తో నాణేలు విడుదల చేసిన కేంద్రం



**అయోధ్య, ఫిబ్రవరి 17:** భారతదేశ చరిత్రలోనే అయోధ్యలో రామ మందిర నిర్మాణం, ప్రారంభోత్సవం ఒక మైలురాయిగా నిలిచిపోతుంది అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు. ఈ క్రమంలోనే దేశంలో రామ మందిర ప్రాణ ప్రతిష్ట మారుమోగిపోతు ఉంది. ఈ నేపథ్యంలోనే మరికొన్ని రోజుల్లో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో అధికారంలో ఉన్న నరేంద్రమోడీ సర్కార్‌కు ఈ అయోధ్య రామ మందిరం భారీగా ఓట్లు తెచ్చిపెడుతుందని బిజెపి వర్గాలు తెగ ఆశపడుతున్నాయి. ఇక ఎన్నికలకు ముందు రామ మందిరాన్ని ప్రారంభించాలని ఆలయ నిర్మాణం పూర్తి కాకుండానే ప్రధాని మోడీ అయోధ్య రాముడికి ప్రాణ ప్రతిష్ట చేశారని ప్రతిపక్షాలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నాయి. ఇవన్నీ పరిణామాల నేపథ్యంలో అయోధ్య కొలువుదీరిన బాలరాముడు ప్రస్తుతం నిత్యం లక్షలాది మంది భక్తులకు దర్శనం ఇస్తున్నాడు. ఈ క్రమంలోనే అయోధ్య థీమ్‌తో కేంద్ర ప్రభుత్వం నాణేలు విడుదల చేసింది. తాజాగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారమన్ 3 సావనీర్ నాణేలను విడుదల చేశారు. ఇందులో అయోధ్య బాలరాముడు, అయోధ్యలోని రామ జన్మభూమి ఆలయం థీమ్ ఆధారంగా ఒకటి ఉండటం విశేషం. సెక్యూరిటీ ప్రింటింగ్ అండ్ మింటింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎస్పీఎంసిఐఎల్‌కు సంబంధించిన 19వ స్థాపన కార్యక్రమంలో పాల్గొన్న నిర్మలా సీతారామన్ అయోధ్యలోని రామ్‌లల్లా, రామ జన్మభూమి దేవాలయం థీమ్‌తో కూడిన 3 స్మారక నాణేలను ఆవిష్కరించారు. బుద్ధుని జ్ఞానోదయం అయిన స్థూపజ్ఞాపకార్థం ద్విలోహ కవచమైన సావనీర్ నాణేన్ని ఇక మనదేశంలో అంతరించిపోతున్న జంతువుల్లో భాగంగా ఖడ్గమృగం ఉన్న మరొక నాణెం. ఇలా మొత్తం 3 నాణేలను నిర్మలా సీతారామన్ విడుదల చేశారు.

## బ్యాంక్‌లను వంచించిన కేసు..

# ట్రంప్‌కు 364 మిలియన్ డాలర్ల జరిమానా



**న్యూయర్క్, ఫిబ్రవరి 17:**అమెరికా అధికార పీఠాన్ని రెండోసారి దక్కించుకోవాలని కలలు కంటున్నా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇప్పటికే పలుకేసుల్లో నేరాభియోగాలు ఎదుర్కొంటున్న ఆయన తాజాగా న్యూయార్క్ కోర్టు మరో గట్టి షాకిచ్చింది. పలు బ్యాంకులును మోసం చేసిన కేసుల్లో 364 మిలియన్ డాలర్ల పెనాల్టీ విధించింది.ట్రంప్ తన ఆస్తుల మొత్తాన్ని వాస్తవిక విలువకంటే అధికంగా చూపి బ్యాంకులను, బీమా సంస్థలను మోసం చేశారని ఆరోపణలు వచ్చాయి. కొన్నేళ్లపాటు ఇలా మోసపూరితంగా వ్యాపార రుణాలు, బీమా పొందారన్న అభియోగాలపై కేసు నమోదైంది. న్యూయార్క్ అటార్నీ జనరల్, డెమోక్రాట్ నేత లెటిలియా జేమ్స్ ఈదావా వేయగా దీనిపై ఇటీవల రెండున్నర నెలల పాటు న్యాయస్థానం విచారణ జరిగింది. ఇందులో ట్రంప్‌పై అభియోగాలు రుజువవడంతో 365 మిలియ్ డాలర్ల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. అంతేగాక, మూడేళ్లపాటు న్యూయార్క్‌కు చెందిన ఏ సంస్థలోనూ ఆయన ఆఫీసర్ లేదా డైరెక్టర్‌గా ఉండకూడదంటూ నిషేధం విధించారు. ఇది సివిల్ కేసుకావడంతో జైలు శిక్ష వేయట్లేదని తెలిపారు. ఈ తీర్పుపై తాము అప్పీల్‌కు వెళ్తామని ట్రంప్ తరఫు న్యాయవాదులు వెల్లడించారు.రెండోసారి వైట్‌హౌస్‌కు వెళ్లేందుకు అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్న ట్రంప్‌కు గత కొంతకాలంగా న్యాయ పరమైన ఇబ్బందులు ఎదురవుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే నేరాభియోగాలు నమోదయ్యాయి. ఇటీవల లైంగిక వేధింపులకు సంబంధించిన పరువునష్టం కేసులో అమెరికన్ మాజీ కాలమిస్ట్ జీన్ కరోల్(80)కు 83.3 మిలియన్ డాలర్లు అదనంగా చెల్లించాలని మాన్‌హటన్ ఫెడరల్ కోర్టు ఆదేశించింది. ఇదే కేసులో అంతకు ముందు ఆయనకు 5మిలియన్ డాలర్ల జరిమానా పడింది. ఇక, 2022 లో పన్ను చెల్లింపులకు సంబంధించి మోసం కేసులో ట్రంప్ ఆర్గనైజేషన్‌కు 1.6 మిలియన్ డాలర్ల పెనాల్టీ విధించారు.

# పీచు మిఠాయి అమ్మకాలపై తమిళనాడులో నిషేధం

## అందులో కేన్సర్ కారక రసాయనాలు : మంత్రి సుబ్రమణియన్



**చెన్నై, ఫిబ్రవరి 17:** పిల్లల నుంచి పెద్దల వరకు ఎంతోమంది అమితంగా ఇష్టపడే పీచు మిఠాయి (కాటన్ క్యాండీ)పై తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వాటి విక్రయాలపై నిషేధం విధిస్తున్నట్లు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సుబ్రమణియన్ వెల్లడించారు. వీటిల్లో కేన్సర్ కారక రసాయనాలు ఉన్నాయని పరిశోధనల్లో తేలడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పీచుమిఠాయి నాణ్యతను పరీక్షించేందుకు ఇటీవల ఫుడ్‌సేఫ్టీ విభాగ అధికారులు చెన్నై వ్యాప్తంగా తనిఖీలు చేపట్టారు. ఇందులో స్వాధీనం చేసుకున్న నమూనాలను అధ్యయనం చేయగా.. కాటన్ క్యాండీల్లో రోడమైన్-బి అనే కెమికల్‌ను గుర్తించారు. కృత్రిమ రంగుల కోసం దీని పీచు మిఠాయిల్లో వినియోగించినట్లు తేలింది.

సాధారణంగా ఈ రోడమైన్-బిని 'ఇండస్ట్రియల్ డై'గా పిలుస్తారు. అంటే దుస్తుల కలరింగ్, పేపర్ ప్రింటింగ్‌లో ఎక్కువగా వినియోగిస్తారు. ఫుడ్ కలరింగ్ కోసం దీని ఉపయోగించే అవకాశం లేదు. దీని వల్ల దీర్ఘకాలంలో సమస్యలు తలెత్తే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఇది ఎక్కువ మొత్తంలో మన శరీరంలోకి వెళితే.. కిడ్నీ, లివర్ పనితీరుపై ప్రభావం చూపిస్తుందని, అల్సర్ వంటటి సమస్యలతోపాటు కేన్సర్‌కు దారితీసే ప్రమాదం ఉందని ఆరోగ్య నిపుణలు వెల్లడించారు.

దీంతో పీచుమిఠాయి విక్రయాలపై తమిళనాడు ప్రభుత్వం నిషేధం విధించింది. ఈ మేరకు రాష్ట్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. వీటి తయారీ, విక్రయాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆరోగ్య మంత్రి సుబ్రమణియన్ హెచ్చరించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎప్పటికప్పుడె తనిఖీలు చేసి.. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరిలో కాటన్ క్యాండీపై నిషేధం అమలులో ఉంది.

# దంగల్ బాలనటి సుహానీ భట్నాగర్ కన్నుమూత



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 17:** బాలివుడ్ నటుడు అమీర్ ఖాన్ నటించిన దంగల్ చిత్రంలో నటించిన బాలనటి సుహానీ భట్నాగర్ కన్నుమూసింది. ఆమె వయసు 19 సంవత్సరాలు. అమీర్ ఖాన్‌ప్రొడక్షన్స్ ఆమె మరణాన్ని ధృవీకరించింది. సుహాని దంగల్‌చిత్రంలో చిన్నప్పటి బబిత పాత్రను పోషించింది. అమీర్‌ఖాన్ చిత్రనిర్మాణ సంస్థ సోషల్‌మీడియాలో సంతాప సందేశం పోస్టుచేసింది. సుహాని మనల్ని విడిచివెళ్లిపోయిందన్న వార్త తీవ్రంగా కలిచివేస్తోందని, ఆమె తల్లి పూజ, ఇతర కుటుంబసభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని వెల్లడించింది. అద్భుత ప్రతిభగలిగిన అమ్మాయి అని ఆమెలేకుండా దంగల్ అసంపూర్ణం అని పేర్కొంది. మా గుండెల్లో ఎప్పటికీ ధృవతారలా వెలుగుతూనే ఉంటుందని ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఇన్‌స్టాలో పోస్టుచేసింది. సుహానీ తండ్రి మాట్లాడుతూ రెండునెలలక్రితం మా అమ్మాయి చేయి వాచినట్లు అయింది. ఇది మామూలే అనుకున్నామని, తర్వాత కొన్నిరోజులకు రెండోచేయి కూడా వాచి అలా శరీరం అంతా వ్యాపించిందని, వెంటనే వైద్యులను సంప్రదించామని, అలా ఎందుకు అయిందో వారికి సైతం అంతుచిక్కలేదని, దీనితో 11 రోజులకిందట ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చేర్పించామని, పలురకాల పరీక్షలుచేసినతర్వాత డెర్మటోమయోసైటిస్‌తో బాధపడుతున్నట్లు గుర్తించారు. ఇదొకఅరుదైన వ్యాధి అని దీనికిచికిత్స స్టెరాయిడ్స్ మాత్రమేనని, వైద్యుల సూచనమేరకు సుహానీ స్టెరాయిడ్స్ తీసుకున్నా ఆమె శరీరం తట్టుకోలేకపోయిందన్నారు. నెమ్మదిగా ఆరోగ్యం క్షీణించిందని, ఈవ్యాధి నయం కావడానికి చాలా సమయం పడుతుందని వైద్యులు చెప్పారని, ఒకవేపు సుహానీ ఆరోగ్యం క్షీణిస్తుండగా మరో వైపు ఇన్‌ఫెక్షన్‌కు గురయిందని శ్వాస తీసుకోవడం కష్టంగా మారిందని, చివరకు ఈనెల 16న సుహాని కన్నుమూసిందంటూ కన్నీటిపర్యంతం అయ్యారు.

# హాంకాంగ్‌లో 180 కోట్ల డాలర్ల హవాలా కేసు

## భారత్‌లోని మొబైల్ కుంభకోణంతో సంబంధం

**బీజింగ్/హాంకాంగ్, ఫిబ్రవరి 17:** భారత్‌లో మొబైల్ యాప్ కుంభకోణంతో ముడిపడిన అక్రమ నగదు చలామణి కేసులో హాంకాంగ్ కస్టమ్స్ అధికారులు శుక్రవారం ఏడుగురిని అరెస్టు చేశారు. వారిలో కొందరు విదేశీయులు ఉన్నారని అధికారులు తెలిపారు. వారు ఏ దేశానికి చెందినవారో వెల్లడించలేదు. ఈ కుంభకోణం హాంకాంగ్ చరిత్రనేఅతిపెద్దదని, దాని పరిమాణం 180కోట్ల డాలర్లని అధికారులు తెలిపారు. భారత్‌లో రెండు నగల కంపెనీలకు, మొబైల్ యాప్ కుంభకోణానికి దీనితో సంబంధం ఉంది. హాంకాంగ్,భారత్‌తోపాటు మరికొన్ని దేశాల్లో దీనిపై దర్యాప్తు జరిపారు. ఎలక్ట్రానిక్స్, రత్నాలు, ఆభరణాల లావాదేవీల ద్వారా నేరస్థులు నగదు అక్రమ చలామణికి పాల్పడ్డారని అధికారులు తెలిపారు. ఈ కుంభకోణంలో 34 యేళ్ల వ్యక్తిని, అతడి భార్య, సోదరుడు, తండ్రితోపాటు మరి ముగ్గురు హాంకాంగ్ వాసులను అరెస్టు చేశారు.

emtpy file:Layout 1 1/1/02 8:52 AM Page 1



## పేటలో డిజిటల్ స్థాయిలో టిడిపి ప్రచారం..



నక్కపల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు అందించబోయే పథకాలను వివరించడానికి పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమాలను ప్రజలకు ఎప్పటికప్పుడు అర్థం అవ్వడానికి ఉపయోగపడే డిజిటల్ చైతన్య రథాన్ని (డిజిటల్ వాహనాన్ని) నక్కపల్లి మండలం క్రిష్ లేఅవుట్ వద్ద శుక్రవారం రాత్రి నియోజకవర్గంలోని తెలుగుదేశం, కార్యకర్తల సమక్షంలో టిడిపి రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు, నియోజకవర్గం ఇంచార్జ్ వంగలపూడి అనిత చేతుల మీదుగా ప్రారంభించారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించడం జరుగుతుందని బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాలపై ఈ ప్రచారం నిర్వహించనున్నామని చెప్పారు. మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఉన్నారు.

## నక్కపల్లి సిఐను కలిసిన టిడిపి మత్స్యకార నాయకులు..



నక్కపల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

నక్కపల్లి సిఐగా బాధ్యతలు చేపట్టిన అంబటి విజయ్ కుమార్‌ను మండలంలోని పెద్ద తీనార్ల గ్రామానికి చెందిన ఎంపీటీసీ, సభ్యులు మత్స్యకార నాయకులు మెరుగు నాగేశ్వరరావు, టిడిపి నాయకులు దేవుడు తోపాటు పలువురు నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## అవగాహనతోనే రహదారి భద్రత సాధ్యం : జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి

### రింగ్ రోడ్డు నుండి నెహ్రూచౌక్ వరకు ర్యాలీ



అనకాపల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

అందరిలో అవగాహన కలిగించడం మూలంగానే పటిష్టమైన రహదారి భద్రత సాధ్యమవుతుందని జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి చెప్పారు. 35వ రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా శనివారం స్థానిక రింగ్ రోడ్డు జంక్షన్ నుండి నెహ్రూచౌక్ వరకు పోలీసు, రవాణాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహనా ర్యాలీకి కలెక్టరు, ఎస్.పి. ముఖ్య అతిథులు గా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ, నిర్మాణం,సాధికారిత, అవగాహన (ఇంజనీరింగ్, ఎన్‌పవర్ మెంట్, ఎడ్యుకేషన్) అనుసరించి నట్లయితే ఎటువంటి ప్రమాదాలు సంభవించవన్నారు.హొరోడ్లు, ట్రాఫిక్ లైట్లు, చిహ్నాలు మొదలైనవి పాడైనట్లయితే వెంటనే తగిన మరమ్మత్తులు చేయడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారికి జరిమానాలు విధించడం, వాహనదారులు, చోదకులు, ప్రయాణికులు, బాటసారులకు ఎప్పటికప్పుడు క్షుణ్ణమైన అవగాహన కలిగించాలన్నారు. జిల్లా అవగాహనా సదస్సులు, తనిఖీలు విస్తృతంగా చేయడం మూలంగా రోడ్డు ప్రమాదాలు తగ్గాయని చెప్పారు. ప్రమాదాలను తగ్గించేందుకు కృషి చేస్తున్న పోలీసు, రవాణా అధికారులు, సామాజిక కార్యకర్తలను ఆయన అభినందించారు. పోలీసు సూపిరింటెండెంట్ కె.వి.మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రమాదాలకు అవకాశం వున్న బ్లాక్ స్పాట్‌లను గుర్తించి డ్రైవర్లనుఅప్రమత్తడం చేయడం, జరిమానాలు, అవగాహనా సదస్సులను నిర్వహించడం వలన ప్రమాదాల సంఖ్య, స్థాయి తగ్గిందని తెలిపారు.హొ పాఠశాలలలు, కళాశాలలో విద్యార్థులకు, ఆటో, బస్సు, లారీ డ్రైవర్లకు అవగాహన కలిగించడం, గత అనుభవాలను పరిగణనలోనికి తీసుకుని తగిన చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. నిపుణులు ఎప్పటికప్పుడు మార్గదర్శకాలు రూపొందించడం, అధికారులు వాటిని అమలు చేయడం జరుగుతుందని చెప్పారు. ముఖ్యంగా మద్యంపానం చేసి, మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించక పోవడం వల్లనే మరణాలు సంభవిస్తున్నాయని చెప్పారు. కూడళ్లను దాటుతున్నప్పుడు పెద్దగా హారన్ మ్రోగించరాదన్నారు. బాటసారులు రోడ్డు దాటే సమయంలో జాగ్రత్త వహించాలనిసూచించారు.హొ జిల్లా కలెక్టరు జెండా వూపి ర్యాలీనిహొ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి డి.ఎస్.పి. సుబ్బరాజు, జిల్లా రవాణా అధికారి ప్రకాశరావు, డివిఎంసి సభ్యుడు అప్పారావు, ఆటో డ్రైవర్లు, వాలంటీర్లు, పోలీసు, రవాణా శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజయ్యపేటలో పారిశుధ్య పనులు



నక్కపల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

మండలంలోని రాజయ్యపేట గ్రామ సర్పంచ్ కుమారుడు పిక్కి కామేశ్వరరావు ఆదేశాల మేరకు ఎంపీటీసీ పిక్కి సత్తియ్య ఆధ్వర్యంలో ప్రధాన డ్రైనేజ్ కాలువలో కురుకుపోయిన చెత్తను తొలగించారు. యుద్ధ ప్రాతిపదికన పనులు చేయడంపై గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, సొసైటీ ప్రెసిడెంట్ పిక్కి కోదండరావు, ఐటీడీపీ అనకాపల్లి జిల్లా కమిటీ సభ్యులు మడదా రాంబాబు, ఐటీడీపీ ఇంచార్జ్ కారే తాతజీ, గ్రామ పూజర్లు పిక్కి తాతీలు, పిక్కి దేముడు, ఆర్జిల్లి బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి



అనకాపల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో అవసరమైన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టరు రవిపట్టన్ శెట్టి మండల అభివృద్ధి అధికారులను ఆదేశించారు. శనివారం కార్యాలయంలో జిల్లాలోని ఎంపీడీవోలు జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివిధ గ్రాంట్లక్రింద విడుదలైన నిధులను వేగంగా ఖర్చు చేయాలన్నారు. ప్రాధాన్యతా భవనాలు వేగంగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికే పూర్తి కావచ్చిన పనులను పూర్తి చేయాలన్నారు.హొగుత్తేదారులతో మాట్లాడి పనులను పూర్తి చేయించాలన్నారు.హొఇతర గ్రాంట్ల క్రింద విడుదలైన నిధులను, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను వినియోగించి అవసరమైన పనులను చేయించేలా చూడాలన్నారు. త్వరలో రానున్న ఎన్నికలలో ముందస్తు పనులలో ఎంపిడివోలకు కేటాయించిన పనులను బాధ్యతగా నిర్వహించాలన్నారు.హొమండల ప్రత్యేకాధికారులు, ఈఆర్‌వోల సమన్వయంతో అభివృద్ధి సంక్షేమ పనులు, ఎన్నికల పనులను నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఏపిడి శచీదేవి, గ్రామ వార్డు ఒలంటీర్ల ప్రత్యేక అధికారి మంజులవాణి, డిఎల్‌డివో అరుణశ్రీ, డిఎం అండ్ హెచ్‌ఓ డా.ఏ.హేమంత్, డ్రామా పీడీ ఈ సందీప్, డిపిఓఆర్ శిరీష రాణి జిల్లాలోని ఎంపీడీవోలు పాల్గొన్నారు.

### ఫుడ్ క్రాఫ్ట్ ఇన్విట్యూట్, విశాఖపట్నం అసిస్టెంట్ క్యాటరింగ్

## మేనేజర్ కోర్సును విజయవంతంగా పూర్తి చేసినందుకు వేడుకలు



పీఎం పాలెం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

విశాఖపట్నం, 16 ఫిబ్రవరి 2024- విశాఖ పట్నంలోని ఫుడ్ క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్, హెూటల్ దస్పల్లాలోని త్రివేణి హాల్‌లో జరిగిన గ్రాండ్ వాలెడిక్టరీ ఫంక్షన్‌తో అసిస్టెంట్ క్యాటరింగ్ మేనేజర్ కోర్సు ముగింపును గుర్తించింది. 20-వారాల కోర్సు, భారత సాయుధ దళాలలోని మూడు విభాగాలకు చెందిన విద్యార్థులకు అందించ బడుతుంది. దీనికి డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ రీసెటిల్‌మెంట్- ప్రీ రిలీజ్ కోర్సు మద్దతు ఇచ్చింది. 16 ఫిబ్రవరి 2024న జరిగిన ఈ కార్యక్రమం మధ్యాహ్నం 12గం.కు ప్రారంభమైంది. ఆహ్లాదకరమైన భోజ నం తరువాత జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఎం.జేమ్స్ స్టీఫెన్ హాజరయ్యారు. తన తెలివైన ప్రసంగంలో, స్టీఫెన్ సమయం, జీవితం లోతైన బోధనలను నొక్కి చెప్పారు. సమయం, జీవితం ప్రపంచంలోని ఉత్తమ గురువులు -సానుకూల శక్తి కలిగి ఉండండి, ఆప్టి ట్యూడ్ కంటే ఎక్కువటీ మీ వైఖరి ఎత్తును నిర్ణయిస్తుంది. ప్రిన్సిపల్, డా.కె వెంకటరమణ, పాల్గొనేవారికి, అధ్యాపకులకు, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ రీసెటిల్‌మెంట్ వారి అచంచలమైన మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమ సమన్వయకర్త డా.ఉజ్వల్ ఘటక్, అంకితభావంతో పనిచేసిన సిబ్బంది, ఔత్సాహిక విద్యార్థులతో పాటు, కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో చురుకుగా పాల్గొన్నారు. అసిస్టెంట్ క్యాటరింగ్ మేనేజర్ కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థుల కృషి, అంకితభావాన్ని గుర్తిం చేందుకు వాలెడిక్టరీ ఫంక్షన్ ఒక వేదికగా ఉపయోగపడింది. ఇది వారి విజయాలు, ఫుడ్ క్రాఫ్ట్ ఇన్‌స్టి ట్యూట్, ఇండియన్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ రీసెటిల్‌మెంట్ సహకార ప్రయత్నాలను జరు పుకోవడానికి ఒక అవకాశం. ఫుడ్ క్రాఫ్ట్ ఇనిస్టిట్యూట్ క్యాటరింగ్, హాస్పిటాలిటీ రంగంలో నాణ్యమైన విద్య, శిక్షణను అందించడానికి కట్టుబడి ఉంది. ఈ కోర్సును విజయవంతంగా పూర్తి చేయడం నైపుణ్యం కలిగిన నిపుణులను రూపొందించడంలో దాని అంకితభావానికి నిదర్శనమన్నారు.

## 19న జరిగే శంఖారావంను జయప్రదం చేయండి : మాజీ ఎమ్మెల్యే పల్లా



గాజువాక, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త

ఈనెల 19న, మధ్యాహ్నం 12 గంటల నుంచి మూడు గంటల వరకు జరగబోయే శంఖారావం, కార్యక్రమాన్ని జయప్రదంచేయాలని మాజీఎమ్మెల్యే, విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గం తెదేపా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తెదేపా శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం గాజువాక లంకా గ్రౌండ్స్‌లో ఈనెల 19న జరగనున్న ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లును ఆయన పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు ముఖ్య అతిథిగా విచ్చేయుచున్నారని తెలిపారు. పార్టీ శ్రేణులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట కార్పొరేటర్స్, వివిధ అనుబంధ సంస్థ ప్రతినిధులు సీనియర్ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యానికి శిక్షణ



పీఎం పాలెం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారి సమక్షంలో జిల్లా వైద్యాధికారి వారి కార్యాలయ సమావేశ మందిరంలో ఐఆర్‌ఎడి గురించి జిల్లాలో గల అన్ని ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యానికి శిక్షణ ఇవ్వడం జరిగింది. హెచ్‌ఎంఐఎస్ పోర్టల్ గురించి కూడా శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డా.పి.జగదీశ్వరరావు మాట్లాడుతూ ప్రైవేటు, ప్రభుత్వ ఆసుపత్రులలో ఐఆర్‌ఎడి యాప్‌ను తక్కువ మంది ఉపయోగిస్తున్నారని, అందరూ ఈ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసి ఉపయోగించాలని, ఫారం-ఎఫ్ గురించి, ల్యాబ్స్ రిపోర్ట్స్‌పై పాథాలజిస్ట్ తప్పనిసరిగా కౌంటర్ సైన్ ఉండాలని లేని పక్షంలో సంబంధిత ల్యాబ్‌పై గాని, ఆసుపత్రిపై గాని చర్యలు తీసుకొనబడునని తెలిపారు. పిసిపిఎన్‌డిటి సర్టిఫికేట్ గల స్కానింగ్ కేంద్రములను సంబంధిత అధికారులు తరచుగా తనిఖీలు నిర్వహిస్తారని వారికి సహకరించాలని తెలిపారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి బి.నాగేశ్వరరావు, జిల్లా విస్తరణ మీడియా అధికారి (డెమో) వారు మాట్లాడుతూ పిసిపిఎన్‌డిటి ఐఈసి బోర్డులు రిసెప్షన్ దగ్గర, స్కానింగ్ గది లోపల, బయట 5/3 సైజులో పెట్టాలని, స్కానింగ్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ గదిలో ఉండాలని, ఐఆర్‌ఎడి యాప్ జిల్లాలో గల అన్ని హాస్పిటల్స్ వారు ఇన్‌స్టాల్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.యామినిశాంతి, మెడికల్ అధికారి, ప్రసాద్, ఐఆర్‌ఎడి డేటా మేనేజర్, డా.బి.ఉమావతి, మహిళా ఆరోగ్య అధికారి, వైద్య ఆరోగ్య సిబ్బంది, బి.నాగభూషణం, ఎంపిహెచ్‌ఈఓ సయ్యద్ బేగం, హెల్త్ ఎడ్యుకేటర్ పాల్గొన్నారు.

## పోరాటాలను చిన్నచూపు చూడవద్దు



గాజువాక, ఫిబ్రవరి17,ప్రభాతవార్త

స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం చేసే పోరాటాలను చిన్న చూపు చూడవద్దని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్లు మంత్రి రాజశేఖర్, డి.ఆది నారాయణ అన్నారు. కుర్మన్నపాలెంలో చేపట్టిన ఉక్కు రిలే నిరాహారదీక్ష 1101వ రోజైన శనివారం వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లా డుతూ పోరాటాలను ఎంత ఉద్రితంగా అయిన చేయగలమని, రానున్న కాలంలో కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే ఇదే చేస్తామని హెచ్చరించారు. కార్మికులను ఇబ్బందులు పెట్టి ఏ ప్రభుత్వం ముందుకు వెళ్లలేదన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపుతామని కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక ఐక్యతతో ప్లాంట్ను కాపాడుకుంటామన్నారు. కార్యక్రమంలో నాయకులు చిత్రాడ సన్యాసిరావు, డీసీహెచ్.వెంకటేశ్వరరావు, గోవింద, వెంకటరావు, రాజు, నాయుడు, అప్పారావు, గంగవరం గోపి పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేఖ విధానాలు విడనాడాలి



గాజువాక, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేఖ విధానాలు విడనాడాలని స్టీల్ ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. ప్లాంట్లో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి కార్పొరేట్లకు అప్పగించటం, కార్మిక వ్యతిరేఖ చట్టాలు తెవటం ఇలా అన్ని విధాల అన్యాయం చేస్తుందన్నారు. దుర్మార్గ ఆలోచనలు మాని అన్ని వర్గాల వారికి ఉపయోగపడే విధంగా చేయాలన్నారు. కార్మిక సమ్మెతో యాజమాన్యం, కేంద్ర ప్రభుత్వంలో చలనం రావాలని, కార్మికులకు వేతన సవరణ చేయాలన్నారు. వేతన సవరణ చేయకపోతే భారీ ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఎంకె. నాయక్, గొందేశి ప్రభాకర్రెడ్డి, ఎస్ఏ.నాయుడు, కొమ్ము ప్రసాద్, డి.మోహన్, ఆకుల నూకరాజు, బీటీ.జగదీష్, జీవీ.సుబ్బయ్య, రాథోడ్, గంగవరం గోపి పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీ రాష్ట్ర న్యాయ విభాగ కమిటీ జాయింట్ సెక్రెటరీగా గండేపల్లి త్రినాథమూర్తి



గాజువాక,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త

వైఎస్సార్సీపీ రాష్ట్ర న్యాయ విభాగ కమిటీ జాయింట్ సెక్రెటరీగా గండేపల్లి త్రినాథమూర్తి నియమితులయ్యారు. రాష్ట్ర వైఎస్సార్సీపీ అనుబంధ విభాగాల కమిటీలను నియామకంలో భాగంగా గురువారం కేంద్ర పార్టీ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. విశాఖపట్నం జిల్లా కోర్టు, గాజువాక కోర్టులలో న్యాయవాదిగా 30 ఏళ్ళగా సేవలు అందిస్తున్న గండేపల్లి త్రినాథ మూర్తికి వైఎస్సార్సీపీ పార్టీ గుర్తించి స్టేట్ లీగల్ సెల్ కమిటీ లోజాయింట్ సెక్రెటరీగా నియమించారు. ఈ నియామకం పట్ల తోటి న్యాయవాదులు, అభిమానులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది గండేపల్లి త్రినాథమూర్తి మాట్లాడుతూ వైఎస్సా ర్సీపీ రాష్ట్ర న్యాయ విభాగ కమిటీ జాయింట్ సెక్రెటరీ నియమించినందుకు సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ తనకు ఇచ్చిన బాధ్యతలను తూచా తప్పకుండా పాటిస్తానని తెలిపారు.

## నాఫ్తాలిన్ ప్లాంట్‌లో అగ్ని ప్రమాదానికి యాజమాన్య నిర్లక్ష్యమే కారణం

గాజువాక, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త

నాఫ్తాలిన్ ప్లాంట్‌లో అగ్ని ప్రమాదానికి యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని స్టీల్ సిఐటియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వైటి దాస్, యు రామస్వామిలు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ శనివారం ఉదయం 9 గంటలకు విశాఖ స్టీల్‌ప్లాంట్‌లోని కోకో ఓవెన్ విభాగంలో నాఫ్తాలిన్ ప్లాంట్‌లో అగ్నిప్రమాదం చోటు చేసుకుందని వారు అన్నారు. దీనికి ప్రధాన కారణం అత్యంత ప్రమాదకరమైన ఆయిల్ ఉన్న ప్రదేశంలో వెల్డింగ్ పని చేస్తున్న సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకోకపోవడంతోనే ఈ ప్రమాదం సంభవించిందని వారు అన్నారు. దీనిలో యాజమాన్యం నిర్లక్ష్యం ప్రస్ఫుటంగా కనిపిస్తోందని వారు తీవ్రంగా విమర్శించారు. ఈ ప్రమాదంలో కోట్లాది రూపాయల విలువైన ఎలక్ట్రికల్ మోటార్స్, కేబుల్స్, విలువైన నాఫ్తా అగ్నికి ఆహుతి అయిందని వారు వివరించారు. ఈ సంఘటన తర్వాత దీనిలో ఉత్పత్తి పునః ప్రారంభించడానికి చాలా సమయం పడుతుందని వారు అన్నారు. యాజమాన్యం బాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసుకొని ఇటువంటివి పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టీల్ సిఐటియు కోకో ఒవేన్ విభాగం ప్రతినిధులు మొహిద్దిన్, దేముడు నాయుడు అగ్ని ప్రమాద ప్రాంతాన్ని సందర్శించారు.

## గంజాయి రవాణ చేసిన వారికి సహకరించిన వారిపై కఠిన చర్యలు



హుకుంపేట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

గంజాయి రవాణ చేసిన వారికి సహకరించిన వారిపై కఠిన చర్యలు తప్పవని స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్ఎస్ నాయుడు పేర్కొన్నారు. శనివారం హుకుంపేట వారపు సంతల్లో వాహనాలు తనిఖీ చేపట్టి, సంతకు వచ్చిన అనుమానితుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి, సారా నిర్మూలనే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని దీనిని అధిగమించి గంజాయి రవాణ చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా యువకులు మాదక ద్రవ్యాలకు గంజాయి, సారా రవాణలకు, విక్రయాలకు దూరంగా ఉండాలని ఆయన కోరారు. అలాగే గ్రామాల్లో నాటుసారా, గంజాయి పంట చేసిన గుర్తు తెలియని వ్యక్తులు గ్రామాల్లో తిరుగుతున్నట్లు గుర్తించిన వెంటనే పోలీస్ సిబ్బందికి సమాచారం అందించాలని ఆయన కోరారు. వారపు సంతల్లో వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సిఐ కోరారు. వాహనాలు తోలే ప్రతి వ్యక్తికి తప్ప కుండా డ్రైవింగ్ లైసెన్సు ఉండాలని, వీటితో పాటు బండి కాగితాలు, హెల్మెట్, త్రిబుల్ రైడింగ్ చేసినచో వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



విజయవాడలోని వైకాపా కేంద్ర కార్యాలయంలో ఉత్తరాంధ్ర వైకాపా రీజనల్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, కోకో-ఆర్డినేటర్, రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాధులను మర్యాదపూర్వక కలిసిన రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ వారితోపాటు పొడగట్ల పాపారావు, వెల్లగా ఈశ్వరరావు ఉన్న దృశ్యం -నక్కపల్లి, ప్రభాతవార్త

## మునగపాక జగనన్న కాలనీకి విద్యుత్తు సరఫరా చేయించాలి

### జగనన్న కాలనీలో మంచినీటి సదుపాయం లేక ప్రజలు ఇబ్బందులు -తక్షణమే వీధిలైట్లు ఏర్పాటు చేయాలి -ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న కాలనీ వాసులు



మునగపాక, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

మునగపాక జగనన్న కాలనీకి వెళ్లే ప్రధాన రహదారిలో విద్యుత్ సౌకర్యాలు లేకపోవడం వల్ల ప్రజల నాన్న ఇబ్బందులు పడుతున్నారని, ఆ రహదారి ద్వారా రాత్రులు ప్రయాణం సాగించాలంటేనే ఎంతో భయంగా ఉందని, ఆ రహదారిపైనే పాములు తిరుగుతున్నాయని, తక్షణమే విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని, అలాగే మంచినీటి సౌకర్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని,రహదారి పూర్తిగా గతుకులమయం కావడంతో ప్రజలు నడవడానికి కూడా ఇబ్బందులు పడుతున్నారని రోడ్డు సౌకర్యం కల్పించాలని ఎంపీడీవో మన్మధరావు కాలనీ వాసులు విజ్ఞప్తి చేశారు. మునగపాక రైతు సంఘం అధ్యక్షుడు ఆడారి మహేష్ ఆధ్వర్యంలో ఎంపీడీవోకు విజ్ఞప్తి చేశారు.

## కోరమండల్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి విశేషస్పందన



గాజువాక,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త

కోరమండల్ కంపెనీలో ఇఎస్ఐ వారి సారధ్యంలో కోరమండల్ రిక్రియేషన్ సెంటర్ యందు శనివారం మెగా మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇఎస్ఐసి నుండి ఆర్థోపేడిషన్, ఇఎన్టి సర్జన్, చెస్ట్ ఫిజిషియన్, డయాబెటిస్ట్ తదితర విభాగలకు చెందిన డాక్టర్స్ పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో 264 మంది ఒప్పంద కార్మికులు వైద్య పరీక్షలలో పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో బీపీ, బ్లడ్ షుగర్, ఇసిజి ఈసీజీ, 2డి ఈకో, పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా కంపెనీ డిప్యూటీ జనరల్ మేనేజర్ రెడ్డిపల్లి శ్రీనివాస్ రావు, శ్రీకాంత్, సేఫ్టీ హెడ్ నాగరాజు, నారాయణ పాత్రుడు, ముఖ్యభద్రత అధికారి, ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి శ్రీనివాస్‌రావు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దుకై ఛలో విజయవాడ



గొలుగొండ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

పాతపెన్షన్ రద్దుకై రేపు ఛలో విజయవాడ (ఓట్ ఫర్ ఓపిఎస్) కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనీ ఎపిసిపిఎస్ఈఏ జిల్లా ఉపాధ్యక్షులు జి.రవీంద్ర బాబు పిలుపినిచ్చారు. ఈమేరకు జోగంపేట హై స్కూల్లో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఈప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు పాత పెన్షన్ను పునరుద్దరణ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సుదీర్ఘకాలం ప్రభుత్వ ఉద్యోగిగా ప్రభుత్వంలో భాగంగా ప్రజలకు సేవలందించిన ఉద్యోగ విరమణ అనంతరం ఈసిపిఎస్, జిపిఎస్‌ల కారణంగా ఎంతో దుర్భరం అవుతుందన్నారు. ఇలాంటి ఈ పెన్షన్ హామీ కూడా ఇవ్వని ఎన్నో రాష్ట్రాలు తొలగించి, పాత పెన్షన్ను పునరుద్దరణ చేశాయన్నారు. సిపిఎస్ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, శంకర్రావు, లోవరాజు మణేశ్వరరావు, కుమారి మహాలక్ష్మి, భాను చందర్, చైతన్య, ఇతర ఉపాధ్యాయులు, ఇతర పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో విశ్వకర్మ యోజనపై అవగాహన.. ఉచిత నమోదు సదస్సు



గొలుగొండ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

దేశము ఆర్థికముగా బలోపేతం కావాలనే మహత్తర ఆశయంతో మన ప్రధాని నరేంద్రమోడీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన విశ్వకర్మయోజన పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని బీజేపీ గొలుగొండ మండల అధ్యక్షులు చందక గౌరునాయుడు అన్నారు. ఇంటి వద్ద ఒక అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ప్రతీ చేతివృత్తి దారుడు కూడా కేంద్ర ప్రభుత్వము అందించే పథకం నమోదు చేసువాలన్నారు. ఉచిత శిక్షణను పొంది తరువాత నామమాత్రపు వడ్డీకి ప్రభుత్వరుణాన్ని పొంది ఒక వ్యాపార వేత్తగా పదిమందికీ ఉపాధి కల్పించ వచ్చు అన్నారు. తద్వారా దేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేయాలని కోరారు. దేశప్రజలకోసం పుట్టిన చిన్న బిడ్డనుండి మొదలుకొని వారు తమ్ కాళ్లపై తాము నిలుచునే వరకు నరేంద్రమోడీ ప్రభుత్వం అనేక పథకాలను తీసుకువచ్చిందని, కానీ ఈ రాష్ట్రప్రభుత్వం స్టిక్కర్లు అతికించి వాటిని తమ పథకాలుగా చెప్పుకుంటుదని విమర్శించారు. కేంద్రం అందిస్తున్న ప్రతీ పథకాన్ని ప్రతి కుటుంబానికి చేరువచేస్తూ గొలుగొండ మండలంలో భారతీయ జనతాపార్టీని ప్రతి గుండెకు దగ్గర చేస్తానని, వచ్చే ఎన్నికల్లో ప్రజలంతా నరేంద్రమోడీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం నియోజకవర్గ కో-కన్వీనర్ వెలగజగన్నాథ్, గొలుగొండ మండల ప్రధానకార్యదర్శి పల్లా రమణా యాదవ్, నర్సీపట్నం ప్రధాన కార్యదర్శి పారుపల్లి శ్రీనివాస్, అల్లూరి జిల్లా నాయకులు రేమాల చందర రావు, అరిమెల రాజు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలు పరిశీలన పక్కాగా ఉండాలి : ఆర్.ఓ గీతాంజలి



నక్కపల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాయకరావుపేట రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనల మేరకు అన్ని పోలింగ్ కేంద్రాల్లో పూర్తిస్థాయిలో వసతి సౌకర్యాలు ఉన్నాయా లేదా అనేది పరిశీలించి నివేదిక అందజేయాలని ఆర్వో కే.గీతాంజలి సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సాయంత్రం సెక్టోరియల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయా గ్రామాల పరిధిలో సమస్యత్మక గ్రామాల వివరాలు అందించాలన్నారు. సమావేశంలో ఎమ్మార్వోలు శ్రీకాంత్, శ్యామ్, సూర్యనారాయణ, జయలక్ష్మి, ఎలక్షన్ డీటీ తాతాచార్యులు, ఉప తహశీల్దార్ ఎంవిఎస్ నీరజ, బంగారుపాప, ఇంచార్జ్ ఆర్ఐ కన్నబాబుతోపాటు మండల స్థాయి అధికారులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## మంచినీటి బోరును ప్రారంభం..



నక్కపల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక గ్రామంలో దుర్గాదేవి ఆలయం వద్ద శనివారం మంచినీటి బోరును ప్రారంభించారు. ఎంపీటీసీ సభ్యురాలు కొల్లాటి పార్వతి నిధులతో సుమారు రూ1.2లక్షల వ్యయంతో ఉపమాక దుర్గాదేవి ఆలయం సమీపాన మంచినీటి బోరును తవ్వించారు. ఈ బోరు హెడ్ బిగించారు. అనంతరం శనివారం ఎంపీటీసీ కొల్లాటి పార్వతి, వైసీపీ నేత కొల్లాటి బుజ్జి ఈ బోరును ప్రారంభించారు. అనంతరం పార్వతి మాట్లాడుతూ ఈ వేసవిని దృష్టిలో వుంచుకుని నీటి ఎద్దడి నివారణకు అవసరమైన చోట అదనపు బోర్లు ఏర్పాటుకు ఎంపీటీసీలకు నిధులు కేటాయించడం పట్ల సంతోషం వెలిబుచ్చారు.

## వాలంటీర్ల సేవలు దేశానికే ఆదర్శనీయం

### ఎనలేని సేవలు అందించడంలో వాలంటీర్ల పాత్ర కీలకం -వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



గూడెంకొత్తవీధి,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

గ్రామ వార్డు వాలంటీర్ల సేవలు అద్భుతమని వాలంటీర్ల సేవ దేశానికి ఆదర్శమని వాలంటీర్లు అందిస్తున్న ఉత్తమ సేవలకు గాను రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు లభిస్తున్నాయని పేదలకు మెరుగైన సేవలను అందించగలుగుతున్నామని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. జీకేవీధి మండలంలో శనివారం వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాడేరు నియోజకవర్గ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై అవార్డులు పొందిన వాలంటీర్లకు పురస్కారాలను అందజేసి శుభాభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీకేవీధి మండలంలో 316 మంది వాలంటీర్లకు అవార్డులు వరించాయని వారిలో 311 మందికి సేవా మిత్ర, ఐదుగురికి సేవా రత్న అవార్డులు రావడం జరిగిందని అవార్డు పొందిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి విషయాన్ని ప్రజలకు చేరవేసే విధంగా ఇప్పటివరకు సంక్షేమ పథకాలు నోచుకోని అనేక కుటుంబాలకు సంక్షేమమే లక్ష్యంగా ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరాలనే సంకల్పంతో ప్రతి పథకంలో అందరూ అర్హులు అవ్వాలనే భావనతో వారి దరికి చేర్చినటువంటి వ్యక్తులు వాలంటీర్లు అన్నారు. గిరిజన ప్రాంతంలో వాలంటీర్ వ్యవస్థ ఒక కొత్త చరిత్రను తిరగరాసిందని కొత్త పాలనా విధానానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు.వాలంటీర్ల వ్యవస్థతో గిరిజనులకు జరిగిన మేలు ఇతర ఏ ప్రాంతంలో కూడా జరిగి ఉండదని ఆమె పునరుద్ఘాటించారు. మిగిలిన రాష్ట్రాల్లో కూడా వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలనేటువంటి ఒక కొత్త ఆలోచనకు ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక నమూనా కావడం సంతోషదాయకమన్నారు. గతంలో సేవా మిత్రా, సేవా రత్న, సేవా వజ్రాలకు అవార్డు రూపంలో అందజేసినటువంటి పారితోషికాన్ని కూడా పెంచడం జరిగిందని సేవా మిత్రకు 15000 సేవా రత్నాకి 30,000 సేవా వజ్రాకు 45000 ఈ ప్రభుత్వం పెంచి ఇస్తున్నట్లుగా ఎమ్మెల్యే వెల్లడించారు. సేవ చేసే వ్యక్తులను గౌరవించాలి అనేటువంటి ఆలోచన అద్భుతమని ఈ ఆలోచన ద్వారా ప్రజలకు వాలంటీర్ల ద్వారా మరింత సేవలు అందించాలనే పోటీ తత్వాన్ని ప్రేరేపించడం ప్రతి ఒక్కరూ తమకు తాముగా అవార్డు పొందాలి అనేటువంటి లక్ష్యాలు నిర్దేశించుకునేలా ప్రభుత్వం ఆలోచన చేయడమైనది శుభ పరిణామం అన్నారు. ఎంపీపీ బోయిన కుమారి, జడ్పీటీసి కిముడు శివరత్నం, ఎంపిటిసి పసుపులేటి నాగమణి, సర్పంచ్ కొర్ర సుభద్ర, జర్రెల ఎంపిటిసి ఏ లోవలక్ష్మి, గుమ్మిరేవుల సర్పంచ్ ఎం కమల, ధారకొండ సర్పంచ్ నడిగట్ల రాజు, దారకొండ ఎంపీటీసీ ఎం రామన్న, సీలేరు సర్పంచ్ పాంగి దుర్గో, చింతపల్లి జడ్పీటిసి పోతురాజు బాలయ్య పడాల్, వైస్ సర్పంచ్ కొర్ర రాంబాబు, సీనియర్ నాయకులు అడపా విష్ణుమూర్తి, జీకేవీధి పీఏసీఎస్ చైర్మన్ వంతల అరుణ్ కుమార్, బీసీ సెల్ అధ్యక్షులు పిల్లా బుజ్జి, వైసిపి జిల్లా నాయకులు కంకిపాటి గిరి ప్రసాద్ పాల్గొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త



## సూపర్ 6ను చూస్తే వైసీపీకి వెన్నులో వణుకు పుడుతుంది

టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్



8లో

## ఈజ్ ఇంగ్లీష్-ఉచిత శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఆడారి ఆనంద్‌కుమార్



8లో

# మిలాన్ నేపధ్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు





11లో

## సంసద్ మహారత్న అవార్డు అందుకున్న ఎంపి విజయసాయిరెడ్డి




8లో

## విశాఖ స్టీల్ ప్లాంట్లో అగ్నిప్రమాదం



8లో

## భీమిలి అభివృద్ధి నా ఎజెండా -ప్రజా శ్రేయస్సే నా మదినిండా : అవంతి



8లో

## గ్రామ గ్రామానికి ప్రాధాన్యత... గడపగడపకు సంక్షేమాభివృద్ధి

రూ.15.51కోట్ల నిధులతో చేపట్టిన పనులు ప్రారంభోత్సవం : డిప్యూటీ సీఎం బూడి



8లో

## పార్టీ విజయమే లక్ష్యంగా కార్యాచరణ

34నియోజకవర్గాల ఇన్‌చార్జులు, అబ్జర్వర్లతో సమావేశం
-రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్



8లో




విశాఖపట్నం జిల్లా పార్టీ కార్యాలయంలో ఉత్తరాంధ్ర రీజనల్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర జిల్లాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమన్వయకర్తలతో సమావేశం శనివారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజనల్ కో-ఆర్డినేటర్లు మంత్రి గుడివాడ అమర్నాథ్, విజయనగరం జిల్లా జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు -విశాఖపట్నం, ప్రభాతవార్త

## నారా లోకేష్ శంఖారావం సభ ఏర్పాట్లు పరిశీలించిన మాజీ మంత్రి గంటా



8లో

## నేటి నుంచి పవన్ కళ్యాణ్ పర్యటన

8లో

## చిన్నారులకు అండగా నిలిచినా సీఎం సహాయనిధి

అనాథలైన చిన్నారులకు రూ.10లక్షల చెక్ మంజూరు చేయించిన డిప్యూటీ సీఎం బూడి



8లో

## అండగా ఉంటాను...అధైర్య పడవద్దు...

క్యాన్సర్ బాధితురాలకి రూ.10వేల ఆర్థిక సహాయం -ఎంపీ, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి



8లో

## గడపగడపకులో చీరలు పంపిణి చేసిన సీతంరాజుసుధాకర్



8లో

## శ్రీప్రకాష్‌లో కేంద్రీయ ఔషధ, సుగంధ మొక్కల సంస్థ పరిశోధన కేంద్రం

రైతులకు, విద్యార్థులకు అవగాహన సదస్సు



8లో

## అన్నసమారాధనలో పాల్గొన్న మాజీ మంత్రి ముత్తంశెట్టి



8లో

## తహశీల్దార్ రమణయ్య హత్య కేసులో మరో సంచలనం

ఎమ్మార్వో సోదరుడిగా చెప్పుకొనే రాజేంద్ర అనుమానాస్పద మృతి..



8లో

## నారా లోకేష్ శంఖారావం సభ

విశాఖపట్నం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు విశాఖ ఉత్తర నియోజకవర్గం లో ఈనెల 19వ తేదీన జరగబోవు నారా లోకేష్ శంఖారావం యాత్ర సమావేశం నిర్వహించుటకు విశాఖ ఉత్తర నియోజకవర్గం బిర్లా జంక్షన్ వద్ద గల హ్యుందాయ్ మోటార్ షోరూం ప్రక్కన గల ప్రేవేటు స్థలంలో ఏర్పాటు చేస్తున్న సభాస్థలం ఏర్పాట్లను పరిశీలించారు. సభా వేదిక, సభకు హాజరయ్యే తెలుగుదేశం పార్టీ చెఇందిన ఎంపీలు ఎమ్మెల్యేలు, అతిరధమహారధులు నాయకులు కార్యకర్తలతో సుమారు 5వేల మందికి సరిపడా కుర్చీలను మంచినీటి సరఫరా తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు విశాఖ ఉత్తర నియోజకవర్గం జనసేన ఇన్చార్జి పసుపులేటి ఉషాకిరణ్, జనసేన పార్టీ డాక్టర్ సెల్ ప్రెసిడెంట్ బొడ్డేపలి రఘు విశాఖ ఉత్తర నియోజకవర్గం ఇన్చారిజ విజయ్బాబు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర జిల్లా అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు, నియోజకవర్గం కమిటీ సభ్యులు క్లస్టర్ ఇన్చార్జిలు యూనిట్ ఇన్చార్జిలు ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీప్రకాష్‌లో కేంద్రీయ ఔషధ, సుగంధ మొక్కల సంస్థ పరిశోధన కేంద్రం

విశాఖపట్నం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

శ్రీప్రకాష్ విద్యాసంస్థల అనుబంధ సంస్థ స్పే సెస్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో కేంద్రీయ ఔషధ, సుగంధ మొక్కల సంస్థ పరిశోధన కేంద్రం హైదరాబాద్ నుంచి ప్రధాన శాస్త్రవేత్త డా. జి డి కిరణ్‌బాబు, సీనియర్ ప్రధాన శాస్త్రవేత్త డా. కె వి ఎన్ ఎస్ శ్రీనివాస్, ప్రాజెక్ట్ టెక్నికల్ కృష్ణవంశీ తదితరులు హాజరై రైతులకు, విద్యార్థులకు సుగంధ మొక్కల పెంపకం, ప్రాథమిక ప్రాసెసింగ్ నాణ్యత అంశాలు, మార్కెటింగ్ పై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ప్రధాన శాస్త్రవేత్త డా. జిడి కిరణ్‌బాబు మాట్లాడుతూ సుగంధ మొక్కల పెంపకం ద్వారా వచ్చే నూనె అమ్మకం ద్వారా మనం ఒక చక్కని ఆదాయం వనరుగా పొందవచ్చని విటమిన్ ఏ కి సంబంధించిన ఔషధాలలో ఈనూనె ను వినియోగిస్తారని జంతువులు, కీటకాలు ఈ పంటలను ఏ విధంగానూ నాశనం చేయలేవని కొబ్బరి తోటల నుండు 40శాతం సూర్యరశ్మి తగిలే టట్టగా ఈ మొక్కలను అంతర పంటగా వేసుకోవచ్చుని తెలిపారు. నిమ్మగడ్డి వంటివి బహు వార్షిక పంట అని ఆయన తెలిపారు. నిమ్మగడ్డిలో ఉండే సిట్రిల్ ను మిఠాయి, ద్రవ పానీయాలలో వినియోగిస్తారని నిమ్మగడ్డి సుగంధ తైలాన్ని మనం నిత్యం వినియెగించే సబ్బులు, టూత్ పేస్ట్, సుగంధ పదార్థాల తయారీలో వాడుచున్నారని తెలిపారు. విద్యార్థులకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. సీనియర్ ప్రధాన శాస్త్రవేత్త డా జె కోటేశ్‌కుమార్ మాట్లాడుతూ మొక్కల పెంపకానికి కావలసిన వ్యవసాయ సాగు విధానలపై అవగాహన కల్పించారు. ప్రధాన శాస్త్రవేత్త డా కె విఎన్ ఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ మొక్కలకు ఉన్న మార్కెటింగ్ పరిస్థితులు వాటి ద్వారా నూనె ను తసీపే విధానం వంటివి నమూనా యంత్రం ద్వారా వివరించి రైతులకు,విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శ్రీప్రకాష్ విద్యాసంస్థల అధినేత సిహెచ్ వి కె నరసింహారావు సొసైటీ అధ్యక్షులు డా కంటిపూడి నరేంద్రబాబు, రిటైర్డ్ ప్రన్సిపల్ చీఫ్ ప్రన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ చిత్రపు వాసుదేవరావు, దేవవరపు ఆనంద్‌రావు జగ్గారావు, డి కిరణ్, అదినారాయణతో పాటు అనేకమంది ఔత్సాహిక రైతులు డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొనానరు.

## అన్నసమారాధనలో పాల్గొన్న మాజీ మంత్రి ముత్తంశెట్టి

విశాఖపట్నం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

నిత్య దైవ ఆరాదికులైన మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు శనివారం పిఎం పాలెం ఆర్ హెచ్‌కోలనీలో శ్రీ వెంకటేశ్వరస్వామి మహోత్సవం వేడుకల్లో భాగమైన అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని వేద పండితులు మంత్రోచ్చారణలో భక్తి శ్రద్ధలతో పూజలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసికోవడం జరిగింది. అనంతరం అన్నసమారాధన అధిక సంఖ్యలో హజరైన భక్తులకు ముత్తంశెట్టి వడ్డన చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో దేవాలయం సిబ్బంది, 6వ వార్డు వైసీపీ శ్రేణులు భక్తులు పాల్గొన్నారు.

## పార్టీ విజయమే లక్ష్యంగా కార్యాచరణ

విశాఖపట్నం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో పార్టీని విజయపథంలో నడిపించేందుకు చేపట్టవలసిన కార్యాచరణపై 34 నియోజకవర్గాల సమన్వయకర్తలు పార్టీ అబ్జర్వర్లతో వైసీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ సమాలోచనలు జరిపారని రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి, వైసీపీ ఉమ్మడి విశాఖజిల్లాల డిప్యూటీ రీజినల్ కోఆర్డినేటర్ గుడివాడ అమర్నాథ్ చెప్పారు. ఎండాడలోని పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన ఈసమావేశం అనంతరం మంత్రి అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ 60రోజుల్లో రానున్న ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేసేందుకు రాష్ట్ర ప్రజలు మరీ ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రజలు ముఖ్య భూమికి పోషించనున్నారని చెప్పారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు, ఎన్నికల సమయంలో బూత్ స్థాయిలో చేపట్టాల్సిన కార్యాచరణకు సంబంధించి మార్గదర్శకం చేశారని అమర్నాథ్ తెలిపారు. 2019లో ఎన్నికల్లో కన్నా మరిన్ని ఎక్కువ సీట్లు ఉత్తరాంధ్రలో గెలుచుకోవాలన్న లక్ష్యంతోనే ముందుకు సాగేలా శ్రేణులను సిద్ధం చేస్తున్నామని ఆయన చెప్పారు. గత ఎన్నికల్లో విశాఖ నగరంలో వైసీపీ పెద్దగా సీట్లను దక్కించుకోవడంపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు మంత్రి అమర్నాథ్ సమాధానం చెబుతూ చాలా కాలంగా విశాఖ నగరంలో వైసీపీ పై దుష్ప్రచారం సాగిందని కానీ ఇప్పుడు ఇక్కడి ప్రజల్లో చాలా మార్పు వచ్చిందని వైసీపీని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటున్నారని గతంలో చేసిన తప్పిదాలను ఇప్పుడు చేయమంటూ ప్రజలు పార్టీకి భరోసా ఇస్తున్నారని మంత్రి అమర్నాథ్ చెప్పారు. కాగా ఈ సమావేశంలో ఇటీవల భీమిలిలో జరిగిన సిద్ధం సభ విజయవంతం చేసినందుకు ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజలకు పార్టీ నాయకులుకు సుబ్బారెడ్డి అభినందనలు తెలియజేశారని ఆయన చెప్పారు. లోకేష్ పదేపదే రెడ్ బుక్ చూపడంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు అమర్నాథ్ సమాధానం చెబుతూ లోకేష్ చిన్నప్పుడు చదువుకుంటే ఇప్పుడు నోరు తిరిగేదని నోరు తిరగని లోకేష్ ఏం మాట్లాడుతున్నాడో ఆయనకే అర్థం కావట్లేదని అమర్నాథ్ అన్నారు. వైసీపీ పని అయిపోయింది అంటూ లోకేష్ కుర్చీ మడత పెట్టడంపై మంత్రి స్పందిస్తూ లోకేష్ నాలుక మడత పడిందని ముందు దాన్ని సరిచేసుకోవాలని సూచించారు. జగన్మోహన్‌రెడ్డి దెబ్బకు చంద్రబాబుకు లోకేష్‌కు నాలుక మడత పడిందని వచ్చే ఎన్నికల్లో బాబు కుర్చీ కూడా మడత పడిపోతుందని మంత్రి అమర్నాథ్ జోస్యం చెప్పారు.

## గ్రామ గ్రామానికి ప్రాధాన్యత...గడపగడపకు సంక్షేమాభివృద్ధి

విశాఖపట్నం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

మండలంలో ప్రతి గ్రామానికి ప్రాధాన్యత భవనాలు, రోడ్లు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తూ గడపగడపలో సంక్షేమ పథకాలు అందిస్తూ వారి జీవనాన్ని మరింత అభివృద్ధి వైపు మలిచే విధంగా వైఎస్సీపీ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు తెలిపారు. పారిశీలన నిమిత్తం గ్రామల్లో రూపుదిద్దుకున్నసచివాలయం భవనాలను రైతులకు మెరుగైన సేవలందించే దిశగా ఏర్పడిన రైతు భరోసా కేంద్రాలను గ్రామాల్లోనే ప్రజలకు అత్యంవసర వైద్య సేవలు అందించేందుకు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు గ్రామీణ ప్రజా నీటి అవసరాల నిమిత్తం ప్రతి ఇంటికి కుళాయిలను స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో మంత్రి ప్రారంభించారు. మేడివాడ గ్రామంలో సిసి రోడ్లను వాటర్ ట్యాంక్ రాంగలి నాయుడు పాలెం గ్రామంలో 43.60లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని 23.94లక్షల రూపాయల వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాన్ని 20.80లక్షల రూపాయల వ్యయంతో వైఎస్ఆర్ గ్రామీణ హస్పటల్ ను ప్రారంభించారు. చైడవాడ గ్రామంలో 43.60లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన సచివాలయం భవనాన్ని, 23.94లక్షల రూపాయల వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాన్ని 20.80లక్షల రూపాయల వ్యయంతో వైఎస్ఆర్ గ్రామీణ హస్పటల్ను ప్రారంభించారు. మల్లంపాలెంలో నూతనంగా నిర్మించిన 60లక్షల రూపాయల నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ఇంటింటి కుళాయిలను ప్రారంభించారు. అద్ది గ్రామంలో జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయిలు ఏర్పాటులో భాగంగా ఏర్పాటు చేసి ఇంటింటికి కుళాయి లు గ్రామ సచివాలయ భవనాన్ని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ దాలివలస 43.60లక్షల రూపాయల నిధులతో నూతనంగా గ్రామ సచివాలయ భవనాన్ని, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయిలు, వేల లీటర్ల నీటి సామర్థ్యంతో ఏర్పాటు చేసిన వాటర ట్యాంక్ ను ప్రారంభించారు పిండిగ్రామంలో 43.60లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం భవనాన్ని 23.94లక్షల రూపాయల వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాన్ని 20.80లక్షల రూపాయల వ్యయంతో వైఎస్ఆర్ గ్రామీణ హస్పిటల్ను ప్రారంభించారు. పాతవలస గ్రామంలో జల్జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయిలు ఏర్పాటులో భాగంగా ఏర్పాటు చేసిన ఇంటింటి కుళాయిలు అదనపు నీటి అవసరాల నిమిత్తం వేల లీటర్ల నీటి సామర్థ్యంతో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్ను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో జెడ్పిటీసీ అనురాధ, ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ మండలగ్రామ స్థాయి అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## 60అడుగుల భారీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ

7వ పేజీ తరువాయి..

విశాఖపట్నం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం అక్కయ్యపాలెం హైవేలో జీవీఎంసీ ఆధ్వర్యంలో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ 60అడుగుల భారీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ,విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు, నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి పాల్గొని భారీ జెండాను ఆవిష్కరించారు. కార్పొరేటర్లు రాష్ట్ర జిల్లా నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, డైరెక్టర్లు మండల ఇన్చార్జులు, సచివాలయ సిబ్బంది కన్వీనర్లు, గృహసారథులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు అండగా నిలిచినా సీఎం సహాయనిధి

విశాఖపట్నం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

మండలంలోని వేటలం గ్రామానికి చెందిన ఆదారి దామోదర్ ప్రసన్నలక్ష్మి దంపతులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వీరి సంతానం ఆదారి యశ్విత లక్ష్మి (5) జాహ్నవి చాందిని (6) తల్లిదండ్రులు మృతితో అనాధలైనవారు డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు స్వయంగా అందజేశారు. ఆయన వెంట జెడ్పిటీసీ కర్రి సత్యం మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు సర్పంచ్ శారద నాయుడు, చిన్నం నాయుడు, ఆర్ వి కె నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అండగా ఉంటాను...అధైర్య పడవద్దు...

విశాఖపట్నం ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

సహాయం ఏదైనా ప్రమాద బాధితులకు క్షతగాత్రులకు ఎల్లవేళలా అండగా ఉంటానని విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ అన్నారు. ఈమేరకు శనివారం విశాఖ స్థానిక జీవీఎంసీ 19వ వార్డు పెదజాలరి పేటలో ఓలిశెట్టి ఎల్లమ్మ (56) క్యాన్సర్‌తో బాధపడుతుంది ఈ క్రమంలో శనివారం ఆమె ఇంటికి వెళ్లి నేరుగా 10వేల రూపాయలు ఆర్థిక సహాయం ఆమెకు కుటుంబ సభ్యుల సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఆళ్ల శివగణేష్, 19వ వార్డు వైసీపీ ఇన్చార్జిలు సూరాడ వెంకటలక్ష్మీ, దాస్, వాడమోదుల గణేష్ బెహ్రా వసంత గ్రామ పెద్దలు కన్వీనర్లు, మహిళలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఈజ్ ఇంగ్లీష్-ఉచిత శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఆదారి ఆనంద్‌కుమార్

విశాఖపట్నం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆదారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో యువకులకు ఇంగ్లీషులో నైపుణ్యం పెంపొందించేందుకు డా. మేధా చిరంజీవి చే నిర్వహించబడే ఈజ్ ఇంగ్లీషు ఉచిత శిక్షణ కొరకు అభ్యర్థులుకు నిర్వహించే శిక్షణా కార్యమ్రంలో ఆదారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. తెలుగు భాషను గౌరవిస్తూనే ఇంగ్లీషు భాషను నేర్చుకోవడం మనకు ఎంతో అవసరం శనివారం ఉదయం 10గంటలకు షీలా నగర దగ్గర కిమ్స్ ఐకాన్ హస్పిటల్ అనుకోని ఉన్న విశాఖ డైరీ స్కూల్ ఆడిటోరియం లో ఈజ్ ఇంగ్లీషు ఉచిత శిక్షణ కొరకు అభ్యర్థులుకు నిర్వహించే ఓరియెంటేషన్ అవేర్నెస్ సమినార్ కి వైఎస్ఆర్సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆదారి ఆనంద్‌కుమార్ హాజరయ్యారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ తెలుగు భాషను గౌరవిస్తూనే ఇంగ్ల్ లీష్ కూడా మనం నేర్చుకోవడం ఎంతో అవసరం అని విద్యార్థులకు తెలియజేశారు. కొద్దిరోజుల క్రితం పారిశ్రామిక ప్రాంతంలో నిర్వహించిన జాబ్ మేళలో నిరుద్యోగ యువతీ యువకులు ఇంగ్లీషు భాస రాక ఇబ్బంది పడి ఉద్యోగం పొందలేని నేపథ్యంలో ఈకార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాఠశాలలను ఆధునికరించి ప్రవేటు పాఠశాలలకు దీటుగా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ మహిళలు యువత, ఈ సదా అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన తెలియజేశారు మరింత సమాచారం మేరకు 9000818467, 9000938467 నంబర్లను సంప్రదించగలరని ఆయన తెలిపారు. అనంతరం మేధా చిరంజీవి మాట్లాడుతూ విద్యార్థులు ఇంగ్లీషు భాష మీద పట్టు సాధించాలని ఆయన తెలిపారు.అనుకున్న లక్ష్యం దిశగా యువత పయనించాలని విద్యార్థులకు సూచించారు. ఇంగ్లీషు భాష అంటే భయం వదిలి నేర్చుకుంటే అది భవిష్యత్తులో మీకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వ సలహాదారు మిలీనియం శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోని ఇంగ్లీషు భాషలో నైపుణ్యం సాధించాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు రెహమాన్, వార్డు కార్పొరేటర్లు, మండల పార్టీ ప్రెసిడెంట్లు, జేసిఎస్‌క్లస్టర్ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు వాలంటీర్సు గృహసారధులు జెసిఎస్ సైన్యం విద్యార్థులు సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ పాల్గొన్నారు.

## సంసద్ మహారత్న అవార్డు అందుకున్న ఎంపి విజయసాయిరెడ్డి

జగదాంబ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

ఉత్తమ పనితీరుకనబరిచిన పార్లమెంటేరియన్లకు ఇచ్చే సంసద్ రత్న అవార్డుల ప్రధానోత్సవకార్యక్రమంలో పార్లమెంటరీ స్థాయి సంఘం చైర్మన్ హోదాలో రాజ్యసభ సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నేత విజయసాయిరెడ్డి ప్రతిష్టాత్మకమైన సంసద్ మహారత్న (పార్లమెంటరీ మహారత్న) అవార్డును ఈరోజు ఢిల్లీలో అందుకున్నారు.వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ పార్లమెంటరీ నేత, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి సంసద్ మహారత్న అవార్డును ఉత్తమ పనితీరు కనబరిచిన పార్లమెంటీరియన్లకు ఏటా ఇచ్చే సంసద్ రత్న అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం ఢిల్లీలోని మహారాష్ట్ర సదన్‌లో శనివారం జరిగింది. రవాణా, పర్యాటక,సాంస్కృతిక పార్లమెంటరీ స్థాయి సంఘం చైర్మన్ హోదాలో ప్రతిష్టాత్మకమైన సంసద్ మహారత్న అవార్డును అందుకున్నారు. పార్లమెంటరీ స్థాయి సంఘం మాజీ చైర్మన్ టిజి వెంకటేష్ కూడా ఈ అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ గవర్నర్ తమిళ్‌సై, హోంశాఖ సహాయ మంత్రిఅజయ్‌కుమార్ మిశ్రా, జాతీయబిసికమిషన్ చైర్మన్ హన్‌సరాజ్ అహీర్, సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కిషన్‌కౌల్ ఈ అవార్డు గ్రహీతలకు అవార్డులను అందచేసారు. 17వ లోక్‌సభ కాలంలో టూరిజం, రవాణా, సాంస్కృతిక శాఖ పార్లమెంట్ స్టాండింగ్ కమిటిచైర్మన్‌గా అత్యుత్తమ పనితీరుకుగాను ఈ అవార్డు విజయ సాయిరెడ్డికి దక్కింది.సంసద్‌రత్న, సంసద్‌మహారత్న, సంసద్ ఉత్కృష్ట మహారత్న అవార్డులను పార్లమెంటు సభ్యులు అదిర్‌రంజన్‌చౌదరి, బత్రుహరి మహతా, సుప్రియసులే, శ్రీకాంత్‌ఏక్‌నాధ్ షిండే, హీనా గవిట్, జయంత్ సిన్హా, గద్ది గౌడ, సుదీర్ గుప్తా, అమోల్ రాంసింగ్ కొల్హే, రాజ్‌శర్మ అవార్డులను అందుకున్నారు.

## భీమిలి అభివృద్ధి నా ఎజెండా-ప్రజా శ్రేయస్సే నా మదినిండా అంటున్న అవంతి



జగదాంబ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పాలనలో అవంఇశ్రీనివాసరావుకి జివిఎంసి మధురవాడ జోన్ 6వ వార్డుపరిధలో గల పలులే అవుట్‌లలో నివసించే నివాసితులు మాకు సదుపాయాలుతో కూడిన మెగా పార్కులను నిర్మాణం చేపట్టాలని కోరారని ఎమ్మెల్యే అవంతి తెలిపారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంతోపాటు మంచి ఆరోగ్యం చేకూర్చే విధంగా అందరికి ఉపయోగకరంగా ఉండే విధంగా 9.18కోట్ల రూపాయల నిధులతో షిప్‌యార్డ్‌కోలనీ (యోగా థీమ్‌పార్క్ కోటి90 లక్షలు).వైఎల్‌పిలే అవుట్ (1కోటి 34 లక్షలు పామ్ గార్డెన్‌థీమ్‌పార్క్) లచ్చి రాజులే అవుట్ (స్పోర్ట్‌థీమ్‌పార్క్‌క 2కోట్లు) స్వాతంత్ర్య నగర్ పార్కు (రూ.2కోట్లు)అను వాకింగ్‌ట్రాక్, సెంటర్ ప్లాజా, వాటర్ ఫౌంటేన్, పిల్లలు ఆడుకునే ఆట పరికరాలు, ఒపెన్‌జ.జిమ్, యోగా మెడిటేషన్ సెంటర్, గాజిబోస్, సిట్టింగ్ బెంచీలు, వాలీబాల్‌కోర్టు, బాడ్మింటన్ కోర్టు, దేదీప్యమానంగా వెలుగొందే విద్యుత్ సదుపాయాలం, ఇలా ఎన్నో సుందరీకరమైన వసతులతో మెగా పార్కులను భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు అభివృద్ధి చేసారు ఈ విషయంపై అవంతిమాట్లాడుతూ విశాఖను విశ్వనగరంగా తీర్చిదిద్దడమే జగనన్న లక్ష్యం దానిలో భాగంగా నేప్రాతినిధ్యంవహిస్తున్న భీమిలి నియోజకవర్గంలో అధికారం చేపట్టాకే పార్కులకు మహర్దశ పట్టిందనడానికి నిదర్శనమే కళ్ళకు కనపడుతున్న ఈ పార్కులన్నారు. మౌళికసదుపాయాలతో పార్కులనే అభివృద్ధిచేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అంచెలంచెలుగా భీమిలి అభివృద్ధికి కట్టుబడి ఉన్నాన్నారు. నా ధైర్యం భీమిలి ప్రజలే నా ఆశయం వారి శ్రేయస్సు నా అకాంక్ష .అడిగిన వెంటనే అలసత్వం చూపకుండా త్వరితగతిన పార్కుల నిర్మాణంచేపట్టిన అవంతి వంటిపాలకులే మాకు మళ్లీ కావాలంటుప్రజలు సంతోషంతో ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తంచేసారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్లో అగ్ని ప్రమాదం

గాజువాక, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

విశాఖ స్టీల్ ప్లాంట్లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. క్యాపిటివ్ పవర్ ప్లాంట్లో తప్పిదం కారణంగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్నఅగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అగ్నిప్రమాదంతో ఆ ప్రాంతంలో పొగ కమ్మేసింది. శనివారం ఉదయం జరిగిన ఈ ఘటనపై ఉక్కు కర్మాగారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ఇది స్వల్ప ప్రమాదమని, ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి ప్రాణనష్టం. ఆస్తి నష్టం జరగలేదని తెలిపింది. స్టీల్ ప్లాంట్‌లోని కోక్ ఓవెన్ విభాగంలో నాఫ్తాలిన్ ప్లాంట్‌లో అగ్నిప్రమాదం చోటుచేసకుందని వెల్డింగ్ పనిచేస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. వెంటనే స్టీల్‌ప్లాంట్‌లో సిఐఎస్‌ఎఫ్ ఫైర్ సిబ్బంది సంఘటనకు చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారని ఉక్కు యాజమాన్యం తెలిపింది.

### విశాఖ స్టీల్ ప్లాంట్లో అగ్నిప్రమాదం

నాఫ్తాలిన్ ప్లాంట్‌లో అగ్ని ప్రమాదానికి యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని స్టీల్ సిఐటియు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వైటి దాస్, యు. రామస్వామిలు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం ఉదయం 9గం.కు విశాఖ స్టీల్‌ప్లాంట్ లోని కోకో ఓవెన్ విభాగంలో నాఫ్తాలిన్ ప్లాంట్‌లో అగ్నిప్రమాదం చోటు చేసుకుందని వారు అన్నారు. దీనికి ప్రధాన కారణం అత్యంత ప్రమాదకరమైన ఆయిల్ ఉన్న ప్రదేశంలో వెల్డింగ్ పని చేస్తున్న సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో ఈ ప్రమాదం సంభవించిందని వారు అన్నారు. దీనిలో యాజమాన్యం నిర్లక్ష్యం ప్రస్ఫుటంగా కనిపిస్తోందని వారు తీవ్రంగా విమర్శించారు. ఈ ప్రమాదంలో కోట్లాది రూపాయల విలువైన ఎలక్ట్రికల్ మోటార్స్, కేబుల్స్, విలువైన నాఫ్తా అగ్నికి ఆహుతి అయ్యిందని వారు వివరించారు. ఈ సంఘటన తర్వాత దీనిలో ఉత్పత్తి పునఃప్రారంభించడానికి చాలా సమయం పడుతుందని వారు అన్నారు. యాజమాన్యం బాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసుకొని ఇటువంటివి పునరావృత్తం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారుడిమాండ్ చేశారు. స్టీల్ సిఐటియు కోకో ఓవెన్ విభాగం ప్రతినిధులు మోహిద్దిన్, దేముడు నాయుడు అగ్ని ప్రమాద ప్రాంతాన్ని సందర్శించారు.

## నేటి నుంచి పవన్ కళ్యాణ్ పర్యటన

## మూడురోజులు ఆత్మీయ సమ్మేళనం-21న పొత్తులపై కీలక ప్రకటన?

విశాఖపట్నం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త ప్రతినిధి

ఉత్తరాంధ్ర జిల్లాల్లో జనసేన అగ్రనాయకుడు, సినీనటుడు పవన్ కళ్యాణ్ మూడు రోజులు పాటు పర్యటించనున్నారు. ఆదివారం మధ్యాహ్నం విశాఖ నగరానికి పవన్ కళ్యాణ్ చేరుకుంటారు.విశాఖ ఉమ్మడి జిల్లాలు, తూర్పుగోదావరి జిల్లాలో నాయకులతో పార్టీ పరిస్థితులపై సమీక్షిస్తారు. విశాఖ కేంద్రంగా జనసేన నాయకులతో ఆయన భేటీవుతారు.ఆదివారం సాయంత్రం 5 గంటలకు ఉమ్మడి విశాఖ జిల్లాల ఇన్‌ఛార్జిలతో ఆయన భేటీకానున్నారు. అనకాపల్లిలో ఉన్న జనసేన నాయకులు నాగబాబు పవన్ కళ్యాణ్‌తో కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ కూడా హాజరుకానున్నారని సమాచారం. 20వ తేదీవరకు ఇక్కడ ఉండి, ఢిల్లీలో పొత్తులపై కీలక ప్రకటన చేయనున్నారని సమాచారం.ఇదీ ఇలా ఉండగా, నాగబాబు పోటీపై ఈ పర్యటనలో పవన్ కళ్యాణ్ ప్రకటించే అవకాశం ఉంది. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఉత్తరాంధ్ర నుంచి జనసేన పలు సీట్లు ఆశిస్తోంది. భీమిలి, యలమంచిలి, చోడవరం, పెందుర్తి, గాజువాక, విజయనగరం జిల్లాలో ఒక నెల్లిమర్ల లేదా గజపతినగరం స్థానాలు ఆశిస్తోంది. ఉత్తరాం ధ్ర ముఖ్య నేతలతో పవన్ భేటీ అనంతరం ఈ స్థానాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని పార్టీ వర్గాలు అంటున్నాయి. అదే విధంగా టీడీపీ, జనసేన, బీజెపీల పొత్తుపై 21న పవన్ కీలక ప్రకటన చేయనున్నారు.ఈ మూడు పార్టీలు మధ్య పొత్తు ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే బీజేపీ అగ్రనేతలతో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణలు చర్చలు జరిపిన విషయం పాఠకులకు విధితమే. ఇప్పటికే బీజెపీ ఆశిస్తున్న అసెంబ్లీ, లోక్‌సభ స్థానాల జాబితా ఢిల్లీకి చేరింది. ఈనెల 21న పొత్తులపై స్పష్టమైన ప్రకటన వెలువడే అవకాశం ఉందని టీడీపీ, జనసేన వర్గాలు అంటున్నాయి.

## సూపర్ 6ను చూస్తే వైసీపీకి వెన్నులో వణుకు పుడుతుంది....

### గిరిజన తండాలకు రోడ్డు సౌకర్యం కల్పిస్తాం -అత్యవసర సేవల కోసం ఫీడర్ ఆంబులెన్‌స లు ఏర్పాటు చేస్తాం -గిరిజన గ్రామాల ప్రజలకు యువనేత భరోసా

విశాఖసిటీ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

గత ఎన్నికలముందు జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రావడానికి నవర్నతాలు అని రాష్ట్ర ప్రజలకు చెప్పారని అవి ఇప్పుడు నవమోసాలు గా తయారు చేసి ప్రజలకు మోసం చేస్తూన్నారని టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. నారా లోకేష్ చేపట్టిన శంఖారావం సభ కోసం శనివారం ఎస్.కోట చేరుకున్నారు. అక్కడ కోళ్ల లలితకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి అధికసంఖ్యలో అభిమానులు, ప్రజలు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాతకు తగ్గ మనవడుగా తండ్రికి తగ్గ కొడుకుగా ప్రజల్లోకి వెళ్లి 226 రోజులు ఎండనకా, వాననకా యువగళం పాదయాత్ర చేశారని తెలిపారు. ఎస్. కోట జనసేన సమన్వయకర్త సత్యనారాయణ మాట్లాడుతూ విధ్వంసక పాలనలో దెబ్బతిన్న రాష్ట్రాన్ని గాడీలో పెట్టేందుకు జనసేన టీడీపీ ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందని ఇందు కోసం ఇరుపార్టీ కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలని చెప్పారు. అనంతరం నారా లోకేష్‌మాట్లాడుతూ తమ గ్రామాలకు రోడ్డు కనెక్టివిటీ లేకపోవడంతో అనారోగ్య సంభవించినపుడు ప్రజల ప్రాణాలు గాలిలో దీపంలా మారాయని ఎస్.కోట నియోజవర్గం, మూలబోడ్డవరం, చిట్టంపాడు గ్రామస్తులు ఆవేదనను విన్నానని చెప్పారు. వారు అడిగిన రోడ్డు మార్గాలు పై చొరవ చూపిస్తామని తెలిపారు. ఎస్.కోట యువనేతకు వినతులు అందజేశారు. క్రమశిక్షణకు పట్టుదలకు మారు పేరు ఎస్.కోట అని ప్రజలు ఉత్తరాంధ్ర గర్జించిందని తెలిపారు. ఇప్పటిదాకా జగన్ ఉత్తరాంధ్ర ప్రజలతో ఆడుకున్నాడని రాబోయే రెండు నెలల్లో ప్రజలు జగన్‌కు ఫుట్‌బాల్ ఆడబోతున్నారని తెలిపారు. అక్కడ నుండి పెందూర్తి నియోజకవర్గం చేరుకున్నారు. వేపగుంట లో జరిగిన శంఖారావం లో జనసేన సమన్వయకర్త పంచర్ల రమేష్ బాబు మాట్లాడుతూ గతంలో ఎందరో పాదయాత్ర చేశారని అడుగడుగునా ఆడ్డంకుల నడుమ యోధుడిలా పాదయాత్ర పూర్తి చేశారని ఆయన తెలిపారు. మాజీ మంత్రి టీడీపీ నాయకులు బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ 1982 లో రామరాజ్యాన్ని స్థాపించేందుకు అన్న ఎన్‌టీఆర్ తెలుగుదేశం పార్టీనీ స్థాపించారని తెలిపారు. ఆ తర్వాత తెలుగువారు ఖ్యాతిని ప్రపంచం నలుమూలల తీసుకెళ్లే ఆయిదేళ్ల రా క్షసపపాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్న నవతరం నాయకుడు నారా లోకేష్ అని చెప్పారు. అనంతరం నారా లోకేష్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర గర్జించింది ఆ గర్జనకు ప్యాలెస్ పిల్లి ఉచ్చబోసే రోజులు త్వరలోనే రాబోతున్నాయని తెలిపారు. పోరాటాల పురిటిగడ్డ మన ఉత్తరాంధ్ర అని అన్నారు. అక్కడ నుండి భీమిలీ నియోజవర్గం తగరపువలస లో నిర్వహించిన శంఖారావం సభలో నారా లోకేష్‌పాల్గొన్నారు. భీమిలీ ఇన్చార్జి కోరాడ రాజాబాబు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలను ఎదుర్కోవడం బాబు సూపర్ సిక్స్ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం పై కేడర్ కు దిశానిర్దేశం లోకేష్ చేయనున్నారని తెలిపారు. తరగపువలస జనసేన సమన్వకర్త పంచకర్ల సందీప్ మాట్లాడుతూ 2019 కి ముందు తన పై ఒక్క కేసు కూడా లేదని వైసీపీ వచ్చాక హత్యాయత్నం కేసుతో సహా 18 కేసులు పెట్టారని తెలిపారు. ఏపీలో వైసీపీ అధికారంలోకి వచ్చాక మహిళలపై 43 శాతం అఘాయిత్యాల జరిగాయని ఆయన ఆరోపించారు. విశాఖ పార్లమెంటు టీడీపీ ఇన్‌చార్జి ఎం.భరత్ మాట్లాడుతూ తన జీవితంలో ఇటువంటి అరాచక ప్రభుత్వాన్ని గతంలో ఎన్నడూ చూడలేదని ఆయన తెలిపారు. బతుకు, బతకనివ్వండి అన్నది చంద్రబాబు సిద్ధాంతం అని చెప్పారు. నారాలోకేష్‌మాట్లాడుతూ ఉత్తరాంధ్ర గర్జించిందని ఆ గర్జనకు ప్యాలెస్ పిల్లి మియావ్ అనే పరిస్థితికి వచ్చిందని తెలిపారు.

## గడప గడపకులో చీరలు పంపిణి చేసిన సీతంరాజుసుధాకర్

జగదాంబ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

గడప గడపకు కార్యక్రమంలో భాగంగా రాజకీయ నాయకుడు సీతంరాజు సుధాకర్ 31వ వార్డులో వార్డు ఇన్‌చార్జి బత్తిన నాగరాజు, బత్తిన నవీన్‌ఇతర నాయకులతో కలిసి 31వ వార్డు గొల్లవీధి, జైల్‌రోడ్డు, కనకల వీధుల్లోని మహిళలకు చీరలు పంపిణి చేసారు. రేపు రెల్లివీధిలోని పేదమహిళలకు చీరల పంపిణి కార్యక్రమం ఏర్పాటుచేసినట్టు తెలిపారు.

## ఎస్ఐ ప్రసాదరావుకు జిల్లా ఎస్పీ మురళీకృష్ణ అభినందన




మునగపాక, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

విధి నిర్వాహణలో అంకితభావంతో పని చేస్తున్న మునగపాక ఎస్సై ప్రసాదరావును జిల్లా ఎస్పీ మురళీకృష్ణ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మురళీకృష్ణ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని ఎస్సై అందుకున్నారు. అనకాపల్లి ఎస్పీ కార్యాలయంలో జరిగిన క్రైమ్ మీటింగ్లో ప్రశంసాపత్రం అందుకున్నారు.

## షెడ్యూల్ ప్రాంతాల్లో జీఓ 3 ప్రకారం డీఎస్సీ పోస్టులు భర్తీ చెయ్యాలి

### ఆదివాసి గిరిజన సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ డిమాండ్

అరకులోయ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త




రాష్ట్ర ప్రభుత్వం జీఓ.నెం.3 అమలు చెయ్యకుండా 2024 డీఎస్సీలో ఆదివాసీలను దగాచేసి, గిరిజనేతరులకు 99శాతం పోస్టులో అవకాశం కల్పించడన్ని ఆదివాసీ గిరిజన సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, షెడ్యూల్ ప్రాంతాల్లో జీఓ నెం.3 ప్రకారం పోస్టు భర్తీ చేయాలని ఆదివాసి గిరిజన సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం అరకులోయలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కిల్లో సురేంద్ర, అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ మూడు అమలు చేయకుండా 2024 డీఎస్సీలో ఆదివాసీలను దగా చేసి గిరిజనేతరులకు 99శాతం పోస్టుల అవకాశం కల్పిస్తుందని దీనిని ఆదివాసి గిరిజన సంఘం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన సంక్షేమ శాఖ నోటిఫై చేసిన 506 పోస్టులో ఆదివాసీలకు దక్కేది కేవలం 25 మాత్రమేనని అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, రంపచోడవరం లో 153 పోస్టులకు ఆదివాసీలకు దక్కేది 9 మాత్రమేనని, గిరిజనేత రులు మాత్రం పొందేది 144 పోస్టులని పేర్కొన్నారు. అలాగే ఏలూరు జిల్లా షెడ్యూల్ ప్రాంతాల్లో నోటిఫై చేసిన మొత్తం పోస్టులు280 పోస్టులకు గాను ఆదివాసీలకు దక్కేది కేవలం 12 పోస్టులేనని చెప్పారు. అదేవిధంగా మన్యం పార్వతిపురం జిల్లాలో కూడా10 పోస్టులకు మించి పోస్టులు ఆదివాసీలకు దక్కడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకటించిన డీస్సీలో పాడేరు ఏజెన్సీలో పనిచేస్తున్న 186 గిరిజన సిఆర్‌టి పోస్టులు మాయం చేస్తూ, ఆయా పోస్టుల్లో గిరిజనేతరులకు డీస్సీ ద్వారా ప్రభుత్వం అవకాశం కల్పించి ఆదివాసీల నోట్లో మట్టి కొడుతుందని వారు విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా 191 గిరిజన గురుకులాల్లో 517 డీస్సీ పోస్టులు నోటిఫై చేయగా వాటిలో పనిసేస్తున్న 517 ఔట్ సోర్సింగ్ టీచర్ పోస్టులు మాయం చేస్తుందని, ఇందులో అత్యధిక శాతం ఆదివాసీలు పనిచేస్తున్నారని, వారందరిని డీస్సీ ద్వారా దొలగించి గిరిజనేతరులకు పోస్టుల్లో అవకాశం కల్పించడం పట్ల ఆదివాసీ గిరిజన సంఘం తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. జీఓ నెంబర్ 3 అమలు జరిగి ఉంటే శతశాతం పోస్టులు ఆదివాసీలకు దక్కేవన్నారు. ఈ డీస్సీలో జీఓ 3 అమలు చెయ్యకుండా రాష్ట్ర ప్రభుత్వం గిరిజనేతరులకు 99 శాతం పోస్టులకు పొందే అవకాశం కల్పించి ఆదివాసీల నోట్లో మట్టి కొట్టి కేవలం ఒక శాతం పోస్టులకు అవకాశం ఇవ్వడన్ని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీవో నెంబర్ 3ను అమలుచేసి షెడ్యూల్ ప్రాంతాల్లో డీఎస్సీ నియామకల్లో 100 శాతం ఆదివాసులకు దక్కేలా చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## జ్యుడిషియల్, పోలీసు అధికారులకు ఇంటరాక్టివ్ సెషన్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



పోలీస్ కమిషనర్ రవి శంకర్ ఆధ్వర్యంలో నగర పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో జ్యుడిషియల్, పోలీసు అధికారులకు ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కన్విక్షన్ రేటును మెరుగు పరచడం, ఇటీవల సవరించిన ప్రధాన, చిన్న చట్టాలపై స్పష్టత పొందడం, కేసుల దర్యాప్తులో ఏవైనా లోపాలు ఉంటే వాటిని గుర్తించి సరిదిద్దడం, కన్విక్షన్ శాతాన్ని పెంచడంలో అధికారుల పాత్ర, పోలీసు అధికారులకు ఉపయోగపడే న్యాయ పరిజ్ఞానాన్ని పరస్పరం పంచుకోవడం. కన్విక్షన్ రేటును పెంచే దిశగా అన్ని అంశాలను పరస్పరం చర్చించుకొని, పలు ఉమ్మడి నిర్ణయాలను తీసుకోవడంతో పాటుగా, సాంకేతికతను మరింత అందిపుచ్చుకుంటూ కేసులు త్వరితగతిన పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. జాయింట్ సీ.పీ కే.ఫక్కీరప్ప కాగినెల్లి, డి.సి.పి-1 వి.ఎన్. మణికంఠ చందోలు, డి.సి.పి-2 ఎం.సత్తిబాబు, డి.సి.పి(క్రైమ్స్) పి.వెంకటరత్నం, జ్యుడిషియల్ అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు నగర పోలీసు ఉన్నతాధికారులు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తహశీల్దార్ రమణయ్య హత్య కేసులో మరో సంచలనం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన తహశీల్దార్ రమణయ్య హత్య కేసులో మరో సంచలనం వెలుగు చూసింది. బొండపల్లి తహశీల్దార్ సనపల రమణయ్య హత్య కేసులో వాస్తవాలను వెలికి తీసేందుకు ఇప్పటికీ పోలీసుల దర్యాప్తు జరుపుతూనే ఉన్న సమయంలో అతని సోదరుడిగా చెప్పుకొంటున్న ప్రధాన రాజేంద్రప్రసాద్ అలియాస్ రాజేంద్ర(40) అనుమానాస్పద మృతి చెందిన విషయం శనివారం బయట పడింది. ఆయన ఆత్మహత్యకు పాల్పడినట్టు తెలుస్తుంది. ఎమ్మార్వో రమణయ్య హత్య జరిగిన తర్వాత రోజు ఘటనా స్థలి వద్ద రాజేంద్ర హడావుడి చేసిన సంగతి తెలిసిందే. తనతో పాటు రమణయ్య కుటుంబ సభ్యుల్ని రియల్ ఎస్టేట్ బ్రోకర్ ప్రసాద్ అనే వ్యక్తి హత్య చేస్తానని బెదిరించినట్టు అప్పట్లో రాజేంద్ర మీడియా ముందుకు వచ్చి ఆరోపించారు. ఆ రోజు తనను కూడా హత్య చేస్తామని బెదిరించడం వల్ల తాను ఇంట్లోనే దాక్కున్నట్టు మీడియాకు తెలిపారు. ఈ నేపథ్యంలో రాజేంద్ర శ్రీకాకుళంలో బలవన్మరణం చెందినట్టు తెలియడంతో ఈ కేసులో మరిన్ని అనుమానాలు పెరిగిపోతున్నాయి. నిందితుడు మురారి పోలీసుల కస్టడీలో చెప్పిన నిజాలేంటి..? కన్వేయన్స్ డీడ్ వ్యవహారం కాకుండా ఇంకేదైనా ఉందా..? మురారి కాల్ రికార్డులో దొరికిన ఆధారాలేంటి..? ఈ కేసులో అసలు నిజాలు బయటపెట్టడానికి పోలీసులు జాప్యం ఎందుకు చేస్తున్నారు..? తెర వెనుక దాగిఉన్న పెద్దలెవరు..? అనే అనుమానాలు ఉండనే ఉన్నాయి. అంతలోనే తహశీల్దార్ రమణయ్య సోదరుడిగా చెప్పుకొనే రాజేంద్ర ఆత్మహత్యకు పాలపడినట్టు తెలియయడంతో ప్రజల్లో మరిన్ని అనుమానాలు రేకెత్తుతున్నాయి.

# విశాఖ దక్షిణంలో విశ్వబ్రాహ్మణులకే టిక్కెట్లు ఇవ్వాలి

## తాళ్ళాబత్తుల అప్పలాచారి డిమాండ్



విశాఖపట్నం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

విశాఖ దక్షిణ నియోజకవర్గం లో అత్యధిక శాతం ఉన్న విశ్వబ్రాహ్మణకులానికి ప్రధాన రాజకీయ పార్టీలు ప్రాధాన్యత కల్పించాలి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సీట్లను కేటాయించాలని విశ్వబ్రాహ్మణ మహాసేన (బీసీ) డిమాండ్ చేసింది. ఈసందర్భంగా నగరంలో డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విశ్వబ్రాహ్మణ సంఘాల నేత తాళ్ళాబత్తుల అప్పలాచారి మాట్లాడుతూ ఇంతవరకు విశ్వబ్రాహ్మణులకు ఏ పార్టీ వారు సరియైన గుర్తింపు ఇవ్వలేదు అని విచారం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికలలో విశ్వబ్రాహ్మణులకు ఎమ్మెల్యేలను ఎమ్మెల్సీల టిక్కెట్లు ఇవ్వవలసిందిగా విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు ప్రధాన పార్టీలను కోరుచున్నారు. రాబోయే ఎలక్షన్లో విశ్వబ్రాహ్మణ జనాభా ఏపీలో 24లక్షల మంది ఉన్నారు. వీరికి ఇంతవరకు ఏ రాజకీయ పార్టీ నాయకులు గుర్తింపు లేదు ఈసారి ఎలక్షన్లో విశ్వబ్రాహ్మణులను సరియైన గుర్తింపు ఇస్తారని డిమాండ్ చేశారు. ఏ పార్టీ వాళ్ళు కూడా వారి మాటలను నిలబెటుకోలేదు అని ప్రధాన పార్టీ తరుపున ఎమ్మెల్యేగా పోటీ చేయాలని తమ సంఘం వినతి మేరకుపోటీ చేయాలని తమ సంఘం వినతి మేరకు పోటీ చేస్తాను అన్నారు. తమ సామాజిక వర్గంలో ఇద్దరు కార్పొరేటర్లు వున్నారు. కాశీసన్యాసిరాజు, కే సూర్య, ఏ శ్రీనివాస్ లు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో అన్ని ప్రధాన పార్టీలు టికెట్ ఇవ్వాలి అని కోరారు. శివకోటి వాసు మాట్లాడుతూ నగరంలో 25 వేలు గాజువాక లో పదివేలు, జిల్లాలో లక్షమంది జనాభా వుంది అన్నారు. గోడి నరసింహాచారి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో విశ్వబ్రాహ్మణులకు టికెట్ ఇవ్వాలి గత టీడీపీ టికెట్ ఇవ్వకుండా మాట తప్పారు. అని గుర్తు చేశారు. విశాఖ దక్షిణ టికెట్ ఇవ్వాలి ఎమ్మెల్సీ స్దానం అయినా ఇవ్వాలి తమ సామాజిక వర్గంలో ఐదు రకాల వృత్తులు వారు ఉన్నారు. ఈకార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లాబత్తుల శ్రీనివాస్, టీడీపీ నాయకుడు గోడి నరసింహాచారి, మాజీ కార్పొరేటర్ బోదులపాటి ఉమమహేశ్వరరావు కె సన్యాసిరాజు, జి రవి, ఏ శ్రీనివాస్, ఎం నాగేశ్వరరావు, పి ప్రసాద్, సూర్యనారాయణ, కొండబాబు, బి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ గ్రామర్ స్కూల్ సైన్స్ ఫైయిర్



ఆరిలోవ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

స్థానిక 10వ వార్డు ఆదర్శనగర్లో ఉన్న శ్రీ కృష్ణ గ్రామర్ స్కూల్ శనివారం స్కూల్ అధినేత ముని మోహన్‌కృష్ణ ఆద్వర్యంలో సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ ప్రదర్శనలో విద్యార్థిని విద్యార్థులు తమ తమ ప్రతిభను చాటిచెప్పారు. ఆదర్శనగర్ మ్యాప్, సోలార్ సిస్టమ్, రోబోటిక్స్, చంద్రయాన్-3, టెక్నాలజీ కాన్సెప్ట్, కరెంట్, గాలి, ఎర్త్‌క్విక్ అలారం, వాటర్ లెవెల్ ఇండికేటర్, తదితర ప్రాజెక్టులు ప్రదర్శనలో ప్రయోగాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగామండల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సి. హెచ్ రవీంద్రబాబు హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రదర్శనలో సుమారు 260 ప్రాజెక్టులు ప్రదర్శించడం జరిగిందని, అన్ని ప్రాజెక్టులు విద్యార్థుల ప్రతిభను ఆశ్చర్యపరిచేల అద్భుతంగా ఉన్నాయన్నారు. వాటిలో 110 ప్రాజెక్టుల పనిచేసే పద్దతిలో 90 ప్రాజెక్టులు డెమా పద్దతిలో 60 ప్రాజెక్ట్ లు తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల యొక్క మాధుర్యం తెలిపేలా సరికొత్త ఆలోచనలతో ప్రదర్శించారు. ఇలాంటివి నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు పిల్లలను ప్రోత్సహిస్తే వారి ప్రతిభ బయటకు వస్తుందన్నారు.

# జీరో మని పాలిటిక్స్ ధ్యేయం: ఏటిపిపి నేత సంధ్య



విశాఖపట్నం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

తెలుగుప్రజా పార్టీ విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకురాలు సంధ్య శనివారం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్లెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో విశాఖ అసెంబ్లీ అభ్యర్థుల ఎంపిక జరుగుతుంది. రాష్ట్రంలో రాజకీయాల్లో కులం వారసత్వ ప్రాముఖ్యత ఎక్కువగా ఉంది సామాన్య ప్రజల సంక్షేమం కోసం మేధావి వర్గం సహకారంతో ముందుకు వెళతామని పేర్కొన్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ పనితీరు బాగాలేదు ఓటు హక్కు విలువ వివరిస్తాను ఎన్నికల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్ల ప్రకారం టిక్కెట్లు ఇస్తాము విద్యా వైద్యం అందిస్తాము. రాష్ట్రంలో 174సీట్లు లకు పోటీ చేస్తాము, ఒక్క నెల్లూరు లో జేఎస్ఎస్ పార్టీ పోటీ చేస్తుంది. తమ పార్టీకి ఇప్పటికే 26స్థానాలకు అభ్యర్థులను ప్రకటించామన్నారు. జీరో మని పాలిటిక్స్ కోసం కృషి చేస్తాము అవినీతి రహిత పాలన అందిస్తాము సీతమ్మపేటలో పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసాము అని గుర్తు చేశారు. గంటి మోహనరావు మాట్లాడుతూ బౌద్ధం ప్రజలు ఎలా సంతోషంగా వుండాలి అని బోధిస్తుంది. రాష్ట్ర ంలో బౌద్ధ మతంకి ప్రజలు ఒక అవకాశం ఇవ్వాలి అని కోరారు. పార్టీ నేత సాయేశ్వరరావు, మాట్లాడుతూ బీసీ ముఖ్యమంత్రి రావాలి అన్న ఆశయం నచ్చి పార్టీలో చేరాను అన్నారు.

# రేపు ఆస్ట్రేలియా అడ్మిషన్స్ డే



విశాఖపట్నం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

విదేశీ విద్యను అభ్యసించాలనుకునే వారికి యూనిఎక్స్‌పర్ట్ ఐన సంస్థ మంచి అవకాశాలు, వాటిపై సరైన అవగాహన కల్పిస్తుందని సంస్థ విశాఖ బ్రాంచ్ మేనేజర్ అనిత కొమ్మరాజు తెలిపారు. శనివారం నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈనెల 19న ఆస్ట్రేలియా అడ్మిషన్ల డే కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈకారయక్రమంలో పదికి పైగా ఆస్ట్రేలియా యూనివర్సిటీలు పాల్గొంటున్నాయని విద్యార్థులకి ఇది ఒక సువర్ణ అవకాశం అని పేర్కొన్నారు. ఈ అడ్మిషన్స్ డే హాజరు కావడం ద్వారా అప్లికేషన్ ప్రాసెస్ వీసా సర్వీస్, 25శాతం వరకు స్కాలర్షిప్ పొందవచ్చని తెలిపారు. విద్యార్థుల అర్హత ప్రకారం ఆన్ స్పాట్ ప్రొఫైల్ అసెస్మెంట్ పొందుతారు అన్నారు. ఈ ఆస్ట్రేలియా అడ్మిషన్స్ డే కి హాజరు అయ్యే విద్యార్థులు నేరుగా విశ్వవిద్యాలయ ప్రతినిధులతో మాట్లాడవచ్చు అన్నారు. పూర్తి వివరాలకు 7785968968 ను సంప్రదించవచ్చు అని పేర్కొన్నారు. ఈసమావేశంలో బిజినెస్ డెవలప్మెంట్ ఆఫీసర్ రావాడ నాయుడు అసిస్టెంట్ మేనేజర్స్ శరన్, సైదా , రేఖ తదితరులు పాల్గొన్నారు.

# తూర్పుకాపులకు ఎన్నికల్లో టిక్కెట్లు ఇవ్వని పార్టీలకు తగిన బుద్ధి చెపుతాం

## సంఘం అధ్యక్షుడు గొర్లె శ్రీనివాసనాయుడు



జగదాంబ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

కాపుల పేరుతో స్థానిక తూర్పుకాపులకు అన్యాయం జరిగితే సహించేది లేదని ఉత్తరాంధ్ర తూర్పుకాపు సంఘం అధ్యక్షుడు గొర్లెశ్రీనివాస నాయుడు హెచ్చరించారు. శుక్రవారం నగరంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాలో బిసి తూర్పుకాపులు అత్యధికంగా సుమారు 30 లక్షలు, అలాగే రా ష్ట్రంలో 50లక్షలకు పైగా ఉన్నారన్నారు. మా జనాభా దామాషా ప్రకారం శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి పార్లమెంట్ పరిధిలో స్థానిక తూర్పుకాపులకు అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లుకేటాయించాలని డిమాండ్ చేసారు. 'ఓట్లు మావి-సీట్లు మీవా' అని వలస నాయకులను నిర్మూలించాలని విమర్శించారు. ఎన్నికల్లో ఉత్తరాంధ్ర జిల్లాలో వలసనాయకులను వద్దు-స్థానిక నాయకులే ముద్దు అనే నినాదంతో ముందుకు తీసుకువెళ్తామన్నారు. కాపులకు టిక్కెట్లు ఇచ్చే పార్టీలకు అండగా ఉంటామన్నారు. స్థానిక తూర్పుకాపులను విస్మరించే పార్టీలకు రాబోయే ఎన్నికల్లో మా సత్తాఏమిటో చూపిస్తామన్నారు. ఈ సమావేశంలో ఉత్తరాంధ్ర తూర్పుకాపు8 సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గొర్లెశ్రీనివాసనాయుడు, ఉత్తరాంధ్ర గౌరవ అధ్యక్షులు లంకామోహన్‌రావు, రాష్ట్ర కార్యదర్శి లోగిశా గణేస్, ఉత్తరాంధ్ర తూర్పుకాపు సంక్షేమ సంఘం సహాయ కార్యదణం గోపి, అసిరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వేగన్ స్టోర్‌ను ప్రారంభించిన అమేజాన్‌ఫ్రెష్

జగదాంబ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

భారతదేశంలో శాఖాహారానికి పెరుగుతున్న చైతన్యాన్ని పరిగణనలోనికి తీసుకుని, అమేజాన్ ఫ్రెష్ రనోరూరించే వంటకాలు తయారుచేయడానికి తాజా మొక్కలు ఆధారిత పదార్థాల విస్తృత శ్రేణిరకాలు ప్రసిద్ధి చెందిన బ్రాండ్స్ సో గుడ్, సోఫిట్, ఎఫిగామియా, రాప్రెస్సరి నుండి రెడీ-టు-యూజ్ వస్తువులు కస్టమర్‌స ఎంచుకోవడానికి వేగన్‌స్టోర్‌ను రూపొందించిది. బ్రేక్ ఫాస్ట్‌కోసం స్మూతీ బౌల్‌కావచ్చు, లేదా లంచ్‌కోసం రోస్ట్ చేసిన కూరగాయలతో క్వినోవ సలాద్‌కావచ్చు లేదా డిన్నర్‌కోసం వెజ్జీస్ ప్యాక్డ్ పాస్తా కావచ్చు. సౌకర్యవంతమైన డెలివరీసమయాలతో ముందస్తుగా మీ భోజనాలు గురించి ప్రణాళిక చేయవచ్చునని అమేజాన్‌ఫ్రెస్‌ప్రతినిధి వెల్లడించారు. మొక్కలు అధారిత ఆహారం అందుబాటులో , సమీకృతంగా ఉండటానికి, తోపు, ఆల్మండ్‌మిల్క్, తాజా పండ్లు, కూరగాయలు ఇతర విలక్షణమైన ఉత్పత్తులతో ప్రతి ఒక్కరికి అనుకూలంగా వేగన్‌స్టోర్ అందిస్తోంది. అమేజాన్‌ఫ్రెష్ ఉచిత షిప్పింగ్ అందిస్తుందని, అనగా రూ. 249కి మించిన అన్ని ఆర్డర్లపై ఉచిత డెలివరీ అందిస్తోందన్నారు.

# రోటరీ క్లబ్ విశాఖ పోర్టు సిటి సేవలు అభినందనీయం

## వివిధ సేవాకార్యక్రమాలకు రోటరీ విరాళం రోటరీ గవర్నర్ దత్తాసుబ్బారావు (దత్తా)




జగదాంబ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

రోటరీడిస్ట్రిక్ట 3020లో ఇచ్చాపురం నుండి అమరావతి వరకు బాలికల రెసిడెన్సియల్ హాస్టల్స్ వారికి మహిళా సాధికారతలో భాగంగా వివిధప్రభుత బాలికల హాస్టళ్ళకు పరుపులను విరాళంగా అందించాలని, వారి అవసరాలను గుర్తించి వారి చదువులకు అనుకూలమైన వాతావరనాన్ని సృష్టించాలని రోరీ గవర్నర్ ఆర్. వి. సుబ్బారావు పిలుపునిచ్చారు. శనివారం విశాఖ విజిట్ సందర్భంగా నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోటరీక్లబ్‌విశాఖ పోర్టుసిటీ ఆధ్వర్యంలో శనివారం 100 పరుపులు, 10 సీలింగ్‌ఫ్యాన్లను పెందుర్తిలో సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్‌కుర, పాతడెయిరీఫారమ్ సమీపంలో బాలికల జువైనల్ వెల్ఫేర్ హోమ్‌కు, 40 పరుపులు అందచేసామన్నారు. గత రెండు సంవత్సరాలుగా విజయవంతంగా నడుస్తున్న ఈకార్యక్రమం వారి అభ్యర్థన మేరకు వృత్తిశిక్షణా కేంద్రానికిజగ్‌జాగ్ కుట్టుమిషన్లు, సాగర్‌నగర్‌లో పోర్టు సిటి దత్తత తీసుకున్న ప్రభుత్వ బాలికల అంధుల పాఠశాలకు ఫర్నిచర్‌ను విరాళంగా అందచేసినట్టు తెలిపా18 మంది ప్రతిభావంతులైన బాలికలకు అందచేసారు. వీటికి మొత్తం ఖర్చు రూ. 2,60,000 అని వివరించారు. రోటరీ ద్వారాదాదాపు 99.9 శాతం పోలియో ప్రపంచం నుండి నిర్మూలించబడిందని, పూర్తిగా నిర్మూలించడానికి మరో రెండేళ్ళు పట్టవచ్చని దాని నిర్మూలనకు చివరివరకు సహకరించాలన్నారు రోటరీక్లబ్ విశాఖ పోర్ట్‌సిటి అధ్యక్షులు ఆర్. రామకృష్ణారావు మాట్లాడుతూ పోర్టుసిటి క్లబ్ ద్వారా అన్ని సమయాల్లో నగరానికి సేవ చేస్తున్నామన్నారు. గత 20 సంవత్సరాల నుండి మా రోటరీబ్లడ్‌సెంటర్ కోవిడ్‌సమయంలో 24 గంటలు పనిచేసిందన్నారు. రక్తదాన విబిరాలను నిర్వహించి తద్వారా వచ్చిన రక్తాన్ని నామమాత్రపు ప్రోసెసింగ్ చార్జీలతో పేదలకు ఉచిత సేవలను అందిస్తుందన్నారు. అసిస్టెంట్ గవర్నర్ డివి వర్మ మాట్లాడుతూ సేవలందించే అవకాశం ఉన్నందున ఎక్కువమందిమహిళలను రోటరీలో చేర్చుకుంటున్నామన్నారు. రోటరీ విశాఖ పోర్టు సిటి ట్రస్ట్ చైర్మన్ జి. విశ్వనాథ్‌కు పోర్టుసిటి క్లబ్ అధ్యక్షుడు ఆర్. రామకృష్ణారావు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో పూర్వరోటరీ జిల్లా -3020 గవర్నర్ జి. విశ్వనాథ్, క్లబ్ పూర్వ అధ్యక్షులు జిఎస్. రాజు, క్లబ్ కార్యదరి . కారి కెవి. రమణ, ఇతరక్లబ్ రోటేరియన్లు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అరుదైన శస్త్రచికిత్సతో బాలుడికి ప్రాణభిక్ష పెట్టిన మెడికవర్ వైద్యులు



జగదాంబ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

వాయునాళం ముడుచుకోవడంతో ఇబ్బంది పడుతున్న 18 ఏళ్ళ బాలుడికి అత్యాధునిక పరికరాలతో శస్త్రచికిత్స నిర్వహించి బాలుడి ప్రాణాలను మెడికవర్ ఆసుపత్రి వైద్యులు కాపాడారు. శ్వాసనాళంలో మంట లేదా మచ్చకణజాలం ఉన్నప్పుడు ట్రేకియల్ స్టెనోసిస్ సంభవిసుందని, ఇది శ్వాసనాళాన్ని ఇరుకైనది గాచేసు ందని, దీని వలన శ్వాసతీసుకోవడం కష్టతరం చేస్తుందని వివరించారు. డయాబెటిక్‌తో భాధపడుతున్న ఒరిస్సాకు చెందిన ఈ బాలుడు వాయుప్రసరణకు ఆటకం కల్గుతున్న కారణంగా ట్రేకియల్ స్టెనోసిస్ ఉన్నట్లు గుర్తించారు. హైలెవెల్ స్టోసిస్‌వల్ల ఏ ఆసుపత్రి వైద్యులు ముందుకు రాలేదని, మెడికవర్‌లోని ప్రఖ్యాత పల్మనాలజిస్ట్ డాక్టర్ సుధీర్ తలే ముందుకువచ్చి శ స్త్రచికిత్స చేసి రోగిప్రాణాలను కాపాడి నూతన జీవితాన్ని ప్రసాదించారని తెలిపారు. రోగికి, అతని సహాయకులకు రోగికున్న ఇబ్బందిని వివరించి తర్వాత బ్రోంకో స్కోపీ నిర్వహించారు. ఒత్తిడిని ఉపయోగించిరక్తస్రావం నియంత్రించారు. సిఆర్ఇ బెలూన్‌స్ట్రిక్చర్లను క్రమంగా విస్తరించేలా త్రీ ఇన్ వన్ టెక్నాలజీతో రూపొందించారు ఎనస్తీషియా విభాగం సహకారంతో 3 గంటలు నిరంతరం శ్రమించి ఈప్రక్రియ ద్వారా శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారు. అనంతరం రోగి శ్వాస వెంటనే మెరుగుపడింది అతను స్థిరమైన స్థితిలో డిశ్చార్జ్ అయ్యాడని, ఇటువంటి అరుదైన ప్రక్రియ రాష్ట్రంలోనే మొదటిదని మెడికవర్ వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా రోగికి ప్రాణప్రతిష్ట చేసిన వైద్యులకు, మెడికవర్ సిబ్బందికి రోగి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# అనేక భూ కుంభకోణాలకు శ్రీకారంచుట్టిన వ్యక్తి ఎంపీ ఎంవివి

## ఎంపీ వ్యాఖ్యలపై ఎమ్మెల్యే వెలగపూడి ఆగ్రహం



విశాఖపట్నం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

భూ భక్షకుడు అనేక భూ కుంభకోణాలకు శ్రీకారం చుట్టిన వ్యక్తి ఎంపీ ఎంవివి సత్యనారాయణ ని టీడీపీ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృ ష్ణబాబు ఆరోపించారు. శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంపీ ఎంవివి సత్యనారాయణ భూకబ్జాలకు పాలపడ్డారని స్వయానా విజయసాయిరెడ్డి అన్నారని గుర్తు చేశారు. విశాఖలో వ్యాపారం చేయను హైదరాబాద్ వెళతానన్న ఎంపీ ఎంవివి సత్యనారయణ మాట ఏమైందని ప్రశ్నించారు. తనపై హత్య కేసు ఉందని ఎంపీ ఎంవివి అంటున్నారని ఆ కేసు ఎప్పుడో క్లోజ్ అయిందని వెలగపూడి రామకృష్ణ తెలిపారు ఆరోపణలు చేస్తున్న ఎంవివి కి దము ్మంటే కేసును రీఓపెన్ చేయించాలన్నారు. హత్య కేసు ఉందని ఎంపీ ఎంవివి సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలపై పరువు నష్టం కేసు వేస్తానని తెలిపారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టిన నాటి నుంచి విశాఖలో యాదవులు టీడీపీకి వెన్నుదన్నుగా ఉన్నారన్నారు. వైసీపీ లో వంశీకృష్ణ శ్రీనివాస్‌ను అవమానపరిచారు. కాబట్టే ఆయన పార్టీ మారారనానరు. తాను వంశీకృష్ణ యాదవ్ కలిస్తే ఎంవివి కి ఎందుకు బాద అని ప్రశ్నించారు. మద్యం వ్యాపారం చేసిన తనపై కల్తీ మద్యం కేసులు లేవని కానీ ఎంపి ఎంవివిపై అనేక కేసులు ఉన్నాయని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో ఎంవివిని సముద్రంలో కలపడానికి తూర్పు నియోజకవర్గం ప్రజలు సిద్ధంగా ఉన్నారని జోస్యం చెప్పారు. టీడీపీ జనసేన ప్రభుత్వం రాగానే ఎంవివి చేసిన అక్రమాలపై విచారణ జరిపించి జైలుకు పంపడం ఖాయమని స్పష్టం చేశారు. ఈసమావేశంలో టీడీపీ నాయకులు బొట్టట రమణ కనకరాజు, ఉమ్మి అప్పలరాజు, కార్పొరేటర్లు, బీసీ నాయకులు పాల్గొన్నారు.

# రాబోవు ఎన్నికలను సమర్ధవంతంగా విధులు నిర్వహించాలి

## ప్రణాళికా బద్ధంగా ముందస్తు చర్యలు చేపట్టాలి : అదనపు ఎస్పీ బి విజయభాస్కర్




అనకాపల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

రోబోవు సార్వత్రిక ఎన్నికలను సమర్ధవంతంగా విధులు నిర్వహించుటకు ప్రణాళికా బద్దంగా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు ఎస్పీ బి విజయభాస్కర్ పోలీస్ సిబ్బందికి సూచించారు సార్వత్రిక ఎన్నికల నేపధ్యంలో జిల్లాలోని పోలీస్ అదిఆకరులకు సిబ్బందికి శనివారం అనకాపల్లి రోటరీ క్లబ్ సమావేశా హాలు నందు అదనపు ఎస్పీ ఎన్నికల విధుల నిర్వహణకు సంబందించిన అంశాలపై శిక్షణా తరగతులు నిర్వహించారు. శిక్షణాకార్యక్రమంలో ఎన్నికల విధివిధానాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పలు అంశాలును అదనపు ఎస్పీ స్వయంగా వివరించారు. ఎన్నికల ప్రక్రియ విధి విధానాలు ఎన్నికల నియమ నిబంధనలు ప్రవర్తనా నిమమావళి ఎలక్షన్ సంబంధిత చట్టాలు నేరాలు అక్రమ గంజాయి రవాణా మద్యం, నగదు ఇతర వస్తువులు సీజు చేయి ప్రక్రియ తరచూ గ్రామాలు సందర్శించి సమాచారం సేకరించడం అక్కడ తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు అంశాలపై అధికారులకు అవగాహన కల్పించారు. ఎన్నికల విధుల నిర్వహనలోపోలీసులకు ఉన్న సందేహాలను అదనపు ఎస్పీ నివృత్తి చేశారు. పోలింగ్ ముందు పోలింగ్ రోజు, పోలింగ్ తరువాత తీసుకోవలసిన చర్యలు గూరి రాబోవు ఎన్నికలను శాంతియుతంగ జరిపించేలా ప్రణాళికా బద్దంగా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయినప్పటినుంచి ఎన్నికలవిధులను అంకితభావంతో నిర్వర్తించాలని ఇతరశాఖల అధికారులు సిబ్బందితో సమన్వయంతో ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించుటకు కృషి చేయ్యాలని సూచించారు. ఈకార్యక్రమంలో పరవాడ సబ్ డివిజన్ డిఎస్పీ కె వి సత్యనారాయణ, అనకాపల్లి సబ డివిజన్ డిఎస్పీ వి సుబ్బరాజు ట్రైనీ డీఎస్పీ భవ్య, ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు, గణేష్ కుమారస్వామి జిల్లా పోలీసు అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

# 25 ఎకరాల భూమిని కబ్జా చేసిన ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి గ్యాంగ్

## న్యాయం చేయాలని వేడుకుంటే జగన్ స్టిక్కర్ అతికించి పంపేశారు

## -టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎదుట బాధితుల గగ్గోలు



విశాఖసిటీ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

శంఖారావం సభకి వచ్చిన నారా లోకేష్‌కి సుంకర పైడన్న వినతి పత్రం అందించారు. ఆయన జేబులో సెల్‌ఫోన్‌కి జగనే మా నమ్మకం స్టిక్కర్ అతికించి పంపించారని చూపించారు. కానీ పైడన్నకి జగన్‌గ్యాంగ్ నమ్మకద్రోహం కోట్ల విలువైన 25 ఎకరాల భూమిని కబ్జా చేసి సెల్ ఫోల్ కి జగన్ మా నమ్మకం అంటూ పంపించారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తవలస పంచాయితీ పరిధిలోని అర్ధన్నపాలెం సర్వే నంబర్లు 134,135-2,137,-2,138,2 లో దంతులూరి సూర్యనారాయణ గజపతి రాజుకు చెందిన 25 ఎకరాల 91 సెంట్ల భూమిని బోదుల స్వామి నాయుడు కౌలుకు ఇచ్చారని తెలిపారు. అయితే సూర్య నారాయణ మృతి చెందిన తర్వాత ఆయన వారసులు ముద్దరాజు వెంకటరాజు, తాక్ష్య రవిరాజు, సుంకర పైడన్నలకు భూమిని విక్రయించారని చెప్పారు. ఈ అమ్మకం వ్యవహారం ఉండగానే, కౌలుదారు బోదుల స్వామి నాయుడు ఆ భూమిని తమ పేరు మీద అక్రమంగా రిజిష్టర్ చేయించుకుని తన కుమారులైన అప్పలనాయుడు, విశ్వనాథం, వెంకటరావు, సత్యనారాయణ, సోమినాయుడులకు బదిలీ చేశారని తెలియజేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాస్‌కి తోటి అల్లుడైన బోడల విశ్వనాథం, ఐదుగురు అన్నదమ్ముల ఎమ్మెల్యే సహకారంతో అసలు పట్టా భూమి 25 ఎకరాల 91 సెంట్లు మాత్రమేకాగా 50 ఎకరాల 67 సెంట్లకు నకిలీ పత్రాలు సృష్టించారని ఆయన ఆవేదన వ్యకం చేశారు.

# ఇళ్ల పట్టాల ప్రక్రియ వేగవంతం చేయండి

## జిల్లా జాయింట్ కలెక్టర అశోక



విశాఖపట్నం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

జగనన్న సొంత ఇంటి కలలో భాగంగా ప్రతి ఒక్క లబ్దిదారులకి పేదలందరికీ సొంత ఇంటి కల నేరవేరే విధంగా ప్రతిష్టాత్మకంగ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన సొంతింటి కల ఇంటి పనులను సకాలంలో పూర్తి చేసి అలాగే పెండింగ్లోల ఉనన స్థలాల ప్రక్రియ వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ అశోక్ మయూర్ తెలిపారు. సోమవారం ఆనందపురం స్దానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హౌసింగ్ రివ్యూ కార్యక్రమంలో భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు జెసి అశోక్ మయూర్ ముఖ్య అతిథులుగా పాల్గొని నాలుగు మండలాల సంబంధిత అధికారుల సమక్షంలో రివ్యూ కార్యక్రమం నిర్వహించి రెవెన్యూ పరిధిలోగల సమస్యలను తెలుసుకొని ముందుకు అడుగులు వేయాలి అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం మొత్తం మీద ఎప్పటి వరకు 31 లక్షలు గిల్లులు మంజూరు చేసామని రాష్ట్ర చరిత్రలో ఇన్ని ఇళ్ల స్థలాలు ఇచ్చిన ఘనత జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని స్థలాలు లేకపోతే దానికి అనుగుణంగా చేసి వాళ్ళ కలను నెరవేర్చే బాధ్యత ప్రభుత్వంపై ఉందని శాసనసభ్యులు తెలిపారు. అలాగే శాసనస భ్యులు దృష్టికి చిర్లపాలెం బోని ముచ్చర్ల రైతులు కూడా పట్టదారు పుస్తకాలు మంజూరు చేయలేదని తెలిపారు. అలాగే ఆనందపురం రైతు బజార్ విషయంపై కోన శ్రీను సమస్యపై జెసిపిఈకార్యక్రమంలో భీమిలి ఆర్డిఓ భాస్కర్‌రెడ్డి ఆనందపురం ఎమ్మార్వో హేమంత్ కుమార్ భీమిలి పద్నా భం చిన్న కదలి తాసిల్దారులు అధికారులు మూడు మండలాల ఎంపీపీ లు జెడ్పిటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

# ఈనెలలోపు ఉద్యోగ ఉపాధ్యాయ, కార్మికుల పెన్షనర్ల సమస్యలు

## పరిష్కరించకపోతే ఉద్యమం జేపీసీ ధర్నాలో ఈశ్వరరావు



విశాఖపట్నం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

ఈనెలలోపు ఉద్యోగ ఉపాధ్యయ కార్మికుల పెన్షనర్ల సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమం చేపడతామని ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుల పెన్షనర్ల ఐక్య కార్యాచరణ వేదిక చైర్మన్ కె ఈశ్వరరావు ప్రభుత్వానిక హెచ్చరించారు. ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుల పెన్షనర్ల జేపీసీ ఆధ్వర్యంలో శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఎన్జీవో హోమ్ ఎదుట ధర్నా జరిగింది. ధర్నాలో ముఖ్య వక్తగా ఆయన మాట్లాడుతూ 12వ పీఆర్సీ అమలు చేసి డీఏ బకాయిలు చెల్లించాలని కోరామని ఐఆర్ ఎందుకు పిఆర్‌సి ఇస్తామని బోత్స సజ్జల హామీ ఇచ్చారని కానీ నేటి వరకు అమలు చేయలేదు అన్నారు. పిఆర్సి అమలు చేయకపోతే కనీసం ఐ ఆర్ అయిన ప్రకటించాలని డిమాండ్ చేశారు. జీపీఎఫ్ నిధులు విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులతో చాకిరీ చేయించుకుని సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వ మొండి చేయి చూపిస్తుందని అన్నారు. ఒక స్టేట్మెంట్ కూడా లేదన్నారు. ఉద్యోగులు ఫించన్ దారులకు ప్రతి నెల ఒకటో తేది నాటికి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా ఎంతో కాలంలో పెండింగ్లో ఉన్న ఉద్యోగస్తులు సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్తులో భారీ ఉద్యమం చేపడతామని ఆయన స్పష్టం చేశారు. ధర్నాలో ఏఎన్‌జీఓ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఆర్ రవిశంకర్, ఏపీటీఎఫ్ కె శ్రీనివాసరావు యుటిఎఫ్ డి నాగ భూషణరావు పెన్షనర్స్ నుంచి డి ప్రసాదరావు, పంచాయితీ రాజ్ ఉద్యోగుల జిల్లా సంఘం అధ్యక్షుడు సత్తిబాబు జ్యోతి, అధిక సంఖ్యలో ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# గీతంలో విదేశీ విద్యార్థుల సందడి



విశాఖపట్నం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో వివిధ కోర్సుల అభ్యసిస్తున్న వివిధ దేశాలకు చెందిన విద్యార్థుల ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్జాతీయ విద్యార్థుల యువజనోత్సవం సంయుక్త 24లో శనివారం వివిద విద్యాసంస్థల నుంచి హాజరైన విదేశీ విద్యార్థులు క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. నేపాల్ బంగ్లాదేశ్, న్యూజిలాండ తదితర దేశాలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన సంగీత నృత్య కార్యక్రమాలు విశేషంగా అకట్టుకున్నాయి. ముఖ్యంగా విద్యార్థులు తమ దేశాల సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా వేషధారణతో ఇచ్చిన ప్రదర్శనలు అబ్బుర పరిచాయి అంతకు ముందు గీతం హాస్పిటాలిటి విభాగం ఆధ్వర్యంలో విదేశీ విద్యార్థుల కోసం నిర్వహించిన వివిధ దేశాల వంటకాల ఫుడ్‌ఫెస్టివల్ విద్యార్థులను ఆకర్షించింది ఈకార్యక్రమానికి ఉగాండ దేశపు విద్యా క్రీడల మంత్రిత్వ శాఖ సహయ కమిషనర్ డాక్టర్ టి బైగాన్ ఎడ్డి ముఖ్యఅతిధిగా హాజరై విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గీతం అంతర్జాతీ విద్యార్థుల అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల విభాగం డైరెక్టర్ డాక్టర్ కె పి కిషన్ స్టూడెంట్ లైఫ్ డైరెక్టర్ బాలాకుమార్ పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతిలోనే నాస్తికవాదం




విశాఖసిటీ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

భారతీయ నాస్తిక వాదం, భగవద్గీత ఒక అవలోకన పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమంలో వక్తలు అభిప్రాయపడ్డారు. మార్క్సిస్ట్ అధ్యయన వేదిక ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి సిసిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి. సత్యనారాయణ మూర్తి అధ్యక్షత వహించారు. భారతీయ నాస్తిక వాదం పుస్తకాన్ని ఆచార్య అంజయ్య కార్యక్రమాన్ని పరిచయం చేయగా ఆచార్య కెఎస్ చలం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఇది అధ్యయనం చేయాల్సిన పుస్తకమని ఆయన అభిప్రాయపడ్డారు. భారతీయ మూలాలల్లోని నాస్తిక వాదం ఉందని చెప్పారు. మాజీ ఎమ్మెల్సీ ఎంవీఎస్ శర్మ పుస్తకాన్ని పరిచయం చేశారు. పుస్తక రచయిత ఆచార్య జి. రామకృష్ణ అనువాదకులు వివి మూర్తి, రెంటాల వెంకటేశ్వరరావుతమ స్పందన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ సాహితి ప్రియులు మానం ఆంజనేయులు, చలసాని రాఘవేంద్రరావు, సూరపనేని విజయకుమార్, ఆచార్య బాబయ్య, ఉప్పల అప్పలరాజు, విశాఖ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కె.రామన్న పాత్రుడు



విశాఖసిటీ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

వైసీపీ కాంగ్రెస్ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా విశాఖ జిల్లాకు చెందిన కె. మన్నపాత్రుడు నియమితులయ్యారు. పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రామన్న ప్రాతుడు నియమిస్తూ కేంద్ర పార్టీ కార్యాలయం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. పాత్రుడు పార్టీ ఆరంభం నుండి సేవలందిస్తూ బీసీ విభాగం విశాఖ పార్లమెంట్ అధ్యక్షులుగాను, విశాఖ నగర అధ్యక్షుడు గాను, అయ్యారక కార్పొరేష్ డైరెక్టర్‌గాను సేవలందించారు. పార్టీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు వ్రపతి కార్యక్రమం నిర్వహించి గుర్తింపు పొందిన పాత్రుడు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నియమకానికి కారణమైన జాతీయ అధ్యక్షులు జగన్‌మోహన్ రెడ్డి పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షులు కోలా గోరువులు, జిల్లాలోని ఎమ్మెల్యేలు, నియోజకవర్గ సమన్వయకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# బహిరంగ సభను జయప్రదం చెయ్యండి




విశాఖసిటీ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

ఈ నెల 22 నుండి 25వరకు విశాఖపట్నం లో ఐద్వా జాతీయ కార్యవర్గ సమావేశాలు జరుగుతున్నాయని 22వ తేదీన 2 గంటలకు సరస్వతి పార్క్ నుండి సెంట్రల్ పార్క్ వరకు ప్రదర్శన చేస్తూ సెంట్రల్ పార్క్ వద్ద బహిరంగ సభ నిర్వహించనున్నారని సంఘం సభ్యులు బి. పద్మ తెలిపారు. ఈ మేరకు శనివారం ఈ మేరకు పోస్టర్ ను ఆవిష్కరించారు అనంతరం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరంతరం మహిళ సమస్యల పై పోరాటాలు నిర్వహిస్తున్న విశాఖపట్నంలో ఈ సమావేశాలు జరగడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. 1936 సంత్సరంలో కృష్ణా జిల్లాలలో ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం ఏర్పాడిందని చెప్పారు. ఆ నాటి నుంచి ఈ నాటి వరకు దేశవ్యాప్తంగా మహిళా సమస్యలపై కృషి సాగిస్తుందని తెలిపారు. ఐద్వా అధ్యక్ష, కార్యదర్శులు బి. పద్మ, వై. సత్యవతి, రాష్ట్ర సహాయ కార్యదర్శి డాక్టర్ జి. ప్రియాంక, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్. విమల పాల్గొన్నారు.

## జనరల్ డిఎస్సిలో ఆదివాసులకు తీవ్రమైన అన్యాయం

### గిరిజన సలహా మండలి తీర్మానంకి విరుద్ధంగా జనరల్ డిఎస్సి నోటిఫికేషన్




పాడేరు,ఫిబ్రవరి17,ప్రభాతవార్త

గిరిజనులకు వందశాతం రిజర్వేషన్‌కు చట్టబద్ధత కల్పించాలని గిరిజన సలహా మండల్లో తీర్మానం చేసిన రాష్ట్ర ప్రభుత్వం వాటికి విరుద్ధంగా జనరల్ డిఎస్సి నోటిఫికేషన్ జారీ చేయడం గిరిజన వ్యతిరేక విధానమని ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనర్స మండిపడ్డారు. పాడేరు ఆదివాసీ గిరిజన సంఘం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పి.అప్పలనర్స మాట్లాడుతూ జీవో నెం.3 రిజర్వేషన్లు సుప్రీంకోర్టు రద్దు చేసింది. గిరిజనుల పోరాట ఫలితంగా గిరిజన సలహా మండలిలో ఎమ్మెల్యేలుహా తీర్మానం తీర్మానం చేశారు. టి.ఏ.సి తీర్మానం ప్రకారం ఆదివాసులకు 100% రిజర్వేషన్‌కు చట్టబద్ధత కల్పించాలిలి. మరో పక్క సుప్రీంకోర్టు తీర్పును పున:పరిశీలన చేయాలని పిటిషన్ దాఖలై విచారణ దశలో ఉంటే వాటికి విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీలకు వ్యతిరేకంగా చర్యల తీసు కోవడం వల్లహా ఏజెన్సీ ప్రాంత ఆదివాసులు తీవ్రమైన అన్యానికి గురి అవుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన జనరల్ డిఎస్సిలో 6100 పోస్టులలో ఎస్టీలకు సంబంధించిన సుమారు 1023 పోస్టులను భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. వీటిలోహాఏజెన్సీ ప్రాంతాల్లో సుమారుహా500 పోస్టులు భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్‌లో పేర్కొన్న ఆదివాసులకు మాత్రం రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 40 పోస్టులు మాత్రమే ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసులకు రోస్టర్ పాయింట్లు ప్రకారం కేటాయిం చారు. జనరల్ డిఎస్సీ నిబంధన ప్రకారం ఉపాధ్యాయ పోస్టులు రిక్రూట్మెంట్ అయితే ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక ఆదివాసులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుంది. గిరిజన గురుకులం సొసైటీలోహాసొసైటీ నిబంధన ప్రకారం ఖాళీ పోస్టులను సొసైటీ నోటిఫికేషన్ ద్వారా మాత్రమే భర్తీ చేయాలి. కానీ సొసైటీ నిబంధనలను దిక్కరించి జనరల్ డిఎస్సీలో గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల ఖాళీగా ఉన్న 1800 పోస్టులకు గను 600 పోస్టులను జనరల్ డిఎస్సిలో కలిపి భర్తీకిహానోటిఫికేషన్ జారీ చేయడం గిరిజన సంక్షేమ గురుకుల నిబంధనలు ఉల్లంఘించడమేనన్నారు. ఇప్పటికే గిరిజన గురుకులల్లో వందలాది మంది నిరుద్యోగులు తాత్కాలిక ఉపాధ్యాయుల పేరుతో విధులు నిర్వహిస్తుంటే వారిని రెగ్యులర్ చేయ కుండా అడ్డగోలుగా సొసైటీ నిబంధనలను దొంగల తొక్కి గిరిజన గురుకులల్లో రోస్టర్ పాయింట్లు పేరుతో ఆదివాసీ నిరుద్యోగులను స్కూల్ నుంచి గెంటి వేయడానికి కుట్రపూరితంగ వ్యహరించింద న్నారు. ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టం ప్రకారం ఏజెన్సీలో ప్రాంతాలలోహానివాసానికి అర్హతలేనీ గిరి జనేతరులతోహాజనరల్ డిఎస్సీలో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడానికి జగన్ ప్రభుత్వం పూనుకుంది.హాముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో 2%హా పర్సెంట్ ఉన్న గిరిజనేతరులకు 94శాతం పోస్టులు కేటాయిం చడం రాజ్యంగ స్ఫూర్తికి విరుద్ధమని ప్రభుత్వ చర్య గిరిజన వ్యతిరేక వైకారిను ఖండించాలని అన్నారు. 98 శాతం మంది ఆదివాసులు ఉంటే కేవలం ఐదుశాతం పోస్టులు భర్తీ చేస్తామని ప్రభుత్వం నోటిఫికే షన్‌లో పేర్కొనడం ఐదో షెడ్యూల్ చట్టానికి వ్యతిరేకంగా వ్యహరించడమే కాకుండా వాటిని గుర్తించక పోవడం దారుణం అప్పలనర్స అన్నారు. ఆదివాసులకుహారాజ్యాంగ నిబంధనల ప్రకారం సంక్రమించిన అధికారాలను, రాయితీలను నీరుగార్చడం సరికాదు. రాష్ట్ర ప్రభుత్వం చర్యను అధికార ప్రతిపక్షాల ప్రజా సంఘాలు ఖండించాలని ఆదివాసీ గిరిజన సంఘం కోరుతుందన్నారు. ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు కొర్ర కార్తిక్, జిల్లా కార్యదర్శి కొర్ర జీవన్ కుమార్, జిల్లా నాయకులు సింహాద్రి పాల్గొన్నారు.

## చెడు వ్యసనాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి : పాడేరు ఎస్ఐ లక్ష్మణరావు

పాడేరు,ఫిబ్రవరి17,ప్రభాతవార్త



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ వారి ఆధ్వర్యంలో శనివారం కళాశాలలో ఈ సిగర్, డ్రగ్స్ పొగాకు ఉత్పత్తులు నిషేధం, యువతపై వాటి ప్రభావం అనే అంశంపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా పాడేరు పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణరావు మాట్లాడుతూ చెడు వ్యసనాలకు లోబడకుండా మంచి మార్గాలలో నడుచు కోవాలని అలాగే ధూమపానంకు దూరంగా ఉండాలని, ఈ సిగరెట్స్ అనేది కృత్రిమంగా తయారు చేయ బడినవి కావున వాటిని త్రాగడం వలన శరీరంపై ప్రభావం చూపించి దీర్ఘకాలిక వ్యాధులకు దారితీస్తుం దని తెలిపారు. పొగాకు ఉత్పత్తులకు గంజాయి వాటికి యువత దూరంగా ఉండాలని తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి.గౌరీ శంకర్రావు మాట్లాడుతూ యువత ధూమపానం పొగాకు ఉత్ప త్తులు గంజాయి వాటికి దూరంగా ఉండాలని గ్రామాలలో వీటిపై యువత అవగాహన కల్పించాలని తెలిపారు.వైస్ ప్రిన్సిపాల్ డా.టిఎన్ రసూల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ జి.గౌరీ శంకర్రావు పి.రమేష్ సిహెచ్ అనిత సునీత రాధాకుమారి ఇవి జయలక్ష్మి పి.విజయలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

## సోలార్ ఇరిగేషన్ యూనిట్లుతో అధిక దిగుబడులు సాధ్యం



పాడేరు, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త

సోలార్ ఇరిగేషన్ యూనిట్లు వినియోగించి అధిక వ్యవసాయ దిగుబడులు సాధించాలని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ, ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ స్పష్టం చేశారు. అందుబాటులో ఉన్న జలవనరులను వినియోగించుకుని ఏడాదికి రెండు పంటలు పండించాలని సూచించారు. సిసిడిపి నిధులతో గిరిజన రైతులకు ఐటిడిఏ కార్యాలయం వద్ద శనివారం సోలార్ ఇరిగేషన్ యూనిట్లను పంపిణీ చేశారు. కొయ్యూరు మండలానికి చెందిన ఆరుగురకి ఉచితంగా సోలార్ ఇరిగేషన్ యూనిట్లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ రూ.1.15 లక్షల విలువైన సాగునీటి యంత్రాలను గిరిజన రైతులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని వాటిని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. 110 యూనిట్లు గిరిజన రైతులకు పంపిణీ చేయడానికి లక్ష్యంగా నిర్దేశించుకుని ఇప్పటి వరకు 103 యూనిట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. వ్యవసాయ దిగుబడులు సాధించడానికి గిరిజన రైతులకు అండగా ఉంటామన్నారు. ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి వి.ఎస్. ప్రభాకరరావు, ప్రాజెక్టు వ్యవసాయాధికారి కె.ఝాన్సీలక్ష్మి పాల్గొన్నారు.

## నూతన గ్రామీణ బ్యాంక్ ప్రారంభిస్తున్న రీజనల్ మేనేజర్

పాడేరుపెదబయలు,ఫిబ్రవరి17,ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ పెదబయలు శాఖ నూతన ప్రాంగణ ప్రారంభోత్సవానికి అనకాపల్లి రీజనల్ మేనేజర్ చిరంజీవి వెంకటేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని నూతన భవనాన్ని ప్రారంభించి ఆయన ఈ సందర్భంగా ఖాతాదారులతో మాట్లాడుతూ కేవలం పట్టణ ప్రాంతాలకే కాదు, గ్రామీణ ప్రాంతాల్లో కూడా విస్తృతమైన సేవలందిస్తున్న ఏకైక బ్యాంక్, గ్రామీణ వికాస్ బ్యాంక్ అని తెలిపారు. అనకాపల్లి రీజనల్‌లో పెదబయలు బ్యాంక్ 55 వ కొత్తగా బిజినెస్ కొనసాగుతుందని తెలిపారు. అన్ని బ్యాంక్ ఖాతాలు తెరవబడునని అన్నివేళలా సేవలు, గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ గ్రామాలకు బ్యాంక్ మిత్రుల ద్వారా సేవలు అందిస్తున్న ఏకైక బ్యాంకు గ్రామీణ బ్యాంక్ అని తెలిపారు. 1993 నుండి ప్రారంభమైన బ్యాంక్ పరిధిలో, కొత్త భవనానికి-2024 చేరుకుందని, దీనిపై మహిళ సంఘాలు మరింత బ్యాంకును బలోపేతం చేయాలని, ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ బ్యాంక్ మేనేజర్ నాగరాజు, పెదబయలు మేనేజర్ కర్రి కృష్ణ కెసిఆర్ వరహాలలో, ఏపీఎం, చంద్రకళ, కటారి లక్ష్మీనాయుడు, బ్యాంక్ మిత్రులు కొండబాబు శ్రీను త్రినాథ్, ఈశ్వర్ సుహాసిని, శకుంతల, భూలక్ష్మి మని, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ





నక్కపల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

విధి నిర్వహణలో అంకితభావంతో పని చేసిన ఎస్.రాయవరం స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ రాము, హోంగార్డ్ నానాజీ జిల్లా ఎస్పీ మురళీకృష్ణ అభినందిస్తూ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేశారు. అనకాపల్లి ఎస్పీ కార్యాలయంలో జరిగిన క్రైమ్ సమావేశంలో వీరితోపాటు పలువురిని అభినందించడమే కాకుండా ప్రశంసా పత్రం అందజేస్తూ మరింతగా సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. జిల్లా ఎస్పీతోపాటు సిఐ జి.అప్పన్న, ఎస్సై ఎ.విభీషణరావులు అభినందించారు.


## శంఖారావం సభకు రండి మహిళలకు ఆహ్వానం...

నక్కపల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



రాష్ట్ర టీడీపీ మహిళా అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత ఆధ్వర్యంలో ఈ నెల 20న రేగుపాలెం కేంద్రంగా జరిగే టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శంఖారావం సభకు పెద్దఎత్తున పాల్గొనాలని కోరుతూ పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన మహిళలు ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్నారు. శనివారం కోటవురట్ల మండలంలో పలు గ్రామాల్లో టీడీపీ మహిళా సంఘం నాయకులు కొమ్మిరెడ్డి నాగలక్ష్మితో పాటు పలువురు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఆహ్వాన పత్రికలు పంపిణీ చేశారు. వీరితో పాటు పలువురు మహిళలు ఉన్నారు.

## పాకలపాడులో శిల్పికి సన్మానం



గొలుగొండ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

పాకలపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన అదవి రాజులు బాబు ఆలయంలో రాజులు బాబు విగ్రహం రూపకల్ప శిల్పాన్ని నం గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు. మేడిశెట్టి కుటుంబం తరఫున ఈ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. రాజులబాబు పండగ సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్టు మీరు తెలిపారు. ఆలయంలో విగ్రహంలు రూపుదిద్దిన శిల్పిని సన్మానించుకోవడం ఒక ఉంగరాన్ని బహుకరించడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మేడిశెట్టి కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ ఆలయంలో రథసప్తమి సందర్భంగా ప్రత్యేక పూజలు



పీఎం పాలెం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ పంచముఖ ఆంజనేయ, శ్రీ షిర్డీ సాయినాధ సహిత శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో శోభకృత్ నామ సంవత్సరం మాఘ మాసం శుక్ల పక్షం రథసప్తమి శుక్రవారం శ్రీదుర్గాలమ్మ అమ్మవారికి ఉదయం నుండి కుంకుమార్చన, పుష్ప అర్చన మొదలగు పూజ కార్యక్రమాలు ఆలయం అర్చకులు పట్నాల సుబ్బారావు శర్మ, హరి ప్రసాద్ శర్మ, మూర్తి శర్మ తదితరులు జరిపించారు. సాయంత్రం వేళలో అమ్మవారికి పంచామృత అభిషేకములు జరిపించి నీరాజన మంత్ర పుష్పం తీర్థ ప్రసాద వితరణ చేయించారు. అదే విదంగా వాహన పూజలు భక్తులు జరిపించుకోవడం జరిగింది. ఈ ఆలయంలో సాయిరాం కాలనీ వాస్తవ్యులు ఢిల్లేశ్వరరావు, శశిదేవి దంపతుల ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన పులిహోర ప్రసాదమును భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు పంపిణీ చేశారు. ఆలయ ధర్మకర్త పిళ్ళా చంద్రశేఖర్ ఆలయ నిర్వాకులు పిళ్ళా సూరిబాబు, పి.వి.జి. అప్పారావు, నాగోతి తాతారావు, పిళ్ళా శ్రీనివాసరావు, పిళ్ళా వెంకటరమణ, పోతిన పైడిరాజు, గూడెల రాజు, పిళ్ళా సన్యాసిరావు, పిళ్ళా మోహన్ శివ కృష్ణ, మరుపిల్లి ఆనంద్, పిళ్ళా రాజు, పిళ్ళా రాము, పిళ్ళా అప్పన్న, ఎస్ శ్రీను, ఉన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలంటూ ర్యాలీ

అడ్డతీగల, ఫిబ్రవరి17, ప్రభాతవార్త



జేఏసీ దశల వారి కార్యక్రమంలో భాగంగా యుటిఎఫ్ అడ్డతీగల మండల శాఖ అధ్యక్షుడు కుంజం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలంటూ స్థానిక మండల తహశీల్దార్ పి.నాగమణికి వినతిపత్రం అందించారు. ముందుగా ఎంఆర్సి కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి సీతపల్లి జంక్షన్, దేవి గుడి సెంటర్ మీదుగా నినాదాలు చేసుకుంటూ నిరసన తెలిపి ర్యాలీ నిర్వహించారు. యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న డిఏలు, ఏరియల్ బకాయిలు చెల్లించాలని, ఉద్యోగులకు ఒకటవ తారీఖున జీతాలు చెల్లించాలని, సిపిఎస్ రద్దు చేయాలని, 12వ పిఆర్సి విధి విధానాలను వెంటనే ప్రకటించాలని, పిఆర్సి ఇచ్చేంతవరకు ఐఆర్ ఇవ్వాలని, డీఎస్సీలో పొందుపరచినటువంటి అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ స్థానిక మండల తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జి.తేజోరావు, ప్రధాన కార్యదర్శి కె.వి.రాఘవులు, జిల్లా ఆడిట్ నెంబర్ మంగరాజు, జిల్లా కౌన్సిలర్ నాగప్రసాద్, ఈరోజి పాపారావు, కడప రామారావు, వేణుం వెంకటరత్నం, సడేల మూర్తి, రమణమ్మ, కమల రత్నం, అపర్ణ, దొరబాబు, సిపిఐ నాయకులు రమణ మండలంలో గల వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అబ్రహంకు మేమున్నామంటూ మద్దతు పలికిన సిరిగాం పంచాయితీ ప్రజలు




అరకులోయ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

అరకులోయ నియోజకవర్గ గిరిజన గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తున్న అరకులోయ అసెంబ్లీ టిడిపి రెబల్ అభ్యర్థి సివేరి అబ్రహంకు ఆయా గ్రామాల్లోని గిరిజనలు ఘన స్వాగతం పలుకుతున్నారు. దీనిలో భాగంగా శనివారం మండలం లోని సిరిగం పంచాయతీ పరిధిలోని దిబ్బవలస, లంతంపాడు, సిరగాం తదితర గ్రామాల్లో పర్యటించిన అబ్రహంకు అక్కడి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. కాగా వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి రెబల్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఆయా గ్రామాల గిరిజనులు మేమున్నామంటూ ధైర్యం చెప్పినట్టు ఈ సందర్భంగా అబ్రహం విలేకరులకు తెలిపారు. ఏది ఏమైనప్పటికీ మరికొద్ది నెలలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో అరకు అసెంబ్లీ, అరకు పార్లమెంట్ స్థానాలు హాట్ టాపిక్‌గా మారాయి.

## వైవీ సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన చిన్నారావు

### పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

అరకులోయ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డిని శనివారం ఆయన నివాసంలో అరకులోయ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు పాంగి చిన్నారావు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. రాజ్యసభ అభ్యర్థిగా వైవి సుబ్బారెడ్డిని వైసిపి పార్టీ అధిష్టానం నియమించడంతో చిన్నారావు తన బృందంతో ఆయనను స్వయంగా కలుసుకొని పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. వైవి సుబ్బారెడ్డిని కలిసిన వారిలో చిన్నారావుతో పాటు నాయకులు శెట్టి అప్పాలు, గుడివాడ ప్రకాష్ రావు, గొల్లోరి ప్రసాద్, సొబోయి ధర్మనాయుడు తదితరులు ఉన్నారు.

## తాండవ జలాశయ ప్రధాన గేట్లను మరమ్మత్తులు చేపట్టాలని జనసేన నిరసన దీక్ష

నర్సీపట్నం, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త




జిల్లాలోని ప్రధాన రిజర్వాయర్ అయిన తాండవ జలాశయ ప్రధాన గేట్ల మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ జనసేన పార్టీ అధ్వ ర్యంలో శనివారం నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద శాంతియుత నిరసన దీక్షలు ప్రారంభించారు. అంతకుముందు రోడ్డుపై బైఠా యించి నిరసన తెలిపారు. గేట్లకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర మాట్లాడుతూ గేట్ల మరమ్మత్తులు చేపట్టాలని ఎన్నో సార్లు ప్రభుత్వ దృష్టికి వివిధ రూపాల్లో తెలియజేశామన్నారు. ప్రభుత్వానికి ముందు చూపు లేకపోవడంతో ఇటీవల వర్షాభావ సరిస్థితుల్లో సుమారు 28 వేల ఎకరాల వరకు వంట పొట్ట దశలో ఎండిపోయిన పరిస్థితి ఉందన్నారు. స్థానిక శాసనసభ్యులు కనీసం గేట్ల మరమ్మత్తు లపై ఎటువంటి దృష్టిసారించకపోవడం దారుణమన్నారు. కనీసం 7లక్షలు కేటాయించలేని దుర్భాగ్య పరిస్థితుల్లో ఉన్నారని ఎద్దేవా చేశారు. తాండవ గేట్ల మరమ్మత్తులు చేపట్టేందుకు రైతుల పక్షాన జనసేన ఎప్పుడూ పోరాడుతుందని స్పష్టం చేశారు. వచ్చే పంట కాలంలో రైతులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు తక్షణమే 7లక్షల గ్రాంటు విడుదల చేసి మరమ్మత్తులు పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. జనసేన పార్టీ తరపున లక్ష రూపాయలు ఇస్తామని ప్రకటించారు. మిగిలిన 6లక్షలు కేటాయించి త్వరితగతిన గేట్ల మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ప్రచార కమిటీ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, నర్సీపట్నం రూరల్ అధ్యక్షులు మోపాడ చిరంజీవి, రూరల్ ఉపాధ్యక్షులు కిరణ్, మాకవరపాలెం వర్కింగ్ ప్రెసిడెంట్ కర్రి సంతోష్, మాకవరపాలెం ఉపాధ్యక్షులు నమ్మి కొండలరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి, టౌన్ నాయకులు మారిశెట్టి రాజా, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## అధిష్టానం అవకాశం ఇస్తే అనకాపల్లి ఎంపిగా పోటీ చేస్తా

### ఓబిసి సంఘాల జాతీయ అధ్యక్షుడు పోతల ప్రసాద్



నర్సీపట్నం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

అధిష్టానం అవకాశం ఇస్తే అనకాపల్లి ఎంపిగా పోటీ చేస్తానని ఆలిండియా ఓబీసీ అసోసియేషన్ (జ్యోతిబాపూలే) జాతీయ అధ్యక్షుడు పోతల ప్రసాద్ నాయుడు అన్నారు. శనివారం నర్సీపట్నం కృష్ణప్యాలెస్‌లో బీసీ విద్యార్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ అనకాపల్లి ఎంపీ టికెట్ కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి ఆశిస్తున్నానని, పార్టీ అధిష్టానం అవకాశమిస్తే అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్యపై ప్రధానంగా దృష్టి సారిస్తారని చెప్పారు. పదవి ఉన్నా, లేకపోయినా బీసీల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్నానన్నారు. ఆంధ్రప్రదేశ్లో బీసీల అభ్యున్నతి కోసం 56 బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ద్వారా బీసీల సామాజిక చైతన్యానికి కృషి చేసిన జగన్మోహన్ రెడ్డికి అసెంబ్లీ ఎన్నికల్లో మద్దతు ప్రకటించి, గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్య, వైద్య రంగాల్లో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో బీసీలు అత్యధికంగా లబ్ది పొందారని ఈ పరిస్థితుల్లో జగన్‌ని మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాలనే లక్ష్యంతోనే బీసీ సంఘాలు ఎన్నికల్లో మద్దతు ఇస్తున్నాయని చెప్పారు.

## మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

### జాతీయ మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షుడు కొవిరి వెంకటేష్



నక్కపల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని జాతీయ మత్స్యకార సంఘం అనకాపల్లి జిల్లా అధ్యక్షులు కొవిరి వెంకటేష్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 10 కులాలను ఈ నెలలో ఎస్టీ జాబితాలో చేర్చాలని రాజ్యసభ, లోక్‌సభలో ప్రవేశ పెట్టిన బిల్లుకు రాష్ట్రపతి ఆమోద ముద్రతో ఆ కులాలకు ఎస్టీ హోదా దక్కుతుంది. ఎప్పటినుండో మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తున్న మా మత్స్యకారుల మొరను ప్రభుత్వాలు పెడచెవిన పెడుతున్నాయి. మత్స్యకారులకు ఎస్టీ హోదా కల్పిస్తామని చెప్పి, అధికారం లోకి వచ్చిన తరువాత మాట మారుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి తీరాని నమ్ముకొని అభివృద్ధికి ఆమడ దూరంగా, స్థితిగతులు మారని, మా మత్స్యకారుల గోడును పట్టించుకునే ప్రభుత్వాలే కరువయ్యాయి. మత్స్యకారులు పట్టించుకోని ప్రభుత్వాలను తగిన మూల్యం చెల్లించుకుంటాయని అన్నారు. మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని, మత్స్యకార గుర్తింపు కార్డుకలిగిన ప్రతి ఒక్కరికీ వేట నిషేధ పరిహారం అందజేయాలని, మత్స్యకారులకు రాష్ట్ర, జిల్లా పదవులలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రాబోయే ఎన్నికలలో మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై ఏ పార్టీలు మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చే వారికి మత్స్యకారులు మద్దతు ఉంటుందన్నారు.

## ఘనంగా శ్రీ చైతన్య పాఠశాలలో ప్రీ ప్రైమరీ స్పోర్ట్స్ మీట్




యలమంచిలి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

యలమంచిలి స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో ప్రీ ప్రైమరీ స్పోర్ట్స్ మీట్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో మార్చ్ ఫాస్ట్‌తో ప్రారంభించి పాఠశాల క్రీడల పతాకం ఆవిష్కరణతో అతిథులకు ఆహ్వానం పలికారు. కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా రీజనల్ ఇంచార్జ్ రమణ, ప్రీ ప్రైమరీ కో-ఆర్డినేటర్ జ్యోతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులచే యోగా సాధన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇది ఆద్యంతం విద్యార్థుల తల్లిదండ్రులకు కనువిందు చేశాయి. ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రీజినల్‌ఇంచార్జ్ రమణ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర దృఢత్వానికి ఉపయోగపడతాయని దాని ద్వారా విద్యార్థులు చదువుపై ఇంకా శ్రద్ధ చూపించడానికి ఆస్కారం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సురేష్, పాఠశాల ప్రిన్సిపల్ హృషికేష్ దాస్, డీన్ దత్తు, అసిస్టెంట్ డీన్ శ్రీనివాసు, ఏవో ప్రకాష్, ప్రి ప్రైమరీ ఇన్‌చార్జి శాంతి, ప్రైమరీ ఇన్‌చార్జి శ్రీలక్ష్మి, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల ముందు ధర్నా

యలమంచిలి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం పరీక్షలు నిర్వహిస్తున్నారు. 16న జరిగినటువంటి మ్యాదమెటికల్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ పరీక్షలు సంబంధించి మూడు గంటల నిర్వహించాల్సిందే పోయి గంటన్నర సమయం మాత్రమే పరీక్ష పెట్టి పేపర్ తీసుకున్నారని కావున యూనివర్సిటీ సమయం ప్రకారం మూడు గంటలు పరీక్షకు టైం ఇవ్వాలని అలా ఇవ్వకుండా ముందుగా పేపర్ తీసుకున్నందుకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల ముందు ధర్నా నిర్వహించారు. కళాశాల నుండి కాంప్లెక్స్ వరకు ర్యాలీగా వెళ్లి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జంక్షన్ వద్ద మానవహారం నిర్వహించారు. అక్కడ నుండి ర్యాలీగా వెళ్లి ఎమ్మార్వోకు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమం యలమంచిలి ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు బాలాజీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మామిడి రమణ మాట్లాడుతూ కళాశాల సిబ్బంది చేసిన పొరపాటు వలన విద్యార్థులు ఎందుకు నష్టపోవాలని విద్యార్థులకు పూర్తి సమయం ఇచ్చి మళ్లీ పరీక్ష నిర్వహించాలని వారికి న్యాయం చేయాలని లేనియెడల పెద్దఎత్తున ఆందోళన చేపడతామని అన్నారు. స్థానిక ఎమ్మార్వో ఈ వినతిపత్రాన్ని సంబంధిత అధికారులకు పంపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శివాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా కోశాధికారి ఎస్ రమణ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కార్తీక్ తదితర బాధిత విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏఎల్ పురంలో వాలంటీర్లకు వందనం

గొలుగొండ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



ఏఎల్ పురం మేజర్ పంచాయితీలో సర్పంచ్ లోచుల సుజాత అధ్యక్షతన వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ టికెల భాస్కర్ నాయుడు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి హాజరై గ్రామ వాలంటీర్లను సత్కరించారు. ఏఎల్ పురం-1 సచివాలయ పరిధిలో పనిచేస్తున్న గొప్ప గోవింద సేవా వజ్రంగా 45000 అందజేశారు. అడ్డాల ప్రశాంత్ సేవ రత్నంగా 30000 అందజేశారు. మిగతా 41 మంది వాలంటీర్లకు 10000 చొప్పున అందజేస్తూ శాలువాలతో సత్కరించి ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల మధ్యకు తీసుకుని వెళుతూ మంచి సేవలు అందించిన వారికి సేవ పురస్కారాలు అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి గ్రామ పంచాయితీ నుండి మేము ఎప్పుడు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వి.శ్రీనివాసరావు, వైస్ సూపర్ సర్పంచ్ కుండల పెదబాబులు, ఎంపీటీసీలు చింతల బుల్లి ప్రసాద్, మామిడి కృష్ణ వీఆర్వో సాంబమూర్తి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ ఇంజనీరింగ్, విశాఖపట్నం వార్షిక జనరల్ బాడీ సమావేశం

మాధవధార, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



కెమికల్ ఇంజనీరింగ్ డిప్లొమా ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ ప్రభుత్వ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ ఇంజనీరింగ్, విశాఖపట్నం వార్షిక జనరల్ బాడీ సమావేశం విశాఖపట్నం క్యాంపస్‌లోని ప్రభుత్వ కెమికల్ ఇంజనీరింగ్‌లో ఉదయం 10 నుండి సాయంత్రం 4గంటల వరకు జరుగుతుంది. జిఐసిఈ 1వ బ్యాచ్ (1971-75) నుండి కళాశాల నుండి ఉత్తీర్ణులైన తాజా బ్యాచ్ వరకు (చెమ్డోసా పాత విద్యార్థులు) పూర్వ విద్యార్థులు సమావేశంలో పాల్గొన్నారు. ఇది తాజా సాంకేతిక ఆవిష్కరణలకు సంబంధించి ఇన్‌స్టిట్యూట్, విద్యార్థుల అభివృద్ధి కోసం సీనియర్లు, జూనియర్‌లు తమ అభిప్రాయాలను ఇచ్చిపుచ్చుకున్నారు. పారిశ్రామిక సంబంధాలు, వారి కెరీర్ వృద్ధి, అవకాశాలలో ఉత్పాదకత. వీరి ద్వారా స్వాగత చిరునామాతో కార్యక్రమం ప్రారంభమైంది. ఎ.వరహాలు, చెందోస అధ్యక్షుడు విశాఖపట్నంలోని జిఐసిఈ ప్రిన్సిపల్ డా.కె.వి.రమణ తన సందేశంలో కళాశాల అభివృద్ధికి జిఐసిఈ విశాఖపట్నం విద్యార్థులకు నాలెడ్జ్ డెవలప్‌మెంట్, క్యారియర్ అవకాశాలకు అందించిన నిరంతర సహాయానికి పూర్వ విద్యార్థుల సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. కెమికల్ ఇంజనీరింగ్, పెట్రోకెమికల్స్, ప్లాస్టిక్, పాలిమర్స్, ఆయిల్ టెక్నాలజీ విభాగాలలో డిసెంబరు-2023లో ఉత్తీర్ణులైన అబ్బాయిలు, బాలికలు ఇద్దరికీ వ్యక్తిగతంగా కళాశాల, విభాగాలలోని టాపర్‌లకు నగదు అవార్డులు పంపిణీ చేయబడతాయి. కెమికల్ ఇంజనీరింగ్ విభాగంలో నిర్దిష్ట సబ్జెక్టులలో టాపర్‌లకు ప్రత్యేక నగదు అవార్డులకు నగదు అవార్డులు కూడా ఇవ్వబడతాయి. ఈ రివార్డ్‌లు వారి తల్లిదండ్రులతో కలిసి వచ్చాయి. డా.బి.దేముడు, మాజీ ప్రిన్సిపల్, జిఐసిఈ, విశాఖపట్నం కూడా కెమికల్ గురించి తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఇంజనీరింగ్, ప్రపంచవ్యాప్తంగా పరిశ్రమలలో దాని ప్రాముఖ్యత ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల గురించి చెమ్డోసా కార్యదర్శి ఆర్.ఈశ్వరరావు వివరించారు. 2023 సంవత్సరం, 2024లో తీసుకోబడుతుంది. ఎన్.జానీ భాష, చెమ్డోసా ద్వారా విజయాల కోసం కో-ఆర్డినేటర్ సమర్పించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతి అందించారు. కె.రమణ ప్రసాద్, కోశాధికారి ఆదాయ వ్యయాలను చదివి వినిపించారు. సమావేశం తరువాత, సభ్యులందరూ జిఐసిఈ విశాఖపట్నం నూతన భవనాన్ని సందర్శించారు. బ్లాక్-ఎ అండ్ లోని సౌకర్యాలు, ల్యాబ్‌లు, తరగతి గదిని పరిశీలించారు. ఇన్‌స్టిట్యూట్ అభివృద్ధిలో గణనీయమైన మార్పును గురించి బాగా ఆకట్టుకున్నారు. కళాశాల కమిటీలో నాణ్యమైన విద్యా వ్యవస్థలను నిర్వహించడం కోసం జిఐసిఈ ఇన్‌స్టిట్యూట్ ఐఎస్ఓ : 21001:2018తో టియువి - ఎస్‌యుడి ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ఇన్ ఎడ్యుకేషనల్ ఆర్గనైజేషన్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్ సర్టిఫికేట్ పొందింది. సభ్యులు సేకరించడం గురించి చర్చించారు. సమూహంలోని నిధులు, సెమినార్ హాల్ సౌకర్యాల అభివృద్ధికి కూడా విరాళాలు ఇవ్వండి, 2024 సంవత్సరానికి విద్యార్థులకు తరగతులు, నిపుణులైన లెక్చరర్లను తీసుకెళ్లడానికి షెడ్యూల్ రూపొందించబడింది. కెమికల్ ఇంజనీరింగ్ విభాగం హెడ్ డా.బి.వి.లక్ష్మణరావు మాట్లాడుతూ జిఐసిఈ త్వరలో ఎన్‌బిఎ అక్రిడిటేషన్‌కు సిద్ధమవుతోందని, దీని కోసం వారికి చెమ్డోసా మద్దతు కూడా అవసరం. చెమ్డోసా విజన్, మిషన్, లక్ష్యాలు క్యాంపస్‌లో ప్రదర్శించబడ్డాయి. వివిధ పరిశ్రమలలో పనిచేసిన పూర్వవిద్యార్థులు తమ అనుభవాలు, వివిధ రంగాలలో పరిశ్రమలు మరియు సంస్థలలో వారి పనిలో వారి అంకితభావం, చిత్తశుద్ధితో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. వారు జిఐసిఈ, విశాఖపట్నంలో చదివినందున వారి అత్యున్నత లక్ష్యాలను చేరుకున్నారు. 1971-75 (1వ బ్యాచ్) నుండి సీనియర్ పూర్వ విద్యార్థుల సభ్యులు ప్రస్తుత విద్యార్థులతో సంభాషించి వారిని ప్రేరేపించారు. చెమ్డోసా గత 4సం.గా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పురస్కారాలను అందించడం ప్రారంభించింది. తద్వారా చదువులో విద్యార్థులలో పోటీతత్వాన్ని పెంపొందించడంలో సహాయపడింది. విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో రూ.90వేలు (రూ.తొంభై వేలు మాత్రమే) నగదు బహుమతులు పంపిణీ చేయబడతాయని తెలిపారు.

## ఉత్తరాంధ్ర వైఎస్సార్సీపీ సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన వై.వరలక్ష్మి

మాధవధార, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నా మీద నమ్మకం ఉంచి విశాఖపట్నం జిల్లా వైఎస్సార్సీపీ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలిగా నియమించినందుకు చాలా ఆనందంగా ఉందని వై.వరలక్ష్మి అన్నారు. జిల్లా కార్యాలయంలో ఉత్తరాంధ్ర వైఎస్సార్సీపీ సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియజేసినట్టు ఆమె అన్నారు. నాకు పార్టీలో అన్ని విధాలుగా సహకరిస్తున్న జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, ఎన్ఆర్ఈడిసిఎపి చైర్మన్ కే.కే.రాజు, కార్పొరేటర్ వెంకటరమణకి ధన్యవాదములు తెలిపారు.

## ముగిసిన వృత్తి నైపుణ్య విద్య ప్రాక్టికల్ పరీక్షలు

నక్కపల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



నక్కపల్లి మండలం గొడిచెర్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు వృత్తి విద్య ప్రాక్టికల్ పరీక్షలు శనివారం ముగిశాయి. ఎలక్ట్రానిక్స్ విభాగంలో ప్రాక్టికల్ పరీక్షలు పాఠశాలలోనే నిర్వహించామని ప్రధాన ఉపాధ్యాయులు ఎన్.రామప్రతాప్ రావ్ తెలిపారు. పరీక్షలకు 95 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వృత్తి విద్యా ఉపాధ్యాయులు ఎం.సాయి చంద్, తదితరులు పాల్గొన్నారు. ప్రాక్టికల్ పరీక్షల అనంతరం విద్యార్థులను ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు అభినందించారు.

## 19న పరవాడపాలెంలో నూతన రామాలయం ప్రారంభం

కశింకోట,ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



ఈ నెల 19 మండలంలోని పరవాడపాలెంలో నూతనంగా నిర్మించిన రామాలయం ప్రారంభం చేయుటకు ఆలయ నిర్మాణ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.ఆగమన శాస్త్ర పండి తుడు శ్రీమాన్ రేజేటి రామాచార్యుల పర్యవేక్షణలోఆయన కుమారుడు రేజేటి సీతారామచార్యులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా ప్రారంభం చేయునున్నారు. శనివారం ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు విలేఖరులతో మాట్లాడుతూ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ సహాయ సహకారాలతో ఆలయ పునర్నిర్మాణం చేపట్టామన్నారు.శనివారం సాయంత్రం శ్రీసీతారాముల శిలా విగ్రహాలు గ్రామంలో ఊరేగింపు అనంతరం జలాది వాసు కార్యక్రమం చేయునున్నట్లు తెలిపారు.మలా సాయంత్రం హోమం చేయునట్లు తెలిపారు.ఆదివారం ఉదయం పాలాభిషేకం హోమం,సాయంత్రం దాన్యాదివాసం,విగ్రహా వాస్తపూజ,హోమములు చేస్తారని తెలిపారు.సోమవారం అనగా 19వ తేదీన విగ్రహా ప్రతిష్ట,కళ్యాణం, అనంతరం మధ్యాహ్నం భారీ ఎత్తున అన్న సమారాదన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు సర్పంచ్ బలిజ మంగ ముసిలినాయుడు,గొంతిన శివబాబు,సీనియర్ మాజీ సర్పంచ్ ఉగ్గిన రమణమూర్తి,నిర్మాణ కమిటీ చైర్మన్ గొంతిన లోవ అప్పారావు,పాల సంఘ అధ్యక్షుడు దొప్పా ఈశ్వరరావు,శానాపతి కృష్ణ,మడక నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు



కశింకోట,ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

స్థానిక సెయింట్ జాన్స్ స్కూల్‌లో శనివారం పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ సంధర్భంగా 9వ తరగతి విద్యార్థులు తమ ఆటపాటలతో 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరక్టరు బత్తుల నోబుల్‌కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పట్టుదల కృషితో తమ లక్ష్యాన్ని సాధించి తల్లిదండ్రుల కలలను సాకారం చేసి ఉన్నత శిఖరాలను అందుకోవాలని సూచించారు.ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంటు బత్తుల అనురాధ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ప్రిన్స్‌పాల్ రూసానంది,అకడమిక్ ఇన్‌చార్జ్ చంద్రమౌళి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా 'షిరిడిసాయి'ఆలయ వార్షికోత్సవం!

### ఆంధ్రగణేష్, లక్ష్మి దంపతుల అన్నసమారాధనకు పోటెత్తిన భక్తజనం

కొయ్యూరు, ఫిబ్రవరి17, ప్రభాతవార్త



శనివారం మండలంలోని చీడిపాలెం పంచాయితీ శింగవరం లో షిరిడిసాయిబాబా ఆలయ 19వ వార్షికోత్సవాన్ని ఆలయ కమిటి, ఉత్సవకమిటి సభ్యులు అంగరంగవైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి ఆలయం లో నిర్వహించిన ప్రత్యేకపూజలకు మండలకేంద్రం నుండేకాక చుట్టుప్రక్కల గ్రామాలనుండి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు. ఆలయంవద్ద నిర్వహించిన ప్రత్యేకపూజలతో ఆలయపరిసరా ల్లో ఆధ్యాత్మికత సంతరించుకుంది. మధ్యాహ్నం ఉపాధ్యాయుడు ఆంధ్రగణేష్, లక్ష్మి దంపతులచే ఏర్పాటుచేసిన అన్నసమారాధన కార్యక్రమానికి భక్తులు పెద్దఎత్తున పాల్గొని సాయినాధుని అన్నప్రసాదాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సంధర్భంగా శింగవరం గ్రామమంతా భక్తజనసంద్రంగా మారింది. సాయంత్రం సాయినాధుని పల్లకి ఊరేగింపు కార్యక్రమం ఆధ్మాత్మికంగా సాగింది. ఈ వార్షికోత్సవ అన్నసమారాధన కార్యక్రమాల్లో జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, వ్యాపారులు, అన్నివర్గాల ప్రజలు పాల్గొన్నారు.

## అతిధులకు 'వెరీవెల్'..కెజిబివి 'ఫేర్‌వెల్'..!

### 'పది' విద్యార్థినులకు వీడ్కోలు -నృత్యాలతో అలరించిన విద్యార్థినులు

కొయ్యూరు, ఫిబ్రవరి17, ప్రభాతవార్త




శనివారం మండల కేంద్రమైన రాజేంద్ర పాలెంలో పదోతరగతి విద్యార్థినులకు ఏర్పాటుచేసిన ఫేర్‌వెల్‌పార్టీ అతిధులకు కను' విందు' చేసింది. కస్తూరి భా బాలికల విద్యాల యానికి చెందిన పదోతరగతి విద్యార్థి నులు త్వరలో పదోతరగతి పరీక్షలు రాసి, విద్యాల యాన్ని వీడనుండటంతో పాఠశాల యాజమాన్యం, మిగతా విద్యార్థినులు వారికి ఘనంగా వీడ్కోలుపార్టీ ఏర్పాటుచేసారు. ఈ సంధర్భంగా పలువురు ప్రజాప్రతి నిధులు, అధికారులు, ఉద్యోగులు ఈ కార్యక్రమానికి అతిధులుగా విచ్చేసి విద్యార్థినులు చేసిన నృత్యా లను తిలకించి, కను'విందు' పొందారు. ఈ సంధర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ–పదోతరగతి విద్యార్థినులు పదోతరగతి పరీక్షల్లో ఉత్తమప్రతిభ కనబర్చి, మంచి మార్కులు సాధించాలని, అటుపై జీవితంలో మరింత ఉన్నతమార్గాలవైపు పయనించాలని ఆకాంక్షించారు. జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్, మంప ఎస్ఐ లోకేష్, రాజేంద్రపాలెంసర్పంచ్ పీటాసింహాచలం, వైస్ఎంపిపి అంబటినూకాలమ్మ తదితర ప్రజాప్రతినిధులు, అన్నిపాఠశాలల యాజమాన్యాలు, పలుఅధికారులు పాల్గొన్న ఈ వీడ్కోలుపార్టీలో కెజిబివి ప్రత్యేకాధికారిణి పరిమిళ, ఉపాధ్యాయులు, జెఎల్‌లు శాంతికుమారి, సుహాసిని, జుర్రావరలక్ష్మి, రజని,రాధ, సౌజన్య, పార్వతి, శ్రీదేవి, సంపూర్ణ, సత్యవతి, అన్నపూర్ణ(కంప్యూటర్), ఎఎన్ఎం రమణకుమారి, పిఇటి వెంకటరమణ, సిబ్బంది సుజాత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## 'బోడిదొర'ను పరామర్శించిన కొట్టగుల్లి సుబ్బారావు

కొయ్యూరు, ఫిబ్రవరి17, ప్రభాతవార్త



గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధప డుతూ ప్రస్తుతం విశాఖపట్నం కెజిహెచ్‌లో చికిత్స పొందుతున్న మన్యంవీరుడు అల్లూరి సీతారామ రాజు ప్రధాన అనుచరుడైన గాంమల్లు దొర మనవడు గాంబోడిదొరను శనివారం పాడేరు నియోజకవర్గ టిడిపినేత కొట్టగుల్లి సుబ్బారావు పరామర్శించారు. ఈ సంధర్భంగా బోడిదొర కుటుంబీకులతో మాట్లాడి, బోడిదొర ఆరోగ్యంపై ఆరాతీసారు. వైద్యులతో మాట్లాడి, ఇంకా మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ సంధర్భంగా తనకు తోచిన ఆర్ధికసాయమందించారు. బోడిదొర త్వరగా కోలుకోవాలని కొట్టగుల్లి సుబ్బారావు ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు టిడిపినేతలు, గిరిజనసంఘాలనేతలు, బోడిదొర కుటుంబీకులు పాల్గొన్నారు.

## పురస్కారాలను ఎంపికైన వాలంటీర్లు వివరాలు ఇవే : ఎంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో గల 16 సచివాలయాల పరిధిలో పనిచేస్తున్న 269 మంది వలంటీర్లకు ఉత్తమ సేవా పురస్కారాలకు అందుకోనున్నారని మండల అభివృద్ధి అధికారి యల్, యాదగిరేశ్వరరావు తెలిపారు. సేవా వజ్రకు అమీనాబాద్ సచివాలయం నుండి జమితి రాజబాబు, చికిలింత సచివాలయం నుండి జుర్రా బంగార్రాజు ఎంపికైనారని అన్నారు. సేవారత్నకు వాతంగి సచివాలయం నుండి లోసుల రాజశేఖర్, చెరుకుంపాలెం సచివాలయం నుండి కోటం క్రాంతికుమార్‌డోరా, అమీనాబాద్ సచివాలయం నుండి మాడెం అనిల్‌కుమార్, రాజవొమ్మంగి.2 సచివాలయం నుండి ఈకా రామలక్ష్మి, తంటికొండ సచివాలయం నుండి నైని శ్రీనుబాబు ఎంపిక కావడం జరిగిందన్నారు. సేవామిత్రకు 262 మంది ఎంపికయ్యారని అన్నారు.

## టిటిడి గరుడసేవా కార్యక్రమాల్లో జెడ్డంగి భజనమండలి

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



తిరుమల తిరుపతి దేవస్థానం వద్ద రథసప్తమి సందర్భంగా జరిగిన గరుడవాహన సేవా కార్యక్రమం జరిగింది. ఈ సేవలో అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామ శ్రీవిజయదుర్గ భజన కోలాట మండలి వారు పాల్గొని కోలాటంను ప్రదర్శించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చి దైవసేవలో పాల్గొనడం పట్ల టిటిడి ఆలయ నిర్వాహకులు భజన మండలి నిర్వహకులు కొప్పిలి లక్ష్మి,కొప్పిలి సత్యనారాయణరెడ్డిని అభినందించారు. 20 మంది భజనమండలి సభ్యులు ఈకార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని సత్యనారాయణరెడ్డి వెల్లడించారు.

## 19న సాగర్‌నగర్‌లో యోగ ఆంజనేయ స్వామి విగ్రహప్రతిష్ట



జగదాంబ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

సాగర్‌నగర్‌లోని శ్రీసాగరేశ్వర ఆలయ ప్రాంగణంలో అభయాంజనేయస్వామి వారి ఆలయ పున:నిర్మాణంలో భాగంగా యోగ ఆంజనేయస్వామి వారి విగ్రహప్రతిష్ట కార్యక్రమం ఈనెల 19న జరగనుంది. ఈ ఉత్సవాలు ఆదివారం ప్రారంభమై రెండురోజులపాటు జరుగుతాయని ఆలయకమిటి ఒక ప్రకటనలో తెలిపింది.యోగ ఆంజనేయస్వామి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమం ఆలయ నిర్మాణ దాత మండవెంకటజానకీరామశర్మ దంపతులచే నిర్వహిస్తారని కమిటి పేర్కొంది. 18,19, తేదీల్లో ప్రత్యేక పూజలు జరుగుతాయని తెలిపారు.

## గెలాక్సీ ఏ 345జి పై క్యాష్ బ్యాక్ ఆఫర్ ను ప్రకటించిన శాంసంగ్

విశాఖపట్నం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

భారతదేశంలో అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ బ్రాండ అయిన శాంసంగ్ గెలాక్సీ ఏ 34 5 జి స్మార్ట్ ఫోన్‌పై అద్భుతమైన క్యాష్ బ్యాక్ ఆఫర్‌ను ప్రకటించింది. గెలాక్సీ ఏ 34 5జి శాంసంగ్ యొక్క సిగ్నేచర్ గెలాక్సీ డిజైన్ నైటోగ్రఫీ వంటి ఫ్లాగ్‌షిప్ ఫీచర్‌లతో ప్రీమియం అనుభవాన్ని అందిస్తుంది. ఇది వినియోగదారులు తక్కువ కాంతి పరిస్థితులలో సైతం షార్ప్ చిత్రాలు ,వీడియోలను షూట్ చేయడంలో సహాయపడుతుంది తమ శ్రేణిలో అత్యుత్తమమైన ఐపి 67 రేటింగ్, గొరిల్లా గ్లాస్ 5ప్రొటెఒన, 4 ఆండ్రాయిడ్ ఏఎస్ అప్‌గ్రేడ్‌లు 5సెక్యూరిటీ ఆప్‌డేట్‌లతో గెలాక్సీ ఏ 34 5జి ఆందోళన రహిత వినియాఎగదారు అనుభవవాన్ని అందిచడానికి రూపొందించబడింది ప్రత్యేక ఆఫర్ గా ఇప్పుడు రూ.3వేల తక్షణ తగ్గింపుతో గెలాక్సీ ఏ 34 5జి ని కోనుగోలు చేయవచ్చు. 128జీ బీ వేరియంట్‌కు అసలు ప్రారంభ ధర రూ. 24499కి , 8జీబీ ప్లస్ 265జీబీ వేరియంట్ ను రూ. 26499వద్ద సొంతం చేసుకోవచ్చు. ఫ్లోటింగ్ కెమెరా సెటప్‌తో పాటు పరికరం యొక్క రంగుకు సరిపోయే మెటల్ కెమెరా డెకో ను కలిగి ఉంది. నాలుగు అధునాతన రంగులలో లభిస్తుందని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు.

## బిఎల్‌ఒలు నిబద్ధతతో పనిచేయాలి:జాయింట్‌కలెక్టర్ కె.మయూర్ అశోక్

జగదాంబ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

ఓటర్ల నమోదుప్రక్రియలో నిజాయితీ, నిబద్ధతతో బూత్ లెవెల్ ఆఫీసర్స్ (బిఎల్‌ఓ)లు పనిచేయాలని జాయింట్‌కలెక్టర్ కె.మయూర్ అశోక్ పిలుపునిచ్చారు.ప్రత్యేక ఓటర్లసవరణ జాబితా 2024 (ఎస్ఎస్ఆర్)లో భాగంగా గత నెల 22న తుది జాబితా ప్రచురణ అయ్యిందని తెలిపారు. ఆజాబితా తదుపరినమోదు అవుతున్న ఫారం 6,7,8లను బిఎల్‌ఒలు ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. శనివారం ఉదయం వుడా చిల్డ్రన్స్ఎరీనాలో బిఎల్‌ఓల శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తు ఎన్నికల మకిషన్‌నియమనిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా బిఎల్‌ఒలు, సూపర్‌వైజర్లుపనిచేయాలని చెప్పారు. డెత్‌కేసులు,డూప్లికేట్ ఓటర్లు వంటివి ఉన్నట్టయితే అటువంటి గృహాలను స్వయంగా సందర్శించి ఖశ్చితమైన సమాచారంతో వాటిని పరిష్కరించాలని జెసి మయూర్ అశోక్ అన్నారు.ఇందులో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా, ఒత్తిడిలకు గురికాకుండా పారదర్శకంగా పనిచేయాలని స్పష్టం చేసారు.ఇది శిక్షణా కార్యక్రమం కనుక పూర్తిస్థాయిలో అవగాహన పెంపొందించుకుని సందేహాలను నివృత్తిచేసుకోవాలని జాయింట్‌కలెక్టర్ వివరించారు.ఈ శిక్షణకార్యక్రమంలోరెవిన్యూ డివిజనల్అధికారి కె.మోహన్‌కుమార్,బిఎల్‌ఒలు,సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## వ్యవస్థలు ప్రారంభిచండం సుళువే..దాన్ని కొనసాగించడం కష్టతరం

### ముఖ్యఅతిధి ఎపిసిఎంఎఫ్‌సి చైర్మన్ డా.జాన్‌వెస్లీ

జగదాంబ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

బెరాక ప్రేయర్ టవర్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఆత్మీయసమావేశం జరిగింది. ముఖ్యఅతిధిగా ఎపి క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్‌చైర్మన్ డా.బొల్లవరపు జాన్‌వెస్లీ హాజరై ప్రసంగించారు.జాన్‌వెస్లీని బెరకా ప్రేయర్ టౌన్ చర్చి అధినేత మేకల జాన్‌సెరుల్లో, జాన్‌మోజస్, మేరీనిర్మల ప్రభుధాస్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డా.జాన్‌వెస్లీ మాట్లాడుతూ అతి తక్కువ సమయంలోనే ఈ ప్రార్థనా మందిరాన్ని 37 బ్రాంచీలుగా తీర్చిదిద్దడం అనేది చాలా గొప్పవిషయమన్నారు.ఈ విధంగా క్రైస్తవ్యాన్ని ఈ సమాజానికి అందించడం హర్షించదగ్గ విషయమన్నారు.ఏదైనా వ్యవస్థను ప్రారంభించడం సుళువుగాని, అది కొనసాగించి ముందుకు తీసుకువెళ్ళడం ఎంతో కష్టతరమైన పని అని అన్నారు.మతం అనేది మనం దేవుని ఆరాధించే ఒక ప్రత్యేకమైన విధానమని, ఏమతమైనా దేవుడిని వెతుక్కుంవటు వెళ్తుందని, క్రైస్తవ మతంలో మాత్రం దేవుడే మనుష్యులను వెతుక్కుంటు వెళ్తుందని , ఈ భూలోకానికి వచ్చి మన అందరి పాపాలనకోసం ఆయన మరణించాడని, అలుటవంటి విశిష్టత కల్గిన మతమే క్రైస్తవ మతం అని చెప్పారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి క్రైస్తవులకోసం ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తున్నారని ఏ రాష్ట్రంలోను లేనివిధంగా ఎన్నో మంచి పథకాలను,కార్యక్రమాలను క్రైస్తవులకోసం అమలుచేస్తున్న ఘనత వైఎస్ జగన్‌మోహనరెడ్డిదేనన్నారు.ఈ కార్యక్రకమంలో బైబిల్ మిషన్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ బందెలరాజు,కోరాకుల విజయ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యూత్‌వింగ్ అధ్యక్షుడు రెడ్డిపోగు ప్రశాంత్, ఇందిరార్పుఇయదర్శిని, షైనీసుహీసిని తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శిగా కదిరిరాము నియామకం

జగదాంబ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



విశాఖ నగరానికి చెందిన న్యాయవాది, సంఘసేవకుడు, మానవహక్కుల కార్యకర్త కదిరిరాము ఆంధ్రప్రదేశ్ బహుజన్ సమాజ్‌పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు బి.పరంజ్యోతి నియామక పత్రం జారీచేసారని కదిరిరాము ఒక ప్రకటనలో తెలిపారు. కదిరిరాము విశాఖపట్నం బిఎస్పీ జిల్లాకన్వీనర్‌గాను, విశాఖ దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జిగా సేవలందించారు. విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కదిరిరామును ఇటీవల అధిస్తానం ప్రకటించడం విశేషంగా చెప్పుకోవచ్చు. బిఎస్‌పి బిసిలకు పెద్దపీట వేసిందని కదిరిరాము పేర్కొన్నారు. 'మార్పు రావాలి–తీర్పు మారాలని' పేర్కొంటు సామాన్యుడే శాసనకర్త' అది ఒక్క బిఎస్పీతోనే సాధ్యమౌతుందన్నారు.సామాన్యుల పేదల, మధ్యతరగతి ప్రజల భరోసా బిఎస్పీ అని కొనియాడారు. రాష్ట్ర కార్యదర్శిపదవి, భతల నిర్వహణలో శక్తివంచన లేకుండా కృషిచేస్తానని పేర్కొన్నారు. తనకు ఈ పదవీ భాధ్యతలను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు బి.పరంజ్యోతికి, సహకరించిన సెంట్రల్ కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే లకే రాజారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరణం తిరుపతిరావులకు కదిరిరాము కృతజ్ఞతలు తెలిపారు.బిఎస్పీ నాయకులు పెంపెంకి శివప్రసాదరావు,పీరుబండి ప్రకాశరావు, బోనికృష్ణ, ప్రభాకర్‌రావు,దివకాల గంగరాజు,పెద్దాడ మహాలక్ష్మి, సవరాల రమేష్,అతికంశెట్టిరామచంద్రరావు,బి.చిన్నారావు,డా.ఎస్.జయరాజ్ ,పిజె.సుధాకర్,నాగార్జునశాక్య,అరుగులధనంజయరావు ,సంఘసేవకులు,బహుజన కార్యకర్తలు ,రాజకీయ నాయకులు కదిరి రాముకు అభినందనలు తెలిపారు.

## పదోతరగతి పరీక్షల్లో ప్రతిభ చాటి మండలానికి పేరుతేవాలి..



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాలలో శనివారం పదోతరగతి విద్యార్థిను లకువీడ్కోలు సభ ప్రధానో పాధ్యాయు రాలు వారాతి శైలజ అధ్యక్షతన జరిగింది, మండల విద్యాధికారి టి.సూరయ్యరెడ్డి ముఖ్య అతిధిగా హాజరైనారు. ఈసం దర్భంగా సూరయ్యరెడ్డి మాట్లాడుతూ పదోతరగతి పరీక్షల్లో ప్రణాళికంగా చదివి అత్యున్నత ప్రతిభను కనబర్చి మండలానికి మంచి పేరు తేవాలని అన్నారు. విద్యార్థినులను ఒకవైపు చదివిస్తూ వారి సంక్షేమానికి చూడటంతో ఆశ్రమోన్నత పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు విశేషంగా కృషి చేస్తున్నారని విద్యాకమిటీ చైర్మన్ గూడెం లక్ష్మి అన్నారు. వివిద సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి, మండల విద్యాధికారిని అద్యాపకులు,శాలువాలను కప్పి పూలమాలలు వేసి సత్కరించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాద్యాయురాలు వారాతి శైలజ, యంఇ ఓ.2 తూము సూరయ్యరెడ్డి, సిఆర్పీ చవల సతీష్, ఉపాద్యాయులు వినయ, శాంతి, సత్యనా రాయణమ్మ, కన్నయ్యమ్మ, నూకరత్నం, సత్యవేణి, పద్మావతి,విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రుషికొండని మింగిన అనకొండ జగన్ .... లోకేష్ సెల్ఫీ ఛాలెంజ్

### టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్

విశాఖసిటీ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



తీర ప్రాంతం నుంచి రక్షణగోడలా విశాఖపట్నం ను రక్షించే రుషికొండ అని అన్నారు. జగన్ అనే అవినీతి అనకొండ ఈ కొండను మింగేసిందని 9 నగరాల్లో 9 ప్యాలెస్లు ఉన్న పెత్తందారుడు జగన్ ప్రజాధనం 500 కోట్లతో రుషికొండకు గుండు కొట్టి కట్టిన మరో ప్యాలెస్ చూడండి అని సెల్ఫీ ఛాలెంజ్ చూపించారు. అవినీతి అనకొండా నువ్వు మింగిన కొండలు వేల కోట్లు కక్కిస్తాం అని ఆయన సవాళ్ళు విసిరారు.

## సముద్రంపై భద్రత పెంపొందించడానికి నావికాదళాలకు మిలాన్ ఒక అద్భుతమైన వేదిక



విశాఖసిటీ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

ఈ నెల 19 నుండి 27 వరకు విశాఖపట్నంలో జరగనున్న మిలాన్ వ్యాయామం యొక్క 12వ ఎడిషన్, తమ ప్రతినిధులను పంపుతున్న 50 కి పైగా దేశాలు పాల్గొంటాయి. స్నేహపూర్వక విదేశీదేశాల నుండి 15 నౌకలు తోపాటు ఒక మారిటైమ్ పెట్రోల్ ఎయిర్‌క్రాఫ్ట్ సముద్ర వ్యాయామంలో పాల్గొనబోతున్నాయి. భారత నావికాదళం నుండి విమాన వాహక నౌకలు విక్రాంత్‌తోపాటు విక్రమాది త్యతో సహా దాదాపు 20 నౌకలు ఎమ్ఐజి 29కె, పి81 సహా దాదాపు 50 విమానాలు ఈ వ్యాయామంలో పాల్గొంటాయి. 19 నుండి 23 వ తేదీ వరకు హార్బర్ దశ యొక్క ముఖ్యాంశాలు ఇంటర్నేషనల్ సిటీ పరేడ్, ఇంటర్నేషనల్ మారిటైమ్ సెమినార్, మిలన్ టెక్ ఎక్స్‌పో, మిలాన్ విలేజ్, సబ్జెక్ట్ మేటర్ ఎక్స్‌చేంజ్ తోపాటు టేబుల్ టాప్ ఎక్సర్‌సైజ్ ఉంటుంది. సమద్ర దశలో పాల్గొనే నౌకాదళాలు అధునాతన ఎయిర్ డిఫెన్స్, యాంటీ సబ్‌మెరైన్ యాంటీ సర్ఫేస్ వార్‌ఫేర్ డ్రిల్‌లను నిర్వహిస్తాయి. వైమానిక ఉపరితల లక్ష్యాలపై గనే న్రీ షూట్‌లు,



విన్యాసాలు, కొనసాగుతున్న రీప్లెనిఫ్‌మెంట్ కూడా నిర్వహిస్తారు.అధిక సముద్రాలపై భద్రతను పెంపొందించడానికి అందిరి వృద్ధి శ్రేయస్సు కోసం సముద్ర వాణిజ్య భద్రతను నిర్ధారించడానికి ఆలోచనలను పంచుకోవడానికి పాల్గొనే నావికాదళాలకు మిలాన్ ఒక అద్భుతమై వేదిక గా ఉంటుంది.

## విశాఖలో ఘోర రోడ్డు ప్రమాదం

### మితిమీరిన వేగంతో అదుపుతప్పిన కారు -మహిళకు తీవ్ర గాయాలు..

### అక్కడికక్కడే మృతి -మూడు వాహనాలు ధ్వంసం



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో మరో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఓ కారు అదుపుతప్పి బీభత్సం సృష్టించడంతో ఓ మహిళా మృతి చెందింది. కాగా మూడు వాహనాలు ధ్వంసం అయ్యాయి. ద్వారకా ట్రాఫిక్ పోలీసుల సమాచారం మేరకు పెదవాల్తేర్‌కు చెందిన పెదవాడ గణేష్ ఆప్టింగ్ డ్రైవర్‌గా వెళ్తుంటాడు. ఈ మేరకు శనివారం ఓ వివాహం ఊరేగింపు నిమిత్తం ఆప్టింగ్‌కి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో సరిగ్గా సత్యం జంక్షన్ జయబేరీ షోరూం వద్దకు రాగానే ఒక్కసారిగా కళ్ళు మూతలు పడడంతో కారు అదుపుతప్పి ఎదురుగా ఉన్న ఓ దుకాణంలోకి దూసుకెళ్లింది. ఈ క్రమంలో అక్కడ పనిచేస్తున్న పోలిశెట్టి జగదీశ్వరి(42) అనే మహిళను ఢీకొట్టింది. దీంతో ఆమె తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందింది. అలాగే కారు బీభత్సము ఘటనలో మూడు వాహనాలు కూడా ధ్వంసం అయ్యాయి. సమాచారం అందుకున్న ద్వారకా ట్రాఫిక్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని కెజిహెచ్‌కు తరలించారు. కేసు నమోదుగు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అతివేగంతో కూడిన ప్రయాణంతో పాటూగా డ్రైవర్‌కు నిద్రలేకపోవడమే ప్రమాదానికి కారణాలుగా పోలీసులు తెలిపారు.

## మిలాన్ నేపథ్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు

### ఈ నెల 19 వరకు బీచ్‌రోడ్డులో ఫుల్ డ్రెస్ రిహార్సల్స్ -22న భారత ఉప రాష్ట్రపతి, రాష్ట్ర ముఖ్యమంత్రి నగరానికి రాక -డిసిపి-1 మణికంఠ చందోలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో జరగబోయే మిలాన్‌ఈ నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లతో పాటుగా ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్టు డిసిపి–1 మణికంఠ తెలిపారు. శనివారం సాయంత్రం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ నెల 22న రామకృష్ణ బీచ్ రోడ్‌లో నేవల్ కోస్టల్ బ్యాటరీ నుండి పార్క్ హోటల్ జంక్షన్ వరకు నౌకాదళ విన్యాసములు జరుగునని సదరు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారత ఉప రాష్ట్రపతి, రాష్ట్ర ముఖ్యమంత్రి మరికొంత మంది వివిధ దేశాల ప్రతినిధులు నగరానికి వస్తున్నట్టు తెలిపారు. అలాగే 20న మిలాన్–2024 సందర్భంగా ఫుల్ డ్రెస్ రిహార్సల్స్ నిర్వహించబడునని అన్నారు. ఆ రెండు రోజులు మధ్యాహ్నం 1 గంట నుండి రాత్రి 8గంటల వరకు సాధారణ వాహనదారులు, సదరు నౌకాదళ విన్యాసాలు వీక్షించ వచ్చునన్నారు. సాధారణ వాహనదారులు, పాసులు కలిగిన వాహనదారులు, బీచ్ రోడ్డుకి ఆనుకొని వున్న రెసిడెంట్స్ ప్రజలందరూ పోలీసుల సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.

### డైవర్షన్స్..

కలెక్టరేట్ జంక్షన్ నుండి నేవల్ కోస్టల్ బ్యాటరీ వరకు, సీఆర్ రెడ్డి సర్కిల్ నుండి ఆల్ ఇండియా రేడియో జంక్షన్ మీదుగా ఎన్టీఆర్ విగ్రహం వరకు, ఆల్ ఇండియా రేడియో జంక్షన్ నుండి పాండురంగాపురం డౌన్ వరకు, నావెల్ క్యాంటీన్ జంక్షన్ నుండి నేవల్ కోస్టల్ బ్యాటరీ వరకు, పంది మెట్ట జంక్షన్ నుండి నోవాటెల్ హోటల్ వరకు, సెంచరీ క్లబ్ నుండి నోవాటెల్ హెటల్ వరకు, పార్క్ హోటల్ జంక్షన్ నుండి ఎన్టీఆర్ బీచ్ రోడ్‌లోనికి పాసులు లేని వాహనాలు అనుమతించబడవని తెలిపారు. కావున ప్రజలు పోలీసు వారికి సహకరించిప్రత్యామ్నాయ మార్గాలద్వారా మాత్రమే ప్రయాణించవలసిందిగా కోరారు.

### నేవల్ పాసులు కలిగిన వాహనదారులకు సూచనలు...

ఏపిఐఐసి గ్రౌండ్ నేవల్ పాసులు కలిగిన వాహనదారులు సీఆర్ రెడ్డి, ఆల్ ఇండియా రేడియో మీదుగా వారికి కేటాయించిన ఏపిఐఐసి గ్రౌండ్ నందు పార్క్ చేసుకొనవలేను తర్వాత విశ్వప్రియ ఫంక్షన్ హాల్ మీదుగా కాలినడకన బీచ్‌రోడ్‌లోకి తమకు కేటాయించిన ఎన్క్లోజర్స్‌లోనికి వెళ్ళవలెను. ఏయూ ఫుట్‌బాల గ్రౌండ్ పాసులు కలిగిన వాహనదారులు సీఆర్ రెడ్డి సర్కిల్, ఏయూ అవుట్‌గేట్ మీదుగా ఏయూ ఫుట్ బాల్ గ్రౌండ్ నందు పార్కింగ్ చేసుకోవలెను. తర్వాత కాలినడకన ఏయూ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లేదాపార్క్ హోటల్ మీదుగా బీచ్‌రోడ్‌లోకి తమకు కేటాయించిన ఎన్క్లోజర్స్‌లోనికివెళ్ళవలెనని తెలిపారు.

### సాధారణ వాహనదారులు/ పాసులు లేని వాహనదారులు...

రుషికొండ, ఎంవిపి, కురుపాం సర్కిల్ నుండి బీచ్ రోడ్డు గుండా ప్రయాణించు సాధారణ వాహనదారులు, సిరిపురం నుండి బీచ్ వైపు వచ్చే సాధారణ వాహనదారులు పార్క్ హోటల్ పక్కనగల ఎంజిఎం గ్రౌండ్‌లో తమ వాహనములు పార్క్ చేసి, ఎంజిఎం గ్రౌండ్ స్టెప్స్ మీదుగా లేదా వైఎంసీఏ దగ్గరలో గల ఆల్ ఎబిలిటీస్ పార్క్ సెంటర్ ద్వారా స్టెప్స్ దిగి/మీదుగా సాండ్ బీచ్ లోకి ప్రవేశించి బీచ్ లోన ఉన్న ఎన్క్లోజర్స్ లోనికి కాలినడకన వెళ్ళవలెను. పార్క్ హోటల్ నుండి ఎటువంటి వాహనాలను బీచ్ రోడ్డులోకి అనుమతించబడవని తెలిపారు. ఆర్టీసీ కాంప్లెక్స్, జగదాంబ జంక్షన్, సెవెన్ హిల్స్ హాస్పిటల్, కెజిహెచ్ వైపు నుండి వచ్చు సాధారణ వాహనదారులు కలెక్టర్ ఆఫీస్ దగ్గరలో గల జిల్లా పరిషత్ ప్రాంగణంలో గాని లేదా ఆంధ్ర మెడికల్ కాలేజ్ గ్రౌండ్ నందు గాని లేదా జూబ్లీ గ్రౌండ్ నందు పార్క్ చేసుకొని కాలినడకన నేవల్ కోస్టల్ బ్యాటరీ జంక్షన్ మీదుగా గోకుల్ పార్క్ ద్వారా సాండ్ బీచ్ లోనికి ప్రవేశించి బీచ్‌లో ఉన్న ఎన్క్లోజర్స్ లోనికి నడచి వెళ్ళవలెను. నేవల్ కోస్టల్ బ్యాటరీ లేదా నోవాటెల్ నుండి ఆర్కేబీచ్‌లోనికి ఎవరినీ అనుమంతిచబడదని స్పష్టం చేశారు.

### స్థానికంగా నివసించే వాళ్లకు సూచనలు...

నేవల్ కోస్టల్ బ్యాటరీ నుండి పార్క్ హోటల్ వరకు బీచ్ రోడ్డులో నివసిస్తున్న వారు పోలీస్ వారికి సహకరించి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయవలసిందిగా కోరారు. అత్యవసరమైనట్లయితే వారి ఆధార్ కార్డును చూపించి వేరే ప్రత్యేక ప్రత్యామ్నాయ మార్గం లేనట్లయితే వారికి సందర్భాన్ని బట్టి అనుమతించబడునని తెలిపారు.

### అత్యవసర వాహనాలు...

రుషికొండ, ఎంవిపి, కురుపాం సర్కిల్ నుండి బీచ్ రోడ్డు మీదుగా ప్రయాణించు అంబులెన్స్‌లు పార్కు హోటల్ నుండి డైవర్షన్ తీసుకొని చిన్న వాల్తేరు మీదుగా సిరిపురం చేరుకొని సంబంధిత హాస్పిటల్‌కి వెళ్ళవలెనని తెలిపారు.

### విఐపి ఎస్కార్ట్స్..

రుషికొండ, ఎంవిపి, కురుపాం సర్కిల్ నుండి బీచ్ రోడ్డు గుండా ప్రయాణించు విఐపి ఎస్కార్ట్స్ పార్కు హోటల్ నుండి డైవర్షన్ తీసుకొని చిన్నవాల్తేరు మీదుగా సిరిపురం చేరుకొని సంబంధిత ప్రాంతాలకు వెళ్ళవలెనని తెలిపారు.

### రిహార్సల్స్..

మిలాన్–2024 ప్రాక్టీస్ పరేడ్ సందర్భంగా ఈ నెల 17 నుండి 19 వరకు బీచ్ రోడ్డులో మధ్యాహ్నం 1గంట నుండి సాయంత్రం 6గంటల వరకు సముద్రం వైపు ఉన్న సగం రోడ్డు నేవీ పరేడ్‌కు కేటాయించడమైనది. ఆయా రోజులలో బీచ్‌రోడ్డుకు రావాలనుకునేవారు సాయంత్రం 6గం.ల తదుపరి రావలసిందిగా సూచించారు. ప్రజలు పోలీసుల సూచనలు పాటించి విశాఖ నగరంలో జరుగుతున్న కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

18-2pg6exHMNWJQE.qxd:18-2pg6exHMNWJQE.qxd 1/1/02 9:24 AM Page 1



# తూర్పు కాపులకు జరిగే అన్యాయాన్ని సహించం

## సంఘం అధ్యక్షుడు గొర్లె శ్రీనివాస నాయుడు



సమైక్యత తెలియచేస్తున్న తూర్పు కాపు ప్రతినిధులు

**విజయవాడ, ఫిబ్రవరి 17, ప్రభాత'వార్త' :** ఉత్తరాంధ్ర తూర్పు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ప్రెస్‌మీట్‌లో ఉత్తరాంధ్ర తూర్పు కాపు సంఘం అధ్యక్షులు గొర్లె శ్రీనివాస నాయుడు మాట్లాడుతూ కాపులు పేరుతో తూర్పుకాపు అన్యాయం జరిగితే సహించేది లేదన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలో బిసి తూర్పు కాపులు అత్యధికంగా సుమారు 30లక్షలు అలాగే రాష్ట్రంలో 50లక్షలు పైబడి ఉన్నారు. మా జనాభా దామాషా ప్రకారం మాకు శ్రీకా కుళం, విజయనగరం విశాఖ పట్నం మరియు అనకాపల్లి పార్లమెంట్ పరిధిలో స్థానిక తూర్పు కాపులకు అసెంబ్లీ మరియు పార్లమెంట్ సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఓట్లు మావే సీట్లు మావే వలస నాయకులను నిర్మూలించాలని పిలుపు రాబోయే ఎన్నికల్లో ఉత్తరాంధ్ర జిల్లాలో వలస నాయకులను వద్దు.. స్థానిక నాయకులు ముద్దు అనే నినాదంతో ముందుకు వెళతామని స్థానిక బిసి తూర్పు కాపులకు టికెట్లు ఇచ్చే పార్టీలకు అండగా ఉంటామని, తూర్పు కాపులను విస్మరించిన పార్టీలను భూస్థాపితం చేసి ఇంటికి పంపిస్తామని, సీట్లు కేటాయించని ఎడల రాబోయే ఎన్నికల్లో ఇండిపెండెంట్లు పోటీ చేస్తారని తెలియ చేశారు. ఉత్తరాంధ్ర గౌరవాధ్యక్షులు లంక మోహన్‌రావు మాట్లాడుతూ ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో అత్యధికంగా తూర్పు కాపులు భీమిలి, చోడవరం, అనకాపల్లి విశాఖ పశ్చిమ, గాజువాక నియోజకవర్గంలో స్థానిక తూర్పు కాపులను కాదని మా కోటాలో ఒసి కాపులకు టికెట్లు ఇచ్చే పార్టీలకు రాబోయే ఎన్నికల్లో తూర్పు కాపులు ఓటు అనే ఆయుధంతో మా సత్తా చూపిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉత్తరాంధ్ర సంఘ అధ్యక్షులు గొర్లె శ్రీనివాస నాయుడు, రాష్ట్ర కార్యదర్శి లోగిశా గణేష్, ఉత్తరాంధ్ర తూర్పుకాపు సంక్షేమ సంఘం సహాయ కార్యదర్శి బలగ సుధాకర్, రెండి వెంకట రమణ, కళ్యాణం గోపి, అసిరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కుర్చీ మడత పెట్టేందుకు సిద్ధం!

## ఎస్.కోట శంఖారావం సభలో నారా లోకేష్



**విజయనగరం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త ప్రతినిధి** చొక్కాలు మడత పెట్టాలని జగన్ వైసీపీ నేతలకు సూచిస్తున్నారని, అయితే వైసీపీ కుర్చీలు మడత పెట్టేందుకు పసుపు సైన్యం సిద్ధంగా ఉందని నారా లోకేష్ వ్యాఖ్యానించారు. తాను చేసిన కామెంట్స్ వైసీపీ నాయకుల మనోభావాలను దెబ్బతీసున్నాయని అంటున్నారని, అర గంట మంత్రి అంబటి చాలా బాధపడిపోయారట అని లోకేష్ ఆక్షేపించారు. కుర్చీ కాదని, సింహాసనం అని అంబటి పదే పదే అంటున్నారని, అది సింహాసనమే కానీ కూర్చున్నది మాత్రం శునకమని ఎద్దేవా చేశారు. శనివారం ఉమ్మడి విజయనగరం జిల్లా ఎస్.కోటలో జరిగిన శంఖారావం సభలో లోకేష్ మాట్లాడుతూ ఎన్నికల ముందు జగన్ ప్రకటించిన నవరత్నాలు ఇప్పుడు నవ మోసాలయ్యాయని విమర్శించారు. సంపూర్ణ మద్య నిషేధం అంటూ ఆనాడు హామీ ఇచ్చి ఇప్పుడు మాట తప్పి మడమ తిప్పి వీధి వీధినా మద్యం పారిస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్‌తో వైసీపీ నేతల్లో భయం, జగన్‌లో ఫ్రస్టేషన్ మొదలైందన్నారు. ఈ సూపర్ సిక్స్‌ను కిచిడీ అంటూ జగన్ చేసిన వ్యాఖ్యలను లోకేష్ ఈ సందర్భంగా తప్పుబట్టారు. జగన్‌కి ఓటమిని దేవుడు ముందే రాసి పెట్టాడని, నియోజకవర్గాల్లో పోటీ చేసేందుకు ఆయనకి అభ్యర్థులే దొరకడం లేదని, పక్క జిల్లాల నుంచి తీసుకొచ్చి ఎంపీగా పోటీ చేయిస్తున్నారని ఆక్షేపించారు. విశాఖ నుంచి బొత్స ఝాన్సీని పోటీ చేయిస్తుండడాన్ని లోకేష్ ఈ సందర్భంగా ఉదహరించారు. టీడీపీ-జనసేన కూటమి అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసీలో ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పిస్తామని లోకేష్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఎస్.కోటను స్థానిక ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అవినీతి కోటగా మార్చాడని, కొండ పక్కన పచ్చటి భూములు లాక్కున్నాడని, రైతులను భయపెట్టి భూములు కబ్జా చేశాడని ఆరోపించారు. జగన్ రుషికొండపై ఐదు వందల కోట్లతో పా ్యలెస్ కట్టుకుంటే కడుబండి యాభై కోట్లతో కట్టుకున్నాడని విమర్శించారు. ఆయన బంధువు రమేష్ నాయుడు ఇసుకను దోచుకుంటున్నాడని, టీడీపీ హయాంలో వెయ్యి రూపాయలుండే ఇసుక ఇప్పుడు ఐదు వేలయ్యిందని, దీనిలో కడుబండికి, బొత్సకి, జగన్‌కి నాలుగు వేల రూపాయలు ముడుతున్నాయని లోకేష్ ఆరోపించారు. ఎస్.కోటను విశాఖ జిల్లాలో కలుపుతామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో ఎస్.కోట నియోజకవర్గంలో టీడీపీ-జనసేన అభ్యర్థిని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎస్.కోట టీడీపీ ఇన్‌చార్జ్ కోళ్ళ లలిత కుమారి మాట్లాడుతూ ఒక్క అవకాశమన్న జగన్ మాటలు విని ప్రజలంతా మోసపోయరన్నారు. వైసీపీ అరాచక ప్రభుత్వానికి ఓటుతో బుది ్ధ చెప్పి సాగనంపుదామని పిలుపునిచ్చారు. ఎస్.కోటలో ఈసారి పసుపు జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు గంప కృష్ణతో పాటు టీడీపీ-జనసేనకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కూడా ఈ సభలో పాల్గొన్నారు.

# శివయ్య పండగను సమన్వయంతో విజయవంతం చేద్దాం

## - అధికారులతో కలసి పరిశీలనలు చేసిన ఇఒ

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి మహాశివరాత్రి తిరునాళ్ళుకు ముస్తాబౌతుంది.శనివారం ఆలయ ఇఒ నాగేశ్వరరావు ఆలయాధికారులు,ఇంజనీరింగ్ శాఖతో కలసి పలు పరిశీలనలు జరిపారు. శ్రీకాళహస్తీశ్వరాలయ కొత్త ఇఒ గా నాగేశ్వరరావు బాధ్యతలు చేపట్టారు. ఆయన పదవికి కొత్త కాబట్టి దేవాదాయశాఖఫెస్టివల్ ఆఫీసర్‌గా గతంలో శివరాత్రిని సమర్థవంతంగా నిర్వహించిన ఇఒ భ్రమరాంబను నియమించారు. శనివారం పలు పరిశీలనలు జరిపిన ఇఒ ఇంజనీరింగ్ అధికారులతో ఇప్పటి వరకు టెండర్లు పిలిచిన పనులు ఎంత వరకు వచ్చాయని, సాంస్కృతిక వేదిక పనులు ఎలా నిర్వహిస్తున్నారని ఆలయం లోపల పనులు ఏవేవి పూర్తి చేసారని ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు.సమీక్షలు చేపట్టిన పనులకు సంబంధించి ఇఇ నూకారత్నం, డిఇఇ శ్రీనివాసులురెడ్డి వివరించారు.ఈ సందర్భంగా ఇఒ నాగేశ్వరరావు మాట్లాడుతూ శివయ్య పండగ అందరి పండగ.ఈ పండగను మనమందరం సమన్వయంతో పని చేసి పూర్తి చేయాలని కోరారు.శివయ్య పండగ పూర్తి అయ్యే వరకు ప్రతి ఒక్కరు తమ సొంత ఇంట్లో కార్యక్రమాల్లా పూర్తి చేయాలని కోరారు.

**మార్చి 3నుంచి ఉత్సవాలు ప్రారంభం:** వచ్చే నెల 3 నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాల పనులు యుద్ధ ప్రాతిపదికపై సాగుతున్నాయి.ఇప్పటికే దేవస్థానం అధికారులు పనుల నిర్వహణలో తలమునకలై ఉన్నారు. ఆలయ ఇఒ నాగేశ్వరరావుకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు కొత్త అయినా ఆయనా రేయింబవళ్ళు నిద్రాహారాలు మాని పరుగులు తీస్తున్నారు. పనులు పూర్తి కావాలని ఇంజనీరింగ్ అధికారులు పరుగులు తీస్తున్నారు. భక్తుల బస సదుపాయాలకు, సాంస్కృతిక వేదిక రూపకల్పనతో పాటు పార్కింగ్, కొత్తగా సిసి కెమెరాల ఏర్పాటు , స్వర్ణముఖి నదిలో భక్తులకు స్నానాలు, అలాగే మరుగుదొడ్ల నిర్మాణం వేగంగా చేపట్టారు. గతంతో పోల్చుకుంటే ఈ ఏడాది పనుల్లో వెనుక బడి ఉన్నారని చెప్పవచ్చు. ఇంజనీరింగ్ విభాగం అధికారులు ముందు జాగ్రత్తగా ఏ పని అయినా రికార్డు ప్రకారమే చేయాలని నిర్ణయించి అప్పగిస్తున్నారు.సిబ్బంది సంఘం ఇచ్చిన మాట ప్రకారం ఎవరి పరిధిలో వారు ఏర్పాట్లలో తలమునకలై ఉన్నారు. 13రోజుల పాటు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు చురుగ్గా సన్నాహాలు చేపట్టారు. పట్టణంలోని నాలుగు మాడా వీధుల్లో గల మండపాల వద్ద శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో స్వామి అమ్మవార్లు ఊరేగించే కృష్ణారెడ్డి మండపం,పెండ్లిమండపం,బేరివారి మండపం వద్ద ఆకట్టుకునే విధంగా పందిళ్ళు వేయాలని కోరారు. అయితే ట్రాఫిక్ సమస్యతో ప్రారంభానికి ముందు ఏర్పాటుకు పోలీసులు సూచించారు.. ఓవైపు భారీ ఏర్పాట్లు మరోవైపు నిధుల అందుబాటును పరిగణలోకి తీసుకొని చర్యలు తీసుకుంటున్నారు.ఇప్పటికే విస్తృతంగా సమీక్షలు జరిపి ఏర్పాట్లును పలుమార్లు పునఃసమీక్షించుకుంటున్నారు. వివిధ శాఖల అధికారులతో ఏర్పాట్లు గురించి పరిశీలిస్తున్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కల్గకుండా చర్యలు తీసుకున్నారు.



పరిశీలనల్లో పాల్గొన్న ఇఓ ఇంజనీరింగ్ అధికారులు

**సిబ్బందికి బాధ్యతల అప్పగింత:** శ్రీకాళ హస్తీశ్వరాలయంలో నిర్వహించే మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్ని విమర్శలు, ఆరోపణలకు అతీతంగా నిర్వహించుటకు కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఇఒ చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఎక్కడికక్కడ సిబ్బందికి బాధ్యతలు అప్పగించారు.వచ్చిన భక్తులకు 'సుదర్శనం' ముఖ్యమని వివరించారు. ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. కార్యాలయంలో ఫైళ్లు వేగంగా కదలటానికి ఎఇఒలు పర్యవేక్షణలో సిబ్బంది పని చేయాలని ఆదేశించారు.పరిశీలనల్లో డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి,ఎసి మల్లికార్జున్ ప్రసాద్, ఇఇ నూకారత్నం, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, ఎఇఒ ధనపాల్, సతీష్‌మాలిక్, సూపరింటెండెంట్‌లు నాగభూషణం యాదవ్, శ్రీహరి,టెంపుల్ ఇన్సెపెక్టర్లు హరియాదవ్, సుదర్శనం,రాజేశ్వరి, వెంకట స్వామి, ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్‌గురుకుల్, పౌరోహితుడు అర్ధగిరి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# షోకాజ్ నోటీసు లేకుండా సస్పెండ్ చేయడంపై ఖండన

**విజయవాడ, ఫిబ్రవరి 17, ప్రభాత'వార్త' :** ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్‌లిస్టులో చిన్నచిన్న పొరబాటులను పేపర్లో స్థానికంగా కొంతమంది ఇస్తున్న ఫిర్యాదులపై కనీసం ఏమి జరిగిందో తెలుసుకోకుండా విధులు నిర్వహిస్తున్న బిఎల్‌వోలకు షోకాజ్ నోటీసు ఏమి ఇవ్వకుండా నేరుగా జిల్లా కలెక్టర్లు సస్పెండ్ చేయడాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు తీవ్రంగా ఖండించడం జరిగింది. విధి నిర్వాహణలో బిఎల్‌వో డ్యూటీలు కాకుండా అనేక రకమైన విధులు నిర్వహించడం జరుగుతోంది. కేవలం బిఎల్‌వో విధుల్లో చిన్న చిన్న పొరబాటులను సాకుగా చూపి కింది స్థాయిలో చిన్న ఉద్యోగులను సస్పెన్షన్లకు గురిచేయడం చాలా బాధాకరం. ఈ విషయంపై అన్ని జిల్లాల అధికారులు పునరాలోచించి వెంటనే సస్పెండ్ చేసిన బిఎల్‌వోలను విధుల్లోకి తిరిగి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. పశ్చిమ గోదావరి జిల్లాలో ఈ మధ్యకాలంలో సుమారు 30మంది బిఎల్‌వోలను సస్పెండ్ చేయగా జిల్లా కలెక్టర్ వారి దృష్టికి గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం విషయం తెలియచేసే సస్పెండ్ చేసిన బిఎల్‌వోలను అందరిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరగా 30మందిని తిరిగి విధుల్లోకి తీసు కుంటూ ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల అధికారులు సస్పెండ్ చేసిన బిఎల్‌వోలను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, ఒకవేళ జిల్లా అధికారులు చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బిఎల్‌వోలు అందరూ స్వచ్ఛందంగా బిఎల్‌వో విధులను బహిష్క రించడం జరుగుతుందని తెలియచేస్తున్నామన్నారు.

# జగన్‌మోహన్‌రెడ్డి నాలుగు అంశాలకు మీరు సిద్ధమా.. రఘువీరారెడ్డి సూటి ప్రశ్న



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి

**మడకశిర టౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అనంతపురం సిద్ధం సభకు విచ్చేస్తున్న నేపథ్యంలో ఉమ్మడి జిల్లాకు సంబంధించిన నాలుగు అంశాలపై సమాధానంచెప్పడానికి సిద్ధంగా ఉన్నారా అంటూ కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి ప్రశ్నించారు. శనివారం శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలోని నీలకంఠ కోల్డ్‌స్టోరేజ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. జిల్లా వాసిగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాలుగు అంశాలకు సమాధానం చెప్పి తీరాలని ఆయన పేర్కొన్నారు. అందులో హంద్రీనీవా ప్రాజెక్టులో అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు నెలల్లో పూర్తి చేస్తానని చెప్పిన మీరు ఐదు సంవత్సరాలు గడుస్తున్నా ఒక్క అంగుళం కూడా ముందుకు తీసుకెళ్లలేదని ఇప్పటికైనా పూర్తి చేసాస్తరా..? చేస్తే ఈ పనిని ఎన్ని రోజుల్లో పూర్తి చేస్తారో దీనికి మీరు సిద్ధమా అంటూ ప్రశ్నించారు. దేశంలోనే అత్యల్ప వర్షపాతం తక్కువ నమోదయ్యే రెండవ జిల్లాగా పేరు పొందిన అనంతపురంలో కరువు జిల్లాను కరువు నుండి నివారించడానికి అనంత ప్రాజెక్టు కింద 7860 కోట్లతో కేంద్రం మంజూరు చేసిన గత ప్రభుత్వం కానీ ప్రస్తుత ప్రభుత్వం కానీ పూర్తి చేయలేదని ఈ నేపథ్యంలో ఈ ప్రాజెక్టును ఎన్ని రో జుల్లో తీసుకొచ్చి వచ్చి అమూలు చేస్తారని ప్రశ్నించారు. అప్పట్లో కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టు అమలు కోసం అనంతపురం జిల్లాకు చెందిన అందరు ప్రజా ప్రతినిదులు కలసి 100 కోట్ల రూపాయలు నిధులు సైతం విడుదల చేసి ప్రారంభించడం జరిగిందన్న విషయాన్ని గుర్తు చేశారు.మూడవ అంశం రాయదుర్గం నియోజకవర్గంలోని కుదురే ముక్కు వద్ద స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం ట్రై పార్టీ అగ్రిమెంట్ సైతం చేసుకున్న నేటికీ టిడిపి ప్రభుత్వం కానీ, ప్రస్తుత ప్రభుత్వం కానీ అక్కడ పరిశ్రమ నెలకొల్పడానికి ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఈ పరిశ్రమ ఏర్పాటుకు మీరు సిద్ధమా అంటూ ఆయన ప్రశ్నించారు. అదే విధంగా ఏపిఐఐసి కింద మడకశిర, కళ్యాణదుర్గం కదిరి నియోజకవర్గాల్లో వేలాది ఎకరాలు సేకరించి భూములు సేకరించి సిద్ధంగా ఉంచిన మీరు కానీ, గత ప్రభుత్వం కానీ ఎండుదకు పరిశ్రమ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఈ విషయంలో పరిశ్రమ ఏర్పాటుపై ప్రజలకు స్పష్టమైన హామీ ఇవ్వడానికి మీరు సిద్ధమా అంటూ ఆయన ప్రశ్నించారు. విజయవాడలో పారిశ్రామిక వేత్తలతో సమావేశం నిర్వహించి పది లక్షల కోట్లు పెట్టుబడులు వస్తాయని పేర్కొన్నారు. కదా అంటూ ఈ ప్రాంతానికి ఎందుకు పరిశ్రమలు తీసుకురాలేదని విషయంపై ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన ముఖ్యమంత్రిని ప్రశ్నించారు.

# రాష్ట్రంలో ఎస్టీ జాబితాల్లోకి మరి కొన్ని కులాలు

**విజయవాడ,ఫిబ్రవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పలు కులాలను షెడ్యూల్ ట్రైబ్స్(ఎస్టీ) జాబితాల్లోకి చేరుస్తూ కేంద్ర ప్రభుత్వ న్యాయశాఖ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది.ఇవి వెంటనే అందుబాటులోకి వస్తాయని సమాచారం.ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి పంపింది.ఇటీవల పార్లమెంటు ఉభయసభల్లో రాజ్యాంగ(ఎస్టీ) సవరణ ఉత్తర్వుల బిల్లుకు ఆమోదం లభించింది.తాజాగా ఈ బిల్లు భారత అత్యున్నత నేత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఆమోద ముద్ర వేసారు.దీంతో రాజ్యాంగ(ఎస్టీ) 1950 ఎంట్రీ నంబరు 25 కింద కొత్తగా పోర్జ.బోండో,ఖోండో పోర్జ,పరంగి పోర్జ కులాల పేర్లను చేర్చారు.ఎంట్రీ నంబరు 28లో సవరాస్,కాపు సవరాస్,మలియా సవరాస్, కొండ సవరాస్,ఖుట్టో సవరాస్ కులాలను చేర్చారు.ఇక ఈ కులాలకు ఆంధ్రప్రదేశ్‌లో ఎస్టీ హోదా దక్కుతుంది.ఆదివాసి తెగలకు చెందిన ఈ కులాల ఆర్థిక,సామాజిక ,విద్యా రంగాల్లో పూర్తిగా వెనుకబడిన కులాలుగా ఉన్నాయి. సంఖ్యపరంగాను వీటిలో కొన్ని కులాలు తక్కువగా ఉన్నాయి.

# రాష్ట్రంలో బర్డ్‌ఫ్లూ ప్రబలకుండా చర్యలు, 721 రాపిడ్ బృందాలు ఏర్పాటు

**విజయవాడ.ఫి బ్రవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కోళ్ళలో బర్డ్‌ఫ్లూ(ఏవీయన్ ఇన్‌ఫ్లూయెంజా) వ్యాధి ప్రబలకుండా పోలీసు, రెవెన్యూ, అటవీ, పశుసంవర్ధకశాఖల ఆధ్వర్యంలో 721 రాపిడ్ బృందాలను పశుసంవర్ధక శాఖ ఏర్పాటు చేసింది.ఈ విషయాన్ని పశుసంవర్ధకశాఖ సంచాలకులు అమరేంద్రకుమార్ అన్ని పశువుల ఆస్పత్రులకు లేఖలు పంపారు.ఇటీవల నెల్లూరు పొదలకూరు, కోవూరు మండలాల్లో కోళ్ళ సాముహిక మరణాలకు సంబంధించి పశు పంవర్ధక శాఖ పరంగా వెంటనే స్పందించామని తెలిపారు.మరణించిన కోళ్ళ నుంచి నమునాలను సేకరించి భోపాల్‌లోని ల్యాబ్‌కు పంపించామన్నారు.అక్కడ ఏవీఎస్ ఇన్‌ఫ్లూయోంజా వ్యాధి సోకినట్లు నిర్ధారించారని తెలిపారు.చనిపోయిన కోళ్ళను శాస్త్రీయ పద్దతిలో ఖననం చేసినట్లు వివరించారు.ప్రభావిత గ్రామాలకు చుట్టూ కిలో మీటర వరకు ఇన్‌పెక్టెడ్ జోన్‌గా పది కిలో మీటర్ల వరకు సర్వేలైన్సు ప్రాంతంగా ప్రక టించినట్లు వివరించారు.

కోళ్ళు,కోళ్ళ ఉత్పత్తులు రాకపోకలు కట్టిడి చేసినట్లు వివరించారు.గత మూడు రోజులగా రాష్ట్ర వ్యాప్తంగా కోళ్ళలో అపాధారణ మరణాలు లేవన్నారు. రాష్ట్రంలో కోళ్ళు అధికంగా ఉండే కృష్ణా,ఉభయగోదావరి జిల్లాలతో పాటు వలస పక్షులు వచ్చే నెల్లూరు, కడప,ప్రకాశం, అనంతపురం జిల్లాల్లో పర్యవేక్షణ బృందాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. బర్డ్‌ఫ్లూ అదుపులోనే ఉందని, ఎవరికైనా అనుమానాలు ఉంటే 1962 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని పశుసం వర్ధకశాఖ సంచాలకులు అమరేంద్రకుమార్ కోరారు.

# మింగిన కొండలు, వేల కోట్లు కక్కిస్తాం: లోకేష్

**అమరావతి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖపట్నానికి తీర ప్రాంతం నుంచి రక్షణ గోడలా నిలిచిన రుషికొండ.. జగన్ అనే అవినీతి అనకొండ మింగేసిందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శనివారం రాత్రి పేర్కొన్నారు.. 9 నగరాల్లో 9 ప్యాలెస్‌లు ఉన్న పెత్తందారు జగన్ ప్రజాధానం రూ.500 కోట్లతో రుషికొండకు గుండు కొట్టి కట్టిన మరో ప్యాలెస్‌ను చూడండి..అంటూ సెల్ఫీ పోస్ట్‌చేశారు.

అవినీతి అనకొండ.. నువ్వు మింగిన కొండలు, వేల కోట్లు కక్కిస్తాం..అంటూ లోకేష్ ప్రకటన చేశారు.

# ఆగమానుసారం మల్లేశ్వర స్వామివార్ల దేవాలయ పునప్రతిష్ఠ ఉత్సవాలు

## - చతుర్వేదపఠనంతో ధాన్యాధివాసం

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 17, ప్రభాత'వార్త' :** బెజవాడ దుర్గమ్మ సన్నిధిలో వేంచేసియున్న దేవదేవుడు శ్రీ మల్లికార్జున స్వామి వార్ల దేవాలయ పునప్రతిష్ట ఉత్సవాలు నాలుగోరోజు ఆగమ నియమానుసారం అర్చక స్వాములు నిర్వహించారు. వేదమంత్రాల నడుమ అగ్ని హోమాలు నిర్వహిస్తూ అర్చకస్వాములు శనివారం కొనసాగించారు. ఈ సందర్భంగా ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 వరకు శాంతిపాఠము, గణపతిపూజ, కర్మణ పుణ్యాహావచనము, మండపపూజలు, మంటపదేవతా హోమాలు, మూలమంత్ర హోమములను వేదోక్తంగా నిర్వహించారు. ఆలయ స్థానాచార్యులు శివప్రసాద్ శర్మ, ఉప ప్రధానార్చకులు కోట ప్రసాద్, శంకరశాండిల్య, ప్రధానార్చకులు దుర్గాప్రసాద్, వేదపండితులు, అర్చకస్వాములు పాల్గొని పూజాది క్రతువులు నిర్వహించారు. ప్రతిష్టించబోయే మూర్తులకు అంగాధిహోమములు, ధాన్యాధివాసం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ మల్లేశ్వర స్వామివార్ల దర్శనానికి 18వ తేదీనుండి భక్తులను అనుమతిస్తామని ఇఓ కెస్ రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11.45 గంటలకు స్వర్ణకలశ శిఖర కుంభాభిషేక మహోత్సవం నిర్వహిస్తామని, ఈ ఉత్సవాలకు భక్తులు తరలివచ్చి శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఇఓ పేర్కొన్నారు



**- దుర్గమ్మ సేవలో చిత్రనటుడు గోపీచంద్ :** ప్రముఖ చిత్రనటుడు గోపీచంద్ శనివారం దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అనంతరం దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# క్రెడిట్‌కార్డు బిల్లు కట్టలేక దంపతుల ఆత్మహత్య

**కీసర, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** క్రెడిట్ కార్డు బిల్లు కట్టలేక దంపతులు ఆత్మహత్య చేసుకున్న ఘటన కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. సిఐ వెంకటయ్య వివరాల ప్రకారం.. కీసరలో నివసించే రాగుల సురేష్‌కుమార్ (44), రాగుల భాగ్యరేఖ (41) భార్యభర్తలు. వీరికి ఇద్దరు శోషిక్‌కుమార్, భవన్ కుమార్ కొడుకులు ఉన్నారు. సురేష్‌కుమార్ నాగారం మున్సిపాలిటీ పరిధిలోని తన అత్తగారింటికి వెళ్లారు. ఈ కుటుంబానికి కీసరలో ఇల్లు కొనుక్కోగా 8 లక్షలు అప్పు కావడంతోపాటు రెండు నెలల నుండి పనిలేకపోవడంతో ఇంట్లో ఉన్నారు. దీంతో తీవ్రఒత్తిడికి గురయ్యారు. అత్తను, ఇద్దరు కొడుకులను మలక్‌పేట్‌లోని ఓ ఫంక్షన్‌కి పంపించి భార్యభర్తలు ఇంట్లోనే ఉండి ఆత్మహత్యకు పాల్పడ్డారు. భాగ్యరేఖ పురుగుల మందు తాగగా సురేష్‌కుమార్ ఫ్యాన్‌కి ఉరి వేసుకున్నాడు. ఫంక్షన్ నుండి వచ్చిన కొడుకు శోషిక్‌కుమార్ తల్లిదండ్రులను ఘట్‌కేసర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వారు అప్పటికే మృతి చెందినట్లు డ్యూటీ డాక్టర్ నిర్ధారించారు. కేసును కీసర పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మేడారానికి ప్రత్యేక రైళ్లు

**హైదరాబాద్ (తార్నాక), ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** మేడారం సమ్మక్క సారాలమ్మ మహాజాతర ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు దక్షిణ మధ్యరైల్వే పేర్కొంది. ఈ నెల 21 నుంచి 24 వరకు మేడారం జాతరకు ప్రత్యేక రైళ్లను నడిపిస్తున్నారు. సికింద్రాబాద్...వరంగల్ మధ్యరైలు ఐదురోజుల పాటు నిజామాబాద్ నుంచి వయా సికింద్రాబాద్, వరంగల్ మధ్య నాలుగు రోజు పాటు నడువనున్నాయి. అదేవిదంగా అదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం, సిర్పూర్ కాగజ్‌నగర్ నుంచి వరంగల్‌కు ఈ ప్రత్యేక రైళ్లను నడిపిసున్నారు.

# మేడారం జాతరపై పోలీసుల నజర్.. నక్సల్స్ కదలికలపై నిఘా

## గత ఘటనలను దృష్టిలో ఉంచుకుని భారీగా పోలీసు పహారా

## అజ్ఞాత నక్సల్స్ వచ్చే వీలుందనే సమాచారంతో కీలక ప్రాంతాల్లో సోదాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** మేడారం జాతరపై పోలీసు శాఖ దృష్టి సారించింది. ఈ జాతరకు వచ్చే ప్రజలతో మావోయిస్టులు కలిసిపోయి తమ కార్యకలా పాలను నిర్వహించి, ఆ తరువాత అదనుచూసి పోలీసులపై దాడులకు దిగే వీలుందన్న సమాచారంతో నక్సల్స్ కదలికలపై పోలీసులు నిఘా పెంచారు. గతంలో మేడారం జాతరలో నక్సలైట్లు రహస్యంగా పాల్గొని అనంతరం పోలీసులపై దాడులు చేసిన ఉదంతాలు వుండడంతో ఈసారి అలాంటి ఘటనలు జరగకుండా వుండేందుకు పోలీసులు పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. మరోవైపే ఈ జాతరకు అజ్ఞాత నక్సలైట్ నాయకులు వచ్చే వీలుందనే సమాచారంతో కీలక ప్రాంతాలలో సోదాలు చేయ సాగారు. తెలంగాణతోపాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ ప్రాంతాల ప్రజలు లక్షల సంఖ్యలో తరలివచ్చే మేడారం జాతర అధికారికంగా మొదలయ్యేందుకు ఇంకా రెండు రోజుల గడువు వున్నప్పటికీ ఇప్పటికే లక్షలాది మంది తరలి రావడం మొదలయ్యింది. వాస్తవానికి ఈ జాతరకు పది రోజుల నుంచే ప్రజలు తరలివస్తూ వనదేవతలైన సమక్క, సారాలమ్మలను దర్శించు కుంటూ మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఎప్పటిలాగే ఈసారి కూడా ముందుగానే భారీగా ఏర్పాట్లు చేసి పెద్ద ఎత్తున మౌలిక వసతులను కల్పించి, ప్రజలు రాకపోకలు సాగించేందుకు వీలుగా పెద్ద సంఖ్యలో ఆర్టీసీ బస్సులను రంగంలో దించింది. మేడారం జాతరకు ఓవైపు ప్రభుత్వం ఘనంగా ఏర్పాట్లు చేయగా ఇదే సమయంలో నక్సలైట్లు ఈ జాతరను తమకు అనుకూలంగా మలచుకుని పోలీసులపై పైచేయి సాధించేందుకు వ్యూహాలు పన్నారని నిఘా వర్గాలకు సమాచారం అందింది. ఈ జాతర జరిగే ప్రాంతం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి సమీపంలో వుండడం, ఆ రాష్ట్రంలో నక్సలైట్లు బలంగా వుండడం, అక్కడ తరచూ పోలీసు బలగాలను మావోయిస్టులు టార్గెట్ చేస్తుండడం నేటికీ కొనసాగుతూనే వుంది. మరోవైపు ఈ జాతరకు కొందరు అజ్ఞాత నక్స లైట్ నాయకులు తరలివచ్చే వీలుందనే సమాచారంతో తనిఖీలను పెంచారు. మేడారం జాతర అధికారికంగా ఈ నెల 24న ముగుస్తున్నా ఆ తరువాత వారం పది రోజుల వరకు ఈ ప్రాంతంలో తనిఖీలు కొనసాగించాలని క్షేత్రస్థాయి పోలీసులను ఉన్నతాధికారులు ఆదేశించారు. ఇదిలావుండగా మేడారం జాతరను దృష్టిలో వుంచుకుని గ్రేహౌండ్స్ బల గాలను కూడా రంగంలో దించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఒకప్పుడు నక్స లైట్లకు పెట్టని కోట. ప్రస్తుతం పోలీసులు పైచేయి సాధించినా పొరుగునే వున్న ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో ఇప్పటికీ మావోయిస్టులదే పైచేయిగా వుండడం గమనార్హం.

# స్కిల్ కౌన్సిల్ కోర్సులను అందించే కాలేజీల సంఖ్య పెంపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సెక్టార్ స్కిల్ కౌన్సిల్ కోర్సులను అందించే కాలేజీల సంఖ్యను పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో 30 డిగ్రీ కాలేజీల్లో ఈ కోర్సులను ఈ ఏడాది అందిస్తుం డగా.. వచ్చే ఏడాది నుంచి 100 కాలేజీల్లో కోర్సులను అందించాలనే యోచ నలో సర్కార్ ఉన్నట్టు తెలుస్తోంది. చదువుతూనే సంపాదించే వెసులుబాటు గల సెక్టార్ స్కిల్ కౌన్సిల్ కోర్సుల నిర్వహిణపై విద్యాశాఖ ఈ నిర్ణయం తీసుకుంది. సెక్టార్ స్కిల్ కౌన్సిల్స్, కళాశాల విద్య శాఖ, వర్సిటీల అధికారులతో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి శనివారం సమీక్షించారు.

# నేత్రపర్వం... ఆదిత్యుని నిజరూప దర్శనం

**ఏర్పాట్లును పకడ్బందిగా నిర్వహించిన డిప్యూటీ కమిషనర్ సంతృప్తి వ్యక్తం చేసిన లక్షలాది మంది భక్తులు మహా క్షీరాభిషేకంతో వేడుకలు ప్రారంభం**

శ్రీకాకుళం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం అరసవిల్లి సూర్యనారాయణ స్వామి దేవస్థానంలో రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం అర్ధరాత్రి మహాక్షీరాభిషేకంతో ప్రారంభమైన వేడుకలు శుక్రవారం రాత్రి వరకు కొనసాగాయి. అరసవిల్లి ఆధ్యాత్మిక శోభతో ఆదిత్యాయ నమః అంటూ మార్మోగింది. స్వామి వారి నిజరూప దర్శనాన్ని తిలకించిన భక్తులు పులకించిపోయారు. తొలుత ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర్‌శర్మ, నగేష్‌శర్మ వేదమంత్రాలతో మూల విరాట్‌కు క్షీరాభిషేకం చేశారు.



అనంతరం భక్తులకు నిజరూప దర్శనం కల్పించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, అది .కారులు, భక్తులు స్వామిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందుల్లేకుండా పోలీసులు, దేవాదాయశాఖ, ఆలయ అధికారులు, సిబ్బంది పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేశారు. భక్తులందరికీ స్వామివారి నిజరూప దర్శనం కలిగేలా ఆలయాధికారులు చర్యలు చేపట్టారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ డీఎల్‌వి రమేష్ ఇక్కడ బాధ్యతలు చేపట్టి వారం రోజులైనప్పటికి రథసప్తమి వేడుకలను విజయవంతంగా నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ ఆలయాధికారులు, సిబ్బంది మిగతా శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని రథసప్తమి వేడుకలను విజయవంతం చేయడంలో తన వంతు పాత్ర పోషించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. గత ఏడాది జరిగిన తప్పిదాలు ఈసారి జరగకుండా చర్యలు చేపట్టి మన్ననలు పొందారు. అలాగే అరసవిల్లి దేవస్థానం ఔట్‌సోర్సింగ్ సిబ్బంది సైతం గత నెల రోజులుగా ఎంతో కష్టపడి రథసప్తమి వేడుకలు విజయవంతం కావడంలో తమవంతు సహాయ సహకారాలు అందించారు.

# ప్రతిభ కనబర్చిన 'కిమ్మి' విద్యార్థి

వీరఘట్టం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



మండలంలోని కిమ్మి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న పారిశర్ల జశ్వంత్ ఈఈఎంటి పోటీపరీక్షల్లో ప్రతిబ కనబర్చినందుకు గాను శనివారం విజయవాడలోని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో 5వేల రూపాయలు నగదుతో పాటు ప్రశంసపత్రాన్ని రాష్ట్ర స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ ఎస్.సురేష్‌కుమార్ చేతుల మీదుగా అందుకున్నాడు. ఈఈఎంటి ప్రతిభ పరీక్షలో పార్వతీపురం మన్యం జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిన జశ్వంత్‌కు ఈ అరుదైన గౌరవం దక్కింది. ఇంతటి ప్రతిభ కనబర్చిన జశ్వంత్‌కు వీరఘట్టం మండల విద్యాశాఖ అధికారులు డి.గౌరునాయుడు, బి.ఆనందరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.అప్పలనాయుడు, ఉపాధ్యాయులు బి.వాసుదేవరావు, ఎం.పారినాయుడు, ఎం.సునీల్ గ్రామసర్పంచ్ గురాన రామ్మోహనరావు, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ పోలమ్మ, గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

# సోలార్ విద్యుత్‌తో వినియోగదారులకు ఆదా

ఆమదాలవలస, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



సోలార్ విద్యుత్‌తో గృహ వినియోగదారులు విద్యుత్‌ను ఆదా చేసుకోవచ్చని ఎలక్ట్రికల్ రూరల్ ఏఈ బి.రవికుమార్ తెలిపారు. పట్టణంలో గల రూరల్ సెక్షన్ కార్యాలయంలో విద్యుత్ సిబ్బందికి ప్రధానమంత్రి సౌర గృహ పథకంపై శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ సోలార్ రూఫ్ టాప్ విద్యుత్ పొందడానికి సచివాలయంలో గృహ వినియోగదారులు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ పథకం గ్రామాల్లో వినియోగదారులు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత విద్యుత్ శాఖ సిబ్బందిపై ఉందన్నారు. విద్యుత్ వినియోగంలో ఆదాతో పాటు తక్కువ ఖర్చుతో విద్యుత్‌ను సోలార్ ద్వారా పొందడానికి ఆస్కారం కలుగుతుందన్నారు. ఈ పథకం పొందే లబ్ధిదారులకు ప్రభుత్వం రూ.60వేలు సబ్సిడీ అందించడంతో పాటు మిగిలిన ఖర్చుకు బ్యాంకు ద్వారా రుణం మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకం కోసం ధరఖాస్తు చేసే లబ్ధిదారులు విద్యుత్ సిబ్బందిని సంప్రదించి, ఆధార్, బ్యాంక్ ఖాతా నెంబర్ తెలియజేయాలని సూచించారు. గ్రామాల్లో ఎనర్జీ అసిస్టెంట్స్, లైన్‌మేన్‌లు ఈ పథకం గురించి విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. తక్కువ ఖర్చుతో విద్యుత్ పొందే మార్గాలను ప్రభుత్వం ప్రజలకు అందజేస్తుందని, ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో లైన్ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాసరావు, లైన్‌మేన్‌లు రామస్వామి, టి.కృష్ణారావు, జి.గోవింద పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి ఆర్థిక చేయూత

**సీఎం సహాయనిధి చెక్కు అందజేసిన ఏపీ సభాపతి తమ్మినేని సీతారాం**

ఆమదాలవలస, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల వారికి చేయూత అందిస్తూ బాసటగా నిలుస్తుందని ఏపీ శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలో 12వ వార్డుకు చెందిన ఎన్‌టివి మాజీ స్ట్రింగర్ లింగబేరి గిరిధరరావు అనారోగ్యం పాలయ్యారు. దీర్ఘకాలిక వ్యాధి బారిన పడిన అతనికి ఒక కార్పోరేట్ ఆసుపత్రిలో శస్త్రచికిత్స జరిగింది. మూడులక్షలు వరకు ఖర్చయ్యింది. రాష్ట్ర శాసనసభ తమ్మినేని సీతారాం ద్వారా సహాయనిధికి ధరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు లక్ష రూపాయలు సీఎం సహాయనిధి నంచి మంజూరైంది. మంజూరైన ఒక లక్ష నగదును చెక్కు రూపంలో లబ్ధిదారులకు స్పీకర్ కార్యాలయంలో సభాపతి చేతుల మీదుగా అందజేశారు. ప్రతి ఒక్కరి క్షేమాన్ని కాంక్షించే రాష్ట్ర ముఖ్యమంత్రికి పట్టం కట్టాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దుంపల శ్యామలరావు, పొన్నాడ చిన్నారావు పాల్గొన్నారు.

# వేలంపాటలో రూ.1,08,000లు ఆదాయం రూ.2,36,600ల విలువైన నాటుసారా ధ్వంసం

వీరఘట్టం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



పాలకొండ, వీరఘట్టం, దొనుభాయ్, సీతంపేట పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఇటీవల ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు శనివారం వేలంపాట నిర్వహించడంతో పాటు సీజ్ చేసిన నాటుసారాను పాలకొండ డిఎస్పీ జి.వి.కృష్ణారావు సమక్షంలో సిబ్బంది ధ్వంసం చేశారు. ఈ నాలుగు పోలీస్‌స్టేషన్ల పరిధిలో రెండు ఆటోలు, మూడు బైకులకు వేలంపాటలో పాడగా వీటి వల్ల 1,08,000 రూపాయలు ప్రభుత్వానికి ఆదాయం లభించిందని అన్నారు. అలాగే 2,36,600 రూపాయల విలువైన 1144 లీటర్ల నాటుసారాతో పాటు 52 మద్యం బాటిళ్లను ధ్వంసం చేశారు. డిఎస్‌పిజివి కృష్ణారావు సమక్షంలో జరిగిన ఈ వేలంపాటలో పాలకొండ సిఐ చంద్రమౌళి, వీరఘట్టం ఎస్సై ఎం.గోవింద, పాలకొండ ఎస్సై ఎన్.ప్రశాంత్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రేట్ ప్లేస్ టు వర్క్ ఇన్ ఇండియాగా వియాట్రిస్

గార, పిబ్రవరి 17 ప్రభాతవార్త

మైలాన్ లేబరేటరీస్‌లిమిటెడ్ (ఒక వియాట్రిస్) కంపెనీ వరుసగా మూడవ సంవత్సరం భారతదేశంలో ప్రతిష్టాత్మకమైన గ్రేట్ ప్లేస్ టు వర్క్ సర్టిఫికేట్‌తో గుర్తించబడింది. తమ ఉద్యోగుల ప్రొఫెషనల్ అభివృద్ధి మరియు సంక్షేమానికి విలువనిచ్చే సానుకూలమైన, పాల్గొనే మరియు సమీకృత కార్యాలయ సంస్కృతిని ప్రోత్సహించడానికి వియాట్రిస్ నిబద్ధతకు ఈ గుర్తింపు ఒక యోగ్యతగా నిలిచిందని ఎమర్జింగ్ ఆసియా అండ్ యాక్సెస్ మార్కెట్స్ గ్లోబల్ ఆపరేషన్స్ ఇండియా హెచ్‌ఆర్ ప్రధాన అధికారి ఉద్భవ్ గంజూ చెప్పారు. తమ ఉద్యోగులు విలువ గలికి మద్ధతు చేయబడుతూ తమ సమస్యలు పరిష్కరించబడుతున్నాయని భావించడానికి ఈ ధృవీకరణ వియాట్రిస్ నిబద్ధతను పునరుద్ఘాటిస్తోందన్నారు. గ్రేట్‌ప్లేస్‌టు వర్క్ అనేది కార్యాలయం సంస్కృతి పై ఒక అంతర్జాతీయ అధికారిక సంస్థ అని 1992 నుంచి వారు ప్రపంచ వ్యాప్తంగా 100 మిలియన్‌కి పైగా ఉద్యోగులను సర్వే చేశారన్నారు. ఒక గొప్ప కార్యాలయంగా చేసే దానిని నిర్వచించడానికి ఆ విస్తృతమైన అభిప్రాయాలను వినియోగించిందని, నమ్మకం వారి ఉద్యోగి సర్వే ఫీడ్ బ్యాక్, వాస్తవిక సమయం నివేదిక, వ్యూహాత్మక ప్రజల నిర్ణయాలను వారు చేయవల్సిన అవసరమున్న అభిప్రాయాలతో నాయకులకు సాధికారత కల్పించిందని తెలిపారు.

# మండల మిగులు బడ్జెట్ ఆమోదం

ఆముదాలవలస, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



ఆముదాలవలస మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 2024-25 మిగులు బడ్జెట్ రూ.44862ను ఆమోదించారు. శనివారం ఎంపీపీ తమ్మినేని శారద అధ్యక్షతన మండల బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఇందులో నూతన అకౌంటింగ్ పద్ధతిలో అమలు పరిచే పథకముల ఆదాయ, వ్యయంలు ఏప్రిల్2023 నుంచి సెప్టెంబర్ 2024 వరకు వచ్చిన ఆదాయం ఖర్చులు పరిగణనలోకి తీసుకుని 2023-24 సవరణ బడ్జెట్, 2024-25 సంవత్సర బడ్జెట్ తయారు చేశారు. 2023-24 సంవత్సరం రాబడి నిధి రూ.297133లు సాధారణ నిధి వ్యయం రూ. 289705 కాగా రూ.7428 మార్చి 2024 సంవత్సరానికి ముగింపు నిల్వ ఉన్నట్లు చూపించారు. వివిధ పద్దులపై రాబడి వ్యయాలు నిర్ధారణ చేసిన తర్వాత 2023-24 సవరణ బడ్జెట్‌లో పింఛన్లు, ఎన్‌ఆర్‌ఈజీఎస్, సిబ్బంది జీతాలు (ట్రెజరీ) ద్వారా రాబడి, వ్యయాలు రాబడి రూ.537045366 కాగా వ్యయం రూ.537037988 ఇందులో రూ.7428 మిగులు చూపబడింది. 2024-25 సంవత్సరానికి ఆదాయం వచ్చే పద్దుల నుంచి వ్యయం చేసే విధానాలతో అంచనా బడ్జెట్‌ను రూపొందించారు. అంచనా రాబడిరూ.609629578 కాగా రానున్న ఏడాదికి అంచనా వ్యయం రూ.609584696లుగా చూపించారు. ఇందులో రూ.44942 అంచనా మిగులుతో బడ్జెట్‌ను ఆమోదించారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ బెండి గోవిందరావు, మండల ఉపాధ్యక్షులు సామరాజు జగన్నాథరావు, ఎంపీటీసీలు బొడ్డేపల్లి సుగుణ, తాండ్ర లక్ష్మి, పొన్నాడ అనసూయమ్మ, కూటికుప్పల ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి కబడ్డీలో బోరుభద్ర విజేత

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



జిల్లాస్థాయి గ్రిగ్స్ అంతర పాఠశాలల పోటీల్లో కబడ్డీ సీనియర్స్ బాలుర విభాగంలో విజేతగా సంతబొమ్మాళి మండలం బోరుభద్ర జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు నిలిచారని హెచ్‌ఎం పి.రామకృష్ణ శనివారం తెలిపారు. అద్భుతమైన క్రీడా ప్రతిభను చూపి విజేతలుగా నిలిచిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. విశిష్ట కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు పి.తిరుపతిరావు, సాయిశివానిలను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రవీంద్రభారతిలో ఘనంగా సైన్స్ ఎక్స్పో

నరసన్నపేట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



స్థానిక నరసన్నపేట రవీంద్రభారతి పాఠశాలలో సైన్స్ ఎక్స్పో సంబరాలు అంబరాన్ని తాకిన రీతిలో యాజమాన్యం నిర్వహించింది. విజ్ఞానశాస్త్రంలోని వివిధ అంశాలను, నమూనాలు, నివేదికల రూపంలో ప్రదర్శించడానికి ఒక వేదికను రవీంద్రభారతి విద్యాసంస్థలు ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థుల్లోని సృజనాత్మక శక్తిని వాక్పటిమను పరిశోధనలోని పదార్థాలు, సాధనాలు నమూనాల నేపథ్యంలో విజ్ఞాన శాస్త్ర పరిధిని అధ్యయనం చేయడానికి అవకాశం ఉంటుందని ముఖ్యఅతిథులు అన్నారు. ప్రాజెక్టుల పనిని ఇతరులతో పంచుకోవడం వల్ల ఆ భావనలపై అవగాహన పెరిగి తద్వారా మిగిలిన విద్యార్థులకు కూడా భాగస్వాములు కావాలన్న భావన కలుగుతుందని గౌరవ అతిథులు అన్నారు. శోధన, ప్రయోగాలు, ప్రతి ఆకృతీకరణ, విశ్లేషణ ద్వారా మరింతగా విజ్ఞాన శాస్త్రంలోని మెళకువలను తెలుసుకోవడం ద్వారా విద్యార్థుల అభివృద్ధి జరుగుతుందని, భవిష్యత్తు కాలంలో విజ్ఞానశాస్త్ర ఒదేఅంతిమ విజయంగా ఉండే తరుణంలో విద్యార్థులు మరింతగా రాణించి దేశ ప్రఖ్యాతిని ఇనుమడిపంజేయాలని విద్యార్థులను అభినందిస్తూ ఆశీర్వదిస్తున్నానని పాఠశాలల చైర్మన్ ఎంఎస్ మణి అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థి దశ నుండే విజ్ఞాన శాస్త్రంలోని మెలకువలను తెలుసుకుని రాణించడం ద్వారా భవిష్యత్తు అద్భుతంగా, అమోఘంగా ఉంటుందని తద్వారా దేశానికి కీర్తి ప్రతిష్టలు లభిస్తాయిని ఉత్తరాంధ్ర జోనల్ ఇన్‌చార్జ్ ఎన్.వెంకటేష్ అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ధర్మాన వాసుదేవరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## శ్రీకాకుళం వార్త

25 Glorious years

# మండలస్థాయిలో సమీక్ష సమావేశం

సంతకవిటి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



మండల కేంద్రంలో ప్రత్యేక అధికారి బి.సుధాకరరావు అధ్యక్షతన శనివారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండలస్థాయిలో అన్నిశాఖలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అభివృద్ధిపనులు, సంక్షేమ పథకాలపై సమీక్షించారు. ఈ సంవత్సరం ఎన్‌ఆర్‌జిసి పనులు ఎక్కడెక్కడ ఉన్నాయి, అంచనాలు వేయమని చెప్పడం జరిగింది. ప్రజలకు అన్ని పథకాలు అందేటట్లు చూడాలని చెప్పడం జరిగింది. వైఎస్సార్ చేయూత అందరికీ అందేటట్లు చూడాలన్నారు.

# కుటుంబ పాలన స్వస్తి పలకండి లోలుగు వెంకట రాజశేఖర్



ఆముదాలవలస, పిబ్రవరి 17 ప్రభాతవార్త

ప్రతిష్టాత్మకమైన ఆముదాలవలసలో కుటుంబ పాలనకు స్వస్తి పలికి అభివృద్ధికి పాటుపడే వ్యక్తులను ఆదరించాలని ఆముదాలవలస నియోజకవర్గం ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేయనున్న లోలుగు వెంకట రాజశేఖర్ అన్నారు. శనివారం మండలంలోని వంజంగి, తోటాడ, వంజంగిపేట గ్రామాలతో పాటు చింతాడ సంత ప్రాంతాన్ని కూడా సందర్శించి తాను ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆముదాలవలస అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మీరంతా ఆదరించాలని కోరారు. దశాబ్దాల కాలం నుంచి కుటుంబ పాలనతో పూర్తిగా అభివృద్ధి కుంటుపడిందని ఈ పాలనకు స్వస్తిపలికి అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టాలని కోరారు. నియోజకవర్గంలోని సమస్యలను ఒక న్యాయవాదిగా పరిశీలించి పరిష్కార దిశగా ప్రణాళిక రూపొందిస్తానని నా ఈ ప్రయత్నానికి మీరంతా మద్ధతు అందించాలని పిలుపునిచ్చారు.అభివృద్ధి కావాలంటే కుటుంబ పాలన అంతమొందించాలని కోరారు. పలువురు నాయకులు, యువత ఆయన వెంట ఉన్నారు.

# ఎఎంసి మాజీ చైర్మన్ రాజేంద్రప్రసాద్ మృతి

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



వైకాపా నాయకుడు కోటబొమ్మాళి ఎఎంసి మాజీ చైర్మన్ రాజేంద్రప్రసాద్ (48) శనివారం మృతి చెందారు. సంతబొమ్మాళి మండలం కోటపాడు పంచాయతీ కొత్తూరు గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు ప్రధాన రాజేంద్ర కొంతకాలంగా మూత్రపిండాల సమస్యతో బాధ పడుతూ చివరికి ఆయన నివాసం విశాఖపట్నంలో తుది శ్వాస విడిచారు. ఈయన 2006 నుంచి రెండేళ్ల పాటు ఎఎంసి చైర్మన్‌గా పని చేశారు. అలాగే 2016 నుంచి 19 మధ్య కాలంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా పని చేశారు. ఈయనకు భార్య, ఒక పాప ఉన్నారు. ఈయన మృతి పట్ల కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు కోత మధుసూదనరావు ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే పలువురు వైకాపా నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

# శ్రీశ్రీశ్రీపోలుపల్లి పైడితల్లమ్మ అమ్మవారు యాత్రకు ముహూర్తపు రాట

రాజాం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఇలవేల్పు రాజాంలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడి తల్లమ్మయాత్ర మహోత్సవం సందర్భంగా శనివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ముహూర్తపు రాట వేయడం జరిగింది. వచ్చే నెల మార్చి 17, 18, 19 తేదీల్లో జరగబోయే యాత్రకు సంబంధించిన గోడపత్రికను ఆలయ కమిటీ సభ్యులు ఆవిష్కరించడం జరిగింది. ఈ ముహూర్తపు రాట వేసిన నుంచి యాత్రకు కావల్సిన ఏర్పాట్లు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త వాచకర్ల



దుర్గాప్రసాద్, ఆలయ అర్చకులు వేమకోటి సూర్యనారాయణశర్మ, ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి బలివాడ మాధవరావు, సలాది తులసి మాస్టారు, సలాది మహేష్, ఆలయ ఘటాలు పూజారి లంకలపల్లి సత్యన్నారాయణ, వాచకర్ల రాజా, పైడి రాజు, వెంపల లక్ష్మణరావు, గోపి, వెంకటప్పలనాయుడు, పెంకి చైతన్యకుమార్, సురేష్ మాస్టారు, సలాది రాంబాబు, కామేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి పనులు పరిశీలన

రేగిడి, పిబ్రవరి 17 ప్రభాతవార్త

మండలం అంబడ పంచాయతీలో లెంకవాని చెరువు పనులను శనివారం స్థానిక ఎపిఓ సంకాబత్తుల హరినాథ్ పరిశీలించారు. చెరువులో 128 మంది వేతనదారులు మస్టర్లు తనిఖీ చేశారు. అనంతరం వేతనదారులతో మాట్లాడుతూ రెండు పూటలా పని చేయాలని కొలతలు ప్రకారం పని చేసినట్లయితే 272 రూపాయలు వస్తుందని తెలిపారు. మేట్లుతో మాట్లాడుతూ ఎన్‌ఎంఎంఎస్ యాప్ ద్వారా హాజరు రెండు పూటలా పంపించాలని తెలిపారు. ఏపిఓతో పాటు ఈసి రామినాయుడు, టెక్నికల్ అసిస్టెంట్ పార్థసారథి, ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రమౌళి, మేట్లు, వేతనదారులు ఉన్నారు.



# శ్రీపంచదామ క్షేత్రానికి విరాళాల వెల్లువ

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

మండలం చిన్నహరిశ్చంద్రపురం గ్రామంలోని శ్రీపంచదామ క్షేత్రానికి విరాళాల వెల్లువ కొనసాగుతుంది. క్షేత్రం అభివృద్ధి కోసం తంగుడు కుమార్ (రాజమండ్రి) వారి తాత జ్ఞాపకార్థం 65వేల 516 రూపాయలు, కెల్లి గోవిందరావు 10వేల రూపాయలు, కెల్లి రామ్మూర్తి 11వేల రూపాయలు (డోకికామన్నపేట) ఉపాధ్యాయుడు సనపల గురయ్య సునీత దంపతులు 10వేల రూపాయలు (ఎత్తురాళ్లపాడు), హనుమంతు సత్యన్నారాయణ దంపతులు 10,116 రూపాయలు, విశ్రాంత పోలీస్ అధికారి (బోరుమజ్జిపాలెం), హనుమంతు సత్యన్నారాయణ 5వేల రూపాయలు విశ్రాంత రైల్వేగార్డు, బిలాస్‌పూర్, సనపల పాపమ్మ, సనపల తవిటయ్య 5వేలరూపాయలు విరాళాలు అందజేసినట్లు శ్రీపంచదామ క్షేత్ర అభివృద్ధి సేవా సంస్థాన్ ఉప్పాడ కనకరాజు తెలిపారు.



# టీడీపీదే విజయం

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ ఘన విజయం సాధిస్తుందని హరిశ్చంద్రపురం పంచాయతీ మాజీ సర్పంచ్, టెక్కలి నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు పూజారి శైలజ సత్యన్నారాయణ అన్నారు. శనివారం సాయంకాలం మండలం పెద్దహరిశ్చంద్రపురం వింజాంపాడు గ్రామాల్లో బాబుష్యూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ పాలనపై అన్నివర్గాల ప్రజలు విసిగిపోయారని అన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలుగుదేశంపార్టీకి టెక్కలి శాసనసభ్యుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడుకు శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు ప్రజలు ఆదరించాలని ఆమెకోరారు. ప్రజలకు ప్రమాణ పత్రాలు అందజేసి టీడీపీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన పథకాలు గురించి వివరించారు. ఈ రెండు గ్రామాల్లో టీడీపీ మండల బృందానికి ప్రజలు ఘనస్వాగతంపలికారు. అనంతరం కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తెలుగుదేశంపార్టీ విజయానికి అందరం కంకన బద్దులై ముందుకు సాగాలనిఆమె కోరారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, గొండు లక్ష్మణరావు, జి.అప్పన్న, సాసుమంతు ఆనందరావు, ఉప్పాడ జయరాం, పట్ట సింహాచలం, శిమ్మ నారాయణరావు, దేవాది సింహాద్రి, పాకోటి ముత్తురాజు,పల్లి రాంబాబు, యువనాయకులు కోట సుధీర్ తదితరులు ఉన్నారు.


**పంజాబ్ నేషనల్ బ్యాంక్**
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాసానికి మరో పేరు !

**CIRCLE SASTRA CENTRE : VIZAG**
డి.నెం.9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంవిఆర్ వినాయగర్ సెంటర్, విజిపి రోడ్డు, విశాఖపట్నం-530003.
ఫోన్ : 81144 35036, E-Mail: cs8333@pnb.co.in

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

**(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)**

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై"** దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

**బ్రాంచ్ ఆఫీస్: శ్రీకాకుళం-(463100) : ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: మెస్సర్స్ ఎస్ఆర్ ఎంటర్‌ప్రైజెస్, (అకౌంట్ నెం. 4631008700000393)** డి.నెం.11-1-17/ఏ, మందాల వీధి, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ - 532401. **పార్ట్‌నర్స్: 1. శ్రీ వారణాసి నవీన్ కుమార్,** తండ్రి : శ్రీనివాసరావు, డి.నెం.11-1-17/ఏ, మందాల వీధి, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ - 532401. **2. శ్రీ ఉమా మహేశ్వరరావు బుర్లె,** తండ్రి : అప్పారావు, డి.నెం.1-603, మెయిన్ రోడ్డు పెద్దపాడు, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ - 532401. **హామీదారు: శ్రీమతి వారణాసి కృష్ణవేణి,** భర్త : శ్రీనివాసరావు, డి.నెం.11-1-17/ఏ, మందాల వీధి, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ - 532401.
**డిమాండ్ నోటీసు తేది.05-09-2022, బకాయి మొత్తం: తేది.31-08-2022 నాటికి రూ.25,47,769/-** (అక్షరాల ఇరవై ఐదు లక్షల నలభై ఏడు వేల ఏడు వందల అరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు **తేది.01.09.2022** నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును).
**లాంఛనాత్మక స్వాధీనతా తేది : 29-12-2022**

| | |
|---|---|
| **బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 06-03-2024, సాయంత్రం 4 గం॥ల లోపు** | **బిడ్ పెంపుదల మొత్తం : 25,000/-** |

**ఇ -వేలం తేది మరియు సమయం : 07-03-2024 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు**

| సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు | రిజర్వు ధర | బయానా (ఇఎమ్‌డి) |
|---|---|---|
| శ్రీకాకుళం, మందాల వీధి వద్ద అసెస్‌మెంట్ నెం.1085008915తో, టౌన్ సర్వే నెం.98 లోని 74.66 చ॥గ॥లలో క్రింది & మొదటి అంతస్తులతో, ప్రతి అంతస్తు 573 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో, డోర్ నెం.11-1-11తో కూడిన అనుబంధ స్థలంలో గల ఆర్‌సిసి రూఫ్ డాబా భవనం ఆస్తి. **హద్దులు: తూర్పు :** ఎస్. సరస్వతమ్మ గారి డాబా ఇల్లు, **ఉత్తరం :** డి. వెంకటేశ్వర్లు గారి డాబా ఇల్లు, **పడమర :** బచ్చు రమణ మూర్తి గారి పెంకుటిల్లు, **దక్షిణం:** మండల వీధి మున్సిపల్ రోడ్డు. **(సేల్ డీడ్ నెం.2513/1993, తేది.16.07.1993)** | రూ. 34.26 లక్షలు | రూ. 3.43 లక్షలు |

సెక్యూర్డ్ క్రెడిటర్ వారికి తెలిసినంత వరకు ఉన్న ఎన్‌కంబరెన్స్ వివరములు : బ్యాంక్ రికార్డ్స్ ప్రకారం ఏవిధమైన ఎన్‌కంబరెన్స్ లేవు

**ఇ-వేలం నియమ నిబంధనలు:**
1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను **'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై"** విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధికృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://www.mstcecommerce.com ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు **తేది.07-03-2024 ఉదయం 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల** వరకు నిర్వహించబడును.
5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయజేసి www.ibapi.in, www.mstcecommerce.com, https://eprocure.gov.in/epublish/app & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

తేది : 16-02-2024
ప్రదేశం : విశాఖపట్నం

**SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన**

సం/- అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్



లేటెస్ట్ మూవీ పిక్: 'భీమా' లో గోపీచంద్

## రాజేంద్రప్రసాద్, జయప్రద కాంబినేషన్‌లో 'లవ్ 65' ట్రైలర్

శ్రీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఒకే సమయంలో చాలా సినిమాలను నిర్మిస్తోంది.. యూనిక్ కంటెంట్‌తో చిన్న నుంచి మీడియం రేంజ్ సినిమాను కూడ రూపొందిస్తున్నారు.. రాజేంద్రప్రసాద్ , జయప్రద ప్రధాన పాత్రల్లో నటించిన లవ్ 65 అటువంటి. సరికొత్త కంటెంట్ ఓరియంటెడ్ మూవీ.. బ్లాక్‌బస్టర్‌లను అందించిన దర్శకుడు వివిఎన్ ఆదిత్య, టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ హిలేరియస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌కు దర్శకత్వం వహిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాత.. శనివారం మేకర్స్ ఈచిత్రం థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదలచేశారు. ఈచిత్రంలో కార్తీక్‌రాజు, స్పందన, క్రిష్, నిహంత్రీరెడ్డి, నారాయణరావు, ప్రదీప్, సాయిశ్రీనివాస్, ప్రీతినిగమ్ నటిస్తున్నారు. అజయ్, సునీల్ ప్రత్యేక పాత్రల్లో కన్పించనున్నారు.. సుధీర్‌చింటూ కథను అందించారు.. లక్ష్మీభూపాల డైలాగులు అందించారు.. త్వరలో ఈచిత్రం విడుదలకు సిద్ధమవుతోంది.



## 'రవికుల రఘురామ' సాంగ్ లాంచ్


పాజిటివ్ వైబ్ ప్రొడక్షన్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న లవ్ అండ్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'రవికుల రఘురామ'. సినిమా నిర్మాణం పట్ల ఎంతో నిబద్ధత ఉన్న శ్రీధర్ వర్మన సాగి నిర్మాణంలో , ట్యాలెంటెడ్ దర్శకుడు చంద్రశేఖర్ కానూరి దర్శకత్వంలో ఈచిత్రం తెరకెక్కుతోంది.. యువ హీరో గౌతమ్ సాగి, అందాల భామ దీప్శిఖా జంటగా నటిస్తున్నారు... మంచి వినోదాన్ని అందించే చిత్రం కావాలని నిర్మాత, దర్శకుడు ఎంతో కష్టపడుతున్నారు. దర్శకుడు చంద్రశేఖర్ తన సృజనాత్మకత మొత్తం జోడించి ఈకథకు ప్రాణం పోస్తున్నారు. అలాగే హీరో, హీరోయిన్లు



మంచిపెర్ఫామెన్స్ అందిస్తున్నారు. వీరందరితోపాటు ఈచిత్రానికి సంగీత దర్శకుడిగా సుకుమార్ పమ్మి అద్భుతమైన పాటలు అందిస్తున్నారు. తన సంగీతాన్ని ఈచిత్రానికి ఒక సోల్‌గా మార్చేస్తున్నారు.. తాజాగా ఈచిత్రం నుంచి చందమామే.. అనే బ్యూటిఫుల్ మెలోడీసాంగ్‌ను రిలీజ్ చేశారు. ఈ లిరికల్ వీడియోను క్రేజీ డైరెక్టర్ పరశురామ్ చేతులమీదుగా లాంచ్ కావటం విశేషం. డైరెక్టర్ పరశురామ్ యూనిట్‌ను అభినందించారు.. చందమామే .. సాంగ్ వింటుంటే చాలా ప్రామిసింగ్‌గా అన్పిస్తోందన్నారు. లిరిక్స్, ట్యూన్ ఎంతో అందంగా వినసొంపుగా ఉన్నాయన్నారు.. ఈ పాట ఆకట్టుకోవటమే కాదు, సినిమాపై ఆసక్తి పెంచేలా ఉందన్నారు. ఈ సాంగ్ ఆకట్టుకోవటంతో రవికుల రఘురామ చిత్రం రిలీజ్ కోసం ఆడియెన్స్ వెయిట్ చేస్తారని చెప్పటంలో సందేహం లేదన్నారు.

## 'సుందరం మాస్టర్' ట్రైలర్ లాంచ్

ఆర్‌టీ టీం వర్క్స్ , గోల్ డెన్ మీడియా పతాకాలపై రవితేజ , సుధీర్‌కుమార్ కుర్రు నిర్మిస్తున్న చిత్రం 'సుందరం మాస్టర్'.. ఈచిత్రంలో హర్ష చెముడు, దివ్య శ్రీపాద ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. కళ్యాణ్ సంతోష్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈచిత్రం ఫిబ్రబరి 23న విడుదల కానుంది.. ఈక్రమంలో మెగాస్టార్ చిరంజీవిచే ట్రైలర్‌ను విడుదల చేశారు.. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో యూనిట్ సభ్యులు మాట్లాడారు.. వీడియో సందేశం ద్వారా మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ, సుందరం మాస్టర్ ట్రైలర్ చాలా బాగుందన్నారు.. హర్ష కోసమే ఈ పాత్ర పుట్టినట్టు



ఉందన్నారు.. తనకు తాను, తన టాలెంట్‌ను తాను నమ్ముకుని హర్ష ఈస్థాయికి వచ్చాడన్నారు. ఈ రోజు హీరో స్థాయికి ఎదిగాడన్నారు. హర్షను నమ్మి నిర్మాత సుధీర్, దర్శకుడు కళ్యాణ్ సంతోష్ ఈచిత్రాన్ని తీశారన్నారు.. ఆసాంతం వినోదాత్మకంగా ఈచిత్రం ఉంటుందని అర్థమవుతోందన్నారు. కామెడీనే కాకుండా ఎమోషన్ కూడా ఇందులో ఉందని చెబుతున్నారని అన్నారు. ఇలాంటి వినూత్న ప్రయోగాలను ఆడియెన్స్ ఎపుడూ ఆదరిస్తారని తెలిపారు. ఈచిత్రంపెద్ద విజయం సాధించాలి..అని అన్నారు. కార్యక్రమంలో హర్ష చెముడు మాట్లాడుతూ, మా లాంటి కొత్తవాళ్లని, చిన్నసినిమాను ఎంకరేజ్ చేస్తూ ట్రైలర్‌ను విడుదల చేసిన మెగాస్టార్ చిరంజీవిగారికి థాంక్స్ అన్నారు. కామిడీనే కాకుండా అద్భుతమైన డ్రామా ఈచిత్రంలో ఉంటుందన్నారు. టీం అంతా చాలాకష్టపడిందని తెలిపారు. కార్యక్రమంలో దివ్య శ్రీపాద, దర్శకుడు కళ్యాణ్ సంతోష్, నిర్మాత సుధీర్‌కుమార్, సంగీత దర్శకుడు శ్రీచరణ్ పాకాల,కెమెరా మెన్ దీపక్ మాట్లాడారు.





న్యూ ఫోటో లుక్: సమంతరూత్ ప్రభు

## పాన్‌ఇండియా మూవీగా 'అమరన్' టీజర్

హీరో శివకార్తికేయన్ పుట్టినరోజు సందర్భంగా రాజ్‌కమల్ ఫిల్మ్ ఇంటర్నేషనల్, సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్ మోస్ట్ ఎవైటెడ్ ప్రాజెకున ఎస్‌కె 21 టైటిల్‌ను రివీల్ చేశారు. టైటిల్, ప్రధాన పాత్రను రివీల్ చేస్తూ కశ్మీర్ నేపథ్యలో రూపొందిన ఈచిత్రం టీజర్‌ను తాజాగా విడుదల చేశారు.. ఈచిత్రానికి అమరన్ అనే పవర్‌ఫుల్ టైటిల్ పెట్టారు. ఉలగనాయగన్ కమల్‌హాసన్, సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, ఆర్ మహేంద్రన్ నిర్మిస్తున్నారు.. వకీల్‌ఖాన్ గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. రాజ్‌కుమార్ పెరియసామి



దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం మేజర్ ముకుంద్ వరదరాజన్ నిజ జీవిత సంఘటనల స్ఫూర్తితో రాహుల్ సింగ్, శివ్ అరూర్ రాసిన ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్ సిరీస్‌లోని ఒక అధ్యాయం ఆధారంగా రూపొందించారు. రచయిత, దర్శకుడు రాజ్‌కుమార్ పెరియసామి అమరన్ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే కోసంచాలా రీసెర్చ్ చేసి రూపొందిస్తున్నారు. ఇది ఇండియన్ సినిమా మాస్టర్ పీస్‌గా మారటానికి సిద్ధంగాఉంది. స్టార్ హీరో శివకార్తికేయన్, నిజజీవిత హీరో ఆధారంగా రూపొందుతున్న ఈచిత్రంలో ఒక ప్రత్యేపాత్రలో అద్భుతమైన నటనతో ఆకట్టు కోను న్నారు. మునుపెన్నడూ చూడని డిఫరెంట్ అవతార్‌లో కన్పిస్తారు. సాయిపల్లవి హీరోయిన్‌గా నిటస్తోంది. సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్ అమరన్ చిత్రంతో తమిళ సినీ ప్రపంచంలోకి అడుగు పెట్టింది. 2024 వేసవికి ఈచిత్రం ప్రేక్షకులముందుకు రాబోతోంది.

## ఒకే పాత్రతో 'నేటి భారతం' ట్రైలర్

ఒకే పాత్రతో ..సామాజిక సందేశంతోరూపొందిన చిత్రం నేటిభారతం... భరత్‌పారేపల్లి దర్శకత్వంలో డాక్టర్ యర్రా శ్రీధర్‌రాజు నటిస్తూ, ఈచిత్రాన్ని నిర్మించారు.. ప్రస్తుతం సెన్సార్ పనులు జరపుకుంటోంది. ఈచిత్రం త్వరలో విడుదల కానుందఇ.. ఈసందర్భంగా శనివారం ట్రైలర్‌ను విడుదలచేశారు.. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ సాంబేష్ మాట్లాడుతూ, నిర్మాత డాక్టర్ శ్రీధర్‌రాజుగారు సినిమా ఇండస్ట్రీకి మంచి సినిమాలు చేయాలని వచ్చారన్నారు. అందులో భాగంగానే తొలిసినిమాగా మేరా భారత్ మహాన్ అనే ఒక అద్భుతమైన చిత్రం చేశామన్నారు.. దానికి



మంచి పేరొచ్చిందన్నారు..ప్రస్తుతం ఒకే పాత్రతో శ్రీధర్‌గారు నేటి భారతం అనే గొప్ప చిత్రాన్ని తెరకెక్కించారని తెలిపారు. ప్రస్తుతం రాజకీయ వ్యవస్థ వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఈచిత్రం ద్వారా చూపించారని తెలిపారు. ఈచిత్రం పెద్ద సక్సెస్ కావాలని కోరుకుంటున్నానని తెలిపారు. కార్యక్రమంలో వరప్రసాద్, నటుడు, నిరానమత డాక్టర్ యర్రా శ్రీధర్‌రాజు, దర్శకుడు భరత్ పారేపల్లి తదితరులు మాట్లాడారు.

## దర్శకుల నూతన సంఘం బాధ్యతల స్వీకారం

దర్శకుల సంఘం నూతన కార్యవర్గం తాజాగా పదవీ బాధ్యతలు స్వీకరించిందఇ.. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వీరశంకర్ మాట్లాడుతూ, తమ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు పరిచే దిశగా, గెలిచిన క్షణం నుంచి కార్యాచరణ ప్రారంభించామని, మా సభ్యులుమాకిచ్చిన అతికొద్ది కాలంలోనే మా సంఘాన్ని టిఎఫ్‌డిఎ 2.0గా తీర్చిదిద్దుతామని మీడియాకు తెలిపారు.. సమావేశంలో ఉపాధ్యక్షులుగా ఎన్నికైనా సాయిరాజేష్, వశిష్టిలతోపాటు ప్రధాన కార్యదర్శి సుబ్బారెడ్డి, కోశాధికారి రామారావు, సంయుక్త కార్యదర్శులు వడ్డాణం రమేష్, కస్తూరి శ్రీనివాస్,



కార్యనిర్వాహక కార్యదర్శులు ప్రియదర్శిని, వంశీ దొండపాటి, కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన యువ దర్శకుడు శ్రీరామ్ ఆదిత్య, శైలేష్ కొలను, విజయ్‌కుమార్ కొండా, సీనియర్ దర్శకడు రాజా వన్నెంరెడ్డి, డాక్టర్ కృష్ణమోహన్, కూరపాటి రామారావు, ఆకాష్, లక్ష్మణ్‌రావు, రమణ మొగిలి, ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

## 'పుష్ప ది రైజ్'కు మరో అరుదైన గౌరవం

### బెర్లిన్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో ఇండియా సినిమాగా ప్రదర్శన

అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే బెర్లిన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఇండియా సినిమా తరపున ప్రాతినిధ్యం వహించే అవకాశం ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్‌కు దక్కిన విషయం తెలిసిందే. ఈసందర్భాన్ని పురస్కరించుకుని ఆయన ఇటీవల బెర్లిన్ 74వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో పాల్గొనేందుకు జర్మనీకి చేరుకున్నారు. ప్రస్తుతం ఐకాన్ స్టార్ బెర్లిన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ లో ఉన్నారు.. కాగా ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ హీరోగా జీనియస్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన పుష్ప ది రైజ్ .. ఎంతటి సంచలన విజయం సాధించిందో తెలిసిందే.. 2021 బిగ్గెస్ట కమర్షియల్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది పుష్ప. అల్లు అర్జున్ కెరీర్‌లోనే అతిపెద్ద విజయంగా నిలవటంతో పాటు, తనకు జాతీయస్థాయి అవార్డును తెచ్చి పెట్టిన చిత్రంగా నిలిచింది.. దీంతో దీనికి సీక్వెల్‌గా పుష్ప2 ద రూల్.. చిత్రంపై భారీ అంచనాలు పెరిగాయి.. ఆగస్టు15న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. అయితే తాజాగా బెర్లిన్ ఫిల్మ్ ఫెస్టివల్‌గా పుష్ప ది రైజ్ చిత్రాన్నిస్పెషల్ స్క్రీనింగ్ చేశారునిర్వాహకులు..దీంతో పుష్ప ది రైజ్‌కు దక్కిన అరుదైన గౌరవంతో ఐకాన్ స్టార్ అభిమానులు ఆనందంలోఉన్నారు.



## 'శ్రీరంగ నీతులు' నుంచి లిరికల్ సాంగ్

యువతరం భావోద్వేగాలతో, సినిమాలోని పాత్రలతో తమను తాము ఐడెంటిఫై చేసుకునే కథలతో, సహజంగా సాగే మాలు, మనసుకు హత్తుకునే సన్నివేశాలతో వచ్చే సినిమాలు చాలా అరుదుగా ఉంటాయి.. ఇటీవల విడుదలైన శ్రీరంగనీతులు .. ఈచిత్రం టీజర్ చూసిన ప్రతి ఒక్కరికీ తప్పకుండా ఇదే ఫీల్ కలుగుతుంది.. టీజర్‌తో అందరి మన్ననలు పొందిన ఈచిత్రం తాజాగా ఈచిత్రం నుంచి వినరా వినరా చెబుతా.. వినరా... ఈ కాలం శ్రీరంగనీతులు అంటూ



కొనసాగే సినిమా టైటిల్ సాంగ్‌ను విడుదల చేశారు.. శ్రీమణి సాహిత్యం అందించారు. ఈ పాటకు అజయ్ అరసాడ సంగీతం అందించారు.. వైవిధ్యమైన చిత్రాలతో తనకంటూ ఓ గుర్తింపు క్రియేట్ చేసుకున్న సుహాస్, కార్తీక్ రత్నం, రుహానీశర్మన , విరాజ్ అశ్విన్ ముఖ్యతారలుగా రూపొందుతోంది... ప్రవీణ్‌కుమార్ విఎస్ఎస్ దర్శకుడు.. రాధావి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై వెంకటేశ్వరావు బల్మూరి నిర్మిస్తున్నారు.. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈచిత్రం విడుదలకు సిద్ధమైంది.. ఈసందర్భంగా దర్శకుడు మాట్లాడారు. ఈ తరం యువత వారి ఆలోచనలను, వారి ఎమోషన్స్ ఏవిధంగా ఉంటున్నాయని అనేది ఈచిత్రంలో ఉండే పాత్రల ద్వారా చూపిస్తున్నామని తెలిపారు. యూత్‌ఫుల్‌ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈచిత్రంలో ఆసక్తికరమైన కథ, కథనాలను ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేస్తూనే మనసుకు హత్తుకుంటాయన్నారు. కొత్తదనంతోపాటు పూర్తి కమర్షియల్ అంశాలతో రూపొందిన చిత్రమన్నారు. నిర్మాతమాట్లాడుతూ, నేటియువత ఆలోచనలు, కుటుంబ బంధాలు , ఎంటర్‌టైన్‌మెంట్ ఇలా అన్ని అంశాల కలయితో దర్శకుడు తెరకెక్కించారని, త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తామన్నారు.


## 'రాధా మాధవం' సెన్సార్ కంప్లీట్

గ్రామీణ ప్రేమకథా చిత్రాలు ఈ మద్య ఎక్కువగా రావటం లేదు.. అచ్చమైన ప్రేమకథను తెరపై చూసి చాలా కాలమే అవుతుంది.. ప్రేమకు అర్థం చెప్పేలా ప్రస్తుతం రాధా మాధవం అనేసినిమా రాబోతోంది.. వినాయక్ దేశాయ్, అపర్ణాదేవి హీరో, హీరోయిన్లుగా నటిస్తున్నారు.. గోనాల్ వెంకటేష్ నిర్మించిన అందమైన ప్రేమకథా చిత్రమిది.. ఈమూవీకి దాసరి ఇస్సాకు దర్శకత్వం వహించారు. వసంత్ వెంకట్‌బాలా ఈ చిత్రానికి కథ, మాటలు, పాటలు అందించారు.. సతీష్ ఈచిత్రానికి లైన్‌ప్రొడ్యూర్‌గా వ్యవహరిస్తున్నారు. రాధా మాధవం సాంగ్, టీజర్, ట్రైలర్ ఇలా అన్నీ సోషల్‌మీడియాలో మంచి స్పందన దక్కించుకున్నాయి.. ప్రస్తు తం ఈచిత్రానికి సంబంధించిన సెన్సార్ కార్యక్రమాలు కూడ పూర్తయ్యాయి.. యుబైఎ సర్టిఫికెట్ అందుకుంది.. చక్కని సందేశాత్మక చిత్రమని, సినిమాపై ప్రశంసలు కురిపిం చారు.మార్చి1న ఈచిత్రం భారీఎత్తున విడుదలకానుంది. ముమ్ముందు మర్ని ప్రమోషనల్‌కంటెంట్‌తో యూనిట్ ప్రేక్షకుల ముందుకు రానుంది.



## మధురం..పోస్ట్ ప్రొడక్షన్ పనులు

యువ హీరరో ఉదయ్‌రాజ్ హీరోగా అందాల భామ వైష్ణవి సింగ్ హీరోయిన్‌గా శ్రీ వెంకటేశ్వర ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై యంగ్ టాలెంటెడ్ దర్శకుడు రాజేష్ చికిలే దర్శకత్వంలో కొత్త చిత్రం రూపొందుతోంది.. అభిరుచిగల నిర్మాత ఎం. బంగార్రాజు నిర్మిస్తున్న టీనేజ్ లవ్‌స్టోరీ 'మధురం'. సరికొత్త ప్రేమకథాంశంతో రూపుదిద్దుకుంటోంది.. ఈచిత్రం షూటింగ్ పూర్తిచేసుకుని శరవేగంగాపోస్ట్‌ప్రొడక్షన్‌పనులుజరుపుకుంటోంది. ఈసందర్భంగా దర్శకుడు, నిర్మాతలు మీడియాతో మాట్లాడారు.. దర్శకుడు మాట్లాడుతూ, ఈ మధురం చిత్రం 1990 నేపథ్యంలో జరిగే ఒక టీనే లవ్‌స్టోరీ అన్నారు.. అప్పటి స్కూల్ వాతావరణం, ఆటలు, అల్లర్లు,గొడవలు ఎలా ఉండేవో నేటితరానికి కళ్లకు కట్టినట్టు చూపిస్తూ. ఈచిత్రాన్ని తెరకెక్కించినట్టు తెలిపారు. యూత్‌ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్‌తోపాటు క్యూట్ లవ్‌స్టోరీతో సాగే చిత్రమన్నారు. యూత్‌కు బాగా నచ్చుతుందన్నారు. మా నిర్మాత అనుకున్న బడ్జెట్ కంటే ఎక్కువ అయినా క్వాలిటీ విషయంలో రాజీపడకుండా మధురం చిత్రాన్ని చాలా రిచ్‌గా నిర్మించారన్నారు. నిర్మాత బంగార్రాజు మాటాడుతూ, దర్శకుడు రాజేష్ చెప్పిన కథ అద్భుతంగా నచ్చిందన్నారు. కొత్తదనం ఉన్న సినిమాలను తెలుగు ప్రేక్షకులు ఎపుడూ ఆదరిస్తూనేఉన్నారని తెలిపారు. ఈచిత్రం చాలా పెద్ద హిట్ అవుతుందనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో హీరో ఉదయ్‌రాజ్ తదితరులు మాట్లాడారు.



పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త

# ఆయనకి బుద్ధీ జ్ఞానం లేదు...ఈయనకి సిగ్గూ శరం లేదు...!.



విజయనగరం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త ప్రతినిధి :

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కి బుద్ధి జ్ఞానం లేదని, టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యుడు అశోక్ గజపతి రాజుకి సిగ్గూ శరం లేదని రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్, విజయనగరం నియోజకవర్గ శాసనసభ్యుడు కోలగట్ల వీరభద్రస్వామి వ్యాఖ్యానించారు. కేవలం ఓట్ల కోసం రాజకీయంగా ఇంతలా దిగజారాలా అని ప్రశ్నించారు. శుక్రవారం విజయనగరంలో జరిగిన శంఖారావం సభలో లోకేష్, అశోక్ గజపతి రాజు, అదితి గజపతి రాజు తనపై చేసిన ఆరోపణలు, విమర్శలపై కోలగట్ల తీవ్రంగా స్పందించారు. ఈమేరకు శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లోకేష్, అశోక్ గజపతి రాజుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఘాటైన పదజాలంతో విమర్శలు గుప్పించారు. తనపై చేసిన కామెంట్స్ హాస్యాస్పదంగా ఉన్నాయి, విచారకరరా కూడా ఉన్నాయని, వీటిని తీవ్రంగా ఖండిస్తున్నామని స్వామి అన్నారు. తాను గంజాయి వ్యాపారం చేస్తున్నానని అనడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. ఓట్ల కోసం ఇలాంటి ఆరోపణలు చెయ్యాలా అని ప్రశ్నించారు. తాను భూములు అమ్ముకున్నానని అనడంపై స్పందిస్తూ ఈ ఆరోపణ నిజమని పైడి తల్లి అమ్మవారి ఆలయంలో ప్రమాణం చెయ్యగలరా అని, అలా ప్రమాణం చేసి నిరూపించగలిగితే తాను శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని స్వామి ఈ సందర్భంగా అశోక్ గజపతి రాజుని సవాల్ చేశారు. దమ్మూ ధైర్యం ఉంటే వెంటనే ఈ పని చెయ్యాలని నిలదీశారు. అసలు విజయనగరంలో ఇసుక రీచ్ ఉందా అని జ్ఞానం ఉండే మాట్లాడుతున్నారా అని, కనీసం అవగాహన కూడా లేకుండా మాట్లాడుతున్నారని స్వామి నిప్పులు చెరిగారు. టీడీపీ నాయకుల ధోరణి పచ్చకామెర్ల వాడికి ఊరంతా పచ్చగానే కనిపించిన చందంగా ఉందని ఆక్షేపించారు. అభివృద్ధిని చూసి ఓటెయ్యమని తాను అడగగలనని, దమ్మూ ధైర్యం ఉంటే టీడీపీ ఏం అభివృద్ధి చేసిందో చెప్పి ప్రజలను ఓట్లు అడగగలరా అని సవాల్ చేశారు. ఎవరో స్క్రిప్ట్ రైటర్లు రాసింది చదివి అవాకులు, చెవాకులు పేలుతున్నారని విమర్శించారు. పార్టీకి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

## లోకేష్ పర్యటనతో ఎమ్మెల్యే టిక్కెట్టు ఎంపికపై క్లారిటీ వచ్చేనా?

శృంగవరపుకోట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త





టీడీపీ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేస్‌బాబు ఎస్.కోట నియోజకవర్గంలో శనివారం నిర్వహించిన శంఖారం సభ విజయవంతమైంది. ఈ సభతో ఎస్.కోట నియోజకవర్గం టీడీపీ శ్రేణుల్లో కొత్త జోస్ పుంజుకుంది. అయితే లోకేష్‌బాబు పర్యటనతో ఎస్.కోట టీడీపీ ఎమ్మెల్యే టిక్కట్ ఎంపికపై క్లారిటీ వచ్చేనా అంటే ప్రస్తుతం ఈ విషయం ఎస్.కోట నియోజకవర్గంలోని టీడీపీ శ్రేణుల్లో అప్పుడే చర్చాంశనీయాంశంగా మారింది. ఎస్.కోట నియోజకవర్గంలో ఎమ్మెల్యే టిక్కెట్ కోసం ఇటు మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి అటు రాష్ట్ర టీడీపీ పార్టీ కార్యదర్శి గొంపకృష్ణల ఇద్దరూ తీవ్రంగా పోటీ పడుతున్న విషయం అందరికీ తెలిసిందే. అంతేకాకుండా వీరిద్దరూ కొంత కాలంగా నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలను నువ్వానేనా అన్నట్లుగా నిర్వహిస్తూనే ఉన్నారు. అలాగే గత ఏడాది విజయనగరం, ఎస్.కోటలో జరిగిన చంద్రబాబు పర్యటన విజయవంతానికి కూడా కోళ్ళ, గొంపల కృష్ణలు ఇద్దరూ కృషి ఇద్దరూ తమ తమ బలబలాలను నిరూపించునేందుకు గట్టిగానే పోటీ పడ్డారు. అలాగే ఎవరికి వారే తమతమ బలాలను లోకేష్‌బాబు వద్ద నిరూపించుకునేందుకు భారీ ఎత్తున టీడీపీ శ్రేణులను సభకు తరలించారు. ఏదిఏమైనా ఎస్.కోట నియోజకవర్గంలో లోకేస్‌బాబు పర్యటనతో ఎస్.కోట టీడీపీ ఎమ్మెల్యే టిక్కెట్ ఎంపికపై ఒక క్లారిటీ వచ్చే అవకాశం ఉందని నియోజకవర్గ టీడీపీ శ్రేణుల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.

## ఉద్యోగులు సమస్యలు వెంటనే పరిష్కరించాలి

సాలూరు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త




సాలూరు పట్టణంలో ఎపిజెఎసి ఆధ్వర్యంలో రామాథియేటర్ ఆవరణలో రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు ఉద్యోగుల పలు సమస్యలు పరిష్కారం కోరుతూ దర్నా నిర్వహించారు. అందులో భాగంగా శనివారం ఉదయం విశ్రాంత ఉద్యోగుల అధ్యక్షుడు బాలబోలు దనుంజయరావు దర్నా శిబిరాన్ని ప్రారంభించారు. జెఎసి పిలుపు మేరకు అన్ని ఉద్యోగ సంఘాల సభ్యులు, విశ్రాంత ఉద్యోగులు దర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెఎసి చైర్మన్ ఆకుల ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అనేక సందర్భాలలో చర్చలు జరిపి ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. 1వ తేదీ జీతాలు చెల్లించండి అనే దీనస్థితిలో ఉద్యోగులు ఉన్నారని అనేక సమస్యలు తెలిపారు. అనంతరం బోసుబొమ్మ కూడలిలో మానవహారం నిర్వహించారు. నాయకులు, నారాయణరావు, బాలి పద్మలత, గౌరీశంకరరావు, అన్ను సురేష్, సింగారపు సింహచలం, లండ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మిమ్స్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

### ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు

నెల్లిమర్ల,ఫిబ్రవరి 17ప్రభాతవార్త



మిమ్స్ వైద్య కళాశాల ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) అన్నారు. తమ సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ నెల్లిమర్లలో గత కొద్దిరోజులుగా చేపడుతున్న సమ్మె నిరసన దీక్ష శిబిరాన్ని ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు శనివారం సందర్శించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యను జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్తానని, అలాగే యాజమాన్యంతో కూడా మాట్లాడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి ట్రేడ్ యూనియన్ విభాగం నాయకుడు ధవళ లక్ష్మణరావు, సిఐటియు నాయకులు సురేష్, కిల్లంపల్లి రామారావు, మిమ్స్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి



### జెఎసి అధ్యక్షుడు గణేష్ డిమాండ్

నెల్లిమర్ల, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పిఆర్‌సిని అమలుచేయాలని ఎపిజెఎసి నెల్లిమర్ల తాలూకా యూనిట్ అధ్యక్షుడు గణేష్ డిమాండ్ చేశారు. జెఎసి ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈశిబిరాన్ని ఉద్దేశించి గణేష్ మాట్లాడుతూ పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని, సిపిఎస్‌ను రద్దు చేసి పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పిల్లల పెళ్లి కోసం దాచుకుంటున్న జిపిఎఫ్ సొమ్మును కూడా విడుదల చేయకపోవడం ఘోరమని ఆయన తెలిపారు. పింఛను దారులకు వెంటనే అదనపు క్వాంటం పెన్షన్ రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఎంప్లాయీస్ రెగ్యులజేషన్ త్వరగా పూర్తి చేయాలని గణేష్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పింఛను దారుల అసోసియేషన్ అధ్యక్షుడు విశ్వనాధరాజు, ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి.ఈశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి పైడిరాజు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పతివాడ త్రినాథ్, ఎపిఎన్‌జిఓ కార్యదర్శి యర్ర రమణ, కోశాధికారి ధనుంజయ్, ఉపాధ్యక్షులు నవీన్, నాగరాజు, సంయుక్త కార్యదర్శి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిరోదనకు అవగాహన

బొబ్బిలి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



బొబ్బిలి ఐసిడిఎస్ ఆద్వర్యంలో బాల్యవివాహాల పై అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ పిఓ విజయలక్ష్మి ఆధ్వర్యంలో వార్డు కౌన్సిలర్లు చోడిగంజి రమేష్‌నాయుడు, రాములు, అధ్యక్షతన బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని బాల్య వివాహాలు 18మహిలలకు, పురుషులకు 21సంవత్సరాలు వచ్చేవరకు వివాహాలు చేయకూడదని అన్నారు. నేరుగా పుట్టేబిడ్డలు అంగవైకల్యులు పుడతారని అన్నారు. ఈవివాహాలు మారు మూల గ్రామాలలో జరుగుతాయని అన్నారు. విద్యావంతులు వీటిపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్లు బాలమణి, అరుణ అంగన్‌వాడీ కార్యక్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రవర్తన బాగోలేదు : ఎమ్మెల్సీ రఘురాజు

శృంగవరపుకోట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ప్రవర్తన బాగోలేదని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. శనివారం మండలంలోని కృష్ణాపురం గ్రామంలో తాజా రాజకీయ పరిస్థితుల దృష్ట్యా రానున్న ఎన్నికలలో తాము అనుసరించాల్సిన వ్యూహాలు, స్పందించాల్సిన తీరు, కార్యకర్తల మనోభావాలు దెబ్బతినకుండా తదుపరి కార్యాచరణపై తీసుకోవాల్సిన చర్యలపై చర్చించడానికి ఆత్మీయసమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘురాజు పాల్గొని మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా స్థానిక ఎమ్మెల్యే ప్రవర్తన వల్ల పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు కలుగుతున్న ఇబ్బందులు, ఎదుర్కొంటున్న సమస్యలు, పార్టీకి జరుగుతున్న నష్టంపై ఈ మధ్య కాలంలో జరుగుతున్న పరిణామాలను గ్రామస్థాయి నాయకులకు, స్థానికులకు ఆయన వివరించారు. ఇందుకు ప్రతిస్పందించిన స్థానికులు ఎమ్మెల్సీతో మాట్లాడుతూ గతంలో మీ కుటుంబతో మాకున్న సత్సంబంధాలు, అనుబంధాలు రీత్యా నాటి నుంచి నేటి వరకు మీతోనే ఉన్నామని, మీరు తీసుకునే నిర్ణయాలకు కట్టుబడి ఉండి, భవిష్యత్‌లో కూడా మీ వెంట నడుస్తామని సభాముఖంగా తెలియజేశారు. ఈ సమావేశంలో ఎస.కోట ఎంపిపి సండి సోమేశ్వరరావు, జడ్పీటీసీ ఎం.వెంకటలక్ష్మి, వైస్ ఎంపిపి ఇందుకూరి సుధారాజు, స్థానిక సర్పంచ్ యామిని, ఎంపిటిసి బోదల దేముడు, పెదఖండేపల్లి సర్పంచ్ యాళ్ళ రమణ, మాజీ సర్పంచ్‌లు క.వెంకటరావు, బుజ్జి, పోతయ్య, వీరనారాయణం, మాజీ ఎంపిటిసి బోజంకి గోవింద పాల్గొన్నారు.

## ఒప్పంద ఉపాధ్యాయులకు నష్టం లేకుండా చూడండి

కురుపాం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో పని చేస్తున్న ఒప్పంద ఉపాధ్యాయులకు (సీఆర్టీ) ఎటువంటి నష్టం లేకుండా గిరిజన సంక్షేమశాఖ మంత్రి రాజన్నదొర, ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి, గిరిజన ఎమ్మెల్యేలు, ఎంపి చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర అధ్యక్ష, ప్రదాన కార్యదర్శులు తాడంగి సాయిబాబు, పాలక రంజిత్‌కుమార్‌లు కోరారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ డిఎస్సీలో గిరిజన సంక్షేమ శాఖ పోస్టులు చూపించిన నేపథ్యంలో ఇప్పటికే ఒప్పంద ఉపాధ్యాయులుగా పని చేస్తున్న వారు తమ ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్న తరుణంలో ఎవరికీ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే 2016లో పోస్టులు లేవని 12 మంది గిరిజన ఒప్పంద ఉపాధ్యాయులకు తొలగిస్తే తాము పోరాటం చేసి తిరిగి నియామకం జరిగేలా చేశామని వారు గుర్తు చేశారు. మళ్ళీ అదే పరిస్థితి వస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఒకవైపు ఒప్పందన ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేస్తామని మరోవైపు భిన్నమైన నిర్ణయాలు ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## అందరి సహకారంతో గ్రామాభివృద్ధికి ప్రణాళికలు తయారు



గరుగుబిల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

గ్రామ పంచాయతీల అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలను గ్రామపంచాయతీ కార్యదర్శులు తయారు చేయాలని పార్వతీపురం డివిజనల్ పంచాయతీ అధికారి ఎం.నాగభూషణరావు అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామపంచాయతీ అభివృద్ధికి సంబదించి ప్రణాళికలు తయారీపై గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా డిఎల్‌పిఓ నాగభూషణరావు మాట్లాడుతూ గ్రామ పంచాయి అభివృద్ధి ప్రణాళికలను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాల్సిందని పేర్కొన్నారు. ఈ ప్రణాళికలు తయారు చేసిన అనంతరం ఈగ్రామ్ స్వరజ్ ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉందని కార్యదర్శులకు సూచించారు. ఈ సమావేశంలో మండల ఈవోపిఆర్‌డి ఎల్.గోపాలరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు చింతల వెంకటర కురిమినాయుడు, ఉప్పల పెద్ద కోటేశ్వరరావు, తిరుపతి బాస్కరరావు, బంటు అప్పారావు, నూరు శ్రీనివాసరావు, రంభ శశిభూషణరావు, అల్లు రమేష్, దత్తి సురేష్‌కుమార్, డొక్కర దిలీప్‌కుమార్ అద్దూరి లలితకుమారి, బిడ్డిక సుభద్ర, పువ్వల లావణ్య, సిహెచ్ సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

## దళితుల పట్ల ప్రేమను నిరూపించుకున్న జగన్

### ఎపి టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన

నెల్లిమర్ల, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



దళిత కులానికి చెందిన పాయకరావుపేట ఎంఎల్ఎ గొల్ల బాబూరావును అత్యున్నత రాజ్యసభ సభ్యుడుగా సిఎం జగన్మోహనరెడ్డి అవకాశం కల్పించడం చారిత్రాత్మకమని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు అన్నారు. నెల్లిమర్లలో ఆయన శనివారం విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో ఎస్‌సిలకు దక్కిన అరుదైన అవకాశంగా భావించవచ్చని రేగాన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఎస్‌సిలను అందల మెక్కించారనడానికి ఇదే చక్కని ఉదాహరణ అని అన్నారు. నా ఎస్‌సిలు, నా బిసిలు, నా మైనార్టీలు అంటూ సిఎం జగన్ తరచూ చేస్తున్న వ్యాఖ్యానాలను గొల్లబాబురావుకు రాజ్యసభ ఎంపీ పదవి కల్పించడం ద్వారా సార్ధకం చేసుకున్నారని రేగాన శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు.

## యాప్ పై శిక్షణ

సీతంపేట,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



మండలంలోని మర్రిపాడు, కుసిమి, దోనుబాయి పిహెచ్‌సిల పరిధిలోని ఆశావర్కర్‌లకు మాతా, శిశు మరణాలను అరికట్టెందుకు ఉపయోగపడే కిల్కారీ యాప్ పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. శనివారం స్థానిక ఐటిడిఎ కార్యాలయంలోని ఎస్ఆర్ శంకరన్ సమావేశం మందిరంలో యాప్ పై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంఅండ్‌హెచ్‌ఓ జగన్నాధరావు మాట్లాడుతు ఈ కోర్సు ద్వారా నేరుచుకున్న అంశాల పై గర్భిణీలకు అవగాహన కల్పించాలన్నారు. గర్భిణీల యొక్క ఫోన్ నెంబర్లను ఆర్‌సిహెచ్ పోర్టల్‌లో పొందుపరచాలన్నారు. తద్వారా గర్భిణీకి ప్రతీ వారం వాయిస్ రికార్డ్‌తో ఫోన్‌కాల్ వస్తుందని, గర్భిణీకి అవసరమయ్యే సలహాలు, సూచనలు ఇస్తారని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ రాజు, డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌ఓ విజయపార్వతీ, మోహనరావు, ఉషారాణి, యోగేశ్వరరెడ్డి, విజయలక్ష్మి, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నాపై చేసిన ఆరోపణలు నిరూపించగలవా ?

### టిడిపి నేత కొండపల్లికి ఎంఎల్ఎ అప్పలనర్సయ్య సవాల్

గజపతినగరం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



గంట్యాడ శంఖారావం సభలో మాజీ ఎంఎల్ఎ డాక్టర్ కె.ఎ.నాయుడు తనపై చేసిన ఆరోపణలు నిరూపిస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని, నిరూపించలేకపోతే నీవు (డాక్టర్ కె.ఎ.నాయుడు) రాజకీయ సన్యాసం తీసుకుంటావా? అంటూ ఎంఎల్ఎ బొత్స అప్పలనర్సయ్య సవాల్ విసిరారు. శంఖారావం సభలో మాజీ ఎంఎల్ఎ డాక్టర్ కొండపల్లి అప్పలనాయుడు తనపై చేసిన ఆరోపణలకు ప్రతిగా అప్పలనర్సయ్య స్పందిస్తూ శనివారం విలేకరులతో మాట్లాడారు. కె.ఎ.నాయుడు మాటలు దయ్యాలు వేదాలు వల్లించిన చందంగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ అయిన కెఎ నాయుడు తనపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ఈ ఆరోపణలు వెనుక నారా లోకేష్ మెప్పు , ఎంఎల్ఎ టిక్కెట్ కోసం కె.ఎ.నాయుడు తాపత్రయం కనిపిస్తున్నదని అన్నారు. ఐదు సంవత్సరాలు కె.ఎ. నాయుడు తన హయాంలో నియోజకవర్గాన్ని గాలికి వదిలేశాడని, దోచుకోవడం, దాచుకోవడంపైనే దృష్టి సారించాడని ఎంఎల్ఎ అప్పలనర్సయ్య విమర్శించారు. బంగారంపేట, భూదేవిపేట గ్రామాలకు రోడ్లు వేయకుండా సొమ్ము స్వాహా చేసిన ఘనత నాయుడుకే దక్కుతుందని ఆయన విమర్శించారు. ఈ విషయంలో అప్పటి అధికారులను బలిపశువులను చేశాడని అన్నారు అలాగే ఉద్యోగాలు పేరుతో నిరుద్యోగ యువత వద్ద డబ్బులు వసూలు చేసుకున్నాడని అన్నారు. అలాగే దేవుపల్లిలో 33 ఎకరాలు బలవంతంగా నాగేశ్వరరావు అనే వ్యక్తి వద్ద లాక్కుని తన బినామీ పేరున రిజిస్ట్రేషన్ చేయించాడని అన్నారు. లోగిశలో ఇసుక అక్రమ రవాణా అప్పట్లో తాము వెలికి తీశామని అన్నారు. భీమసింగి షుగర్ ఫ్యాక్టరీ టిడిపి ప్రభుత్వ హయాంలోనే దివాళా తీసిందని ఆయన ఆరోపించారు. అప్పట్లో ఐదు కోట్ల షుగర్ ఫాక్టరీ నిధులు దోచుకున్నారని ఆయన విమర్శించారు. ఇక పోలవరం ప్రోజెక్టు అలైన్‌మెంటు విషయంలో అర్ధం పర్ధం లేని ఆరోపణలు చేస్తున్నారని అప్పలనర్సయ్య ఎద్దేవా చేశారు. పూర్తి అవగాహనతోనే మాట్లాడాలని హితవు పలికారు. వెంకటాపురం వద్ద భూకబ్జాకి కెఎ నాయుడు పాల్పడగా దాన్ని అడ్డుకుని ఆ స్థలంలో ఎంపీడీఓ నూతన కార్యాలయం నిర్మించిన ఘనత తమదని ఆయన వివరించారు. నిత్యం ప్రజల మధ్య ఉండే తనపై ఆరోపణ చేస్తే నియోజకవర్గ ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. తాను ఇక బెంగళూరు వెళ్లినట్లు తప్పుడు ఆరోపణలు చేయడం తగదని అన్నారు. ఇందుకు సంబంధించి ఆధారాలు చూపించగలవా అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నపుడు ప్రజల సమస్యలను విస్మరించి విలాసవంతమైన విహార యాత్రలు అమ్మాయిలతో తిరిగే అలవాటు నాయుడుది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి గార తౌడు. పార్టీ మండల కమిటి అధ్యక్షుడు బూడి వెంకటరావు, సర్పంచ్ బెలాన త్రినాధరావు, పిఎసిఎస్ అధ్యక్షుడు కరణం ఆదినారాయణ, ఉప సర్పంచ్ మండల సురేష్, జెసిఎస్ కన్వీనర్ కనకలసు బ్రహ్మాణ్యం పాల్గొన్నారు.

## నారా లోకేష్‌ను కలిసిన జనసేన నాయకురాలు అరుణ

గజపతినగరం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



గజపతినగరం నియోజక వర్గ పరిధిలోని గంట్యాడలో జరిగిన శంఖారావం సభకు వచ్చిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను నియోజక వర్గానికి చెందిన జనసేన నాయకురాలు, జనసేన రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటి ప్రతినిధి , మాజీ మంత్రి పడాల అరుణ మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు కొద్దిసేపు ముఖాముఖిగా చర్చించారు. గజపతినగరంలోని పార్టీ పరిస్థితులపై చర్చించారు. టిడిపి, జనసేన ఉమ్మడి సమన్వయంతో ముందుకు వెళ్లి విజయానికి బాటలు వేయాలని లోకేష్ ఈ సందర్భంగా అరుణకు సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన గజపతినగరం మండల కమిటి అధ్యక్షుడు మునకాల జగన్నాధరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు

## కోటికిపెంట చాకలివీధిలో తాగునీరు ట్యాంకు ఏర్పాటు : సర్పంచ్ ఇజ్రాడ

పాచిపెంట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



మండలంలో కోటికిపెంట పంచాయతీ పరిధిలో గల కొటికిపెంట గ్రామంలో చాకలి వీధికి పంచాయతీ నిధులతో తాగునీరు కొరత నివారించడానికి మూడు వేల లీటర్లు పరిమాణం గల ట్యాంకును ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ ఇజ్రాడ అప్పలనాయుడు తెలిపారు. రాబోయే రోజులు వేసవి కావడంతో ముందుస్తు జాగ్రత్తగా తాగునీటి సదుపాయం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈయన వెంట ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీరు రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో తాగునీటి ఎద్దడి లేకుండా ముందుస్తు చర్యలు ఆయా పంచాయతీ సర్పంచ్‌లు సహకారంతో తాగునీటి ఎద్దడి నివారించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

## ప్రజలకు మెరుగైన పాలనే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

రామభద్రపురం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



సంక్షేమ పథకాలు నేరుగా అందిస్తూ గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనతో మెరుగైన పాలన అందించడమే జగనన్న ప్రభుత్వం లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. శనివారం ఉదయం స్థానిక మండల పరిధిలోని నాయుడువలస పంచాయతీ కె.పాలవలస గ్రామ పరిధిలో నాలుగు లక్షల రూపాయలు వ్యయంతో నిర్మించిన సిసి రహదారిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ముఖ్యమంత్రిగా ప్రజలకిచ్చిన హామీలను శతశాతం అమలు చేశారని, ఇంకా గ్రామాల్లో మిగిలి ఉన్న సమస్యలు పరిష్కారం కోసం గడపగడపకు కార్యక్రమం ద్వారా మమ్మల్ని ఇంటింటికి పంపారన్నారు. ఈ కార్యక్రమంలో పాలవలస వచ్చినప్పుడు స్థానిక ప్రజలు కోరిన సిమ్మెంట్ రహదారిని మంజూరు చేసి ఈ రోజు ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. నిరంతరం ప్రజల కోసం ఆలచన చేసే జగన్ మళ్ళీ మన ముఖ్యమంత్రిగా రావాలని, అందుకు మనందరం ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక సచివాలయం కన్వీనర్ లెంక శ్రీనివాసరావు ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ప్రతినిధి నడిమింటి సత్యం, మండల వైకాపా యువజన విభాగం అధ్యక్షుడు పత్తిగుళ్ళ ఏకనాధ్, మండల పార్టీ కార్యదర్శి థాట్రాజ్ రామకృష్ణ, స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల్లో శంఖరావం రిజిస్ట్రేషన్ ప్రక్రియ

సీతంపేట,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



మారుమూల గిరిజన గ్రామాల్లో తెదేపా శంఖరావం రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించారు. శనివారం మండలంలోని ఇప్పగూడ గ్రామంలో పాలకొండ తెదేపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిమ్మక జయక్రిష్ణ ఆదేశాల మేరకు రిజిస్ట్రేషన్‌లు ప్రారంభించారు. మండల పార్టీ అధ్యక్షులు సవరతోట మొఖలింగం, ఐటిడిపి కో ఆర్డినేటర్ పవన్‌ల ఆధ్వర్యంలో గ్రామంలో రిజిస్ట్రేషన్‌లు వేగవంతం చేసారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఏ మిన్నారావు, కెఎస్ఎస్ రమేష్, బాలరాజు, సాయి, చిన్న కార్యకర్తలు పాల్గొన్నారు.

18-2pg10.qxd:18-2pg10.qxd 1/1/02 7:46 AM Page 1



# చెలరేగిన యశస్వి జైస్వాల్



## మూడో టెస్టులోనూ సెంచరీ

**రాజ్‌కోట్:** ఇంగ్లండ్‌తో మూడో టెస్టులో టీమిండియా యంగ్ బ్యాటర్ యశస్విజైస్వాల్ తన దూకుడు కొనసాగిస్తున్నాడు. రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో డబుల్‌సెంచరీతో చెలరేగిన ఈలెఫ్ట్ హ్యాండ్ బాటర్ రాజ్‌కోట్ వేదికగా జరుగుతున్న మూడో టెస్టులోమరో సెంచరీచేసాడు. తొలి ఇన్నింగ్స్‌లో పది పరుగులకే ఔట్ అయినా రెండో ఇన్నింగ్స్‌లోమాత్రం మూడంకెల మార్కు సాధించాడు. ఈమ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో 445 పరుగులుచేసిన భారత్ ఇంగ్లండ్‌ను 319 పరుగులకు కట్టడిచేసింది. దీనితోభారత్‌కు 126 పరుగుల లీడ్ లభించింది. రెండో ఇన్నింగ్స్ షురూచేసిన భారత్‌కు ఆదిలోనే షాక్ తగిలింది. కెప్టెన్ రోహిత్‌శర్మ 19 పరుగులుచేసి ఔట్ అయ్యాడు. ఈదశలో యశస్విజైస్వాల్, శుభ్‌మన గిల్‌లు జట్టుస్కోరును ముందుకు తీసుకెళ్లారు. తొలుత నిదానంగా ఆడినజైస్వాల్ తర్వాత టాప్‌గేర్‌లోకి మారాడు.

ఈ ఇన్నింగ్స్‌లో తాను ఎదుర్కొన్న తొలి 50 బంతుల్లో కేవలం 18 పరుగులు మాత్రమే చేసాడు. తర్వత గేరుమార్చి తనలోని టి20 బ్యాటర్‌ను తెచ్చాడు. ఎడాపెడా ఫోర్లు, సిక్సర్లతో స్కోరుబోర్డు పరుగులు పెట్టించాడు. దీనితో భారత్ లీడ్ వేగంగాపెరిగింది. ఈ క్రమంలోనే సిక్స్‌కొట్టి యశస్వితన అర్ధశతకం పూర్తిచేసాడు. ఈసిరీస్‌లో 400 పరుగులుపూర్తిచేసిన తొలి బ్యాటర్‌గా కూడా జైస్వాల్ నిలిచాడు. ఈక్రమంలోనే 122 బంతుల్లో సెంచరీపూర్తిచేసాడు. ఈసిరీస్‌లో జైస్వాల్‌కు రెండోసెంచరీకాగా ఓవరాల్ టెస్టుల్లో మూడో సెంచరీ పూర్తిచేసాడు. జైస్వాల్‌తన బ్యాటింగ్‌తో భారత్ ఆధిక్యాన్ని 280 పరుగులు దాటించాడు. శుభ్‌మన్‌గిల్ సైతం బ్యాట్‌ఝుళిపిస్తున్నాడు. 99 బంతుల్లో 51 పరుగులుచేసిన గిల్ ఆటకొనసాగిస్తున్నాడు. సిక్స్‌తో అర్థసెంచరీపూర్తిచేసుకున్నాడు. ఇదే సిక్స్‌తో భారత్‌కు 300 పరుగులకు పైగా ఆధిక్యంకూడా లభించింది. మూడో రోజు ఆట ముగిసేసరికి భారత్‌రెండో ఇన్నింగ్స్‌లో 196/2 స్కోరుతో కొనసాగుతోంది.

క్రీజులో శుభ్‌మన్‌గిల్ 65, కుల్దీప్ యాదవ్ మూడు పరుగులతో ఉన్నారు. 104 పరుగులుచేసిన యశస్విజైస్వాల్ గాయంతో రిటైర్ట్ హర్ట్‌గా వెనుదిరిగాడు. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం కలుపుకుని టీమిండియా ఆధిక్యం 322 పరుగులకుచేరింది. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 319 పరుగులకు ఆలౌట్ అయింది. పేసర్ మహ్మద్ సిరాజ్ నాలుగు వికెట్లుతీసి ఇంగ్లండ్ పతనంశాసించాడు. రవిచంద్రన్ అశ్విన్ వ్యక్తిగత కారణాలతో ఆటనుంచి వైదొలిగిన క్రమంలో భారత జట్టులో నలుగురు ఆటగాళ్లే బౌలింగ్ భారంమోసారు. అశ్విన్‌స్థానంలో ఒక ఆటగాడు సబ్‌స్టిట్యూట్‌గా ఫీల్డింగ్‌చేస్తున్నాడు. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 445 పరుగులుచేసిన సంగతి తెలిసిందే.

# ఆసియా టీమ్ ఛాంపియన్‌షిప్స్‌కు భారత్‌జట్టు



**షా ఆలం(మలేసియా):** ఆసియా టీమ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లోభారత్ జట్టు చెలరేగింది. తొలిసారి ఫైనల్‌కు చేరుకుని రికార్డు సాధించింది. సెమీస్‌లో జపాన్‌పై 3-2 తేడాతో విజయం సాధించింది. ఉత్కంఠ భరితంగా సాగిన పోరులో తొలుత జపాన్ ఆధిపత్యం ప్రదర్శించింది. భారత స్టార్ షట్లర్ పివి సింధును 13-21, 20-22 తేడాతో ఆయా ఒహోరి ఓడించింది. దీనితో జపాన్ 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. రెండో మ్యాచ్‌లోభారతయ ఉవజోడీ త్రిసా గాయత్రీ గోపిచంద్ అద్భుత పోరుతో నమీ మత్సుయమ చిహారుషిదపై 21-17, 16-21, 22-20 తేడాతో విజయం సాధించింది. దీనితో ఇరు జట్లు 1-1తో సమంగా నిలిచాయి. మరో మ్యాచ్‌లోఁ నొజొఒమి ఒకుహర తన ఛాంపియన్‌గేమ్‌తో జపసాన్‌ను మళ్లీ ఆధిక్యంలోకి తీసుకెళ్లింది. అషిమతాపై 21-17, 21-14 తేడాతో ఒకుహర గెలిచింది. దీనితోజపాన్ 2-1 ఆధిక్యంలోకి వెళ్లింది. మిగిలిన రెండు రౌండ్లలో గెలిస్తేనే భారత్‌కు ఫైనల్‌దక్కుతుంది. ఆసమయంలో అశ్విని పొన్నప్పుతో కలిసి పివి సింధు ప్రపంచంలోనే నంబర్11 స్థానంలో ఉన్న జోడీ మియుర అయకో సుకురమోటోపై 21-14, 21-11తో విజయం సాధించింది. దీనితో భారత్ జపాన్‌లు 2-2తో సమంగా నిలిచాయి.

చివరి మ్యాచ్‌లో భారత ఉవషట్లర్ అనమోల్ 52 నిమిషాలపాటు పోరాడి వరల్డ్ 29వ ర్యాంకర్ నత్సుకి నిద్రైరాపై గెలిచింది. ఫైనల్‌రౌండ్‌లో 21-14, 21-11తో నత్సుకిని అనమోల్ ఓడించింది. దీనితో 3-2 తేడాతోభారత్ ఆసియా టీమ్‌ఛాంపియన్‌షిప్స్ ఫైనల్‌కు చేరుకోగలిగింది.

# మూడోటెస్టులో హైదరాబాదీ పేసర్ విధ్వంసం



**రాజ్‌కోట్:** ఇంగ్లండ్‌తోజరుగుతున్న మూడో టెస్టులో భారత బౌలర్లు సూపర్‌కమ్‌బ్యాక్ ఇచ్చాడు. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 445 పరుగులుచేయగా రెండోరోజు ఆటముగిసే సమయానికి ఇంగ్లండ్ 207/2తో ధీటుగా నిలిచింది. మూడోరోజుకూడా తొలిసెషన్‌లో ఇంగ్లీష్ బ్యాటర్లుపోరాడారు. అయితే లంచ్‌తర్వాత టీమిండియా బౌలర్లు చెలరేగిపోయారు. 29 పరుగుల వ్యవధిలోనే ఐదు వికెట్లుతీసి 319 పరుగులకే ఇంగ్లండ్‌ను కుప్పకూల్చారు. ఇంగ్లండ్ మూడోరోజు ఆటప్రారంభించిన తీరుచూస్తే భారత్‌కు తొలి ఇన్నింగ్స్‌లో ఆధిక్యం లభిస్తుందా లేదా అనే అనుమానాలు తలెత్తాయి. ఒకదశలో 224/2తో నిలిచింది ఇంగ్లండ్. అయితే స్వల్పవ్యవధిలోనే జోరూట్ 18, జానీ బెయిర్‌స్టోలు ఔట్ అయ్యారు. బెన్‌డకెట్‌సైతం 153 పరుగులవద్ద లంచ్‌కుముందే ఔట్ అయ్యాడు. లంచ్ తర్వాత హైదరాబాదీ పేసర్ విశ్వరూపం చూపించాడు. బెన్‌ఫోక్స్13, రెహాన్ అహ్మద్ ఆరు, జేమ్స్ ఆండర్సన్ ఒకే ఒక్కపరుగుతో ఔట్ అయ్యారు. చివరి రెండు వికెట్లు క్లీన్ బౌల్డ్ అయ్యాయి.సిరాజ్ నాలుగు వికెట్లతో చెలరేగడంతో ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 319 పరుగులకే ఆలౌట్ అయింది. తన చివరి ఎనిమిది వికెట్లు 112 పరుగులు వ్యవధిలోనే నష్టపోయింది. దీనితో టీమిండియాకు ఆధిక్యం లభించింది.




# మాజీకెప్టెన్‌కు ఇదేనా మనమిచ్చే గౌరవం?

## సునీల్ గవాస్కర్ అసహానం

**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీకెప్టెన్ దత్తాజీరావు గైక్వాడ్(95) ఫిబ్రవరి 13న కన్నుమూసిన సంగతి తెలిసిందే. మరణించిన నాలుగురోజుల తర్వాత భారత జట్టు ఆతగాళ్లు సంతాపం తెలిపారు. రాజ్‌కోట్ వేదికగా ఇంగ్లండ్‌తో మూడో టెస్టుమూడోరోజు ఆటసందర్భంగా ఆతనికి నివాళిగా భారత జట్టు ఆటగాళ్లు చేతికి నల్ల బాండ్లు ధరించి మైదానంలోకి అడుగుపెట్టారు. ఈక్రమంలో జట్టుసభ్యులు ఆలశ్యంగా స్పందించినందుకు భారతజట్టు మేనేజ్‌మెంట్‌పై టీమిండియా మాజీ కెప్టెన్ సునీల్‌గవాస్కర్ ఆగ్రహం వ్యక్తంచేసాడు. ఆయనొక భారత జట్టు మాజీ కెప్టెన్ అని జట్టుమేనేజ్‌మెంట్ మొదటిరోజు ఆటలోనే నివాళులర్పించి ఉంటే బాగుండేదని గవాస్కర్ అన్నాడు. గైక్వాడ్ ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత జట్టు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఆయన ఉన్నా లేకపోయినా గౌరవించాల్సిన బాధ్యత మనకు ఉంది. ఆయన మృతిపట్ల మొదటిరోజు ఆటలోనే సంతాపం వ్యక్తంచేయాలి. ఇపుడు తీసుకున్న నిర్ణయాన్ని ముందుగా ఎందుకు తీసుకోలేదో నాకు అర్థం కావడంలేదన్నాడు.

# ఐసిసి ప్లేయర్ ఆఫ్‌ది మంత్‌గా షెమార్ జోసెఫ్




**దుబాయి:** వెస్టిండీస్ యువపేసర్ షమార్ జోసెఫ్ తొలిటెస్టు సిరీస్‌లోనే ప్రకంపనలు సృష్టించాడు. గబ్బా టెస్టులో ఆసీస్‌పై ఏడు వికెట్లుతీసి విండీస్‌కు గుర్తుండిపోయే విజయం అందించి ఒక్కసారిగా హీరో అయిన జోసెఫ్ తొలి సిరీస్‌తోనే ఐసిసి అవార్డు గెలిచాడు. జనవరి నెలలో ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డు సాధించాడు. ఇంగ్లండ్ ఆటగాడు ఓలీపోప్, ఆసీస్‌పేసర్ జోష్ హేజిల్‌వుడ్‌లను వెనక్కినెట్టి మరీ విజేతగా నిలిచాడు. ఇక మహిళల విభాగంలో ఐర్లాండ్‌క్రికెటర్ అమీ హంటర్‌కు ఈ అవార్డు దక్కింది. మహిళల విభాగంలో అమీ హంటర్‌తోపాటు ఆస్ట్రేలియా ప్లేయర్లు బెత్‌మూనీ, అలీసా హేలీలు ఈ అవార్డుకోసం పోటీపడ్డారు. అయితే ఓటింగ్‌లో ఎక్కువ ఓట్లు సాధించిన హంటర్‌ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డు సాధించింది. ఆసీస్ కంచుకోట అయిన గబ్బాలో షెమార్ నిప్పులు చెరిగాడు. పింక్‌బాల్ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో బొటనవేలికి గాయంతో రిటైర్డ్‌హర్ట్‌గా మైదాని వీడిన ఆతడు ఆసీస్ బ్యాటర్లను హడలెత్తించాడబు. ఏకంగా ఆరు వికెట్లుతీసి విండీస్ చారిత్రక విజయంలో భాగంఅయ్యాడు. అరంగేట్రం సిరీస్‌లోనే 7-68 గణాంకాలతో దిగ్గజాలను ఆశ్చర్యపరిచాడు. దాంతో 30 ఏళ్ల తర్వాత విండీస్‌జట్టు టెస్టు గెలిచింది.

# వాణిజ్యం

# వాణిజ్య కాల్స్‌కు టెలికం చెక్

## ముగ్గురితో ప్రత్యేక కమిటీ ఏర్పాటు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** ఏదైనా ముఖ్యమైన పనిలో బిజీగా ఉన్నప్పుడు ఓ ఫోన్ మోగుతుంది. క్రెడిట్ కార్డ్ ఇస్తాం,లోన్ రెడీగా ఉంది. ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోండి అంటూ అవసరం లేకపోయినా అంటగట్టాలని చూస్తుంటారు. వద్దని వారించినా ఓ పట్టాన వదలని వారూ ఉన్నారు. అయితే ఈ తరహా ఇబ్బందులకు ఇక ఫుల్ స్టాప్ పడనుంది. వినియోగదారుల గోప్యతకు భంగం కలిగించేలా వస్తున్న ఇబ్బందికరమైన/ప్రమోషనల్ కాల్స్ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం మధ్య బిగించింది. ఇందుకుగాను మార్గదర్శకాలను రూపొందించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది. ఇందులో సెల్యూలర్ పరిశ్రమ ప్రతినిధులతో పాటు టెలికమ్యూనికేషన్, ఫైనాన్షియల్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్స్, అర్బన్ అఫైర్స్ మంత్రిత్వ శాఖ, ఆర్‌బిఐ, ఐఆర్‌డిఎఐ, ట్రాయ్‌లు సభ్యులుగా ఉంటాయని పేర్కొంది. ట్రాయ్, సెల్యులార్ ఆపరేషన్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సిఒఎఐలు టెలిమార్కెటింగ్ కంపెనీలతో కలిసి గైడ్‌లైన్స్ ముసాయిదాను రూపొందించాయి. ఇబ్బందికరమైన ప్రమోషనల్ వాణిజ్య కాల్స్‌కు సంబంధించి చర్చించేందుకు వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి రోహిత్ కుమార్ సింగ్ అధ్యక్షతన సమావేశంలో ఈనిర్ణయం తీసుకున్నారు. స్పామ్ కాలర్లు ఇప్పుడు ఇంటర్నెట్ కాల్స్‌కు మారుతున్నారని సమావేశంలో అభిప్రాయపడ్డారు.



పోంజీ స్కీమ్‌లు, క్రిప్టో పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలను ఆఫర్ చేస్తూ మోసాలకు పాల్పడేందుకు వాట్సాప్‌ను ఉపయోగిస్తున్నారని వెలుగుచూసింది. రిజిస్టర్డ్ టెలిమార్కెటర్ల నుంచి స్పామ్ మెసేజ్‌లు, ఇబ్బందికరమైనకాల్స్‌కు సంబంధించిన సమస్యను పరిష్కరించడానికి డాట్, ట్రాయ్ ఇప్పటికే ప్రయత్నాలు ప్రారంభించాయి. త్వరలోనే ఈ సమస్యకు శుభం కార్డు పడుతుందని భావిస్తున్నారు.

# మార్చి నుంచి పేటిఎం సేవలు యధాతథం: సిఇఒ

**ముంబై, ఫిబ్రవరి 17:** ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ పేటిఎంలో భాగమైన పేటిఎం పేమెంట్స్ బ్యాంకుపై ఫిబ్రవరి 29 విధించిన ఆంక్షల్ని మార్చి 15 వరకు పొడిగిస్తూ ఆర్‌బిఐ కీలక ప్రకటన చేసింది. అయితే ఈప్రకటన చేసిన తర్వాత పేటిఎం ఫౌండర్ విజయ్ శేఖర్ శర్మ స్పందించారు. మార్చి 15 తర్వాత పేటిఎం, సౌండ్‌బాక్స్, కార్డ్ మెషిన్ సేవల్లో ఎలాంటి మార్పులు ఉండవని, కార్యకలాపాలు కొనసాగుతాయని పేటిఎం ఫౌండర్ తెలిపారు. ఆర్‌బిఐ ఆంక్షలు ప్రభావితం చేయవని అని ప్రీపెయిడ్ సాధనాలు, వాలెట్‌లు, ఫాస్టాగ్‌లు, నేషనల్ కామన్ మొబిలిటీ కార్డ్‌లు మొదలైన వాటిలో డిపాజిట్లు లేదా క్రెడిట్ లావాదేవీలు, టాప్‌అప్‌లు అనుమతించబడతాయని సెంట్రల్ బ్యాంకు తెలిపింది. అంతకుముందు ఈ గడువు తేదీ ఫిబ్రవరి 29, 2024 ఉండగా, తాజాగా ఆ తేదీని మార్చి 15కి పొడిగించింది. 'పేటిఎం క్యూఆర్ కోడ్, సౌండ్‌బాక్స్, ఈడీసీ (కార్డన మెషీన్) మార్చి 15 తర్వాత కదూాఅ ఎప్పటిలాగే పని చేస్తూనే ఉంటాయి. తాజా జారీ చేసిన ఎఫ్‌ఏక్యూ పాయింట్ 21లో ఆర్‌బిఐ ఇదే స్పష్టం చేసింది. ఎటువంటి పుకార్లకు లొంగిపోకండి. మిమ్మల్ని డిజిటల్ ఇండియా ఛాంపియన్‌గా నిలబెట్టేందుకు చేసే ప్రయత్నాలకు మీరు అనుమతించకండి' అంటూ ఎక్స్ పోస్ట్‌లో తెలిపారు. ఈ జనవరిలో ఆర్‌బిఐ పేటిఎంపై ఆంక్షలు విధిస్తున్నట్లు ప్రకటించిన తర్వాత పేటిఎం బాస్ ఎక్స్‌డాట్‌కామ్‌లో ట్వీట్ చేశారు. అవధులు లేని మీ సపోర్ట్‌కు ధన్యవాదాలు. ఫిబ్రవరి 29 తర్వాత పేటిఎం యాప్ పనిచేస్తుందని యూజర్లకు హామీ ఇచ్చారు. ప్రతి సవాలుకు, ఒక పరిష్కారం ఉంది. ఫిన్ రంగం తరపున దేశానికి సేవ చేసేందుకు మేం కట్టుబడి ఉన్నామని ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు.



అన్నారు. మార్చి 15. 2024 వరకు ఏవైనా కస్టమర్ ఖాతాలు,

# బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, ఫిబ్రవరి 17:** గత కొద్ది రోజులుగా తగ్గుతూ వస్తున్న బంగారం ధర ఒక్కసారిగా పెరిగింది. గత 10-15 రోజులుగా పెరగని బంగారం ధర శనివారం ఒక్కసారిగా పెరిగింది. గత మూడు రోజుల్లో రూ.800 తగ్గిన బంగారం ధర తాజాగా పెరిగింది. 24 క్యారెట్ల బంగారం ధర రూ.220 పెరిగి రూ.62,290లుగా ఉంది. 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు 200 పెరిగి రూ.57,100కు చేరింది. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్టణాల్లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.62,300 వద్దకు చేరింది. ఢిల్లీలో రూ.22 క్యారెట్లు 10 గ్రాములకు రూ.57,260లుగా ఉంది. 24 క్యారెట్ల 10 గ్రాములు బంగారం ధర రూ.62,450గా పెరిగింది. ముంబై, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంధర రూ.57,110 కాగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.62,300లుగా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంధర రూ.57,610గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.62,850గా ఉంది. ఇంటర్నేషనల్ మార్కెట్లో ప్రస్తు తం స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు 2013 డాలర్లుగా ఉంది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.1000పెరిగి ప్రస్తుతం రూ.77 వేలకు చేరింది.



# 254 బిలియన్ డాలర్లకు టెక్ పరిశ్రమ రాబడులు !

**ముంబై, ఫిబ్రవరి 17:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం దేశీయ టెక్నాలజీ పరిశ్రమ ఆదాయం 3.8 శాతం వృద్ధి చెంది 254 బిలియన్ డాలర్లకు చేరవచ్చని ఐటి సంస్థల సమాఖ్య నాస్కామ్ అంచనా వేసింది. టెక్ రంగం గత ఆర్థిక సంవత్సరంలో 244.6బిలియన్ డాలర్ల ఆదాయం నమోదు చేసింది. ఈ సారి హార్డ్‌వేర్‌ని మినహాయిస్తే ఆదాయం 3.3శాతం పెరిగి 199 బిలియన్ డాలర్లుగా ఉండవచ్చని వార్షిక నివేదికలో నాస్కామ్ తెలిపింది. గతేడాది టెక్నాలజీపై కంపెనీలు చేసే వ్యయాలు 50శాతం మేర, టెక్ కాంట్రాక్టులు 6శాతం మేర తగ్గిపోయినప్పటికీ, దేశీయపరిశ్రమ 3.8శాతం వృద్ధి నమోదు చేయొచ్చని పేర్కొంది. అలాగే నికరంగా 60వేల ఉద్యోగాల కల్పన జరిగిందని వివరించింది. 'ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ ఈ ఆర్థిక సంవత్సరం పరిశ్రమ వృద్ధి చెందనుంది. ఆశ్చర్యకరంగా ఎగుమతులు కొంత తగ్గినప్పటికీ, దేశీయమార్కెట్ గణనీయంగా పుంజుకుంది. దేశీయ మార్కెట్‌కి ఇది అత్యంత వేగవంతమైన వృద్ధి కావచ్చు' అని నాస్కామ్ ప్రెసిడెంట్ దేవయాని ఘోష్ తెలిపారు. ప్రధానంగా ప్రభుత్వం, కంపెనీలు ఖర్చులు చేయడం వల్ల దేశీయంగా పరిశ్రమ ఆదాయ వృద్ధికి ఊతం లభిస్తోందని ఆమె వివరించారు. గల్ఫ్ కో-ఆపరేషన్ కౌన్సిల్ దేశాలకు భారత్ అత్యంత ప్రాధాన్య హబ్‌గా కొనసాగుతోందని తెలిపారు. ఎగుమతుల ద్వారా వచ్చే మొత్తం ఆదాయంలో ఇంజినీరింగ్ రీసెర్చ్, డెవలప్‌మెంట్ విభాగం వాటా 48శాతంగా ఉందని ఘోష్ తెలిపారు. ఈ రంగం అంచనాలకు మించిన పనితీరు కనపర్చవచ్చని భావిస్తున్నట్లు తెలిపారు. కృత్రిమ మేధ రాకతో ఉద్యోగాలు పోతున్నాయంటూ వార్తలు వచ్చినప్పటికీ వాస్తవానికి ఉపాధి కల్పన పెరిగిందని ఘోష్ చెప్పారు. పరిశ్రమలో నికరంగా 60వేల ఉద్యోగాల కల్పన జరిగిందని, మొత్తం సిబ్బంది సంఖ్య 54.3 లక్షలకు చేరిందని ఆమె తెలిపారు. ఏఐ, డేటా, క్లౌడ్, సైబర్ సెక్యూరిటీ వంటి విభాగాల్లో నియామకాలు ఉండనున్నాయనిచెప్పారు. దీంతో కంపెనీలు తమ సిబ్బందికి కొత్త నైపుణ్యాల్లో ఉద్యోగులు జనరేటివ్ ఏఐ నైపుణ్యాల్లో శిక్షణ పొందుతున్నారని ఘోష్ చెప్పారు.

# వేర్‌హౌజ్‌లకు తగ్గుతున్న డిమాండ్..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** దక్షిణాదిలోని ప్రముఖ పట్టణాలు హైదరాబాద్, బెంగళూరు గోదాముల లీజింగ్ గతేడాది స్వల్పంగా తగ్గినట్లు రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ వెస్టిన్ తెలిపింది. వీటితో పాటు చెన్నై కలిపి చూస్తే 10.2 మిలియన్ చదరపు అడుగులు (ఎస్‌ఎఫ్‌టి) లీజింగ్ నమోదైనట్లు పేర్కొంది. 2022లో లీజింగ్‌పరిమాణం 10.7 మిలియన్ ఎస్‌ఎఫ్‌టిగా ఉంది. థర్డ్ పార్టీ లాజిస్టిక్స్ సంస్థలు, ఇంజినీరింగ్, తయారీ కంపెనీలు, ఇ-కామర్స్ సంస్థలు గతేడాది గోదాముల లీజింగ్ డిమాండ్‌లో కీలక వాటా ఆక్రమించాయి. 2022లో గోదాముల లీజింగ్‌లో ఈ మూడు దక్షిణాది పట్టణాల వాటా 34శాతంగా ఉంటే, గతేడాది 27శాతానికి తగ్గింది. దేశవ్యాప్తంగా ఏడు ప్రముఖ పట్టణాల్లో గోదాములు, లాజిస్టిక్స్ వసతుల లీజింగ్ 21శాతం పెరిగి 37.8 మిలియన్ ఎస్‌ఎఫ్‌టిగా ఉంది. 2022లో ఇది 31.2 మిలియన్ ఎస్‌ఎఫ్‌టిగానే ఉండడం గమనించొచ్చు. హైదరా బాద్‌లో గతేడాది గోదాముల లీజింగ్ 3.1 మిలియన్ చదరపు అడుగులుగా నమోదైంది. 2022లో ఇది 3.7 మిలియన్ ఎస్‌ఎఫ్‌టిగా ఉంది. బెంగళూరులో లీజింగ్ పరిమాణం 2022లో ఉన్న 4.1 మిలియన్ ఎస్‌ఎఫ్‌టి నుంచి 2023లో 3.6 మిలియన్ ఎస్‌ఎఫ్‌టికి తగ్గింది. చెన్నైలో మాత్రం 2022లో ఉన్న 2.9 మిలియన్ చదరపు అడుగుల నుంచి 2023లో 3.7 మిలియన్ ఎస్‌ఎఫ్‌టికి పెరిగింది. ముంబైలో 10.2 మిలియన్ ఎస్‌ఎఫ్‌టి లీజింగ్ నమోదైంది. 2022లో 6 మిలియన్ చదరపు అడుగులుగానే ఉంది. ఢిల్లీ ఎన్‌సిఆర్ ప్రాంతంలో 2022లో ఉన్న 7.3 మిలియన్ ఎస్‌ఎఫ్‌టి నుంచి 2023లో 8.8 మిలియన్లకు పెరిగింది. పుణెలో 5.2 మిలియన్ల నుంచి 7 మిలియన్ల చదరపు అడుగులకు గోదాముల లీజింగ్ వృద్ధి చెందింది. పుణెలోని చక్‌దాన్ ఎండిసి వాణిజ్య కేంద్రం ఈ వృద్ధికి దోహదపడినట్లు వెస్టిన్ నివేదిక తెలిపింది. ఇది తయారీ, లాజిస్టిక్స్ పార్కులకు ప్రముఖ కేంద్రంగా ఉంది. కోల్‌కతాలో గోదాముల లీజింగ్ 2022లో 2.1 మిలియన్ చదరపు అడుగులుగా ఉంటే, 2023లో 1.6 మిలియన్ ఎస్‌ఎఫ్‌టికి తగ్గింది.



# పెట్టుబడులు విత్‌డ్రా చేస్తున్న ఎఫ్‌ఐఐలు..

**ముంబై, ఫిబ్రవరి 17:** దేశీయ ఈక్విటీ బెంచ్ మార్క్‌లు సెన్సెక్స్, నిఫ్టీ50 వారంలో ఒక శాతం పెరిగాయి. పెట్టుబడిదారులు తమ దృష్టిని ఫండమెంటల్స్, స్థూల ఆర్థిక సూచికలపైకి మళ్లించినప్పటికీ విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (ఎఫ్‌ఐఐలు), భారతీయ మార్కెట్లలో నికర విక్రేత లుగా కొనసాగుతున్నారు. మరోవైపు దేశీయ సంస్థాగత పెట్టుబడి దారులు నికర కొనుగోలుదారులు, బలమైన దేశీయ ఇన్‌ఫ్లోలు విదేశీ ఇన్వెస్టర్ల ప్రవా హాలు కొనసాగాయి. స్టాక్ ఎక్స్చేంజ్ డేటా ప్రకారం ఈ వారం ఐదు సెషన్లలో మూడింటికి ఎఫ్‌ఐఐలు కొనుగోలుదారులుగా ఉన్నప్పటికీ, మొత్తం డిజిన్వెస్ట్‌మెంట్ రూ.6,240.55 కోట్లుగా ఉంది. అయితే డిఐఐలు మొత్తం ఐదు సెషన్‌లకు కొనుగోలుదారులుగా ఉన్నారు. మొత్తం పెట్టుబడి రూ.8,731.6 కోట్లుగా ఉంది. స్టాక్ ఎక్స్చేంజ్ డేటా ప్రకారం నెలవారీ ప్రాతిపది కన ఎఫ్‌ఐఐలు భారతీయ మార్కెట్లలో ఫిబ్రవరి 1నుంచి 16 వరకు రూ.14,171 కోట్లు పెట్టుబడి పెట్టారు. ఎన్‌ఎస్ఇ డేటా ప్రకారం ఎఫ్‌ఐఐలు సంచితంగా భార తీయ ఈక్విటీలను రూ.13,802.04 కోట్లు కొనుగోలు చేశాయి. అయితేవారు రూ.12,165.87 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. ఇదిలా ఉండగా, డిఐఐలు రూ.12,165.87 కోట్ల పెట్టుబడులు పెట్టారు. 10యేళ్ల యుఎస్ బాండ్ ఈల్డ్ 4.24 శాతం ఎక్కువగాఉన్నందున ఎఫ్‌ఐఐ విక్రయాల ట్రెండ్ కొనసాగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. డిఐఐలలోకి ప్రవాహాలు పటిష్టంగా కొనసాగుతున్నందున డిఐఐ కొనుగోలు ధోరణి కొనసాగే అవకాశంఉందని అంచనా వేస్తున్నారు. యుఎస్ ట్రెజరీ దిగుబడులు పెరిగాయి. దీంతో యుఎస్ డాలర్ పెరిగింది. గ్లోబల్ స్టాక్ ఇండెక్స్‌లు దాదాపు మిశ్రమంగా ఉన్నాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.